22-2Pg1fBV.qxd:22-2Pg1fBV.qxd 1/1/02 6:52 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
Published from Visakhapatnam Vijayawada, Hyderabad, , Rajahmundry, Guntur, Kadapa, Nizamabad, Ongole, Warangal, Tirupathi,Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
22-2-2024 గురువారం సంపుటి: 30 సంచిక: 22 పేజీలు: 16 వెల: 6.50

పీచుమిఠాయిపై రాష్ట్రంలో నిషేధం! 2లో
నేడు భూమిపై కూలనున్న ఐరోపా ఉపగ్రహం 5లో




## ఎస్సీ, ఎస్టీ, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు
# భారీగా ప్రోత్సాహకాలు

- 'జగనన్న వైఎస్సార్ బడుగు వికాసం'ద్వారా పలు రాయితీలు, ఇన్సెంటివ్‌లు
- ఇండస్ట్రియల్ పార్కుల్లో 25% చెల్లింపుపై భూములు
- ఉపాధిరంగంలో పూర్తి సాయం: సిఎం జగన్



**విజయవాడ,ఫిబ్రవరి21,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలతో పాటు అగ్రవర్ణ పేదల సంక్షేమమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తోందని సిఎం వైఎస్‌జగన్మోహన రెడ్డి స్పష్టంచేసారు.ఈ క్రమంలోనే ఎస్సీ,ఎస్టీ వర్గాలకు చెందిన పారిశ్రామిక ఆసక్తి కలిగిన యువతకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని తెలిపారు. స్వయం ఉపాధి రంగాల్లో ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీ వర్గాలకు ప్రభుత్వం పరిపూర్ణంగా అండగా ఉంటుందన్నారు. ఏ అంశంలోనైనా ప్రభుత్వం ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుంటే ఆ దిశలో పూర్తి దృష్టిని కేంద్రీకరిస్తోందని తెలిపారు. ఎస్సీ,ఎస్టీ పారిశ్రామిక వేత్తలకు ఎపిఐఐసి భూకేటాయింపుల్లో అధిక ప్రాధాన్యతను ఇచ్చే దిశలో కార్యాచరణ చేపట్టింది. ఎస్సీ పారిశ్రామికవేత్తలకు 16.2శాతం,ఎస్టీ పారిశ్రామిక వేత్తలకు 6శాతం కచ్చితంగా భూకేటాయింపు చేయాలని నిర్ణయించింది. స్టాంప్ డ్యూటీ రద్దు, విద్యుత్తు చార్జీల్లో రాయితీ, రుణాలపై వడ్డీ సబ్సీడీ రద్దుచేస్తామన్నారు. "జగనన్న వైఎస్సార్ బడుగు వికాసం" పథకం ద్వారా ఎస్సీ,ఎస్టీ పారిశ్రామి వేత్తలకు భారీగా ప్రోత్సాహకాలు లభించే విధంగా చర్యలు తీసుకుంది. 25శాతం చెల్లింపుపై ఇండస్ట్రీయల్ పార్కులో 25శాతం చెల్లింపుపై భూములను అప్పగిస్తారు. 75శాతాన్ని 8శాతం నామమాత్రం వడ్డీతో 8 ఏళ్ల కాలంలో చెల్లించే వెసులుబాటును ప్రభుత్వం అందజేస్తోంది. ఆ విధంగా నికరపెట్టుబడిలో 45శాతం వరకు,గరిష్టంగా రూ.10లక్షల వరకు రాయితీ ఇస్తారు. మరి కొన్ని ప్రయోజనాలకు కల్పించే బడుగు వికాసం పథకాన్ని తీర్చిదిద్దాలని సిఎం జగన్ అధికారులకు కీలకాదేశాలు ఎప్పటికప్పుడు జారీ చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన అధికారులతో ఎస్సీ,ఎస్టీలో ఎవరైనా పరిశ్రమ పెట్టాలనుకుంటే,ఎలా చేయాలి, ఎవరిని కలవాలి అనే అంశాలపై పూర్తిగా దృష్టి కేంద్రీకరించాలన్నారు. ఈ పథకం ద్వారా సాధించిన ప్రగతిపై ఎప్పటికప్పుడు తనకు నివేదికను ఇవ్వాలన్నారు. ఎస్సీ,ఎస్టీలు శ్రామికులుగా మిగిలిపోయే కాలం పోవాలనాన్నరు.ఎవ్వరికి తీసిపోని విధంగా పారిశ్రామిక వేత్తలుగా, పెద్దపెద్ద ఇండ్రస్టీలను స్థాపించి విజయవంతంగా నిర్వహించాలని మనసారా కోరుతున్నారన్నారు. ఇన్సెంటివ్‌తోపాటు ఇతర ప్రోత్సాహకాలను ప్రభుత్వం అందిస్తోందన్నారు. రాష్ట్రంలో ఎప్పుడూ,ఎక్కడా జరగని విధంగా రూ.కోటీ వరకు ప్రోత్సహక మొత్తం ఇస్తున్నామన్నారు. ఇంకా ఎస్సీ,ఎస్టీలలో పారిశ్రామికవేత్తలను తయారు చేసేలా కొత్త,కొత్త కార్యక్రమాలు తీసుకుని వస్తున్నామన్నారు. ప్రత్యేకంగా ఫెసిలిటేషన్ సెల్స్ కూడా ఏర్పాటు,వారిలో నైపుణ్యం పెంచేలా స్కిల్ డెవలప్‌మెంటు కార్యక్రమం అమలు చేస్తామన్నారు, నవరత్నాలు ద్వారా పేదరికంలో వున్న ఎస్సీ, ఎస్టీలు, మైనార్టీలతో పాటు అగ్రవర్ణాల్లోని పేదలందరికి మంచి జరగాలన్నారు. వారి కాళ్ల మీద వారు నిలబడాలన్నారు. వారి జీవితాలు సంపూర్ణంగా మార్చాలి అన్న ఉద్దేశంతో అడుగులు వేయాలన్నారు. పేదలకు అమ్మఒడి పథకం >>2



సభలో ప్రసంగిస్తున్న మంత్రి జోగి రమేష్

## పోర్టు ఆధారిత పరిశ్రమల్లో యువతకు ఉపాధి

### నైపుణ్యాభివృద్ధి సంస్థల ఆత్మీయ సభలో మంత్రి జోగి రమేష్

**విజయవాడ,ఫిబ్రవరి21, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో పోర్టు ఆధారిత పరిశ్రమల్లో నైపుణ్య యువతకు భారీగా ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని గృహనిర్మాణ మంత్రి జోగి రమేష్ గ్రామీణ పేద విద్యార్దులకు వరంగా ఉచిత నైపుణ్య శిక్షణా తరగతులను సిఎం వైఎస్ జగన్ ఆదేశాలకు అనుగుణంగా ప్రభుత్వం నిర్వహిస్తోందని వ్యాఖ్యానించారు. నైపుణ్యం ఉంటే ఏరంగంలోనైనా రాణించగలమన్నారు. ప్రపంచంతో పోటీ పడే నూతన నైపుణ్య విద్యను ప్రభుత్వం అందిస్తోందన్నారు. తల్లిదండ్రుల ఆకాంక్షలను నెరవేర్చటానికి ఎస్ఇఇడిఎపి ఎప్పుడు ముందుంటుందన్నారు. మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా యువత నైపుణ్య యువతకు భారీ అవకాశాలు లభిస్తున్నాయన్నారు.ఎస్ఇఇడిఎపి.డిడియు.జికెవై, స్కిల్ డెవలప్‌మెంట్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో ఇప్పటి వరకు ఉచిత శిక్షణ పొంది, ఉపాధి పొందన యువత ఆత్మీయ కలయిక(అల్యుమ్ని మీట్-2024) ఎస్ఇఇడిఎప సిఇఒ ఎంకేవీ శ్రీనివాసులు అధ్యక్షతన బుధవారం స్ధానిక తుమ్మలపల్లివారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో కన్నుల పండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి జోగి రమేష్ ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగిస్తూ పేద విద్యార్దులో చదవాలన్న ఆసక్తి ఉండి చదువుకోలేక పోయిన లక్షలాది మందికి జగనన్న ప్రభుత్వం చుక్కానిలా నిలిచిందన్నారు.విద్యార్దులకు ఆసక్తి ఉన్న రంగాల్లో నైపుణ్యాభివృద్ధి శిక్షణను ఉచితంగా అందించి పేరున్న సంస్థల్లో ఉపాధి పొందేలా చేస్తున్న కృషి అభినందనీయమన్నారు.ఆర్ధిక స్తోమత సహకరించక చదువును మధ్యలోనే ఆపి వేసిన వారికి సైతం శిక్షణ ఇచ్చి వారి కాళ్లపై వారు నిలబడేలా చేయడం సంతోషకరమన్నారు. మన రాష్ట్రంలో ఇప్పటి వరకు 2019 నుంచి ఇప్పటి వరకు 76 వేలకుపైగా యువతకు ఉచితంగా శిక్షణ ఇవ్వగా వారిలో 56వేల మందికిపైగా యువత ఉపాధి పొందారన్నారు.యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణను ఇవ్వటానికి రాష్ట్రంలో స్కిల్ విశ్వవిద్యాలయం, రాష్ట్ర వ్యాప్తంగా 27 స్కిల్ ట్రైనింగ్ కాలేజీలు, నియోజకవర్గానికి ఒకటి చొప్పున ఏర్పాటు చేసి యువతకు అండగా నిలుస్తున్నామన్నారు. ఎంపి కేశినేని నాని, విజయవాడ నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి,స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణా సంస్ద ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్,సుధీర్ కుమార్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



## రైతులపై బాష్పవాయు ప్రయోగం

### ఢిల్లీ సరిహద్దులో ఆందోళన ఉద్రిక్తం, ఫలించని చర్చలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :** తమ డిమాండ్ల సాధనకు ఉద్యమిస్తున్న రైతుల ఆందోళన మరోసారి తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసింది. కేంద్ర మంత్రులు, రైతు సంఘాల నేతల మధ్య జరిగిన చర్చలు పూర్తిగా విఫలం కావడంతో రైతులు బుధవారం ఆదోళనను తీవ్రతరం చేశారు. ఈ ఆందోళనలో భాగంగా ఛలో ఢిల్లీకి పిలుపునిచ్చారు. ఈ క్రమంలో పార్లమెంట్ ముందు ఆందోళనకు రైతులు సిద్ధమయ్యారు. ఢిల్లీ వీధుల్లోకి ప్రవేశించేందుకు తీవ్రంగా ప్రయత్నించారు. రైతులను పోలీసులు అడ్డుకోవడంతో తీవ్ర ప్రతిఘటన ఎదురైంది. దీంతో రైతులపై పోలీసులు మరోసారి భాష్పవాయు గోళాలను ప్రయోగించారు. దీంతో పలువరు రైతులు అస్వస్థతకు గురయ్యారు.

రైతులు మద్దతు ధరకు చట్టబద్దత కల్పించాలనే డిమాండ్‌తో ఆందోళన చేస్తున్న సంగతి తెలిసిందే. రైతుల సమస్యల పరిష్కారం కోసం కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ఐదేళ్ల కాంట్రాక్టును రైతులు తిరస్కరించారు. దీంతో ఉద్యమం తీవ్రమైంది. ఢిల్లీ సరిహద్దుల్లో తిష్టవేసిన రైతులతోపాటు స్థానిక రైతులు వేలాదిగా తరలిరావడంతో పరిస్థితి చేయిదాటుతోంది. ఈ నేపత్యంలో రైతులను ఢిల్లీ సరిహద్దుల్లో పోలీసులు అడ్డుకున్నారు. ఇప్పటికే ముళ్ల కంచెలు, బారికేడ్ల సాయంతో ముందుకు రాకుండా అడ్డుకుంటున్నారు. >>2

## వైఎస్సార్సీకి ఎంపి వేమిరెడ్డి గుడ్‌బై

**నెల్లూరు రూరల్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :** వ్యక్తిగత కారణాల వల్ల శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వైఎస్సార్సీ అధ్యక్ష పదవికి, పార్టీ సభ్యత్వానికి రాజీనామ చేస్తున్నట్లు రాజ్యసభ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. ఇందుకు సంబంధించిన లేఖను తాడేపల్లిలోని ముఖ్యమంత్రి కార్యాలయానికి పంపారు. అదేవిధంగా పత్రికా ప్రకటన ద్వారా రాజ్యసభ సభ్యత్వానికి సైతం రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. వైఎస్సార్సీలో తనకు సహకారం అందించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. రాజీనామాను తక్షణమే ఆమోదించాలని ఆయన కోరారు. ఆధ్యాత్మిక, సేవ కార్యక్రమాలతో నెల్లూరు జిల్లాలోనే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా తనకంటూ ప్రత్యేకతను సంపాదించుకున్న వేమిరెడ్డి వైఎస్సార్సీని వీడటంపట్ల పార్టీ శ్రేణులను తీవ్ర నిరాశ పరిచింది. గత సార్వత్రిక ఎన్నికల్లో నెల్లూరు జిల్లాలో 10కి 10 స్థానాలను క్లీన్ స్వీప్ చేసి వైఎస్సార్సీ అడ్డా నెల్లూరు జిల్లాగా పేరు పొందడంలో వేమిరెడ్డి >>2

# మా ప్రభుత్వంలో అభివృద్ధి పక్కా




బుధవారం భీమవరంలో జరిగిన సభలో మాట్లాడుతున్న పవన్ కళ్యాణ్

## రాష్ట్ర భవిష్యత్తు కోసమే నా నిర్ణయాలు

### మూడు పార్టీలు ఒకే తాటిపైకి రావడంతో అంతా మంచే జరుగుతుంది

### ఇక వైఎస్సార్సీ కనిపించదు: భీమవరంలో పవన్ కల్యాణ్

**భీమవరం, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :** ఏ పార్టీ ప్రభుత్వం వచ్చిన సంక్షేమ పథకాలన్నీ అమలవుతాయని, అయితే జనసేన, టిడిపి ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి వస్తే సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి కూడా జరుగుతుందని జనసేన పార్టీ అధినేత, పవర్‌స్టార్ పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. బుధవారం పర్యటనకు వచ్చిన ఆయన జనసేన, తెలుగుదేశం పార్టీల ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశంలో పవన్ కల్యాణ్ మాట్లాడారు. ఏ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తాను అమలులోకి తెచ్చిన పథకాలు ఏవీ రద్దు చేయడానికి అవకాశం లేకుండా పకడ్బందీగా ఆచరణలోకి తెచ్చానని ముఖ్యమంత్రి జగన్ స్వయంగా ప్రకటించిన విషయాన్ని పవన్ కల్యాణ్ గుర్తు చేస్తూ తమ ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకివస్తే రాష్ట్ర అభివృద్ధి కూడా పక్కాగా ఉంటుందని చెప్పారు. తాను ఒక్కడినే అయిపోయాయని, అన్ని విషయాలు చక్కదిద్దడానికి సమన్వయం కోసం ముఖ్యమైన పెద్ద నాయకులతో మాట్లాడాల్సి ఉండటం వల్ల భీమవరం రావడానికి ఆలస్యమైందని అన్నారు.

కళల ముందు కనిపించేది వ్యక్తులు పార్టీలు ముఖ్యం కాదని రాష్ట్ర భవిష్యత్తే ప్రధానం అని అన్నారు. మూడు పార్టీలు సమన్వయంతో ముందుకు వెళ్లడం వల్ల రాష్ట్ర భవిష్యత్తుకు డోకా ఉండదని, గెలుపు సునాయాసం అన్నారు. ఓట్లు విచ్చిన్నం కాకూడదని, మూడు పార్టీల ఒకటి కావడం కోసం తాను పడ్డ మనోవేదన, ఆరాటం అంతా ఇంతా కాదని అన్నారు. దీనికోసం కొందరు పెద్దలలో మాటలు పడ్డానని అన్నారు. భవిష్యత్‌లో వైఎస్సార్సీ తుడుచి పెట్టుకుపోతుందన్నారు. కుటుంబాలు విచ్చిన్నం చేసే వ్యక్తి జగన్ అని అన్నారు. కులాల ప్రాతిపదికన మనుష్యుల్ని ఆయన విడగొట్టే సంస్కృతిని అమలులోకి తీసుకువచ్చాడని అన్నారు. అన్ని అనర్థాలకు కారణం మానవ ప్రవృత్తే అని విశ్వనాథ అనిన మాటలను గుర్తుచేశారు. వివిధ కులాలు కొట్టుకోవాలనేదే జగన్‌రెడ్డి ఆలోచన విధానం అన్నారు. సమాజాన్ని కలిపే వారిని జనం గుర్తు పెట్టుకుంటారని, ప్రాణ త్యాగం చేయడం వల్లే పొట్టి శ్రీరాములు అమరజీవి అయ్యారని, ఆయన త్యాగాన్ని గుర్తుచేశారు. వైఎస్సార్సీ ఎమ్మెల్సీ అనంతబాబు అతడి డ్రైవర్ని చంపి డోర్ డెలివరీ చేస్తే అనంతబాబు జైలునుంచివస్తే బాస్ ఇజ్ బ్యాక్ అన్నారన్నారు. ఇలాంటి సంస్కృతిని జీర్ణించుకునే సమాజాన్ని కోరుకోగలమా అని అన్నారు. దళితకులాల నుంచి దామోదరం సంజీ >>2

# మెరిసిన మేడారం



బుధవారం మేడారంలో అశేష భక్తజనం

### కాంతులు విరజిమ్మిన సమ్మక్క, సారలమ్మ గద్దెలు

### కొలువుదీరిన జంపన్న, పగిడిద్దరాజు, గోవిందరాజు

### మూటాముల్లె, పిల్ల పాపలతో మేడారం చేరిన లక్షలాదిమంది

### ముగ్గురు మంత్రుల పర్యవేక్షణలో భారీ ఏర్పాట్లు

**మేడారం, ప్రభాతవార్త :** ముక్కోటి భక్తులు ఎదురుచూసే దేవతల ఆగమనంతో మెరిసింది. మేడారం అంతా పున్నమి వెన్నెల కాసింది. కన్నెపెల్లి ఆలయం నుండి ప్రధానపూజారి కాక సారయ్య, కాక వంశస్తులు, పూజారుల కాక కిరణ్, కాక శ్యామ్, కాక వెంకటేశ్వర్లు, దేవతల వెంబడి చేరుకున్నారు. సమ్మక్క, సారలమ్మ రాకతో జిలుగు వెలుగుల కాంతులు విరజిమ్మాయి. డోలు వాయిద్యాలతో తరలి వచ్చింది. కన్నెపెల్లి జాబిల్లి రాకతో మేడారం అంతా వెన్నెలమయంగా మారి పులకరించింది. ప్రభుత్వం తరుపున అధికారులంతా సంసిద్ధమై సారలమ్మ ఆగమనాన్ని కన్నులారా వీక్షించారు. ముక్కోటి మొక్కులు సమర్పించే కోట్లాదిమంది భక్తులు కన్నులారా తనివితీరా చూశారు. సమ్మక్క బిడ్డ సారలమ్మ కుమారుడు జంపన్న, అల్లుడు గోవిందరాజు, భర్త పగిడిద్దరాజు గద్దెలపై కొలువుదీరారు.

**కోట్లాదిమంది భక్తుల వీక్షణం**

సమ్మక్క బిడ్డ అయిన సారలమ్మ కన్నెపెల్లి నుండి డోలువాయిద్యాలు, మేళ తాళాలతో హైమాస్ లైట్ల వెలుతూరులో కన్నెపెల్లి నుండి పయనమై మేడారానికి వస్తుందని తెలవగానే కన్నెపెల్లి నుండి జంపన్నవాగు వాగు వరకు, జంపన్న వాగు నుండి ఐటిడిఏ క్యాంపు ఆఫీసు వరకు రోడ్డుకు చేరుకుని లక్షలాది మంది వేచి చూశారు. రాత్రి అయినప్పటికి ట్రాన్స్‌కో అధికారులు దేవత ఆగమనాన్ని భక్తులందరూ కన్నులవిందుగా చూసేందుకు విద్యుత్ హైమాస్ లైట్లను ఏర్పాటు చేశారు. శిశు సంక్షేమ, పంచాయతీరాజ్‌శాఖ మంత్రి సీతక్క వెమ్మటే ఉండి అధికారులు ఆదేశించారు. రోడ్డంతా హైమాస్‌లైట్లతో వెలుగుతుం >>2



## లోక్‌సభ ఎన్నికల్లో 83% పోలింగ్ లక్ష్యం

### సిఇఒ ముఖేష్ కుమార్ మీనా

**విజయవాడ, ఫిబ్రవరి21,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో త్వరలో జరుగనున్న సార్వత్రిక ఎన్నికల్లో 83శాతంపై పోలింగ్ నమోదు లక్ష్యంగా పెట్టుకున్నట్లు రాష్ట్ర చీఫ్ ఎలక్షన్ ఆఫీసర్(సిఇఒ) ముకుష్‌కుమార్ మీనా తెలిపారు.ఆ దిశలో ఓటర్లు చైతన్య పరిచే,ఎన్నికల భాగస్వామ్య కార్యక్రమాలను పటిష్టంగా అమలు పరుస్తున్నట్లు వివరించారు.రాష్ట్రంలో అమలు చేస్తున్న క్రమబద్ధమైన ఓటర్లు విద్య,ఎన్నికల భాగస్వామ్య కార్యక్రమాలపై సమీక్షను భారత ఎన్నికల సంఘం స్వీప్ అధికారులబృందం సిఇఒ ముఖేష్ కుమార్‌ను కలుసుకుంది. పలు అంశాలపై చర్చిం >>2

## కాంగ్రెస్ గెలుపు తథ్యం

### వామపక్షాలతో కలిసి పోటీ చేస్తాం : సిడబ్ల్యుసి సభ్యుడు గిడుగు




మహిళా నాయకులతో సిడబ్ల్యుసి సభ్యుడు గిడుగు రుద్రరాజు

**విజయవాడ, ఫిబ్రవరి21, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో భావసారుప్యత కలిగిన పార్టీలతో కలిసి 2024 ఎన్నికలకు వెళ్తామని సిడబ్ల్యూసి సభ్యుడు గిడుగు రుద్రరాజు తెలిపారు.విజయవాడ ఆంధ్రరత్న భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.దేశంలో భారతీయ జనతాపార్టీ, రాష్ట్రంలో వైకాంగ్రెస్‌పార్టీలతో కలిసి ముందుకు సాగుతామన్నారు. వామపక్షాలతో కూడా సంప్రదింపులు జరుపుతున్నామన్నారు. ఈ నెల23న వామపక్ష పార్టీల రాష్ట్ర కార్యదర్శులతో పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల సమావేశమవుతారన్నారు. చర్చల తరువాత కార్యాచరణ ప్రకటిస్తామన్నారు. విభజన హామీలు రాజధాని వంటి అంశాలపై కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బహిరంగ సభలునిర్వహించనున్నట్లు వివరించారు. ఈ నెల 26న అనంతపురంలో నిర్వహించే బహిరంగసభలో ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గేతో పాటు జాతీయ స్థాయి నాయకులు పాల్గొంటారని తెలిపారు.

ప్రజలు కేంద్రంలో రాహుల్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారన్నారు. ఎపిలో ఇక జగన్ తిరిగి ముఖ్యమంత్రి అయ్యే అవకాశాలు లేవన్నారు. అనంతరం మహిళా సంఘ ఐక్యవేదిక సభ్యులు గిడుగును కలుసుకున్నారు. >>2



మేడారంలోని జంపన్నవాగులో భక్తుల పుణ్యస్నానాల దృశ్యం

# మెరిసిన మేడారం

>> డగా పున్నమి వెన్నెలవలెనే అనిపించింది. జంపన్నవాగు వరకు వచ్చిన దేవత వాగులోకి దిగి అవుతలి ఒడ్డుకు చేరుకుని గద్దెలకు చేరుకుంది. భక్తులంతా చీరసారెలు, ఒడిబాల బియ్యం, పసుపుకుంకుమలు, దేవత ముందట వేసి మొక్కుకున్నారు.

**నక్షత్రవలయంగా మారిన మేడారం**

మేడారం అంతా ముువ్వన్నెల జెండా వలనే హైమస్ లైట్లతో వెలుగు వెలిగి పోతుంది. గద్దెల చుట్టే కాకుండా భక్తులు విడిది చేసిన ప్రాంతం అంతా హైమస్‌లైట్లను ఏర్పాటు చేయడం ఇదే ప్రథమంగా అనిపిస్తుంది. గతంలో కూడా మునుపెన్నడూ ప్రభుత్వ లాంఛనాలను వినియోగించలేదు. ప్రస్తుతం మేడారంలో తిష్టవేసి మంత్రి సీతక్క అన్ని ఏర్పాట్లను పర్యవేక్షణ చేసి 12 శాఖల అధికారులను అప్రమత్తం చేస్తున్నారు. దీంతో దేవతల ఆగమనాన్ని భక్తులంతా తనివితీరా చూడగలిగారు. చిలకలగుట్టనుంచి దేవతను తీసుకువచ్చేముందు సమ్మక్క పూజారులు గుడిలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. పూజారులలో పెద్ద అయిన సిద్దబోయిన జగ్గారావు ఆధ్వర్యంలో సిద్దబోయిన వంశస్తులు పవిత్ర స్నానాలు చేసి నూతన వస్త్రాలను అలంకరించారు.

గురువారం సాయంత్రం 5 గంటలకు పూజారులంతా గుట్ట దగ్గరికి కాలినడకన వెళ్తారు. ముఖ్యంగా కొండ వెలిగే పున్నమి వెన్నెల వోలే మేడారం అంతా మెరిసిపోతుంది. గుట్టపైకి ముఖ్యులు ఐదుగురు వెళ్తారు. ప్రధాన పూజారి కొక్కెర కృష్ణ దేవత ఆగమనం అవుతుంది. ఈ క్రమంలో దేవతకు యాటను బలించి గుట్ట కిందకు తీసుకువస్తారు. కిందకు వస్తున్న తరుణంలో పూజారులలో ఒక వ్యక్తి విజిల్ వేస్తారు. దేవత వచ్చినట్లుగా గుర్తు అని తెలుపుతారు. అక్కడ ఉన్న మంత్రులు పోలీసు ఉన్నతాధికారులు అప్రమత్తం అవుతారు. జిల్లా ఎస్పీ శబరీష్ ఏకే తుపాకీతో కాల్పులు చేస్తారు. డోలు శబ్దాలు తుడుందెబ్బ యువకులు నినాదాలతో అడవి ప్రాంతం అంతా హోరెత్తిపోతుంది. గుట్ట సమీపంలో ఉన్న వాగు వద్దకు రాగానే ఒక నిమిషం ఆగుతారు. మళ్ళీ తుపాకీతో రెండవ దఫాగా కాల్పులు చేస్తారు. సమ్మక్క దేవత వస్తుందని గుర్తుగా ఉంటుంది. జాతర పరిసరాల్లో ఉన్నటువంటి కోట్లాదిమంది భక్తులు దేవతను కల్లారా చూసి మురిసిపోతారు. రోడ్డు దగ్గరకు వస్తారు. పోలీసు బలగాలు మొహరించి భక్తులు రాకుండా తొక్కిసలాట జరుగుతుందని అదుపు చేస్తారు. వాగు దాటగానే మూడవ దఫాగా తుపాకీ కాల్పులు చేస్తారు. అనంతరం హైమస్‌లైట్ల వెలుతూరులో దేవత కదులుతుంది. ఊరి దగ్గరకు రాగానే ఎదుర్కోళ్ళ గుడిలో గంట పాటు పూజలు చేస్తారు. ఏ దుష్ట శక్తులు సమ్మక్క ఆగమనాన్ని అడ్డుకోకుండా యాటను బలిస్తారు.

# భారీగా ప్రోత్సాహకాలు

>> తీసుకుని వచ్చామన్నారు.రైతు భరోసా పథకం,ఆరోగ్య,పెన్షన్లు పెంపు తీసుకున్నా ఇవన్ని అన్ని వర్గాల పేదల సంక్షేమానికి కీలకంగా ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీల ప్రగతి కోసమన్నారు. 30లక్షల ఇళ్ల స్థలాల పట్టాలు అక్కచెల్లెమ్మల పేరు మీద రిజిస్ట్రేషన్ చేసి ఇస్తున్నామన్నారు. ఇప్పటికే 12లక్షల ఇళ్ల స్థలాలను రిజిస్ట్రేషన్ చేసి ఇచ్చామన్నారు.గ్రామ,వార్డు వాలంటీర్లు, సచివాలయ వ్యవస్థ తీసుకున్నా వాటిలో కూడా దాదాపు 82శాతం ఉద్యోగాలు ఎస్సీ, ఎస్టీలు, బీసీలు మైనార్టీలకు దక్కాయన్నారు. పూర్తి ఫీజు రీఇంబర్సు మెంటు ద్వారా చదువుల కోసం ఏ ఒక్కరు కుడా అప్పులు పాలు కాకపోవడం జరుగుతోందన్నారు. గ్రామ,వార్డు సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రతిపథకం కుడా ఎవ్వరికి మిస్‌కాకుండా,అవినీతికి తావులేకుండా పక్షపాతం లేకుండా అమలు జరుగుతోందన్నారు.చివరకు నాకు ఓటు వేయకపోయినా పర్వాలేదు వారికి మంచి జరగాలనే ఉద్దేశంతో,ప్రతి ఒక్కరికి పథకాలు అందడానికి గ్రామ,వార్డు,వాలంటీరుల వ్యవస్థ ఏర్పాటు చేసామన్నారు.అక్కడనుంచి చేయూత పథకం,ఏ పథకమైనా పేదలు కుడా పారిశ్రామికంగా వారి కాళ్లమీద వారు నిలబడడం, ఆ దిశలోనే అడుగులు ముందుకు వేస్తూ ఊతమిచ్చే విధంగా పథకాలన్ని చేపట్టామన్నారు. అవన్ని కూడా గ్రామ స్థాయి నుంచే మొదలు కావాలనే లక్ష్యంగానే చర్యలు చేపట్టామన్నారు. ఇందు కోసం మార్కెటింగ్‌లో ఇబ్బందులు పడకూడదని అమూల్‌ను, పీఅండ్‌జీ, రిలయన్స్, హిందుస్థాన్ లీవరు, ఐటిసి వంటి పెద్దపెద్ద సంస్థలను తీసుకుని వచ్చామన్నారు.చిన్న వ్యాపారాలు చేసుకునే వారు నష్టపోకుండా చూసామన్నారు.వైఎస్సార్ చేయూత ద్వారా దాదాపు 25లక్షల మహిళలకు ప్రయోజనం కలుగుతోందన్నారు. వారికి ఉపాధి కల్పన దిశలో అమూల్,హెచ్‌యుఎల్, ఐటీసీ, రిలయెన్స్, అల్లానా గ్రూపులతో అవగాహన ఒప్పందాన్ని చేసుకున్నామన్నారు. ఏటా రూ.18,750లు చొప్పున మహిళలకు మొత్తం రూ.75వేల సహాయం చేస్తామన్నారు. ఎస్సీ, ఎస్టీ,బీసీ మైనార్టీ మహిళల్లో 45-60 ఏళ్లవారికి ఆర్థిక చేయూతను ఇచ్చే దిశగా ఈ పథకం ఏర్పాటు చేసామన్నారు.

సూక్ష్మ, చిన్న, మధ్యస్థాయి పరిశ్రమలకు అండగా నిలిచింద న్నారు. ఈ ఎంఎస్ఎంఇ రంగానికి పెండింగ్‌లో వున్నపారిశ్రామిక రాయితీ రూ.1100కోట్లు ఇచ్చామన్నారు. ఈ రంగంలోను ఎస్సీ,ఎస్టీలకు ప్రత్యేక ప్రాధాన్యతను అందజేస్తోంది. పరిశ్రమల పట్ల ఆసక్తి ఉన్న ఎస్సీ,ఎస్టీ,బీసీ జౌత్సాహిక వేత్తలు బడుగు వికాసాన్ని వినియోగించుకో వాలన్నారు.

# 27న ఉద్యోగుల విశ్వరూపం చూపిస్తాం

## - ఎపి జెఎసి చైర్మన్ బండి శ్రీనివాసరావు

**విజయవాడ,ఫిబ్రవరి21,ప్రభాతవార్త ప్రతినిధి:** ఉద్యోగులంటే రాష్ట్ర ప్రభుత్వానికి కనీస గౌరవం లేదని ఏపీ జెఎసి చైర్మన్ బండి శ్రీనివాసరావు విమర్శించారు.ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య ఆధ్వర్యంలో స్థానిక ధర్నా చౌక్ వద్ద సమస్యల పరిష్కారం కోసం ఎంప్లాయిస్ ధర్నా చేసారు.ఈ సందర్భంగా బండి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యోగుల పట్ల మానవత్వం లేకుండా వ్యవహరిస్తోందన్నారు. తన ఉద్యోగ జీవితంలో ఎన్నడూ ఇలాంటి ప్రభుత్వాన్ని చూడలేదన్నారు. 12వ పిఆర్సీ కమీషన్‌ను ఏర్పాటు చేస్తున్నాం అని చెప్పి,దానికి కనీసం ఒక గదికుడా ఏర్పాటు చేయలేదన్నారు.



ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడంతో ఉద్యమ బాట పట్టామన్నారు. ఇప్పటి వరకు 11 జాయింట్ స్టాప్ కౌన్సిల్ సమావేశాలు జరిగినా, ఛాయ్, బిస్కట్లకే వాటిని పరిమితం చేసారు.ఈ నెల 27వ తేదిన విజయవాడ బీఆర్‌టీఎస్ రోడ్డులో నిర్వహించే 'చలో విజయవాడ' కార్యక్రమానికి ఉద్యోగులంతా తరలి రావాలన్నారు. మా సమస్యలను పరిష్కరించకపోతే ఆ రోజు ఈ ప్రభుత్వం ఉద్యోగుల విశ్వరూపం చూస్తోందన్నారు. ఉద్యోగుల డిమాండ్లలో ఏదీ అసంబద్ధం కాదన్నారు.మా హక్కులను మేము అడుగుతున్నామన్నారు.వీటి పట్ల జాయింట్ స్టాప్ కౌన్సిల్ సమావేశాల్లో కొందరు నాయకులు చేసే వ్యాఖ్యానాలు అవమానకరంగాను, చులకనగా మాట్లాడుతున్నారు. ప్రభుత్వాలు మారితే వీరిని పట్టించుకునే వారుండరన్నారు. ఉద్యోగులతో ఎలామాట్లాడాల్లో తెలియన సంస్కారంతో వారు వ్యవహరిస్తున్నారు.ఈనెల 27లోపునే ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించాలన్నారు.



బుధవారం కాన్పూర్‌లో భారత్ జోడోయాత్రలో పాల్గొన్న రాహుల్ గాంధీ

# రాష్ట్రానికి తీరనిద్రోహం చేసిన రెండు ప్రాంతీయపార్టీలు: పల్లంరాజు

**విజయవాడ(గన్నవరం), ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని రెండు ప్రాంతీయపార్టీలు రాష్ట్రానికి ప్రత్యేకహోదా తేవటంలోనే కాకుండా అన్ని రకాలుగాను రాష్ట్రానికి తీరని ద్రోహం చేసాయని కాంగ్రెస్‌పార్టీ ఎన్నికల మేనిఫెస్టో కమిటీ చైర్మన్ పల్లంరాజు ధ్వజమెత్తారు. విజయవాడలోని కాంగ్రెస్‌పార్టీ రాష్ట్రకార్యాలయంలో బుధవారం 2024 అసెంబ్లీ ఎన్నికల మెనిఫెస్టో కమిటీ రెండవ సమావేశం జరిగింది. ఈకార్యక్రమంలో పల్లంరాజు మాట్లాడుతూ విభజన కారణంగా నష్టపోయిన రాష్ట్రానికి రావాల్సిన నిధులు, విభజన హామీలను సాధించటంలో రెండుపార్టీలు విఫలం అయ్యాయని విమర్శించారు. రాష్ట్రానికి ప్రత్యేకహోదా తేలకపోయారని, మెడలు వంచు తానన్న ముఖ్యమంత్రి తానే మెడలు వంచాడని విమర్శల వర్షం కురిపించారు. రాష్ట్రరాజధాని ఏదో తెలియని దుస్థితి నెలకొని ఉండగా, రాష్ట్రంలోని రెండు పోర్టులను ప్రయివేటు పరం చేసారని ఆవేదన వ్యక్తం చేసారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం ఆపేసారని మండిపడ్డారు. ఆంధ్రుల ప్రాణత్యాగాలతో సాధించుకున్న విశాఖస్టీల్ ప్లాంటును అమ్మేసేందుకు కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు. జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రాన్ని ఆర్థికసంక్షోభంలోకి నెట్టారని విమర్శించారు.

రానున్న ఎన్నికల్లో కేంద్రం, రాష్ట్రంలోనూ కాంగ్రెస్‌పార్టీ అధికారం లోకి వస్తుందని జోస్యం చెప్పారు. కాంగ్రెస్‌పార్టీ మెనిఫెస్టో కమిటీ సభ్యులు, విద్యార్థులు, మహిళలు, రైతులు, పారిశ్రామికవేత్తలు, తదితరులు తమ సలహాలు సూచనలు ఇచ్చారని, సిపిఐ, సిపియంలు తమతో ఎన్నికల పొత్తులో ఉన్నా యని వారి సలహాలు సూచనలతో మానిఫెస్టోలో చేర్చాల్సిన అంశాలపై చర్చించి ఉమ్మడిమెనిఫెస్టో రూపొందించి దాని ఆమోదం కోసం అధిష్టానానికి పంపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్.తులసిరెడ్డి, జంగా గౌతం, ఉషానాయుడు, రమాదేవి, సాకే శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులపై బాష్పవాయు ప్రయోగం

>> ట్రాక్టర్ల సాయంతో రైతులు బారికేడ్లను తొలగించే ప్రయత్నం చేస్తుండగా టియర్‌గ్యాస్ ప్రయోగించారు. తాము శాంతియుతంగా నిరసన చేపడుతుంటే పోలీసులు రెచ్చగొడుతున్నారని రైతు సంఘాల నేతలు ఆరోపించారు. ఆదివారం జరిగిన చర్చల్లో ఐదేళ్ల కాంట్రాక్టుతో పప్పు ధాన్యాలు, పత్తి సహా పలు పంటలను కొనుగోలు చేస్తామని, ఈ బాధ్యతను సహకార సంఘాలకు అప్పగిస్తామని కేంద్ర ప్రతిపాధనను రైతు సంఘాల నేతలు తిరస్కరించారు. సోమవారం రాత్రి వరకు కేంద్ర ప్రతిపాదనపై చర్చించిన నేతలు కేంద్ర ప్రతిపాదనలు అసంబద్ధంగా ఉన్నాయని, దీనికి అంగీకరించబోమని తెలిపారు. అన్ని పంటలనూ కనీస మద్దతు ధరకు కొనాలని, కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. తమ డిమాండ్లు సాధించుకునే వరకు ఢిల్లీ సరిహద్దులనుంచి తిరిగి వెళ్లేదిలేదని భీష్మించారు. సరిహద్దుల్లోనే ఉంటూ ఢిల్లీలోకి వెళ్లేందుకు ప్రయత్నిస్తున్నారు. పార్లమెంట్ ఎదుట నిరసనలకు ఉద్యుక్తులయ్యారు. ఈ క్రమంలో బుధవారం కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి అర్జున్ ముండాతో ఐదో దఫా చర్చలకు రావాలంటూ రైతు సంఘాల నేతలకు పిలుపునిచ్చారు.

# పీచు మిఠాయిని నిషేధించే దిశగా ఎపి

**హైదరాబాద్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పీచుమిఠాయిని నిషేధించేందుకు సర్కారు నిర్ణయించినట్లు సమాచారం. ఇప్పటికే తమిళనాడు, పుదుచ్చేరిలో దీనిని నిషేధించడం తెలిసిందే. పీచుమిఠాయిలో క్యాన్సర్ కారక పదార్థాలు వున్నాయని ఆరోగ్య శాస్త్రవేత్తలతో పాటు వైద్య నిపుణులు హెచ్చరించిన దరిమిలా నమూనాలను సేకరించేందుకు ఎపి ఆరోగ్య శాఖ నిర్ణయించింది. పీచుమిఠాయిలో సింథటిక్‌తో పాటు అనుమతిలేని రంగులను ఉపయోగిస్తున్నారని నిపుణులు చాలాకాలంగా చెబుతున్నారు. ఇదే సమయంలో కృత్రిమ రంగుతో కూడిన పీచుమిఠాయిని తినడం కూడా సరికాదని వారంటున్నారు. దీంతో పాటు అపరిశుభ్ర వాతావరణంలో వీటిని తయారు చేస్తారని నిపుణులు అంటున్నారు. రాబోయే రోజుల్లో పండగలు వుండడంతో వీటి అమ్మకాలపై మొదట నియంత్రణ విధించేందుకు ఎపి సర్కారు నిర్ణయించింది. దీని తరువాత పూర్తిస్థాయిలో నిషేధం విధించనుందని సమాచారం.

# కాంగ్రెస్ గెలుపు తథ్యం

>> కాంగ్రెస్ తమ హక్కులపై కీలకంగా పోరాటం చేయాలని కోరుతూ వినతి పత్రం అందజేసారు.ఈ సందర్భంగా గిడుగు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో ప్రజలు కేంద్రంలో,రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టేందుకు సిద్దంగా ఉన్నారన్నారు. కాంగ్రెస్ మానిఫేస్టోలో మహిళలకు అత్యంత ప్రాధాన్యతను ఇస్తామన్నారు.మహిళలపై జరుగుతున్న నేరాలను అరికట్టే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.పాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకర పద్మశ్రీ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వేమిరెడ్డి గుడ్‌బై

>> కీలకంగా వ్యవహరించారు. స్వతహాగా సౌమ్యుడిగా పేరున్న వేమిరెడ్డి ఎన్నికల వేళ తన మార్కు రాజకీయానికి పదునుపెట్టి నమ్ముకున్న పార్టీని గట్టెక్కించడంలో చక్కగా పనిచేస్తారు. వైఎస్సార్ మరణానంతరం జగన్‌మోహన్‌రెడ్డికి అండగా వైఎస్సార్సీ అభివృద్ధికి శక్తివంచన లేకుండా పనిచేశారు. వేమిరెడ్డి తాజా నిర్ణయంతో వైఎస్సార్సీ కేడర్ ఆందోళనలో పడగా.. జిల్లా టిడిపి శ్రేణుల్లో నూతన ఉత్తేజం నింపింది. ఈ క్రమంలో పెద్ద ఎత్తున ఆయన అభిమానులు, టిడిపి కార్యకర్తలు నివాసానికి చేరుకుని వేమిరెడ్డికి మద్దతుగా నిలిచారు.

# 83% పోలింగ్ లక్ష్యం

>> చింది. ఈ సందర్భంగా మీనా మాట్లాడుతూ 2019 ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా 79.77 శాతం పోలింగ్ నమోదైం దన్నారు.జాతీయ స్థాయిలో 69 శాతం పోలింగ్ నమోదైందన్నారు. రాష్ట్రంలో త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో 83శాతం పైగా పోలింగ్ నమోదు అయ్యే విధంగా స్వీప్ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. రాష్ట్రంలోని ప్రతి పౌరునికి,ఓటరుకు ఎన్నికల ప్రక్రియపై సమగ్ర అవగాహన కలిగించి,రానున్న ఎన్నికల్లో వారిని పెద్ద ఎత్తున భాగస్వాములను చేసేందుకు రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో స్వీప్ కార్యక్రమాలను ప్రణాళికాబద్ధంగా అమలు చేయడం జరుగుతుందన్నారు.

# మా ప్రభుత్వంలో అభివృద్ధి పక్కా

>>వయ్య లాంటి వారు రావాలని పవన్ కల్యాణ్ ఆకాంక్షించారు. మంచి ప్రవర్తన వల్లే బాలయోగిని నేటికి అందరూ గౌరవిస్తారని అన్నారు. కుటుంబాలు విచ్ఛిన్నం చేసే వ్యక్తి జగన్ అని, ఈ విష సంస్కృతి ఆయన ఇంట్లో నుంచే వచ్చిందని అన్నారు.సొంత చెల్లెలికే ఆస్తి ఇవ్వని వ్యక్తి మనకు ఏమీ చేస్తారని ప్రశ్నించారు. తాను ఎవర్నైరా నమ్మితే చిత్తశుద్ధితో నమ్మకంగా ఉంటానని అన్నారు. అందరితో కలిసి ఉమ్మడి లక్ష్యం సాధించాలని కోరుకుంటున్నానని అన్నారు. డబ్బులతో ఓట్లు కొనని రాజకీయం గురించి తాను ఏపుడు చెప్పలేదని, అలాంటివ్యవస్థ జరుగుతుంటే చూస్తూ ఉండిపోతున్నానని అన్నారు. ఓట్లు కొనని రాజకీయాలు రావాలని కోరుకుంటున్నానని అన్నారు. జనసేనకు ధైర్యం ఉంది, పోరాటం చేస్తాం, అంకిత భావంతో పనిచేస్తాం, ఎన్నికల్లో మాత్రం ఓట్లు వేయించుకోవడం మనకు తెలియలేదని అన్నారు. అందుకే ఈ సారి ఓట్లు చీలకూడదని పిలుపును ఇచ్చానని అన్నారు. రెండు చోట్ల ఓడిపోయినా నేను పార్టీని నడుపుతున్నానని అన్నారు. ఒకడు ధైర్యంతో వెన్ను నిలబడితే వెయ్యి మంది మరింత ధైర్యంతో వెన్నులను నిలబడతారనే విషయాన్ని గుర్తు పెట్టుకోవాలని అన్నారు. తాను ఎవరికైనా మాట ఇస్తే దానికి కట్టుబడే ఉంటానని అన్నారు. గత ఎన్నికల్లో ఓడిపోయాక మరింత బలపడ్డానని చెప్పారు. జగన్ సిద్ధం, సిద్ధం అని పదేపదే చెబుతున్నారని,మీరు సిద్ధంఅంటే మేము యుద్ధమే అంటామని పవన్ కల్యాణ్ అని అన్నారు. మోడీ అంటే తనకు ఎంతో ఇష్టమని అన్నారు. మహిళలు రాజకీయాల్లో చురుగ్గా ఉండాలని, 2029 నాటికి 33 శాతం రిజర్వేషన్లు అమలులోకి వస్తుంది కనుక మహిళలు కీలకపాత్ర పోషించే అవకాశాలు ఉన్నాయనే విషయాన్ని గుర్తు చేశారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు కోటికలపూడి గోవిందరావు (చినబాబు), పార్టీ ముఖ్య నాయకుడు కనకరాజు సూరి తదితరులు ఉన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 22-02-2024, గురువారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మాఘ మాసం, ఉత్తరాయనం
శిశిర ఋతువు, శుక్లపక్షం
త్రయోదశి మ.1.22,పుష్యమి సా.4.42
వ.తె.6.57-ఉ.8.44, దు.ఉ.10.33-11.20
2) మ.3.13-4.00, శతభిష కార్తె
శుభసమయం ఉ.7.45-8.20
రాహుకాలం-మ.1.30-3.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** మీ నేర్పుతో ప్రతిభాపాటవాలతో అందరినీ ఆకట్టుకుంటారు. దైవదర్శనం.

**వృషభం :** ముఖ్యమైన వ్యక్తి తన సహకారాన్ని మీకు అందిస్తారు. మనశ్శాంతిని కలిగి ఉంటారు.

**మిథునం :** వ్యాపారస్తులకు అనుకూలంగా ఉంటుంది. పొదుపు పథకాలను పాటిస్తారు.

**కర్కాటకం :** వృత్తి యందు మీకు అవసరమైన వసతులను ఏర్పరచుకుంటారు. ధనలాభం.

**సింహం :** ఆహార విషయంలో తగు జాగ్రత్తలు పాటించవలసి ఉంటుంది. ప్రయాణాలు లాభించవు.

**కన్య :** సహోదర వర్గంతో ఏర్పడిన విభేదాలను సామరస్యంగా పరిష్కరించుకుంటారు.

**తుల :** ముఖ్యమైన కార్యక్రమాలలోఆటంకాలు తొలగిపోతాయి. ధనలాభం.

**వృశ్చికం :** సంతాన విషయమై దీర్ఘాలోచనలు సాగిస్తారు. మానసిక ప్రశాంతత లభిస్తుంది.

**ధనుస్సు :** కొత్తవారిని నమ్మి కీలకమైన బాధ్యతను వారికి అప్పగిస్తారు. వాహన యోగం.

**మకరం :** ముఖ్యమైన వస్తువులు సరియైన సమయంలో కనబడక కలవరపడతారు.

**కుంభం :** కోర్టు వ్యవహారాలు వాయిదా పడతాయి. చర్చలు ఫలవంతంగా సాగుతాయి.

**మీనం :** వ్యాపార విస్తరణపైన ప్రధానంగా దృష్టిని సారిస్తారు. కాంట్రాక్టులు, లాభిస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:21/02/24

DAY - SINGAM SERIES Dr No:227
1st Prize Rs.100000/- 738599
2nd Prize Rs.7000/- 80317
3rd Prize Rs.3500/-
00658 00720 17204 21876 74822
77912 80132 85941 96551 99060
4th Prize Rs.200/-
3185 3590 3917 3989 5505 6002 6893
7506 9534 9938
5th Prize Rs.100/-
0298 0467 0849 2085 2829 4210 5016
5921 6303 8336
6th Prize Rs.50/-
0015 1235 3092 4580 5774 7390 9177
0020 1399 3177 4644 6138 7518 9207
0021 1452 3440 4662 6223 7527 9278
0112 1607 3459 4760 6342 7689 9284
0403 1663 3475 4785 6514 7849 9340
0459 1673 3714 4918 6673 7866 9812
0623 1938 3878 4934 6715 7875 9848
0759 1988 4068 5207 6736 7995 9898
0771 2007 4318 5232 6861 8079 9939
0847 2095 4400 5364 6964 8158 9980
0909 2412 4403 5374 7067 8189
0913 2461 4427 5467 7105 8194
1046 2495 4443 5473 7203 8278
1204 2855 4490 5491 7309 8603
1234 2881 4565 5701 7342 9078

DAY - KUIL SERIES Dr No:227
1st Prize Rs.100000/- 168120
2nd Prize Rs.7000/- 00268
3rd Prize Rs.3500/-
07840 14444 32823 37886 50651
53086 58263 61948 83963 88659
4th Prize Rs.200/-
0854 3208 4219 4231 6998 7424 7518
7556 7901 8444
5th Prize Rs.100/-
0067 1209 1395 5618 5970 6635 7638
8134 8517 8584
6th Prize Rs.50/-
0145 1939 3141 4532 6012 7614 9145
0154 1961 3147 4570 6085 7684 9156
0224 2134 3302 4737 6117 7730 9180
0449 2161 3356 4963 6254 8089 9271
0567 2201 3486 4978 6470 8195 9400
0927 2280 3515 5101 6788 8278 9450
0946 2388 3617 5421 6889 8455 9697
0961 2427 3627 5571 6911 8550 9760
1409 2443 3671 5596 7029 8578 9868
1593 2535 4052 5667 7230 8595 9915
1723 2547 4060 5692 7362 8630
1750 2555 4152 5720 7386 8800
1751 2989 4287 5752 7478 8835
1786 3042 4372 5768 7494 8900
1837 3078 4515 5846 7545 9032

ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:21/02/24

DAY - ROSA SERIES Dr No:227
1st Prize Rs.100000/- 466203
2nd Prize Rs.7000/- 80220
3rd Prize Rs.3500/-
18895 23565 23656 39577 40175
46004 46627 49677 50741 79872
4th Prize Rs.200/-
0266 2490 2507 2886 3073 4400 5913
5919 8358 8734
5th Prize Rs.100/-
0473 3190 4844 6016 7165 7390 7542
7878 9172 9903
6th Prize Rs.50/-
0065 2428 3102 4192 5690 7429 9189
0393 2430 3165 4395 5711 7468 9232
0428 2606 3248 4430 5734 7619 9278
0744 2644 3276 4483 5793 7669 9334
0746 2680 3277 4612 5850 7670 9465
0752 2692 3320 4684 6041 7745 9549
0838 2729 3423 4726 6115 7860 9816
0971 2793 3426 4752 6189 8017 9940
0979 2802 3499 4790 6440 8145 9966
1051 2859 3630 4839 6504 8365 9999
1111 2879 3696 4993 6653 8559
1303 2914 3732 5373 6961 8585
2051 3011 3756 5428 7007 8800
2213 3016 3809 5467 7317 8962
2387 3061 4051 5486 7359 9038

DAY - DEAR SERIES Dr No:227
1st Prize Rs.100000/- 883743
2nd Prize Rs.7000/- 52612
3rd Prize Rs.3500/-
02912 21810 34740 40257 43685
44064 48162 77839 78045 90224
4th Prize Rs.200/-
0217 0349 0381 0798 1758 3301 4670
7422 9373 9606
5th Prize Rs.100/-
1667 2090 2925 3208 4101 5332 6389
6447 7329 8106
6th Prize Rs.50/-
0260 1844 3587 4839 6633 7899 9466
0279 1973 3877 5051 6797 8048 9487
0282 1975 3967 5071 6862 8267 9574
0316 2103 4009 5133 6868 8280 9605
0463 2109 4222 5278 6906 8306 9745
0501 2443 4254 5477 7253 8325 9751
0539 2453 4278 5587 7270 8500 9784
0661 2511 4280 5798 7368 8630 9839
0754 2687 4287 5887 7423 8875 9914
0765 2997 4472 5990 7499 8893 9969
0900 3150 4500 6225 7534 8939
1017 3345 4565 6263 7616 8950
1262 3431 4694 6271 7624 9008
1271 3506 4812 6487 7770 9313
1381 3579 4831 6570 7864 9457

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:21/02/24

DAY - THANGAM SERIES Dr No:227
1st Prize Rs.100000/- 972356
2nd Prize Rs.7000/- 76524
3rd Prize Rs.3500/-
02816 03006 10448 37892 58192
58894 65090 80310 87576 91895
4th Prize Rs.200/-
0989 1393 1415 2217 2649 3280 4690
6713 9593 9675
5th Prize Rs.100/-
0190 0663 1302 1324 4273 5062 7644
8181 8608 9633
6th Prize Rs.50/-
0013 1428 2790 5059 6379 8062 9334
0179 1454 3148 5137 6512 8132 9427
0218 1553 3209 5204 6567 8184 9445
0240 1641 3362 5485 6666 8190 9493
0294 1683 3437 5518 6998 8356 9601
0309 1761 3448 5550 7260 8470 9608
0372 1818 3509 5559 7289 8510 9663
0404 1863 3608 5562 7433 8602 9795
0613 2274 4081 5570 7510 8848 9802
0617 2292 4191 5680 7528 9025 9943
0718 2340 4282 5706 7534 9072
0951 2421 4448 5854 7544 9113
1025 2488 4574 5931 7597 9192
1132 2524 4663 6074 7690 9211
1292 2675 4809 6257 8004 9222

DAY - VAIRAM SERIES Dr No:86
1st Prize Rs.50000/- 638376
2nd Prize Rs.7000/- 51704
3rd Prize Rs.3500/-
10892 11550 34752 55971 59459
79789 83103 89313 94015 94517
4th Prize Rs.200/-
0050 0146 4098 5964 7162 7724 8513
8866 9382 9791
5th Prize Rs.100/-
0162 1648 1660 3716 4662 7822 7835
7947 9058 9525
6th Prize Rs.50/-
0011 1692 2954 4699 6009 7797 9386
0039 1750 2969 4738 6067 7935 9494
0155 1811 3029 4883 6165 8007 9581
0161 1817 3348 5008 6457 8020 9662
0248 1950 3388 5080 6563 8129 9692
0349 2009 3466 5329 6576 8152 9711
0446 2222 3533 5373 6584 8221 9925
0551 2316 3563 5398 6717 8229 9957
0607 2323 3855 5460 6817 8243 9985
0618 2497 3892 5562 6883 8423 9986
0637 2516 3940 5600 6932 8460
0745 2674 4107 5630 7227 8782
1115 2745 4161 5669 7249 8849
1377 2915 4337 5931 7428 8973
1621 2934 4368 5959 7678 9332

NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:21/02/24

DAY - NALLANERAM SERIES Dr No:227
1st Prize Rs.50000/- 225285
2nd Prize Rs.7000/- 40266
3rd Prize Rs.3500/-
01138 01738 03760 13686 13975
17807 20341 31919 85365 89789
4th Prize Rs.200/-
1139 1174 2427 2597 4197 5162 5252
7750 7947 8931
5th Prize Rs.100/-
0824 2332 3277 4565 4638 5632 7747
8403 8768 9517
6th Prize Rs.50/-
0136 2389 3427 5309 6624 7885 9195
0441 2480 3470 5522 6684 7888 9248
0468 2484 3610 5662 6722 8042 9315
0778 2505 3732 5681 6725 8139 9398
0919 2616 3742 5713 6799 8183 9419
1058 2646 3896 5835 6841 8226 9562
1166 2729 4047 6024 7060 8254 9591
1200 2831 4205 6073 7156 8579 9595
1328 2909 4252 6202 7219 8580 9920
1339 2940 4430 6255 7558 8604 9983
1512 2948 4803 6272 7616 8614
1757 3032 4830 6283 7735 8648
1903 3091 5026 6300 7760 8891
2163 3164 5041 6390 7794 8969
2347 3196 5168 6460 7800 9174

DAY - MANI SERIES Dr No:86
1st Prize Rs.50000/- 351200
2nd Prize Rs.7000/- 35060
3rd Prize Rs.3500/-
09977 12244 20202 47353 58514
67648 68046 70331 97136 98286
4th Prize Rs.200/-
2189 2665 3515 3791 5000 6705 7277
7559 7772 8416
5th Prize Rs.100/-
0851 2198 2666 3808 5104 5229 5511
6089 6527 7564
6th Prize Rs.50/-
0080 1576 2998 3835 5251 6404 8614
0208 1582 3015 3966 5574 6455 8649
0231 1767 3026 3995 5577 6562 8992
0562 1784 3077 4118 5643 6662 9108
0569 1884 3087 4402 5666 6752 9355
0814 1906 3166 4589 5778 6912 9489
0832 1946 3185 4598 5819 7031 9563
0923 2001 3209 4723 5876 7065 9600
0945 2083 3210 4729 6103 7269 9612
1127 2457 3222 4903 6141 7489 9692
1171 2487 3226 4914 6194 7503
1242 2495 3574 4934 6209 7645
1245 2526 3693 4994 6294 7788
1499 2588 3712 5049 6352 8072
1508 2884 3714 5162 6362 8451

KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:21/02/24

DAY - KUMARAN SERIES Dr No:227
1st Prize Rs.50000/- 558245
2nd Prize Rs.7000/- 42706
3rd Prize Rs.3500/-
10020 13119 17440 24172 34104
55483 57233 70635 71207 94810
4th Prize Rs.200/-
0659 2072 2195 2368 2559 6410 6750
6986 7025 8800
5th Prize Rs.100/-
0754 1091 1893 2561 2647 3422 4829
7197 7536 8432
6th Prize Rs.50/-
0071 1443 2761 4436 6147 7228 8919
0196 1521 3039 4860 6413 7246 8983
0274 1546 3164 4957 6454 7343 9266
0611 1577 3171 5174 6518 7368 9293
0656 1683 3296 5214 6594 7520 9296
0662 1818 3348 5438 6630 7531 9440
0829 1884 3469 5490 6667 7569 9470
0844 1923 3538 5525 6719 7656 9495
0868 1973 3588 5798 6741 7719 9676
0895 1991 3852 5844 6752 7775 9699
1006 2280 3872 5896 6837 7979
1113 2421 3914 5947 6899 8172
1199 2465 3943 6085 6927 8207
1425 2588 3996 6093 6973 8542
1427 2624 4022 6101 7117 8654

DAY - VISHNU SERIES Dr No:227
1st Prize Rs.50000/- 356116
2nd Prize Rs.7000/- 42380
3rd Prize Rs.3500/-
30132 43585 44072 51801 61251
65279 71411 71646 74009 95109
4th Prize Rs.200/-
0766 1919 2280 2837 2887 5253 7066
7158 7619 9776
5th Prize Rs.100/-
0271 3296 4094 4131 5515 5534 5551
9240 9477 9871
6th Prize Rs.50/-
0001 1480 3393 4199 5650 7436 8881
0224 1675 3474 4233 5958 7510 8956
0284 1832 3523 4361 5980 7514 9162
0310 1889 3524 4430 6197 7592 9343
0452 2030 3528 4527 6244 7642 9453
0627 2040 3625 4539 6475 7796 9582
0650 2245 3646 4717 6533 7957 9624
0712 2503 3661 4911 6588 8032 9661
0776 2575 3688 4949 6725 8053 9850
1139 2718 3871 4972 6877 8321 9994
1183 2721 3896 5019 6983 8369
1199 2848 3917 5213 7020 8471
1250 2866 4014 5242 7026 8653
1266 3156 4138 5307 7106 8768
1376 3218 4144 5542 7193 8837

SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:21/02/24

SWARNALAXMI SERIES Dr No:227
1st Prize Rs.50000/- 952921
2nd Prize Rs.7000/- 85441
3rd Prize Rs.3500/-
17442 28409 28641 39465 41969
52129 63772 74728 85916 96166
4th Prize Rs.200/-
0605 2089 2650 3389 3489 4321 4526
6001 7348 9500
5th Prize Rs.100/-
2783 3157 3349 4046 6039 7292 7625
7834 8193 8972
6th Prize Rs.50/-
0069 1412 3327 4955 6658 7733 8944
0326 1531 3419 4986 6693 8047 9042
0628 1560 3566 5065 6737 8059 9295
0694 1708 3567 5253 6769 8095 9455
0697 1718 3761 5297 6814 8135 9565
0998 1868 3832 5358 6896 8166 9636
1142 1945 3968 5694 7102 8191 9707
1198 1968 3998 5792 7103 8218 9752
1233 2290 4122 5864 7429 8439 9980
1267 2297 4451 6069 7462 8668 9999
1301 2309 4460 6119 7508 8684
1305 2620 4742 6201 7642 8718
1323 2859 4806 6326 7667 8722
1387 3238 4887 6466 7684 8777
1407 3260 4952 6592 7712 8878

DAY - LION SERIES Dr No:86
1st Prize Rs.50000/- 262315
2nd Prize Rs.7000/- 95861
3rd Prize Rs.3500/-
16611 27424 38589 49115 49783
51150 62628 62985 73144 84686
4th Prize Rs.200/-
0072 0077 0724 1573 2028 2294 5644
5906 6136 7516
5th Prize Rs.100/-
0609 1127 1180 1784 2058 3166 4503
5028 6382 8281
6th Prize Rs.50/-
0149 1548 2698 4663 6458 7830 9130
0237 1674 2725 4819 6462 7882 9146
0474 1686 2789 5203 6582 8005 9196
0517 1761 2848 5371 6596 8034 9402
0518 1778 3272 5418 6740 8102 9455
0566 1910 3587 5529 6752 8321 9484
0595 1954 3806 5819 6797 8350 9651
0729 2247 3925 5956 6901 8499 9693
0769 2255 4010 6012 7087 8878 9746
0882 2286 4159 6019 7121 8981 9959
0975 2320 4195 6034 7158 9064
1039 2385 4210 6305 7266 9069
1248 2424 4227 6317 7349 9073
1443 2574 4290 6334 7373 9104
1515 2602 4338 6373 7692 9110

22-2pg3exHMNWJQETBPGOL.qxd:22-2pg3exHMNWJQETBPGOL.qxd 1/1/02 7:08 AM Page 1



## ఎస్‌జిటి పోస్టులకు బిఇడి అభ్యర్థుల అనుమతిపై స్టే

**విజయవాడ,ఫిబ్రవరి21,ప్రభాతవార్త ప్రతినిధి:** సెకండరీ గ్రేడ్ టీచర్స్(ఎస్‌జీటీ) పోస్టుల భర్తీకి బీఈడీ అభ్యర్థుల అనుమతిపై ఏపీ హైకోర్టు స్టే బుధవారం విధించింది.బీఈడీ అభ్యర్థులను ఎస్‌జీటీ పోస్టులకు అనుమతించడంపై సుప్రీం కోర్టు నిబంధనలకు విరుద్ధమని ఈ కేసులో పిటీషనర్ బొల్లా సురేష్,మరి కొందరు పిటిషనర్లు దాఖలు చేసారు. పిటిషనర్ తరపున న్యాయవాది జడ శ్రవణ్‌కుమార్ వాదిస్తూ హైకోర్టు దృష్టికి ఎస్‌జిటి పోస్టులకు బిఈడీల నియామకం సరికాదని సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును తీసుకుని వెళ్ళారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం వల్ల డీఎడ్ అభ్యర్థులు తీవ్రంగా నష్టపోతున్నారని కోర్టుకు తెలిపారు. ఎన్‌సీఈటీ నిబంధనలకు ఇది పూర్తి వ్యతిరేకమన్నారు.ఈ వాస్తవాన్ని పక్కన పెట్టి రాష్ట్ర ప్రభుత్వం ఎన్‌సీఈటీ నిబంధనల పట్టించుకోకుండా ఉపాధ్యాయ ఖాళీల భర్తీ ప్రక్రియ చేపట్టిందన్నారు.ఎస్జీటీ అభ్యర్థులు తక్కువగా ఉన్న కారణంగానే బీఈడీ అభ్యర్థులను అనుమతించాల్సి వస్తోందని ప్రభుత్వ తరపున అడ్వోకేట్ జనరల్ శ్రీరామ్ వాదనలు విన్పించారు.అర్హత సాధించిన బీయిడీ అభ్యర్థులు రెండేళ్ళ బ్రిడ్జి కోర్సు చేసిన తరువాతే ,బోధనకు అనుమతిస్తామన్నారు. సుప్రీం కోర్టు నిబంధనలకు వ్యతిరేకంగా నోటిఫికేషన్ ఎలా ఇస్తారు,బ్రిడ్జి కోర్సుకు చట్టబద్ధ ఏముందని ఏజీని న్యాయస్థానం ప్రశ్నించింది.ఈ కేసులో నోటిఫికేషన్ నిలుపుదల ఉత్తర్వులు ఇచ్చేందుకు ఉన్న అవకాశాలను వినియోగించు కోమంటారా ? అని ధర్మాసనం ప్రశ్నించింది,ఈ అంశంపై ,ప్రభుత్వ వివరణ తీసుకునేందుకు ఒక్క రోజు సమయం కావాలని ఏజీ కోర్టును అభ్యర్థించారు.దానిపై విచారణను ఇవాళ నిర్వహించిన విచారణ సందర్భంలో రాష్ట్ర ప్రభుత్వం తరపున అడ్వొకేట్ జనరల్ శ్రీరామ్ ఉన్నత న్యాయస్థానానికి తెలిపారు.ఎస్‌జీటీ పోస్టుల భర్తీకి సుప్రీం కోర్టు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించడం సరికాదని హైకోర్టు వ్యాఖ్యానించింది.బీఈడీ అభ్యర్థులను అనుమతించే రూల్‌పై బుధవారం స్టే విధించింది.



## రాష్ట్రంలోని 28 బిసి కులాలను ఒబిసి జాబితాలో చేర్చాలి

### జాతీయ బిసి కమిషన్ చైర్మన్ ఎంపి.ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్,ఫిబ్రవరి 21,ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్‌లోని 28 బిసికులాలను ఓబిసి జాబితాలో చేర్చాలని రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య జాతీయ బిసి కమిషన్ చైర్మన్ హన్సరాజ్ గంగారాంను కోరారు. ఈమేరకు బుధవారం ఢిల్లీలోని చైర్మన్ కార్యాలయంలో మర్యాద పూర్వంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సంరద్భంగా కృష్ణయ్య మాట్లాడతూ 28బిసి కులాలను ఓబిసిలో చేర్చాలని 2023లోనే ప్రభుత్వం తరపున జాబితా పంపించినా నేట వరకు కార్యరూపం దాల్చకపోవడం బాదాకం మన్నారు. చైర్మన్ జాబితాను పరిశీలించి చర్యలు తీసుకోవాలన్నారు.కేంద్రబడ్జెట్‌లో బిసిల అభివృద్ధికి రెండులక్షల కోట్లు పెంచేలా చర్యలు తీసుకోవాలని, ఫీజు రియంబర్స్‌మెంట్ ,స్కాలర్‌షిప్ పథకం దేశమంతటా అమలు చేసేలా కేంద్రానికి సిఫార్స్ చేయాలని కోరారు. చైర్మన్‌ను కలిసినవారిలో ఆంధ్రప్రదేశ్ బిసి కమిషన్ మెంబర్ ఎన్.మారేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ తెచ్చిన రిజర్వేషన్లతోనే రాజకీయాల్లో మహిళలు ముందుకు

**- ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి**
**- రాష్ట్రంలో దిశ చట్టం కాగితాలకే పరిమితం.. మహిళలు స్వేచ్ఛగా బయట తిరిగే స్థితి లేదు !!**



మహిళా సదస్సులో ప్రసంగిస్తున్న ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి

**కుప్పం, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త** దివంగత సిఎం ఎన్టీఆర్ స్థానిక సంస్థల ఎన్నికల్లో తీసుకొచ్చిన రిజర్వేషన్లతోనే నేడు మహిళలు రాజకీయాల్లో ముందుకు సాగుతున్నారని ప్రతిపక్ష నేత చంద్రబాబునాయుడు సతీమణి, ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి పేర్కొన్నారు. బుధవారం నిజం గెలవాలి కార్యక్రమంలో భాగంగా శాంతిపురంలో జరిగిన కుప్పం మహిళలతో ఆడబిడ్డలకు ఆర్థికస్వేచ్ఛ అంశంపై ముఖాముఖి కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రసంగించారు. రాష్ట్రంలో దిశ చట్టం కాగితాలకే పరిమితమైందన్నారు. మహిళలపై అత్యాచారాల్లో దేశంలోనే ఏపి నెంబర్‌వన్‌గా మారిందన్నారు. చంద్రబాబు పాలనలో మహిళలు ధైర్యంగా బయటకు తిరిగేవారని నేడు జగన్ పాలనలో అది లేదన్నారు. వైఎస్సార్సీ పాలనలో మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాల గురించి చెప్పాల ంటే సంవత్సరాలు సరిపోవని వ్యాఖ్యలు చేశారు. గతంలో స్త్రీని ఓ అబలగా చూస్తూ వంటింటికే పరిమితం చేసేవారన్నారు. అలాంటి స్త్రీ లకు గౌరవం, ధైర్యం, హక్కులు ఇచ్చి మహిళలను సమాజంలో తీసుకొచ్చిన వ్యక్తి దివంగత ఎన్టీఆర్ అన్నారు. 1986లోనే మహిళలకు ఆస్తి హక్కు కల్పించారన్నారు. తిరుపతిలో మహిళలకు పద్మావతి వర్సిటీ స్థాపించారన్నారు.చంద్రబాబు నాయుడు సిఎంగా ఉన్నపుడు ప్రతి కి.మీ.లకు ఓ ప్రైమరీ, మూడు కి.మీ.లకు అప్పర్ ప్రైమరీ, ఐదు కి.మీ.లకు ఓ హైస్కూల్, వీటితో పాటు డిగ్రీ, ఇంజనీరింగ్, మెడికల్ కాలేజీలు తెచ్చారన్నారు. చంద్రబాబు తెచ్చిన ఐటితో యువత మంచి ఉద్యోగాల్లో స్థిరపడగా వారి కుటుంబాలు బాగున్నాయన్నారు. 1997లో చంద్రబాబు బాలికా శిశుసంరక్షణ పథకం కల్పించి ఆడపిల్ల పుడితే ఐదువేలు బ్యాంకు ఖాతాల్లో వేశారన్నారు. 8-10తరగతుల బాలికలకు ఉచిత సైకిళ్లు ఇచ్చారన్నారు. దళిత మహిళ ప్రతిభాభారతినిని స్పీకర్‌గా చేశారన్నారు. గతంలో దీపం, డ్వాక్రారుణమాఫీ, పసుపుకుంకుమ, తల్లిబిడ్డ ఎక్స్‌ప్రెస్, పెళ్లికానుక వంటి పథకాలు అమలు చేశారన్నారు. మరలా అధికారంలో వస్తే తల్లికి వందనం కింద ప్రతి విద్యార్థికి ఏటా 15వేలు, మహిళలకు మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, 18-59 ఏళ్ల మహిళలకు ప్రతినెలా రూ 1500లు అందించడం జరుగుతుందన్నారు. మహిళలను మాయ చేసేందుకు ఏదో ఒకటి చేస్తున్నామని చెప్పుకోవడానికే దిశ చట్టాన్ని జగన్ అమలు చేస్తున్నారన్నారు. అదే చంద్రబాబు సిఎంగా ఉంటే ఇలా జరిగేది కాదన్నారు. భవిష్యత్తులో మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని కోరారు. ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ చంద్రబాబు అక్రమ అరెస్ట్ సమయంలో అశువులు బాసిన కార్యకర్తల కుటుంబాలను భువనమ్మ ఆదుకుని ఆర్థికసాయం అందించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు.

మహిళలను ఆర్థికంగా నిలబెట్టిన వ్యక్తి చంద్రబాబు అన్నారు. కుప్పంలో పాడి పరిశ్రమ విరాజిల్లుతోందంటే అందుకు చంద్రబాబే కారణమన్నారు. పూలు, పళ్లు, డ్రిప్ ద్వారా పంటలు, ఇజ్రాయిల్ టెక్నాలజీతో వ్యవసాయాన్ని ప్రోత్సహించారన్నారు. మహిళలు చంద్రబాబును ఆశీర ్వదించాలని కోరారు. అనంతరం శాంతిపురం, రామకుప్పంలలో నారా భువనేశ్వరి అన్న క్యాంటీన్లను ప్రారంభించారు.

కార్యక్రమంలో ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ, మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు, ఇన్‌చార్జ్ పిఎస్ మునిరత్నం, పార్టీ పరిశీలకుడు గాజుల ఖాదర్‌బాషా, చంద్రబాబు కార్యదర్శి మనోహర్, రాష్ట్ర నేత డా॥ బిఆర్ సురేష్‌బాబు, తెలుగుమహిళ జిల్లా అధ్యక్షురాలు అరుణ, స్థానిక నేతలు పాల్గొన్నారు.



అంబాజీపేటలో వలంటీర్లకు అభినందన కార్యక్రమంలో తనకు జరిగిన అవమానాన్ని పార్టీ నాయకులకు చెప్తున్న మహిళా వలంటీర్

## అధిష్ఠానం అభినందనమంటే.. పార్టీ నాయకుడు అభ్యంతరమంటున్నాడు..

### మహిళా వలంటీర్‌పై వైఎస్సార్సీ నాయకుడు చిందులు
### బోరున విలపించిన మహిళా వలంటీర్..
### సేవా అవార్డు అందుకునేందుకు నిరాకరణ

**అంబాజీపేట,ఫిబ్రవరి 21,ప్రభాతవార్త** వైసీపీ మానస పుత్రికగా విరాజిల్లుతున్న వాలంటరీ వ్యవస్థపై ఆ పార్టీకి చెందిన నాయకులే చిందులు తొక్కుతున్నారు.పార్టీ అధిష్ఠానం అభినందనమంటే పార్టీ నాయకుడు అభ్యంతరమంటున్నాడు.డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేటలో బుధవారం జరిగిన వాలంటరీకి అభినందనం కార్యక్రమంలో మాచవరం-3 గ్రామ సచివాలయ మహిళా వాలంటరీపై ఆ పార్టీ నాయకుడే చిందులు తొక్కడంతో ఆమె బోరున విలపించింది.సేవామిత్ర పత్రంను అందుకునేందుకు వేదిక వద్దకు వెళితే పార్టీ నాయకుడు కోపంగా దూషించాడని,మీరు పిలిస్తేనే వేదిక వద్దకు వచ్చామని,మీరిచ్చే సేవా పత్రం అక్కర్లేదని నిరాకరించి,తనపై కేకలు వేసిన వ్యక్తి క్షమాపణ చెప్పాలని వెళ్ళిపోతుండగా సచివాలయం-3 ఉద్యోగి సర్ధిచెప్పి సేవాపత్రంను ఆమెకు అందజేసారు.మహిళా వాలంటీరీయైన తన కుమార్తెపై సొంతపార్టీ నాయకుడే చిందులు వేయడంతో అదే పార్టీకి చెందిన మహిళా వాలంటరీ తండ్రి ర్యాలి శ్రీనివాస వడయార్ పార్టీ నాయకులపై కోపోద్రిక్తుడయ్యారు.వేళాపాలా లేకుండా నిరంతరం ప్రజాసేవ చేస్తున్న వాలంటరీ వ్యవస్థపై వైసీపీ అధిష్ఠానం ప్రశంసలు కురిపిస్తుండగా పార్టీ నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారని,ఇదే విషయం ప్రతిపక్ష పార్టీలకు విమర్శల ఆయుధంగా మారుతుందన్నారు.మహిళా వాలంటరీకి అభినందనసభలో జరిగిన అవమానాన్ని పార్టీ నియోజకవర్గ పెద్దల ద్వారా పార్టీ అధిష్ఠానం దృష్ఠికి తీసుకువెళతానని శ్రీనివాస వడయార్ కేకలువేసారు.పార్టీ మండల నాయకులు సర్ధిచెప్పడంతో తండ్రి,కూతుళ్ళు శాంతించారు. అంతకుముందు వాలంటీరీలకు సేవావజ్ర, సేవారత్నఅవార్డులు అందజేసిన పి.గన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు,నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జి విప్పర్తి వేణుగోపాలరావులు వాలంటరీలు అందిస్తున్న సేవలను కొనియాడుతూ అవార్డులను అందజేసి,వెళ్ళిపోయారు.అనంతరం ఈ ఘటన వెలుగు చూడడంతో ఎమ్మెల్యే చిట్టిబాబు,ఇన్‌చార్జి వేణుగోపాలరావులకు దృష్ఠికి వెళ్ళలేదని ఆ పార్టీ నాయకులు చెప్పారు.

## చంద్రబాబుకు రెస్ట్ ఇచ్చి కుప్పంలో నించోవాలనుంది

**- నారా భువనేశ్వరి సరదా వ్యాఖ్యలు**

- ఆపై హ్యాపీగా ఉన్నా .. రాజకీయాలకు దూరంగానే ఉంటానని ప్రకటన !!

**కుప్పం, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త** ప్రతిపక్ష నేత నారా చంద్రబాబునాయుడు సతీమణి, ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి నిజం గెలవాలి పర్యటనలో భాగంగా బుధవారం శాంతిపురంలో జరిగిన మహిళాగోష్ఠి సదస్సులో ఆమె సరదాగా వ్యాఖ్యలు చేశారు. కుప్పంకు రాగానే తన మనసులోనుంచి ఓ కోరిక వచ్చిందని పేర్కొన్నారు. 35 ఏళ్లుగా చంద్రబాబుపై నమ్మకంతో గెలిపిస్తున్నారు. చంద్రబాబుకు రెస్ట్ ఇచ్చి తాను నించోవాలనుంది అని నవ్వుతూ వ్యాఖ్యలు చేశారు. అనంతరం చంద్రబాబు కావాలంటే చేతులు పైకెత్తండి.. నేను కావాలంటే చేతులు పైకి ఎత్తండి అంటూ పేర్కొనా న్నరు. దీనికి ఇద్దరూ కావాలని సదస్సుకు హాజరైన యువతులు, మహిళలు పేర్కొన్నారు. అనంతరం భువనేశ్వరి మాట్లాడుతూ ఎప్పుడూ సీరియస్ చర్చలే కాదు సరదాగా అప్పుడప్పుడు ఉండాలని పేర్కొన్నారు. తాను చాలా హ్యాపీగా ఉన్నానని, రాజకీయాలకు తాను దూరంగా ఉంటానని, కుప్పానికి చంద్రబాబే ఉండాలని పేర్కొన్నారు. అంతకుముందు ఎల్లారుక్కు వణక్కం, నల్ల ఇరికింగలా అంటూ తమిళంలో మాట్లాడి ఆకట్టుకున్నారు. తాను చిన్నప్పటినుంచి కాలేజ్ చదివే వరకు చెన్నైలోనే ఉండేదాన్నన్నారు.

## ఎపి డీఎస్సీ-2024 పరీక్షకు దరఖాస్తుల స్వీకరణ గడువు పెంపు

**విజయవాడ,ఫిబ్రవరి21,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి నిర్వహించే డీఎస్సీ(ఏపీ డీఎస్సీ-2024) పరీక్షకు దరఖాస్తుల స్వీకరణ గడువు పొడిగించారు..నోటిఫికేషన్‌లో పేర్కొన్న ప్రకారం బుధవారం అరన్దరాత్రితో దరఖాస్తు ఫీజు చెల్లింపు సమయం ముగుస్తుంది,ఈ క్రమంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. దరఖాస్తుల స్వీకరణ గడువును ఫిబ్రవరి25 రాత్రి12 గంటల వరకు పరీక్ష ఫీజు చెల్లింపుతో పాటు దరఖాస్తు చేసుకొనేందుకు అవకాశం కల్పిస్తున్నట్లు పాఠశాల విద్యాశాఖ బుధవారం ప్రకటించింది. ఇప్పటి వరకు టెట్‌కు 3,17,950, డీఎస్సీకి 3,19,176 మంది దరఖాస్తులు చేసుకున్నారని పాఠశాల విద్యాశాఖ తెలిపింది.హెల్ప్ డెస్క్ సమయాలను ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు పొడిగించింది.ఇక దరఖాస్తులో అభ్యర్థుల విజ్ఞప్తి మేరకు ఎడిట్ ఆప్షన్‌కు ప్రభుత్వం అవకాశం కల్పించింది. అభ్యర్థుల విజ్ఞప్తుల మేరకు దరఖాస్తు చేసే సమయంలో తప్పుల్ని సవరించుకోనేందుకు అవకాశం కల్పించినట్లు పాఠశాల విద్యాశాఖ తెలిపింది.

# తిరుమల సమాచారం

## 24న తిరుపతి ఆవిర్భావ వేడుకలు

- ఘనంగా నిర్వహించేలా ఏర్పాట్లు



**తిరుమల,ఫిబ్రవరి 21ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచదేశాలకు ప్రముఖ యాత్రాస్థలంగా, పుణ్యక్షేత్రంగా కీర్తింపబడుతున్న ఆధ్యాత్మిక నగరం తిరుపతి ఆవిర్భావ వేడుకలను ఈనెల 24వతేదీ శనివారం ఘనంగా నిర్వహించేలా ఏర్పాట్లు చేయాలని టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి అధికారులను కోరారు. తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి పాదపీఠ నగరంగా వెలసిన మన తిరుపతిజన్మదినాన్ని అందరం కలసి వైభవంగా జరుపుకోవాలన్నారు. సౌమ్యనామ సంవత్సరం పాల్గుణపౌర్ణమి ఉత్తరానక్షత్రం సోమవారం 24-02-1130న తిరుపతి నగరం ఆవిర్భవించిందని తెలిపారు. భగవద్‌రామానుజాచార్యులు తిరుపతిలో ఆరోజున గోవిందరాజ స్వామిని ప్రతిష్టించి ,కైంకర్య నిర్వహణ కార్యక్రమాలు రూపొందించారు. నాలుగుమాఢ వీధుల నిర్మాణం ప్రారంభించారని చరిత్ర తెలుస్తోందన్నారు. తొలుత గోవిందరాజ పట్టణంగా, తరువాత రామానుజపురంగా పిలిచేవారని, 13వ శతాబ్దం ప్రారంభం నుండి తిరుపతిగా పిలుస్తున్నారని తెలిపారు. తిరుపతి ఆవిర్భావ వేడుకల్లో 24న ఉదయం 8గంటలకు గోవిందరాజస్వామి ఆలయం వద్దనుండి ఊరేగింపు ప్రారంభమవుతుంది. టిటిడి హిందూ ధర్మప్రచారపరిషత్తు, దాససాహిత్య ప్రాజెక్టు, ఎస్వీసంగీత నృత్యకళాశాల సహకారంతో విభిన్న కళారూపాలు, సాంస్కృతిక కార్యక్రమాలు,దేవతామూర్తులతోబాటు రామానుజచార్యులు వేషధారణ ఏర్పాటుచేయాలని కోరారు. మొదట గోమాత, గజరాజులు,వివిధ కళారూపాలు మంగళధ్వని, వేదఘోష ఉంటాయన్నారు. గోవిందరాజస్వామి ఆలయం వద్దనుండి కర్నాలవీధి, బేరివీధి,గాంధీరోడ్డు, ఆంజనేయస్వామి ఆలయం వరకు ఊరేగింపు సాగుతుంది. టిటిడి ఛైర్మన్ భూమన నిర్వహించిన సమీక్షలో టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, ఎఫ్ఎసిఎఒ బాలాజీ, సిఎఒ శేషశైలేంద్ర, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి, ఎస్వీవేదవర్సిటీ ఉపకులపతి ఆచార్య రాణిసదాశివమూర్తి, ధార్మిక ప్రాజెక్టుల ప్రోగ్రామ్ అధికారి రాజగోపాల్, హెచ్‌డిపిపి కార్యదర్శి సోమ యాజులు, డిప్యూటీ ఇఒ శివప్రసాద్‌పాల్గొన్నారు.

## అద్దెకు టిటిడి కల్యాణమండపాలు!

**- ఐదేళ్లపాటు 18 మండపాలు కేటాయింపు**

**తిరుమల,ఫిబ్రవరి 21ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలతిరుపతిదేవస్థానమ్ యాజమాన్యం గతంలో పలువురు ఒత్తిళ్ళు, అవసరాల మేరకు అనేక చోట్ల నిర్మించిన 300కుపైగా కల్యాణమండపాలను పూర్తిస్థాయిలో నడపలేని పరిస్థితిలో ఉంది. ఈ నేపథ్యంలో కొన్ని కల్యాణమండపాలను బారీస్థాయిలో ఆధునీకరించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురాగా, మరికొన్నిచోట్ల కల్యాణమండపాలను ఏకంగా అద్దెకు ఇచ్చేందుకు నిర్ణయించింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాలతోబాటు కర్నాటకరాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో ఉన్నటువంటి దాదాపు 18కల్యాణమండపాలను ఐదేళ్ళకు అద్దెకు ఇచ్చేందుకు కార్యాచరణ రూపొందించింది. ఇందుకోసం ఆసక్తి ఉన్న నిర్వాహకులు, అవసరమైన వాళ్ళు ముందుకు రావాలని పిలుపునిచ్చింది. ఒక్కో కల్యాణమండపాన్ని ఐదేళ్ళపాటు లైసెన్స్ ప్రాతిపదికన నిర్వహించేందుకు టిటిడి ప్రతిపాదనలు సిద్ధంచేసి ఆహ్వానిస్తోంది. ఆసక్తి ఉన్న హిందూ ఆలయాలు, మఠాలు, ట్రస్టులు, సంస్థలు, వ్యక్తులు దరఖాస్తుచేసుకోవచ్చని టిటిడి తెలిపింది. మరిన్ని వివరాలకు 'డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.తిరుమల.ఓఆర్‌జి, డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.తిరుపతిబాలాజీ.ఎపి.జిఒవి.ఇన్,లేక డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.టెండర్.ఎపిఇప్రొక్యూర్‌మెంట్.జిఒవి.ఇన్ వెబ్‌సైట్లను సంప్రదించాలని టిటిడి తెలిపింది. ఇదిలా ఉండగా ఇప్పటికే చాలావరకు కొన్నిప్రాంతాల్లో కల్యాణమండపాలను టిటిడి అద్దెకు కేటాయించింది

## శ్రీవారి ఆశీస్సులతో ప్రజలు సంతోషంగా ఉండాలి

**- మంత్రి నాగేశ్వరరావు, డ్రమ్స్‌శివమణి**





**తిరుమల,ఫిబ్రవరి 21ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి ఆశీస్సులతో తెలుగుప్రజలకు శుభాలు కలగాలని ,అందరూ సంతోషంగా ఉండాలని శ్రీవారిని వేడుకున్నట్లు రాష్ట్రమంత్రి కారుమూరి నాగేశ్వరరావు, సినీడ్రమ్స్ శివమణి తెలిపారు. బుధవారం విఐపి బ్రేక్ దర్శన సమయంలో శ్రీవేంకటేశ్వరస్వామినివేర్వేరుగా దర్శించుకున్నారు. ఆశీస్సులందుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## మహాశివరాత్రి ఆహ్వాన పత్రికల ఆవిష్కరణ

**- నాయకుల్లేకుండా అధికారులతో కార్యక్రమాలు**

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 21 ప్రభాతవార్త** తిరుపతిజిల్లా శ్రీకాళహస్తీశ్వరాలయంలో మార్చి 3 నుంచి వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి.ఈ నేపథ్యంలో అధికారులు పరుగులు తీస్తూ కార్యక్రమాలు రూపొందించుకొని ఆచరిస్తున్నారు.ఈ నేపథ్యంలో బుధవారం ఆలయంలో ఆహ్వాన పత్రికలను ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, కార్యనిర్వహణాధికారి వి.యస్ నాగేశ్వరరావు, కొందరు ధర్మకర్తల మండలి సభ్యులు హాజరుకాగా ఆవిష్కరించారు. సాధారణంగా ఈ కార్యక్రమాలను హంగామాగా గురు దక్షిణామూర్తి ఆలయం ఎదురుగా నిర్వహించటం ఆనవాయితీ. ఈ నేపథ్యంలో ధర్మకర్తల మండలి చైర్మెన్ ఇఓ సభ్యులు సిబ్బంది, అర్చకులు ఆహ్వాన పత్రికలను ఆవిష్కరించి శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డికి ఇంటి వద్ద మొదటి పత్రికను అం దించారు. మొదట ఆహ్వాన పత్రికలను శాసన సభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి సారధ్యంలో ఆవిష్కరింపబడుతుందని ప్రకటించినప్పటికి అనివార్యకారణాలతో ఆయన హాజరు కాక పోవటంతో ధర్మకర్తల మండలి, అధి కారులు కలసి ఆవిష్కరించారు.



శ్రీకాళహస్తీశ్వరాలయంలో శివరాత్రి ఆహ్వాన పత్రికలను ఎంఎల్ఏకు అందజేస్తున్న ఇఓ ధర్మకర్తల మండలి సభ్యులు

ఆదివారం ఉదయం శ్రీకాళహస్తీశ్వ రాలయంలోని గురుదక్షిణా మూర్తి ఆలయం వద్ద ఆహ్వాన పత్రికల ఆవిష్కరణ మహోత్సవాన్ని ఏర్పాటు చేసారు.ఆలయ ఇఓ వి,యస్ నాగేశ్వరరావు, చైర్మెన్ శ్రీనివాసులు సారధ్యంలో ఆలయ పౌరోహితులు అర్థగిరి స్వామి వేదమంత్రాలను పఠిస్తుండగా ఆలయ ప్రధానార్చకులు సంబంధం గురుకుల్, కరుణాకర్ గురుకుల్ హాజరు కాగా ఆవిష్కరింపజేసారు. మొదటి పత్రికను ఇఓ చైర్మెన్‌కు తరువాత సభ్యులకు అందజేసారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే కార్యక్రమాలను స్థానిక శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి దిశ దేశా నిర్దేశంతో సాగుతున్నాయి. బుధవారం కార్యక్రమాల తరువాత మొదటి పత్రికను ఎంఎల్ఏ ఇంటి వద్ద అందజేసారు.ఈ కార్యక్రమాల్లో చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఇఓ నాగేశ్వరరావు,డెప్యూటీ ఇఓ ఏకాంబరరావు, ఎసి మల్లికార్జున ప్రసాద్,ఎఇఓలు ధనపాల్, సతీష్‌మాలిక్ ఆలయ పౌరోహితులు అర్థగిరిస్వామి,బోర్డు సభ్యులు మున్నారాయల్, బుల్లెట్ శ్యామ్ రాయల్, కొండూరు సునీత, రమాప్రభ, వేదపండితులు అర్థగిరి స్వామి, శ్రీనివాసమూర్తిశర్మ,పట్టణ ప్రముఖులు కొండూరు నంద,భాస్కర్‌ముదిరాజ్, కృష్ణ తదితరులు ఉన్నారు.



## ఒయస్‌డి ఎదుట ఇద్దరు మావోయిస్టుల లొంగుబాటు

### రివార్డు నగదుతో పాటు ప్రశాంత జీవితం గడపటానికి సహకారం

**చింతూరు డిశంబర్ 21 ప్రభాతవార్త** చింతూరు ఒయస్‌డి ఎదుట ఇద్దరు మావోయిస్టులు లొంగిపోయినట్టు ఒయస్‌డి మహేశ్వర్‌రెడ్డి తెలిపారు.బుధవారం చింతూరు ఎయస్‌పి కార్యాయలంలో ఆయన విలేఖరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఛత్తీస్‌ఘడ్‌లోని గొల్లపల్లి యల్‌ఒయస్,కిష్టారం ఏరియా కమిటిలో సభ్యులుగా పనిచేస్తున్న పద్దం అడమయ్య,మిటలరి ప్లాటూన్ మెంబర్‌గా పనిచేస్తున్న కణితి లచ్చయ్య ఇద్దరు లొంగిపోయారని,వారి తలపై ఉన్న రివార్డు రూ॥లక్ష రూపాయాలతో పాటు వారు జనజీవన స్రవంతిలో ప్రశాంతంగా జీవించటానికి సహకారం అందజేస్తామని ఆయన ప్రకటించారు.మావోయిస్టులతో పనిచేస్తు వీరిద్దరు ఛత్తీస్‌ఘడ్‌లోని పొటకపల్లిలో 2016లో ముగ్గురు సిఆర్‌పియఫ్ జవాన్లను హతమార్చిన ఘటనలో పాల్గొన్నారని,2017లో గొల్లపల్లి యల్‌ఒయస్,కిష్టారం ఏరియా కమిటితో కల్సి కొత్తచెరువు వద్ద అంబూష్ ఎటాక్ చేశారని,ఈ ఘటనలో 12 మంది సిఆర్‌పియఫ్ జవాన్లు మృతిచెందారని,అదే 2017లో జేగురుగొండ పోలీసు స్టేషన్ పరిధిలోని రాయిగుడ ప్రాంతంలో సిఆర్‌పియఫ్ బలగాలపై దాడి చేసి ఏడుగురు సిఆర్‌పియఫ్ జవాన్లు హతమార్చిన ఘటనలో పాల్గొన్నారని దండకారణ్యంలో పోలీసు క్యాంపుల ఏర్పాటుతో మావోయిస్టుల కదలికలు కష్టంగా మారటం,మావోయిస్టులలో ఆదిపత్యం,క్రిందిస్థాయి వారిని సొంత అవసరాలకు వాడుకోవటం వంటి వాటితో విరక్తి చెంది పరివర్తన కార్యక్రమము ద్వారా ఆకర్షితులై లొంగిపోయినట్టు ఒయస్‌డి తెలిపారు.ఈ విధంగా మావోయిస్టులలో పనిచేస్తున్న వారు ఏవరి ద్వారా అయినా లొంగిపోవటానికి రావచ్చని,పరివర్తన కార్యక్రము ద్వారా జనజీవన స్రవంతిలో కలవ టానికి అవకాశం కల్పిస్తామని, ఎవరైనా మావోయిస్టులకు సహకరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

## ఎసిబి వలలో కొండాపురం ఎస్ఐ ఖాజావలి

**కొండాపురం,(నెల్లూరు) ఫిబ్రవరి 21 ప్రభాతవార్త** ఏసిబి వలలో కొండాపురం ఎస్ఐ ఖాజావలి బుధవారం చిక్కుకున్నారు. మండలంలోని ఎర్రబొట్లవల్లి గ్రామానికి చెందిన కుక్కపల్లి చిన్నహజరత్, ఆయన స్నేహితుడు విజయ్‌కుమార్‌లు ఒక కేసు విషయంలో ఎస్ఐ 30 వేల రూపాయలు లంచం డిమాండ్ చేయడంతో వారు ఏసిబిని ఆశ్రయించారు. బాధితుల ఫిర్యాదు మేరకు ఏసిబి డిఎస్పీ శ్రీనివాసులు ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. ఈ దాడులలో ఎస్ఐ ఖాజావలిని పట్టుకున్నారు. ఈ సందర్భంగా ఏసిబి డిఎస్పీ శ్రీనివాసులు మాట్లాడారు. మండలంలోని ఎర్రబొట్లపల్లి గ్రామానికి చెందిన కుక్కపల్లి చిన్నహజరత్, అతని స్నేహితుడు విజయ్‌కుమార్‌లపై 2023 జులైలో ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదైందన్నారు. అంతేకాకుండా చిన్నహజరత్ భార్య తన భర్త వేధిస్తున్నాడని 2023 ఆగస్టులో కొండాపురం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిందన్నారు. అయితే ఎస్సీ అట్రాసిటీ కేసును డిఎస్పీ విచారించాలని తెలిపారు. ఎస్ఐ ఈ నెల 16వ తేది చిన్నహజరత్, అతని స్నేహితుడు విజయ్‌కుమార్‌లను కలిసి అట్రాసిటీ కేసులో డిఎస్పీకి చెప్పి మీ పేర్లు తీసివేయిస్తానని, అలాగే మీ భార్యతో మాట్లాడి నీపైన పెట్టిన కేసును రాజీ చేస్తానని 30 వేల రూపాయలు డిమాండ్ చేశాడన్నారు.అయితే వారు బ్రతిమలాడటంతో 25 వేల రూపాయలకు అంగీకరించాడన్నారు. దీంతో వారు తమను ఆశ్రయించారన్నారు. ఈ నేపధ్యంలో ఈ రోజు బాధితులు లంచం డబ్బులు ఇచ్చేందుకు పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఎస్ఐకు చెప్పారన్నారు. ఎస్ఐ కొండాపురంలోని పెట్రోలు బంకులో పనిచేస్తున్న యువతికి ఇవ్వాలని సూచించాడన్నారు. బాధితులు పెట్రోలు బంకు వద్దకు వెళ్లి ఎస్ఐ సూచించిన యువతికి డబ్బులు అందజేశారు. ఈలోగా ఎస్ఐ ఆ యువతికి ఫోన్ చేసి కొందరు వ్యక్తులు వచ్చి డబ్బులు ఇస్తారని తీసుకోవాలని చెప్పాడన్నారు. ఈ క్రమంలో తాము ఎస్ఐతో పాటు ఆ యువతిని అదుపులోకి తీసుకుని విచారించామన్నారు. గత కొన్ని నెలలుగా కొండాపురం ఎస్ఐకి సంబంధించిన లక్ష రూపాయల నగదు పెట్రోలు బంకు మేనేజర్ అకౌంట్‌లో జమ అయిందని దానిపై కూడా విచారణ నిర్వహిస్తున్నామని డిఎస్పీ తెలిపారు. ప్రభుత్వ అధికారులు ఎవరైనా ప్రజలను డబ్బులు అడిగితే 14400కు ఫోన్ చేయాలని కోరారు.

YOGI VEMANA UNIVERSITY : KADAPA
CONVOCATION NOTIFICATION
Help Line Mobile : 9705812613
No.YVU/CE/11th, 12th & 13th Convocation/2024 Dated : 21-02-2024
University is Conducting 11th, 12th & 13th Convocations in the month of April, 2024. Eligible candidates are informed to submit their application online on or before 21st March, 2024. For more details visit : http://convocation.yvuexams.in Sd/- Registrar

వార్త

ఉన్నత పదవిని అలంకరించినప్పుడు గర్వపడకండి. అప్పుడు పేదవారికి మీ కంటే తక్కువ స్థాయిలో ఉన్నవారికి అందుబాటులో ఉండండి.

-జరాతృష్ణ

# చరిత్రాత్మక తీర్పు

'రాజ్యం వీరభోజ్యం' అన్న రాజుల కాలం నాటి క్షాత్రధర్మాన్ని నేటికీ మన నేతలు మరిచిపోలేకపోతున్నారేమోననిపిస్తున్నది. డబ్బులు వెదజల్లో, మద్యం ఏరులాపారించో రిగ్గింగ్ చేసో, గజకర్ణ, గోకర్ణ, టక్కుటమార లాంటి విద్యలు ఎన్నిఅయినా ప్రదర్శించి విజయం సాధించాలనే ఏకైక లక్ష్యంగా చాలా మంది నేతలు, పార్టీలు వ్యవహరిస్తుండడంతో రాజకీయంలో గందరగోళ పరిస్థితులు నెలకొంటున్నాయి. రానురాను ఇది పెరిగిపోతుండడంతో రాజకీయ వ్యవస్థ పతనావస్థకు చేరుకుంటున్నది. ఇప్పుడు తాజాగా ఎన్నికల ప్రక్రియలో దుర్మార్గంగా వ్యవహరించి ఫలితాలు తారుమారు చేసిన సంఘటన చండీగఢ్ మున్సిపాలిటీ మేయర్ ఎన్నికల్లో చోటు చేసుకున్నది. ఏ పార్టీకి ఎంతమంది మద్దతు తెలుపుతున్నారో అంతా బహిరంగ రహస్యమే. కానీ మెజార్టీ ఉన్న పార్టీకి వచ్చిన ఓట్లలో కొన్నింటిని చెల్లవని పక్కన పెట్టి తక్కువఓట్లు వచ్చిన పార్టీ నేతను మేయర్‌గా ప్రకటించడం సుప్రీం ధర్మాసనం కల్పించుకొని తప్పును సరిదిద్దడం బహుశా దేశ చరిత్రలోనే మొదటిసారి కావొచ్చు. ఎన్నికల అధికారి హస్తలాఘవంతో చేసిన ఈ దగాను పరాజయం పాలైన పార్టీ దేశ అత్యున్నత న్యాయస్థానం తలుపుతట్టడంతో జోక్యం చేసుకొని ఈ అక్రమానికి అడ్డుకట్ట వేసింది. గత నెల30వ తేదీ చండీగఢ్ మేయర్ పదవికి జరిగిన ఎన్నికల్లో పదహారు ఓట్లతో బిజెపి అభ్యర్థి మనోజ్‌శంకర్ విజయం సాధించినట్లు రిటర్నింగ్ అధికారి ప్రకటించారు. ఆప్ అభ్యర్థికి పన్నెండు ఓట్లు మాత్రమే వచ్చినట్లు వివరించారు. ఎనిమిది ఓట్లు చుక్కలు ఉన్న కారణంగా పక్కన పెట్టామని లెక్కల్లోకి తీసుకోలేదని స్పష్టం చేశారు. దీంతో ఆమ్ ఆద్మీపార్టీ ఆప్ సుప్రీంకోర్టును ఆశ్రయించడంతో బ్యాలెట్ పత్రాలను, కౌంటింగ్ రోజు నమోదు అయిన సిసిటివీని పరిశీలించిన సుప్రీంప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం ఆమ్ ఆద్మీ అభ్యర్థి కుల్దీప్‌ను విజేతగా ప్రకటించింది. ఎన్నికల అధికారి ఎనిమిది ఓట్లపై 'ఎక్స్' అని రాసి వాటిని చెల్లనివిగా పరిగణిస్తూ తీసుకున్న నిర్ణయం సిసిటివీ ఫుటేజ్‌లో స్పష్టంగా నమోదైంది. బ్యాలెట్ పత్రాలను కౌన్సిలర్లే నిర్వీర్యం చేసుకున్నారని, అందుకే తాను వాటిపై 'ఎక్స్' మార్క్ రాసి చెల్లనివిగా లెక్కించానని ఎన్నికల అధికారి సుప్రీంకోర్టుకు సోమవారం తెలిపారు. మంగళవారం ఆ పత్రాలను తెప్పించి పరిశీలించిన ధర్మాసనం ఆ ఓట్లు ఎలా చెల్లలేదో వివరించాలని అధికారిని ధర్మాసనం నిలదీసింది. వాటిపై చిన్న చిన్న చుక్కలు ఉన్నాయని అధికారి తరపున సీనియర్‌న్యాయవాది వాదించారు. అందుకే అవి చెల్లనివిగా అంచనాకు వచ్చారని తెలిపారు. ఈ వాదనతో ధర్మాసనం ఏకీభవించలేదు. ఈ విషయంలో ఎన్నికల అధికారి ఉద్దేశ్యపూర్వకంగా ఎనిమిది ఓట్లను చెల్లనివిగా ప్రకటించారని ధర్మాసనం స్పష్టం చేసింది. ఇందులో ఆయన రెండు తప్పులు చేశారని, చట్టవిరుద్ధంగా మేయర్ ఎన్నికను తారుమారు చేశారు. రెండోది సుప్రీంకోర్టు ఎదుట తప్పుడు స్టేట్‌మెంట్ ఇచ్చారని ఇందుకు ఆయన బాధ్యతవహించాల్సిందేనని ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఎన్నికల అధికారి చర్యలు ప్రజాస్వామ్యానికి మచ్చతెచ్చేలా ఉన్నాయని అభివర్ణించింది. ఎన్నికల ఓట్ల లెక్కింపును సుప్రీం ధర్మాసనం స్వయంగా వీక్షించడం దేశ అత్యున్నత న్యాయస్థానం చరిత్రలో ఇది మొదటిసారి కావొచ్చు. న్యాయస్థానంజోక్యం కలిగించుకోకపోతే అక్రమాలకు పాల్పడిన ఎన్నికల అధికారి చేతివాటంతో తక్కువఓట్లు వచ్చిన అభ్యర్థి మేయర్‌గా ఎన్నికయ్యేవారు. సిసి కెమెరాల్లో ఎన్నికల ప్రక్రియ అంతా రికార్డు అవుతుందని తెలిసికూడా ఇంతటి అక్రమాలకు బరితెగించిపోయారంటే చట్టం, ఎన్నికలు కమిషన్ అంటే ఎంతటి భయభక్తులున్నాయో చెప్పకనే చెప్తుంది. ఇక్కడేకాదు అనేక చోట్ల జరుగుతున్న ఎన్నికల్లో అక్రమాలకు, అవకతవకలకు అంతేలేకుండాపోతున్నది. రాబోయే సాధారణ ఎన్నికలను దృష్టిలోఉంచుకొని గెలుపే లక్ష్యంగా దొంగ ఓట్లను నమోదు చేసే కార్యక్రమం దేశవ్యాప్తంగా జరుగుతూనే ఉన్నది. ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదులు అందుతూనే ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో ఇటీవల ఉన్నతాధికారులతోసహా కిందిస్థాయిలో ఉన్న అనేకమంది ఉద్యోగులపై చర్యలుతీసుకున్నారు. వేలాదిఓట్లు తొలగించారు. అయినా ఈ కార్యక్రమం ఆగడంలేదు. ఎన్నికల కమిషన్ అంటే భయభక్తులు సన్నగిల్లాయి. అధికారంలో ఉన్న రాజకీయ నాయకుల అడుగులకు మడుగులొత్తే అధికారులు ఈ ఘోరాలకు పాల్పడుతూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారు. ప్రజాస్వామ్య మనుగడకు ఎన్నికలు ప్రాణం వంటివి. ఆ ఎన్నికలకు ఎన్నికల కమిషనేఊపిరి. అందుకే భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని రాజకీయ ఒత్తిడిలకు లొంగకుండా రాగద్వేషాలకు అతీతంగా వ్యవహరించగలిగే స్వతంత్ర ప్రతిపత్తి హోదాతో ఎన్నికల కమిషన్‌ను ఏర్పాటు చేస్తారు. రాష్ట్రాలకు సంబంధించి ప్రత్యేకంగా ఎన్నికల కోసమే కమిషన్ ఉంది. నియమ నిబంధనలు స్పష్టంగా ఉన్నాయి. కానీ కొన్ని ప్రాంతాల్లో బడితగలవారిదే బర్రె అన్నట్లు వ్యవహరిస్తున్నారు. రాజకీయాలు కలుషితమైపోతున్నాయి. ఏదోరకంగా అధికారం సంపాదించుకోవాలనే ఆరాటం పెరిగిపోతున్నది. ఈ ఆరాట పోరాటంలో నైతిక విలువలు, నియమ నిబంధనలుపాటించడంలేదు. ఈ అక్రమాలకు అడ్డుకట్ట వేయాల్సిన సమయమిది. ఇప్పుడు సుప్రీంకోర్టు వెలువరించిన నిర్ణయం ప్రజాస్వామ్య వాదుల్లో హర్షం వ్యక్తమవుతున్నది. ఎన్నికల కమిషన్‌కూడా రాజకీయాలకు, రాగద్వేషాలకు అతీతంగా నిష్పాక్షికత, విశ్వసనీయతే ఊపిరిగా పనిచేయాలి.

ఇతరులు అనుసరించడానికి, తమనే ఉదాహరణగా తీసుకోవాలని తమకు తామే ఎవరైతే అనుకుంటారో, వారు అభివృద్ధి చెందలేరు.



గోల్డ్‌స్మిత్

నిరంతరం నేర్చుకుంటూ ఉంటే తప్ప ఉపాధ్యాయుడనే వాడు నిజంగా మరొకరికి విద్య నేర్పలేడు.



ఠాగూర్

# బంధవిముక్తులను చేసిన సుప్రీం తీర్పు

**పార్టీలు ప్రజల మంచికోసం దేశంకోసం పనిచేసినప్పుడే ప్రజాస్వామ్య విలువలు కాపాడిన పార్టీలుగా గుర్తించబడతాయి. ఇంతవరకూ ఎన్నివేలకోట్లు రాజకీయ పార్టీలకు ఈ స్కీమ్‌వల్ల చేరాయో ఊహకు అందని విషయంగా ప్రస్తుతానికి ఉన్నా అన్నిలెక్కలు తేలి బయటకు వచ్చిననాడు, ప్రభుత్వాలూ, రాజకీయ పార్టీలు విరాళాల రూపంలో డబ్బుదండుకొని ఓట్లు దండుకోటానికి, ఇచ్చి పుచ్చుకోటానికి ఈ ఎలక్టొరల్ బాండ్స్ స్కీమ్‌ను ఉపయోగించుకున్న విధానం వల్ల ప్రజాస్వామ్యం విలువలు ఎంతగా దిగజారాయో అవగతమవుతుంది. ఈ స్కీమ్ ప్రవేశపెట్టిన నాటి నుండి 'క్విడ్ ప్రోకో్వ' ఏ విధంగా అమలు చేయబడింది. వెలుగులోకి తీసుకొని రాకతప్పదు. అప్పుడే సుప్రీంకోర్టు తీర్పువల్ల ప్రజలకు అంతిమ విజయం దక్కినట్లవుతుంది.**



రావులపాటి సీతారాంరావు

ఎలక్టొరల్ బాండ్స్‌స్కీం–సుప్రీం కోర్టు ధర్మాసనం కొట్టివేయడంతో కొన్ని విషయాలు కొట్టొచ్చినట్లు బయటపడ్డాయి. ఎలక్టొరల్ బాండ్స్ ప్రవేశపెట్టక మునుపు కార్పొరేట్ సంస్థల విరాళాల మీద నియంత్రణ ఉండేది. ప్రభుత్వాన్ని ప్రభావితం చేయకుండా ఉండేందుకు చట్టంలో ఉంచిన నియంత్రణ ఇది. ఈ బాండ్స్ స్కీమ్ వల్ల కార్పొరేట్ సంస్థల లాభాల్లో ఎంతైనా విరాళంగా ఇవ్వొచ్చు. అంతేగాదు నష్టాలలో ఉన్న సంస్థలు కూడా 'డొనేట్' చేయొచ్చు. ఇది కేవలం షెల్ కంపెనీల ప్రోత్సాహం కోసమే అన్న లొసుగును ఎలక్షన్ కమిషన్ వేలెత్తి చూపింది కూడా! ప్రజాస్వామ్యాన్ని పరిహసించే ఈ స్కీమ్'బ్లాక్ మనీ'ని వెలికి తీయడం కోసం అని చెప్పడం కేవలం పైపై మాటగా మారటమే కాకుండా బ్లాక్‌మనీని మరింత ప్రోత్సాహకరంగా రాజకీయ పార్టీలకు అందించే వెసులుబాటు కల్పించిన వైనాన్ని సుప్రీంకోర్టు ఎత్తిచూపింది. విచిత్రకరమైన అంశం ఏమిటంటే ఫైనాన్స్ బిల్లుకు సవరణ ఈ స్కీమ్ కోసం లోక్‌సభ తేవటం! మరే దేశంలోనైనా కరెన్సీగానీ, బాండ్స్‌గానీ ఇష్యూ చేసే అధికారం సెంట్రల్ బ్యాంక్‌లకు మాత్రమే ఉంటుంది. మనదేశంలో ది రిజర్వ్ బ్యాంక్ యాక్ట్ సెక్షన్ 31 ప్రకారం 'ఆర్.బి.ఐ లేక ఆథరైజ్డ్ చేసిన సెంట్రల్ గవర్నమెంటు మాత్రమే డబ్బును బాండ్స్ కలిగిన వారికి ఇవ్వాలి. అయితే గవర్నమెంట్ ఆర్.బి.ఐ యాక్ట్‌ను ఫైనాన్స్ యాక్ట్‌ను ఉపయోగించుకొని సవరించి కొత్తగా ప్రవేశపెట్టిన క్లాజ్ 31(3) ప్రకారం గవర్నమెంట్ ఆథరైజ్ చేసిన ఏ షెడ్యూల్ బ్యాంక్ అయినా ఎలక్టొరల్ బాండ్స్ ఇష్యూ చేయొచ్చు అన్న వెసులుబాటును కలిగించింది. సుప్రీంకోర్టు ఈ సవరణను కూడా కొట్టివేయడం జరిగింది. ఫైనాన్స్ బిల్లులో ఆర్.బి.ఐ యాక్ట్‌ను సవరించడానికి గల కారణం రాజ్యసభలో బిల్లుపాస్ చేయాల్సిన అవసరం లేదు కనుక ఎలక్టొరల్ బాండ్స్ స్కీమ్‌ను ప్రవేశపెట్టినప్పుడు అధికారంలో ఉన్నపార్టీకి రాజ్యసభలో మెజార్టీ లేకపోవడంతో ఈ దొంక తిరుగుడు వ్యవహారం అవలంబించడం జరిగింది. అసలు ఫైనాన్స్ బిల్లులో ఇలాంటిది చొప్పించవచ్చా అన్న విషయం విజ్ఞులు కూలంకషంగా చర్చించాల్సిన అగత్యం ఏర్పడింది. అంతేగాదు చాలాచట్టాలు, ఈ బాండ్‌ను ప్రవేశపెట్టడానికి సవరించారు. ఆర్.బి.ఐ యాక్ట్ 1934, రిప్రంజెంటేషన్ ఆఫ్ ప్యూపిల్స్ యాక్ట్, 1951, ఇన్‌కంటాక్స్ 1951) కంపెనీ యాక్ట్ 2013 సవరించక తప్పలేదు. సెంట్రల్ ఇన్‌ఫర్‌మేషన్ కమిషన్, రాజకీయ పార్టీలు విరాళాల వ్యవహారంలో పారదర్శకంగా ఉండాలి అన్న రూలింగ్






ఇవ్వడం వల్ల ఈ సవరణలు తప్పనిసరి అయ్యాయి. సి.ఐ.సి రూలింగ్‌ను తప్పించుకోటానికి రాజకీయంగా పారదర్శకతను పక్కకు నెట్టేయక తప్పలేదు. సామాన్య ఓటర్‌కు చట్టాల సవరణలు ఎందుకు చేస్తారో తెలియదు. సవరణలు ఎన్ని నష్టాలు రాజకీయంగా ఓటర్‌కు కలిగిస్తాయో అర్థం కాని పరిస్థితి. నాలుగు సవరణలు ఎలక్టొరల్ బాండ్స్ స్కీమ్‌ను ప్రవేశపెట్టడానికి చేయాల్సి వచ్చింది. లాభం సామాన్యుడికి కలగలేదు. ధనికులను అత్యంత ధనికులుగా మార్చడానికి ఈ సవరణలు వచ్చాయన్నది సుప్రీంకోర్టు తీర్పువల్ల కొంతలో కొంత జనానికి తెలిసింది. క్విడ్‌ప్రోకో్వ'కు అసలు అర్థం అవగతమయింది. ఇవ్వేమీ సాంకేతికతను ప్రతిబింబించే అంశాలు కాకపోగా ప్రజాస్వామ్య మూలాలు కదిలించే అంశాలుగా సుప్రీంకోర్టు తీర్పువల్ల తెలిసినట్లయింది. ప్రభుత్వానికి మెజార్టీ ఉంటే ఏ చట్టమైనా చేయొచ్చు. ఏ చట్టన్నయినా సవరించవచ్చు. అమెరికాలో శాసనాలు చేసే సభ్యులు స్వతంత్రంగా పార్టీ పాలసీ ప్రకారం కాకుండా తమ ఇష్టాన్ని ప్రతిబింబించేవిధంగా చట్టసభలో ఓటు చేయొచ్చని చెప్తారు. మనదేశంలో మాత్రం పార్టీలపరంగానే ఓటు చేయక తప్పదు. దీనివల్ల అధికారంలోని పార్టీ, మెజార్టీ నిలుపుకోగలిగితే ఏ బిల్లునయినా ఇష్టానుసారంగా ప్రవేశపెట్టవచ్చు. చట్టంగా మల్చునూవచ్చు. ఎలక్టొరల్ బాండ్స్‌స్కీమ్ విషయంలో పార్లమెంటులో చర్చలు జరిగిన దాఖలాలులేవు. సుప్రీంకోర్టు ఎలక్టొరల్ బాండ్స్ స్కీమ్‌ను కొట్టివేయడం ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించటమే. అన్ని సవరణలు (చట్టాలకు చేసినవి)కొట్టేయబడటం ముదావహం! రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 19,14 సమాచార హక్కునూ, అందరూ సమానులే అన్న ఫండమెంటల్ రైట్స్‌ను గుర్తించేవి. ఈ హక్కులను ఎవరూ ఉల్లంఘించకూడదు. సుప్రీంకోర్టు బాండ్స్‌ను ఎక్స్‌ఛేంజ్ చేసే స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాను ఎలక్టొరల్ బాండ్స్‌ను ఇష్యూ చేయవద్దని ఆదేశించింది. అంతేకాదు అన్ని వివరాలు ఎస్.బి.ఐ ఎలక్షన్ కమిషన్‌కు మార్చి (2024) 6వ తేదీ కల్లా సమర్పించాలి. రెండు వారాల్లో ఎలక్షన్ కమిషన్ తమ వెబ్‌సైట్ ద్వారా ఈ వివరాలు అందరికీ తెలియచేయాలని కూడా నిర్దేశించింది. నిజానికి సుప్రీంకోర్టు ఎలక్షన్ కమిషన్ ప్రజాస్వామ్యాన్ని తమ చర్యల ద్వారా రక్షించినట్లయింది. పార్లమెంట్ పాస్ చేసే చట్టాలపై జ్యుడిషియల్ రివ్యూఎంత అవసరమో చెప్పకనే చెప్పినట్లయింది. నిరంతరం జాగ్రత్తగా ఉంటేనే ప్రజాస్వామ్యం పదికాలాలపాటు మనగలుగుతుంది. ప్రజాస్వామ్యంలో రాజకీయపార్టీల అవసరం ఎంతైనాఉంది. కానీ ఈ పార్టీలు ప్రజల మంచికోసం దేశంకోసం పనిచేసినప్పుడే ప్రజాస్వామ్య విలువలు కాపాడిన పార్టీలుగా గుర్తించబడతాయి. ఇంతవరకూ ఎన్నివేల కోట్లు రాజకీయ పార్టీలకు ఈ స్కీమ్‌వల్ల చేరాయో ఊహకు అందని విషయంగా ప్రస్తుతానికి ఉన్నా అన్ని లెక్కలు తేలి బయటకు వచ్చిన నాడు, ప్రభుత్వాలూ, రాజకీయ పార్టీలు విరాళాల రూపంలో డబ్బు దండుకొని ఓట్లు దండుకోటానికి, ఇచ్చి పుచ్చుకోటానికి ఈ ఎలక్టొరల్ బాండ్స్ స్కీమ్‌ను ఉపయోగించుకున్న విధానం వల్ల ప్రజాస్వామ్యం విలువలు ఎంతగా దిగజారాయో అవగతమవుతుంది. ఈ స్కీమ్ ప్రవేశపెట్టిన నాటి నుండి 'క్విడ్ ప్రోకో్వ' ఏ విధంగా అమలు చేయబడింది. వెలుగులోకి తీసుకొని రాకతప్పదు. అప్పుడే సుప్రీంకోర్టు తీర్పు వల్ల ప్రజలకు అంతిమ విజయం దక్కినట్లవుతుంది. ●

# రాజకీయ ప్రయోజనమా! బిసిల సంక్షేమమా?

చిలగాని జనార్థన్

బీసి గణనకు తెలంగాణ ప్రభుత్వం ఆమోదం తెలిపింది. అన్ని పార్టీలు మద్దతు తెలిపిన విషయం తెలిసిందే. ఇక్కడి వరకు బాగానే ఉన్నా సుమారు 60 శాతం జనాభా ఉన్న బిసిలకు జనాభా గణన ఆధారంగా ఏ మేరకు మేలు చేస్తారనే సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. గణన పూర్తి కాలపరిమితి లేదు. ఇది పూర్తయి నివేదిక ప్రభుత్వానికి అందే వరకు సంవత్సరాలు పట్టే అవకాశాలున్నాయి. అప్పటి వరకు అణగారిన వర్గాలకు ఏ మేరకు లబ్ధి చేకూర్చుతారనేది ప్రశ్నార్థకం. బిసి సంక్షేమ శాఖ, కార్పొరేషన్ ద్వారా చేపట్టే సంక్షేమాలపై స్పష్టత లేదు. ప్రస్తుత పార్లమెంటు ఎన్నికల సమయంలో అన్ని పార్టీలు బిసిల జపం చేస్తున్నారు. బిసిల సంక్షేమం, గణనపై దేశవ్యాప్త చర్చ జరుగుతోంది. బీహార్ ప్రభుత్వం బిసి గణన కూడా చేపట్టింది. కేంద్రంలోని బిజెపి సర్కార్ ఈ అంశానికి పెద్దగా ప్రాధాన్యత ఇవ్వడం లేదు. కాంగ్రెస్ అగ్రనేత బిసి కులగణనను ప్రధానాస్త్రంగా ప్రచారం చేస్తున్నారు. జనాభాలో అత్యధికంగా ఉన్న బిసిల సామాజిక, ఆర్థిక పరిస్థితులపై సర్వే చేయడం వరకు బాగానే ఉన్నా, తద్వారా చేపట్టబోయే సంక్షేమాలు, ఆర్థిక సంక్షేమ అభివృద్ధికి ఏమేరకు చర్యలు తీసుకుంటారనే దానిపై చర్చ జరగాల్సి ఉంది. దేశవ్యాప్తంగా ఆర్థిక అసమానతలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. దీని పర్యవసానం ప్రజల జీవన స్థితిగతులు, ప్రమాణాలపై పడుతోంది. దేశంలో ఆర్థిక, సామాజిక అంశాలను పరిగణనలోకి తీసుకుని వాటి ఆధారంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పథకాలు రూపొందించి అమలు చేయాల్సి ఉంది. కాని దురదృష్టవశాత్తు ప్రభుత్వాలు, పార్టీలు, ఓట్లు, సీట్ల కోసం ఎత్తులు పై ఎత్తులు వేయడం, ప్రజలను ప్రలోభ పెట్టే అంశాలపై ప్రాధాన్యతిస్తున్నాయి. ఇవి పార్టీలను అధికారంలోకి తీసుకురావచ్చు. కాని దీర్ఘకాలిక ప్రయోజనాలను ఎప్పుడూ నెరవేర్చలేవనేది సత్యం. భారతదేశంలో ప్రధాన జనాభా పెరుగుదల, ఆకలి సమస్య సవాల్‌గా మారింది. ఎప్పుడో 2011లో చేసిన జనాభా లెక్కలనే ఇప్పటికీ అనేక శాఖలు పరిగణనలోకి తీసుకుంటున్నాయి. 2023 ఏప్రిల్‌లో భారతదేశం చైనాను అధిగమించి 142 కోట్లతో ప్రపంచంలోనే జనాభా అత్యధికంగా కలిగిన దేశంగా అవతరించినట్లు ఐక్యరాజ్యసమితి ప్రకటించినప్పటికీ కచ్చితమైన లెక్కలేవీ లేవు. చైనా కంటే రెండు కోట్లు అధిక జనాభా ఉన్నట్లు అంచనా వేసినప్పటికీ అది కేవలం ఊహాజనితమే తప్ప గణన ద్వారా తేల్చలేదని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల తర్వాత జనాభా గణన చేస్తామని 2023 సెప్టెంబర్‌లో హోంమంత్రి ప్రకటించినప్పటికీ 2024 ఫిబ్రవరి ఒకటవ తేదీన ప్రవేశపెట్టిన బడ్జెట్లో జనాభా లెక్కల కోసం పరిమిత కేటాయింపులే చేసింది. కేంద్ర ప్రభుత్వంతోపాటు ఎన్నికల సంవత్సరంలో జన గణన అసాధ్యమన్న రిజిస్టర్ జనరల్ ఆఫ్ ఇండియా






అధికారిక ప్రకటన కూడా జనాభా లెక్కలు వాయిదా పడే ప్రమాదాన్ని తెలియచేస్తుంది. సంక్లిష్ట పరిస్థితులలో అమెరికా, రష్యా, యూకే, చైనా, బ్రెజిల్, బంగ్లాదేశ్ వంటి అనేక దేశాలు జనాభా లెక్కలను పూర్తిచేసి తమ ప్రాధాన్యతలను తెలిపినా, భారతదేశంలో ఆవైపుగా ప్రభుత్వం ఆలోచించకపోవడం సామాన్య అట్టడుగు పేద వర్గాల ప్రయోజనాలను తుంగలో తొక్కడమే అవుతుంది. దేశ సమగ్రాభివృద్ధి, సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన బడ్జెట్, పేదరికం, విద్య, వైద్యం, ఆరోగ్యం, ఉపాధి, తదితర ప్రధాన అంశాలను ఏ మాత్రం పరిగణనలోకి తీసుకోవడం లేదనేది స్పష్టమవుతోంది. 2023 గ్లోబల్ హంగర్ ఇండెక్స్ నివేదిక కేంద్ర ప్రభుత్వ వైఫల్యాన్ని స్పష్టం చేస్తుంది. ఆకలి సూచిలో ప్రపంచంలోని 125 దేశాల్లో మన ఇండియా 111వ స్థానంలో నిలువడం ఇందుకు నిదర్శనం. ఐదేళ్లలోపు పిల్లల్లో పౌష్టికాహార లోపం మరణాలు, ఎదుగుదల లోపాలను ఈ సర్వే స్పష్టం చేస్తుంది. పాకిస్థాన్, బంగ్లాదేశ్, నేపాల్, శ్రీలంక దేశాల కంటే మనదేశంలో అధ్వాన్నంగా ఉందనేది దీనివల్ల స్పష్టం అవుతుంది. ఈ నివేదిక వచ్చినప్పటికీ కేంద్ర ప్రభుత్వంలో సీరియస్‌నెస్ లేకపోవడం ఆందోళన కలిగిస్తోంది. ఇటీవల బడ్జెట్ సమావేశాల్లో జనాభా వృద్ధి వేగం, జనన మరణాల రేటు, వలసల పరిస్థితి. ఆదాయ స్థితిగతులు మదింపు చేసి ఎదురై సవాళ్లను అధిగమించడానికి తగిన సూచనలు చేయడానికి ఉన్నతాధికార సంఘాన్ని నియమిస్తామని ఆర్థికమంత్రి నిర్మల సీతారామన్ ప్రకటన చేసినా, ఆ దిశగా చర్యలు తీసుకునే అవకాశాలు కనబడడం లేదు. పదేళ్లకోసారి చేపట్టాల్సిన జనాభా గణన చేపట్టకపోవడం అందులోనూ ఆర్థిక, సామాజిక అసమానతల తొలగింపునకు ప్రాధాన్యత ఇవ్వకపోవడం వల్ల దేశంలో అనేక అనర్థాలు జరుగుతున్నాయి. 2011 నాటి లెక్కల ప్రకారమే సుమారు 10 కోట్ల మందికి రేషన్ కార్డులు లేవనేది విశ్లేషకులు చెబుతున్నారు. ఈ పదమూడేళ్ల కాలంలో 30 కోట్లకు పైగా సబ్సిడీ బియ్యం లాంటివి పొందే కార్డులు లేకపోవడం వల్ల పేదలు ఆకలితో అల్లాడుతున్నట్లు దీని ద్వారా స్పష్టమవుతుంది. దీనిపై ప్రధాన మంత్రి నీతి అయోగ్‌లో పలు అంశాలు ప్రస్తావించడం ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నాయి. దేశవ్యాప్తంగా గత తొమ్మిదేళ్లలో 25 కోట్ల మందిని పేదరికం నుండి విముక్తి చేసినట్లు చేసిన ప్రకటనను అనేక సంస్థలు అధ్యయనాలు మేధావులు తప్పుపడుతున్నారు. ఈ విషయాన్ని వెల్లడించిన ప్రధాన మంత్రి ప్రస్తుత జనాభా అందులో పేదరికంలో ఉన్నవారు, కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఎక్కడా ప్రస్తావించకపోవడం గమనార్హం. జిఎస్టీ ద్వారా కేంద్ర ప్రభుత్వానికి ఆదాయం భారీగా పెరిగింది. అప్పులు సైతం ఈ పదేళ్లలో మూడింతలు పెరిగాయి. ఈ నేపథ్యంలో పేదరికం తగ్గాల్సి ఉండగా భారీగా పెరగడం, ఆకలి చావులు పెరగడంపై అటు ప్రభుత్వాలు, ఇటు మేధావి వర్గం దృష్టిపెట్టి నివారణ కృషి చేయాలి. ఈ అంశాలపై మీడియా కూడా ఎక్కువగా ఫోకస్ పెడితే కొంత వరకైనా ఉపయోగకరంగా ఉంటుంది. ●

# రష్యాలో ప్రజాస్వామ్యానికి చీకటి రోజులు

డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్

రష్యా, చైనా మొదలైన కమ్యూనిస్టు దేశాలలో ఏమి జరుగుతుందో బయట ప్రపంచానికి అక్కడ సమాచారం తెలియదు. ఆ ఇనుప తెరలను చీల్చుకొని నిజాలు వెలుగు చూడవు. వారు తమంతట తాము ప్రెస్‌మీట్ పెట్టి వారికి సంబంధించిన సమాచారం అందిస్తే తప్ప అక్కడి చిదంబర రహస్యం ఎవరికీ తెలిసే అవకాశం లేదు. స్టాలిన్, మావో కాలం నుండి ఇప్పటివరకు చైనాలో, రష్యాలో ఎలాంటి పరిస్థితులు ఉత్పన్నం అవుతున్నాయో ఇప్పటివరకు నరమానవుడికి స్పష్టంగా తెలియదు. గోప్యత ఆదేశాల నైజం. అయితే ఈ సమాచారం ప్రపంచానికి ఎలా తెలుస్తుంది అంటే ఇప్పటికీ పాశ్చాత్యదేశాల నుండి అని చెప్పకతప్పదు. ముఖ్యంగా అమెరికా వార్తా సంస్థలు తమకు ఉన్న శాటిలైట్ శాస్త్ర సాంకేతిక వ్యవస్థ సహాయంతో సమాచారం సేకరించి ఈ వార్తలను ప్రపంచానికి తనదైన రీతిలో వండి వడ్డిస్తాయి. ఈ వార్తలలో నిజాయితీ ఎంతో ఎవరూ నిర్ణయించలేదు. ఇప్పుడు రష్యాలో అలెక్సీ నవాల్నీ మరణవార్త సంచలనం సృష్టిస్తున్నది. ఇటీవల కాలంలో రష్యాలో రాజకీయ ప్రత్యర్థులు అనుమానాస్పద పరిస్థితిలో మరణిస్తున్నారు. నిజానికి ఇదేమీ కొత్తవార్త కాదు. గతంలో అనేక మంది రష్యా ప్రభుత్వాన్ని వ్యతిరేకించి వారు అంతు తెలియని మరణాల పాలయ్యారు. ఇప్పుడు తాజాగా అలెక్సీ నవాల్నీ ఆకస్మిక మరణం ఆ కోవలోకే చేరింది. అలెక్నీ నవాల్నీ యధాప్రకారం ఉదయం వాకింగ్‌కు వెళ్లినప్పుడు అక్కడ ఒక్కసారిగా కుప్పకూలిపోయాడని ఆయన తిరిగి లేవలేదని రష్యా జైలు అధికారులు అంటున్నారు. గత మూడేళ్లుగా ఆయన రష్యాలో ఐకే–త్రీ లేదా 'పోలార్ పల్స్'అనే జైలులో రాజకీయ ఖైదీగా శిక్ష అనుభవిస్తున్నారు. అంతేకాకుండా గత మూడు వందల రోజులుగా ఆయన సాలిటరీ సెల్‌లో ఏకాంత నిర్బంధంలో ఉన్నారు. అతనిని బయట వ్యక్తులు ఎవరూ కలుసుకోలేరు. దుర్భర ఒంటరితనం ఆవరించి ఉంటుంది. తన బాధలు, భావాలు పంచుకోవడానికి పరిసరాలలో ఎవరూ ఉండరు. ఒంటరి తనం భయంకరమైన నిశబ్ధం అక్కడ తాండవం ఆడుతూ ఉంటుంది. అలాంటి పరిసరాలలో ఎవరో ఒక్కరో ఇద్దరో మానసిక స్థైర్యం కలవారు తప్ప ఇతరులకు ఆనరకం అనుభవించడం సాధ్యం కాదు. తనలో తాను మాట్లాడుకుంటూ పిచ్చివాడు కావల్సిందే. అయితే మరణానికి ఒక రోజు ముందు అలెక్సీ నవాల్నీ ఆయన ఒక కోర్టు వీడియోలో సంపూర్ణ ఆరోగ్యంతో ఉత్సాహంగా కనిపించడాని విషయం బయటకు పొక్కింది. ఈ నేపథ్యంలో అలెక్సీ నవాల్నీ హఠాన్మరణం వార్త



సంచలనం సృష్టించింది. దానితోపాటు అనేక అనుమానాలకు ఆస్కారం కలిగింది. ఆయన తలపై, చాతిపై బలమైన గాయాలు ఉన్నట్టు ధృవీకృతం కాని అనాధికార వార్త ఒకటి బయటకొచ్చింది. అది ఎంతవరకు నిజమో తెలియదు. ఆకస్మికంగా ఆరోగ్యం దిగజారిందా? లేక హఠాత్తుగా గుండెపోటు వచ్చిందా? లేక మరి ఏద్రైనా ఇతర సంఘటనలు కారణమా? ఆయన ప్రాణాలు ఎలాపోయాయో ఇప్పటికిప్పుడు నిజానిజాలు వెలువడకపోవచ్చు. తనను చంపాలని రష్యా ప్రభుత్వం చూస్తున్నట్టు అలెక్సీ నవాల్నీ మొదటి నుంచి చెబుతూనే ఉన్న వార్త ప్రచారంలో ఉంది. రష్యాలో జరుగుతున్న ప్రజా అణచివేతను ప్రతిఘటించినందుకు నవాల్నీ తన ప్రాణాలతో మూల్యం చెల్లించారని పాశ్చాత్య దేశాలు కోడై కూస్తున్నాయి. గత దశాబ్దకాలంగా నవాల్నీ రష్యా ప్రభుత్వంలో జరుగుతున్న అవినీతిని ఎండగడుతూనే ఉన్నాడు. నవాల్నీ ఆకస్మిక అనుమానాస్పద మరణాలపై 'క్రెమ్లిన్' మౌనం వహించింది. దాని మౌనాన్ని చూస్తుంటే ఇందులో తనకు ఎలాంటి సంబంధాలు లేవని ప్రకటించి, చేతులు దులిపేసుకునే తంతు కనపడుతుంది. అలెక్సీ నవాల్నీ రష్యా రాజకీయాల్లోకి కొత్తగా రంగప్రవేశం చేసినప్పుడు ఆయనకు ఎంతో అద్భుతమైన రాజకీయ భవిష్యత్తు ఉంటుందని అందరూ భావించారు. ఆయన ఏదో ఒకరోజున రష్యాతో ప్రజాస్వామిక పునరుద్ధరణ చేస్తాడని ఆశించారు. అలెక్సీ నవాల్నీ దక్షిణాఫ్రికా మాజీఅధ్యక్షుడు నెల్సన్ మండేలా తరహాలో రష్యాలో మహానాయకుడు అవుతాడనిఅంతా అనుకున్నారు. అయితే 2008 నుండి ఆయన రష్యాలో రాజకీయ విషయాలకన్నా పుతిన్ అవినీతి అంతానికి అత్యధిక ప్రాధాన్యత ఇచ్చినట్లు తెలుస్తుంది. పుతిన్ ప్రభుత్వ కార్పొరేషన్ల నుంచి కోట్లు కొల్లగొట్టే అధికారుల అవినీతిని ఆయన బహిర్గతం చేశాడు. 'పార్టీ ఆఫ్ గ్రూప్ అండ్ థీవ్స్' అంటే మోసగాళ్లతో కూడిన దొంగల పార్టీ అని ఆయన పుతిన్ ప్రభుత్వాన్ని సూటిగా, ఘాటుగా దుయ్యబట్టేవారు. అది ఇప్పుడు హంతకుల పార్టీగా కూడా పరిణామం చెందింది. అని అక్కడి జనం చెప్పుకుంటున్నారు. ఇప్పుడు రష్యాలో అధ్యక్ష ఎన్నికలు మరో నెల రోజుల్లో జరగనున్నాయి. ఈ తరుణంలో నవాల్నీ చనిపోవడం ఈ ఎన్నికల్లో పుతిన్ గెలిచి మరోఆరేళ్లపాటు రష్యాపై తన పట్టును నిలుపుకోవాలని పుతిన్ భావిస్తున్నారు. అధికారం ఒక వ్యక్తి చేతుల్లో కేంద్రీకృతమై ఉండడాన్ని ఎట్టిపరిస్థితుల్లోనూ అంగీకరించవద్దని, దానిని భగ్నం చేయాలని నవాల్నీ తరచూ ఉంటూ ఉండేవారు. రష్యాలో పుతిన్ నియంతృత్వాన్ని అడ్డుకోవాలి అంటే పార్లమెంటరీ రిపబ్లిక్ ఏర్పాటు ఒక్కటే శరణ్యమని ఆయన చెప్పేవారు. ప్రజల మాటే అంతిమం కావాలని వాదించిన నవాల్నీ అనుమానాస్పద స్థితిలో ఇలా మరణించటం ప్రజాస్వామ్యానికి అంత మంచిది కాదు. రష్యాకు ఆయన గొప్ప విషాదాన్ని మిగిల్చిపోయాడు. ఆయనను ఆకస్మిక మరణం రష్యా ప్రజాస్వామ్య పునరుద్ధరణ ఉద్యమానికి తీవ్ర విఘాతమేనని చెప్పాలి. ●

# ప్రజావాక్కు



### కొలనూర్‌లో ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఆపాలి

ఇటీవలకాలంలో దక్షిణమధ్యరైల్వేవారుఖాజీపేట బలార్షా, ఖాజీపేట విజయవాడ సెక్షన్‌లో కొన్ని స్టేషన్లలో కొన్ని ప్యాసింజర్ రైళ్లను ఆపుటకు నిర్ణయం తీసుకుని అమలు కూడా చేస్తున్నారు. క్రాసింగ్ స్టేషన్లో మొత్తం ఐదు లైన్లు ఉన్నాయి. ఈ రైళ్లు ఆపడం వలన మూడు మండల కేంద్రాలలోగల దాదాపు 30గ్రామాలకు కేంద్ర బిందువుగాఉండి ప్రజలకు విస్తృతంగా ఉపయోగంగా ఉంటుంది. తద్వారా రైల్వే శాఖకు ఆదాయం పెంపొంది దేశ ఆర్థిక వ్యవస్థ కూడా వృద్ధిచెందుతుంది. కొలనూరు రైల్వే స్టేషన్, స్టేట్‌హైవే నెంబర్1, రాజీవ్ రహదారికి అనుసంధానంగాఉన్న కాల్వశ్రీరాంపూర్ నుండి సుల్తానాబాద్ వరకు గత 30 కిలోమీటర్ల డబుల్ లైన్ల రోడ్డుపై ఉన్నది. ఈరోడ్డుపై ప్రయాణించే ప్రజలు కొలనూరు రైల్వేస్టేషన్‌కు చేరుకోవడానికి బస్సులు, ఇతర ప్రైవేట్ వాహనాలు ఉంటాయి. కానీతక్కువ రవాణావ్యయం కోసంరైళ్లను ఆపాలి.

-దండంరాజు రాంచందర్ రావు, కొలనూర్

### న్యాయస్థానంలో జాప్యాన్ని అరికట్టాలి

ఈ మధ్యకాలంలో ఎక్కడ చూసినా ఉమ్మడి కుటుంబాల ఆస్తుల విషయంలో అన్నదమ్ములమధ్య వచ్చే పొరపచ్చలు, ఘర్షణ వాతావరణం, బహిరంగ కొట్లాటలు, ఒకరిపై ఒకరు దుమ్మెత్తిపోసుకుంటూ, పరస్పరదాడులుచేసుకుంటూ తమది న్యాయం అంటే తమది న్యాయం అంటూ చివరకు పోలీసు స్టేషన్‌కు, కోర్టుకు వెళ్లడం వంటివి సంభవించడం ఒక సర్వసాధారణవిషయంగా మారిపోవడం ఈసమాజానికి సంబంధించి ఏమాత్రం ఆరోగ్యకరమైన పరిణామంకాదు. ముఖ్యంగా ఈ ఉమ్మడి ఆస్తుల విషయంలో ఎవరికి చెల్లించాల్సిన ఆస్తులు వారికే చెందకుండా అంతా ఆస్తిని తాము ఒక్కరమే అనుభవించాలనే దురాశతో అన్నదమ్ముల ఆస్తులను కూడా దొడ్డిదారిలో కాజేయాలని చూస్తుండటం, నీతిమాలిన చర్య.

-బుగ్గన మధుసూదన రెడ్డి, బేతంచెర్ల, నంద్యాలజిల్లా

### బస్సుల సంఖ్యను పెంచాలి

విజయవాడ నుంచి రాయచూర్‌కు ఎక్కువబస్సులు నడుపుటకు చర్యలుతీసుకోవాలి. ప్రస్తుతం చాలా తక్కువ సంఖ్యలో బస్సులు నడుస్తున్నాయి. కర్ణాటక ప్రాంతమైన రాయాచూర్ ప్రాంతంలో ఉన్న ప్రజల సత్సంబంధాలు దృష్టిలోఉంచుకొని బస్సులసంఖ్యను అధికంగా పెంచాలి. రాత్రిపూట విజయవాడ నుంచి అధిక బస్సులు నడపాలి.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

### సైన్యంలో లింగ వివక్ష నిర్ణయాలు

మహిళా ఉద్యోగులకు సంబంధించి సైన్యానికి అనుబంధంగా పనిచేసే మిలటరీ నర్సింగ్ సర్వీసెస్‌లో తీసుకొచ్చిన నిబంధనలులింగవివక్షతను ఎత్తిచూపుతున్నాయి. వివాహం చేసుకున్న మహిళలను ఉద్యోగాలనుంచి తొలగించాలన్నది ఆ నిబంధనల సారాంశం. ఇవి రాజ్యాంగ విరుద్ధమని సుప్రీంకోర్టు సైన్యం తీర్పుపైఅసంతృప్తి వ్యక్తం చేస్తూ ఉత్తర్వుల్లో వ్యాఖ్యానించింది. లింగ ప్రధానమైన పక్షపాతాల ప్రాతిపదికన చట్టాలు, నిబంధనలు రూపొందించడం రాజ్యాంగపరంగా యోగ్యం కాదని స్పష్టం చేసింది. మిలటరీ నర్సింగ్ సర్వీసులో ఒక మహిళా ఆఫీసర్ హక్కులను పరిరక్షిస్తూ కోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది. ఆమె వివాహం చేసుకుంటోందన్న కారణంగా ఆమెను విధుల నుండి తొలగించారు. ఆమెకు రూ. 60 లక్షల నష్టపరిహారంగా చెల్లించాలని కోర్టు బెంచి ఆదేశించింది. ఆమెను తొలగించడం తప్పు, అక్రమం అని కోర్టు స్పష్టం చేసింది.

-చల్లా చంద్రశేఖర్ రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### నిపుణుల్ని నియమించాలి

నిత్యం వేలాదిమంది ప్రజలు ప్రభుత్వ ఆస్పత్రులకు వస్తున్నా, ఉచిత వైద్యం అరకొరగానే అందుతుంది. ప్రభుత్వ ఆస్పత్రుల్లో పలు చోట్ల అత్యాధునిక వైద్య పరికరాలున్నా, పూర్తి స్థాయిలో వినియోగించడంలేదు. లక్షలు వ్యయం చేసి కొనుగోలు చేసినా, పరికరాలను ఉపయోగించే నిపుణులు లేక నిరుపయోగంగా మారుతున్నాయి. కొన్నింటికి నెలలైనా మరమ్మతులు జరగడం లేదు. ఉచితవైద్యం లక్ష్యంనెరవేరటానికి మరమ్మతులు జరిపించాలి. నిపుణుల్ని నియమించాలి.

-మా.శ్రీ.రాజు, పాల్వంచ

### సోషల్ మీడియా కొత్త పుంతలు

ఎంతోమంది సోషల్ మీడియా వేదికగా కొత్తపుంతలు తొక్కుతున్నా టెక్నాలజీని వ్యాపారాభివృద్ధికి, తన టాలెంట్‌ను గుర్తింపు తెచ్చుకోవడానికి సక్రమంగా వినియోగించుకుని ఉన్నత శిఖరాలకు చేరుతున్నారు. కానీఇప్పుడది అసహనపు అంచులు దాటి, క్రూరత్వపు కోరలు చాచి నచ్చని వ్యక్తులను వేధించేందుకు, రాజకీయాల్లోను, సినిమారంగంలోను ఉన్న మహిళలను, పురుషులను అసభ్యపు మాటలతోను, అభ్యంతరకర క్రియేషన్లతోను వ్యక్తిగతంగా ట్రోల్ చేస్తూ పైశాచికానందం పొందేందుకు సాధనంగా మార్చుకున్నారు. శుష్క వాగ్దానాలతో శూన్య హస్తాలతో ప్రజలను మభ్యపెడుతున్నారు.

-జోస్యుల వేణుగోపాల్, హైదరాబాద్

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# నవాజ్, బెనజీర్ పార్టీ ఫిఫ్టీఫిఫ్టీ!



## • పాక్‌లో అధికారం చెరిసగం పంచుకోవాలని ఆ రెండు పార్టీలు నిర్ణయం • రాజకీయ అనిశ్చితికి తెర!

**ఇస్లామాబాద్, ఫిబ్రవరి 21:** తీవ్ర రాజకీయ, ఆర్థిక సంక్షోభంతో కొట్టుమిట్టాడుతున్న పాకిస్థాన్‌లో సార్వత్రిక ఎన్నికలు ముగిసి ఫలితాలు వెలువడి రెండు వారాలు గడచినా కొత్త ప్రభుత్వ ఏర్పాటు కాలేదు. ఈ నేపథ్యంలో పాకిస్థాన్ ముస్లిం లీగ్-నవాజ్(పిఎంఎల్-ఎన్), బెనజీర్‌కు చెందిన పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ (పిపిపి)లు కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు అంగీకరించాయి. పిఎంఎల్-ఎన్ అధ్యక్షుడు షెహబాజ్ షరీఫ్ మళ్లీ ప్రధాని పదవిని చేపట్టనున్నట్లు పిపిపి అధ్యక్షుడు బిలావల్ భుట్టో ప్రకటించారు. మంగళవారం అర్ధరాత్రి షరీఫ్, బిలావల్ భుట్టోలు అత్యవసరంగా సమావేశమై సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటుపై చర్చలు జరిపారు. ఒప్పందం ప్రకారం ప్రధానిగా షెహబాజ్ షరీఫ్, బిలావల్ భుట్టో తండ్రి ఆసిఫ్ జర్దారీ పాక్ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టాలని నిర్ణయించారు. దేశంలో ఉన్న అంతర్గత సమస్యలను కలిసికట్టుగా ఎదుర్కొంటామని షెహబాజ్ షరీఫ్ వెల్లడించారు. ప్రభుత్వ ఏర్పాటుకు తమకు తగిన సంఖ్యాబలం ఉందని బిలావల్ ప్రకటించారు. దీంతో రెండు వారాలుగా కొనసాగుతున్న ప్రతిష్టంభనకు త్వరలో తెరపడనుంది. ఫిబ్రవరి 29లోగా కొత్త ప్రభుత్వం ఏర్పాటై పార్లమెంట్ సమావేశం కావాల్సి ఉందని ఆపద్ధర్మ ప్రభుత్వంలోని సమాచార మంత్రి ముర్తాజా సొలంజి తెలిపారు. ఫిబ్రవరి 8న జరిగిన పాకిస్థాన్ ఎన్నికల్లో మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ మద్దతుదారులు అత్యధికంగా 101 స్థానాల్లో విజయం సాధించారు. మొత్తం 265 స్థానాలున్న పాక్ జాతీయ అసెంబ్లీలో ప్రభుత్వ ఏర్పాటుకు సాధారణ మెజార్టీ 133. దీంతో 75 సీట్లు సాధించిన పిఎంఎల్-ఎన్, 54 స్థానాల్లో నెగ్గిన పిపిపిలు, 17 సీట్లు గెలిచిన ఎంక్యూఎం-పి సహా చిన్న చితకా పార్టీలతో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి ముందుకొచ్చాయి. ఇరు పార్టీల మధ్య పలుసార్లు చర్చలు ఫలించడంతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు పిఎంఎల్ఎన్, పిపిపి ప్రకటించాయి. కాగా ఈ పరిణామాలపై ఇమ్రాన్ ఖాన్ పార్టీ పాకిస్థాన్ తెహ్రీక్ ఇ-ఇన్సాఫ్ మద్దతుదారులు ఎలా స్పందిస్తారనేది ఉత్కంఠగా మారింది. ఎన్నికల్లో రిగ్గింగ్ ఆరోపణలపై ఇప్పటికే పిటిఐ మద్దతుదారులు పెద్దఎత్తున నిరసనలకు దిగారు. అవినీతి సహా పలు కేసుల్లో ఆరోపణలు ఎదుర్కొంటున్న మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ ప్రస్తుతం జైల్లో ఉన్నారు. ఆయన్ను ఎన్నికల్లో పోటీ చేయకుండా పాక్ ఎన్నికల కమిషన్ నిషేధించింది. అలాగే ఆయన పార్టీ పిటిఐ గుర్తు అయిన బ్యాట్‌ను కూడా రద్దు చేయడంతో స్వతంత్రులుగా పోటీచేయాల్సి వచ్చింది. పాక్‌లో ఏర్పడే కొత్త ప్రభుత్వానికి కఠినసవాళ్లు స్వాగతం పలుకుతున్నాయి. ఆసియాలో అత్యంత వేగవంతమైన ద్రవ్యోల్బణంతో కొట్టుమిట్టాడుతున్న ఆర్థిక వ్యవస్థను గాడినపెట్టాలి. అంతర్జాతీయ ద్రవ్య నిధితో కొత్త రుణం కోసం చర్చలు జరపాలి. షరీఫ్ ప్రధాని అయితే తన మొదటి ప్రాధాన్యతలలో ఇది ఒకటని చెప్పారు. కాగా దేశంలో సంకీర్ణ ప్రభుత్వ ఏర్పాటులో ప్రతిష్టంభన ఏర్పడుతుందని తాను ముందుగానే భావించినట్లు బిలావల్ భుట్టో చెప్పారు. దేశాన్ని ఏ ఒక్క పార్టీ కూడా నడపలేదని, అందరూ కలిసికట్టుగా పనిచేయాలన్నదే ప్రజల సందేశమని ఆయన వ్యాఖ్యానించారు.



బుధవారం రాష్ట్రపతి భవన్‌వద్ద గ్రీస్ ప్రధానికిరియాకోస్ మిట్సోటకిస్ దంపతులకు స్వాగతం పలుకుతున్న ప్రధిని మోడీ

## ప్రధాని మోడీ ప్రపంచానికి నిజమైన స్నేహితుడు

### గ్రీస్ ప్రధాని కిరియాకోస్ మిట్సోటకిస్

### ఉభయ దేశాలమధ్య పలు ద్వైపాక్షిక ఒప్పందాలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :** ప్రధాని మోడీ దూరదృష్టి కల్గిన నాయకుడని, ప్రపంచానికి నిజమైన స్నేహితుడని గ్రీస్ ప్రధాని కిరియాకోస్ మిట్సోటకిస్ కొనియాడారు. భారత ప్రధాని మోడీపై ఆయన బుధవారం ప్రశంసలు కురిపించారు. ప్రధాని మోడీ నాయకత్వాన్ని కీర్తించారు. భారత గ్రీస్ సంబంధాలు ద్వైపాక్షిక సంబంధాలకు అతీతమైనవని అభిప్రాయపడ్డారు. బుధవారం గ్రీస్ ప్రధాని కిరియాకోస్ మిట్సోటకిస్ భారత్ పర్యటనకు విచ్చేశారు. ఆయన అధికారుల బృందంతో కలిసి భారత పర్యటనలో పాల్గొంటున్నారు. రాష్ట్రపతి భవన్‌లో గౌరవ వందనం స్వీకరించారు. 15 ఏళ్ల తర్వాత తొలిసారిగా గ్రీస్ ప్రధాని భారత్‌లో పర్యటించడం ప్రాధాన్యతను సంతరించుకుంది. కిరియాకోస్ మిట్సోటకిస్‌తోపాటు ఆయన సతీమణి మరియా ఇవా విర్జీనియా ఈ పర్యటనలో ఉన్నారు. వారికి రాష్ట్రపతి భవన్‌లో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గ్రీస్ ప్రధాని మాట్లాడుతూ కొన్ని నెలల క్రితం భారత ప్రధాని మోడీ గ్రీస్ పర్యటనకు వచ్చారని చెప్పారు. ఇందుకు ప్రతిఫలంగా తాను వచ్చానని, ఇది ఎంతో సంతోషకరమైన విషయమని అభిప్రాయపడ్డారు. ఈ అధికారిక పర్యటనలో గ్రీస్, భారత్‌కు మధ్య పలు వ్యూహాత్మక భాగస్వామ్యాలు ఉంటాయన్నారు. భారత్‌తో వ్యూహాత్మక భాగస్వామ్య ఒప్పందం గ్రీస్‌కు చాలా ముఖ్యమైందన్నారు. ప్రధాని మోడీతో ద్వైపాక్షిక చర్చల కోసం తాను ఎదురు చూస్తున్నానని తెలిపారు. ఈ రెండు దేశాలకు ఈ విషయంలో ప్రత్యేక ప్రాముఖ్యత ఉందన్నారు. రెండు దేశాల ఆర్థిక వ్యవస్థలను బలోపేతం చేయడం, ఆర్థిక సంబంధాలను పెంపొందించుకునే చర్యలు ఉంటాయని చెప్పారు. రాజకీయ సంప్రదింపులు, వ్యూహాత్మక భాగస్వామ్యం, పలు విస్తృత శ్రేణిలో చర్చలకు అవకాశాలున్నాయన్నారు. మంగళవారంఅర్ధరాత్రి ఆయన దేశ రాజధాని ఢిల్లీకి చేరుకు న్నారు. విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ గ్రీస్ ప్రధానికి స్వాగతం పలికారు. ఆయనతోపాటు భారత విదేశాగం సహాయ మంత్రి మీనాకాశి లేఖి కూడా ఉన్నారు. కాగా భారత ప్రధాని మోడీ 2023 ఆగష్టు 25న ఏథెన్స్‌ను సందర్శించారు.



## కాంగ్రెస్ ఖాతా నుంచి రూ.65 కోట్ల బకాయిల రికవరీ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21:** కాంగ్రెస్ ఖాతా నుంచి ఆదాయ పన్ను శాఖ రూ.65 కోట్ల బకాయిలను రికవరీ చేసింది. ఆదాయపన్ను శాఖకు కాంగ్రెస్ రూ.115 కోట్ల పన్ను బకాయిలు చెల్లించాల్సి ఉండగా ఐటి శాఖ రూ.65 కోట్లు రికవరీ చేసింది. కాంగ్రెస్ పార్టీ బ్యాంక్ ఖాతా నుంచి ఈ నిధులను ఐటి శాఖ రికవరీ చేసింది. రూ.65 కోట్ల రికవరీని సవాల్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఇన్‌కంటాక్స్ అప్పీలేట్ ట్రిబ్యునల్‌ను ఆశ్రయించి రికవరీకి వ్యతిరేకంగా ఫిర్యాదు చేసింది. బెంచ్ ముందుకు విచారణ ఫలితం కోసం వేచిచూడకుండానే బ్యాంకుల వద్ద కాంగ్రెస్ ఖాతాల్లో ఉన్న డబ్బుల్లో కొంత ఐటి శాఖ బకాయిల కింద రికవరీ చేసిందని ఫిర్యాదులో పేర్కొంది. కాంగ్రెస్ పార్టీ దాఖలు చేసిన స్టే దరఖాస్తు వ్యవహారం తేలేవరకు ఆదాయ పన్ను శాఖ చర్యలను నిలువరించాలని కోరింది. ఈ వ్యవహారంపై తదుపరి ఉత్తర్వులు ఇచ్చే వరకు యధాతథస్థితి కొనసాగుతుందని ట్రిబ్యునల్ ఆదేశించింది.

## భారత్ -చైనా మధ్య కార్ప్స్ కమాండర్ స్థాయి చర్చలు..

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21:** వాస్తవధీన రేఖ వెంట సహా సరిహద్దు ప్రాంతాల్లో శాంతి, సుస్థిరతను కొనసాగించేందుకు భారత్,చైనా అంగీకరించాయి. ఈ వారంలో జరిగిన అత్యుత్తమ స్థాయి సైనిక చర్చల్లో ఇరుదేశాల మధ్య అంగీకారం కుదిరింది.అయితే, మూడేన్నరేళ్లుగా కొనసాగుతున్న వివాద పరిష్కారంపై స్పష్టమైన ముగింపును కనుగొనలేకపోయారు. భారత్-చైనా మధ్య21వ కార్ప్స్ కమాండర్‌స్థాయి చర్చలు ఈ నెల 13న చుషల్-మోల్డో బోర్డర్‌లో మీటింగ్ పాయింట్‌లో జరిగినట్లు విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ తెలిపింది.సరిహద్దు ప్రాంతాల నుంచి ఇరుదేశాల సైన్యాలను ఉపసంహరించుకోవడంపై గతపర్యటనల్లో జరిగిచర్చలు భారత్-చైనా మధ్య సరిహద్దు శాంతికి ముఖ్యమైన ప్రాతిపదిక అని మంత్రిత్వ శాఖ ఓ ప్రకటనలో పేర్కొంది. చర్చల సందర్భంగా ఇరు దేశాలు తమ అభిప్రాయలను పరస్పరం స్నేహపూర్వకంగా ముందుంచాయని తెలిపింది.మధ్యంతర కాలంలో సరిహద్దు ప్రాంతాల్లో శాంతి, సుస్థిరతను కాపాడేందుకు ఇరు పక్షాలు కట్టుబడి ఉన్నాయని మంత్రిత్వశాఖ పేర్కొంది.

## దేశంలో కరోనా తాజాకేసులు-161

### మరో ఇద్దరు మృతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి21:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 161 కేసులు నమోదయ్యాయి. కరోనా కారణంగా ఇద్దరు మృతి. దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,50,28,429కు చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,94,075 మంది కోలుకోగా 879 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.

ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,33,475కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18 శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,75,831కి చేరగా, 80,27,006మంది వరకు కోలుకున్నారు.

# యుద్ధం ఆగినా.. 8వేల మరణాలు!



**గాజా,ఫిబ్రవరి 21:** వేల సంఖ్యలో గాజా ప్రజల ప్రాణాలను బలి తీసుకుంటోంది. ఒకవైపు యుద్ధం చేస్తోన్న గాయాలు.. మరోవైపు వ్యాధుల విజృంభణతో మృతుల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. ఇజ్రాయెల్-హమాస్ యుద్ధంతో గాజాలో దుర్భర పరిస్థితులు నెలకొన్నాయి. సామన్యుల బతుకు ఛిద్రమవుతోంది. ఇప్పటి కిప్పుడు యుద్ధం ఆపినా .. రానున్న ఆరు నెల్లల్లో సుమారు 8 వేల మంది మృతిచెందే అవకాశం ఉంది. ఈ మేరకు అమెరికా, లండన్‌లకు చెందిన నిపుణులు రూపొందించిన నివేదిక పేర్కొంది.లండన్ స్కూల్ ఆఫ్ హైజీన్ అండ్ ట్రాపికల్ మెడిసిన్, జాన్స్ హాప్కిన్స్ సెంటర్ ఫర్ హ్యుమేనిటేరియన్ హెల్త్‌కు చెందిన నిపుణుల ఈ గణాంకాలు వెల్లడించారు.ఈ యుద్ధం కారణంగా 2.3 మిలియన్ల గాజాజనాభాలో 85శాతం మంది తాముంటున్న ఇళ్లను వదిలేసి వెళ్లిపోవాల్సి వచ్చింది. ఆసుపత్రులు ధ్వంసమయ్యాయి. కిక్కిరిసిన షెల్టర్లలో ప్రజలను పోషకాహార లోపం వెంటాడుతోంది. అతిసారం కేసులు పెరుగుతున్నాయి.

ఈ సమయంలో వైద్యవ్యవస్థ పటిష్ఠంగా ఉండటంతో ఇజ్రాయెల్‌లో ఇలాంటి పరిస్థితులు ఉండవని పేర్కొన్నారు.రెండు వర్గాల మధ్యఘర్షణ ఉధృతమైతే గాయాలు మరిన్ని మరణాలకు దారితీస్తాయని ఆ నివేదిక వెల్లడించింది. ఆగస్టునాటికి 85,570 మంది మృతిచెందచ్చని, వారిలో తీవ్ర గాయాలవల్లే 68,650మంది ప్రాణాలు కోల్పోతారని తెలిపింది. కాల్పుల విరమణ ప్రకటించిన నప్పటికి 11 వేల మంది ప్రాణాలు పోతాయని అంచనావేసింది గత ఏడాది అక్టోబర్ 7న ఇజ్రాయెల్‌పై హమాస్ ఉగ్రదాడి జరిపింది.అందు ప్రతిగా గాజాలో ఇజ్రాయెల్ చేస్తున్నభీకర దాడుల్లో 29వేలమందికి పైగా ఆసువులు బాసారని స్థానిక ఆరోగ్య విభాగం వెల్లడించింది.

# పుణేలో రూ. 2,200 కోట్ల మాదకద్రవ్యాలు పట్టివేత



## ఐదుగురు నిందితుల అరెస్టు

**పుణే ఫిబ్రవరి 21:** మహారాష్ట్ర, ఢిల్లీలో భారీ ఎత్తున మ్యావ్ మ్యావ్ (మెఫెడ్రిన్) అనే మాదక ద్రవ్యాన్ని అధికారులు స్వాధీనం చేసుకొన్నారు. పుణె నగరం నుంచి 75 కిలోమీటర్ల దూరంలోని షోలాపూర్ వద్ద కుర్‌కుంభ సమీపంలోని ఓ ఫార్మాస్యూటికల్ ప్లాంట్‌లో 700 కేజీల డ్రగ్‌ను సీజ్ చేశారు. మరోవైపు ఢిల్లీలోని హౌజా ఖాస్ ఏరియాలో దాడులు నిర్వహించి 400 కేజీలను పట్టుకొన్నారు. ఈ మొత్తం మార్కెట్ విలువ ఏకంగా రూ.2,200 కోట్లుగా అంచనా వేశారు. ఐదుగురు నిందితులను అరెస్టు చేశారు. ఈ ఘటనపై అదనపు పోలీస్ కమిషనర్ శైలేష్ బాల్కావాడే మాట్లాడుతూ, 'మేము ఆ ఫార్మా ప్లాంట్ ఓనర్‌ను అరెస్టు చేశాం. భీంబీ అలియస్ అనిల్ పరశురాం, కెమికల్ ఇంజినీర్ యువరాజ్ బబన్ భుజ్‌భాయ్‌నఎ దీంతో సంబంధం ఉంది' అని పేర్కొన్నారు. తమ బృందం ఢిల్లీ వెళ్లి స్థానిక పోలీసుల సాయంతో అక్కడ దాడులు నిర్వహించినట్లు వెల్లడించారు. ఈ రాకెట్‌లో కొందరు విదేశీయులు, విదేశాల్లోని భారతీయుల హస్తం కూడా ఉన్నట్లు తాము గుర్తించామని పోలీసు కమీషనర్ చెప్పారు. డ్రగ్స్‌ను ప్యాక్ చేయడానికి నిందితులు ఉప్పు గోదాములను వినియోగించినట్లు పేర్కొన్నారు. ఫార్మా కంపెనీ యజమాని, ఈ డ్రగ్ మాఫియా మాస్టర్‌మైండ్ మధ్య సంబంధాలు ఎలా మొదలయ్యాయో గుర్తించేందుకు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మెఫెడ్రిన్ తయారీ, విక్రయంపై పూర్తిస్థాయిలో నిషేధం ఉంది. దీనిని ఉల్లంఘిస్తే ఎన్‌డిపిఎస్ చట్టం కింద కేసులు నమోదు చేయవచ్చు. ప్రస్తుతం స్వాధీనం చేసుకొన్న మాదక ద్రవ్యాన్ని కుర్‌కుంభ నుంచి ఢిల్లీలోని స్టోరేజీ పాయింట్లకు తరలించి భద్రపరుస్తున్నారు. తాజా దాడుల్లో వీటి సరఫరా దారులను కూడా అరెస్టు చేశారు. వీరి నుంచి రూ.3.58 కోట్లు విలువైన మెఫెడ్రిన్‌ను స్వాధీనం చేసుకొన్నారు. గతేడాది ముంబైలో ఒక కర్మాగారంపై దాడి చేసి రూ.1400 కోట్లు విలువైన మాదక ద్రవ్యాన్ని స్వాధీనం చేసుకొన్నారు.


# నేడు భూమిపై కూలనున్న ఐరోపా ఉపగ్రహం

**బ్రసెల్స్,ఫిబ్రవరి 21:** ఐరోపాకు చెందిన భారీఉపగ్రహం నేడు భూ వాతావరణంలోకి ప్రవేశించనుంది.యూరోపియన్ స్పేస్ ఏజెన్సీకి చెందిన ఓ ఉపగ్రహం నేడు భూమిపై కూలిపోనుందని శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. దాదాపు రెండు టన్నుల బరువున్న ఈ ఆర్ఎస్-2 కక్ష్య నుంచి జారిపోయి భూ వాతావరణానికి సమీపంలో చేరింది. దీనిని 1995లో భూమిని పరిశీలించేందుకు ప్రయోగించారు. 2011లో దీని కాలపరిమితి తీరింది. ఇది నేడు వాతావరణంలోకి ప్రవేశించనుంది. వేగం కారణంగా తలెత్తె ఘర్షణలకు మార్గ మధ్యలోనే చాలా వరకు కాలిపోయిన కొన్ని విడిభాగాలు భూమిపై పడే అవకాశముందని అంచనా వేశారు. నివాస ప్రదేశాలపై ఇవి పడే అవకాశాలు తక్కువ ఉన్నట్లు చెబుతున్నారు. చాలా వరకు శకలాలు సముద్రంలోనే పడతాయి. అంచనా వేస్తున్నారు.'భూ వాతావరణంలోకి చేరే ఈ ఉపగ్రహంలో ఎటువంటి రేడియోధార్మిక, విషపూరిత పదార్థాలు లేవు' అని ఐరోపా స్పేస్ ఏజెన్సీకి చెందిన ఎర్త్ అబ్జర్వేషన్ గ్రౌండ్ సెగ్మెంట్ డిపార్ట్‌మెంట్ పేర్కొంది. 1990లో ప్రయోగించిన రెండు అత్యంత కీలకమైన ఉపగ్రహాల్లో ఇది కూడా ఒకటి. వీటిని ఐరోపా భూ పరిశీలనలో గ్రౌండ్ ఫాదర్స్‌గా అభివర్ణిస్తున్నారు.

ఇఆర్ఎస్-2 ఓజోన్‌పొర పని తీరును అంచనా వేసేందుకు కూడా వినియోగించారు. తొలుత దీనిని 780 కిలోమీటర్ల ఎత్తుకు చేర్చగా 2011లో తుది ఇంధనం మండించే నాటికి ఇది 570కిలో మీటర్ల ఎత్తుకు చేరింది. మరో 15 ఏళ్ల తర్వాత భూమిపై పడుతుందని అప్పట్లోనే అంచనా వేశారు. అంతర్గత ఫ్యానల్స్,లోహపు విడిభాగాలు, ఇంధన, ప్రెజర్ టాంకులు వంటివి భూమిపై పడే అవకాశాలున్నాయి.

## సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది

# ఫాలీ నారిమన్ కన్నుమూత



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21:** ప్రముఖ న్యాయ నిపుణుడు, సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది ఫాలీ నారిమన్ (95) కన్నుమూశారు. బుధవారం ఉదయం ఢిల్లీలోని ఆయన స్వగృహంలో తుదిశ్వాస విడిచారు. బాంబే హైకోర్టులో న్యాయవాదిగా తన వృత్తి జీవితాన్ని ప్రారంభించిన నారిమన్, సుప్రీంకోర్టు న్యాయవాదిగా నియమితులు కావడంతో ఢిల్లీ వెళ్లారు. 1972లో కేంద్ర ప్రభుత్వం ఆయన్ను అడిషనల్ సొలిసిటర్ జనరల్‌గా నియమించింది. 1975లో అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ ఎమర్జెన్సీ ప్రకటించడాన్ని నిరసిస్తూ తన పదవికి రాజీనామా చేశారు. ఆయన కుమారుల్లో ఒకరైన జస్టిస్ రొహింటన్ నారీమన్ సుప్రీంకోర్టు న్యాయ మూర్తిగా పని చేశారు. 2011 నుంచి 2013 వరకు ఆయన కూడా సొలిసిటర్ జనరల్‌గా విధులు నిర్వర్తించారు. 1991 నుంచి 2010 వరకు బార్ అసోసియేషన్ ఆఫ్ ఇండియాకు ఫాలీ నారీమన్ అధ్యక్షుడిగా పనిచేశారు. 1991లో పద్మభూషణ్, 2007లో పద్మవిభూ షణ్ పురస్కారాలు అందుకున్నారు. 1999నుంచి 2005వరకు రాజ్యసభ సభ్యుడిగా కొనసాగారు.

తాను రాసిన బిఫోర్ మెమరీ ఫేడ్స్ ఆటోబయోగ్రఫీలో ' సెక్యులర్ దేశంలో జీవించాను..మంచి పేరు తెచ్చుకున్నాను.. దేవుడు దయ చూపితే సెక్యులర్ భారత్‌లో తుదిశ్వాస విడుస్తా'...అని సగర్వంగా ప్రకటించారు. మైలురాయి అనదగ్గ కేసులను ఆయన వాదించారు. శంకరి ప్రసాద్ దియో వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా, కేశవానంద భారతి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ, ఐటి గోలక్‌నాథ్ వర్సెస్ స్టేట్ ఆఫ్ పంజాబ్ , మినర్వా మిల్స్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా, టిఎంఎ పాయ్ వర్సెస్ స్టేట్ ఆఫ్ కర్నాటక..అయితే, ఆయన జీవితంలో వాదించిన కేసుల్లో భోపాల్ గ్యాస్ విషాదం కూడా ఒకటి..ఈ విషాదానికి యూని యన్ కార్బైడ్ కార్పోరేషన్‌దే బాధ్యత... ఈ కేసులో యాజమాన్యం తరపున వాదించడం తాను చేసిన పెద్ద తప్పిదంగా ఆయన అంగీకరిం చడం విశేషం. అంతేగాక గొప్ప మానవతావాది కూడా...నర్మదా ప్రాజెక్టు నిర్మాణం సందర్భంగా గుజరాత్ ప్రభుత్వం తరపున వాదించేందుకు నిరాకరించారు. బాధితులకు న్యాయం చేయాలని ఆనాడు గుజరాత్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసి తనలోని మానవతావాదాన్ని చాటుకున్నారు. ఒక తరం ముగిసిందంటూ నారీమన్ మృతిపై కాంగ్రెస్ నేత అభిషేక్ సింఘ్వీ, సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వంటి న్యాయ నిపుణులు సంతాపం ప్రకటించారు.

## అన్నదాతలకు ఆసరాగా నిలుస్తాం: మల్లికార్జున్ ఖర్గే

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21:** కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలని కోరుతూ అన్నదాతలు చేపట్టిన ఆందోళనకు కాంగ్రెస్ అన్నిరకాలుగా బాసటగా నిలుస్తుందని ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లి కార్జున్ ఖర్గే బుధవారం స్పష్టం చేశారు.కనీస మద్దతు ధరకు చట్టబద్ధతు కల్పించాలని కోరుతూ అన్నదాతలు చేపట్టిన ఆందోళనకు చేపట్టిన రైతులకు కాంగ్రెస్‌పార్టీ వెన్నంటి ఉంటుందని, వారి న్యాయమైన డిమాండ్లనుకేంద్రం పరిష్కరించాలని తమ పార్టీ కోరుతుందని వివరించారు.రైతుల సమస్యలను తామ ఎన్నికల మ్యానిఫెస్టోలో పొందుపరుసామని, ఎంఎస్‌పీకోసం చట్టాన్ని తీసుకు వస్తామని ఖర్గే హామీఇచ్చారు.రైతులకు ప్రభుత్వం అందించే ఎంఎస్‌సీ రెట్టింపు చేస్తామని 2014 ఎన్నికల ముందు హామీ ఇచ్చిన ప్రధాని నరేంద్రమోడీ ఇప్పటి వరకు హామీల ఊసేత్తలేదని అన్నారు. ఎంఎస్‌పీ అమలు చేయాలని రైతులు ఎప్పటి నుంచో కోరుతున్నా మోడీ సర్కారు పట్టించుకోలేదని మధ్యప్రదేశ్ కాంగ్రెస్ చీఫ్ పట్వారి ఆందోళన వ్యక్తం చేశారు.ఎంఎస్ స్వామినాథన్ నివేదిక సిఫారుసలను మోడీ ప్రభుత్వం గాలికి వదిలేసిందని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ కాషాయ పాలకులపై విరుకుచుకు పడ్డారు. దేశంలో 14లక్ష లకోట్ల విలువైన బ్యాంకు రుణాలను మాఫీ చేశారుని, రూ.1.8లక్షల కోట్ల కార్పొరేట్ రుణాలను మాఫీ చేశారిన,కానీ కొద్ది మొత్తంలోనైనా రైతు రుణాలను మాత్రం మాఫీ చేయలేదని రాహుల్ ఎద్దేవా చేశారు.

## ప్రముఖ రేడియో ప్రెజెంటర్ అమీన్ సయానీ మృతి



**ముంబై, ఫిబ్రవరి 21:** ప్రముఖ రేడియో ప్రెజెంటర్ అమీన్ సయానీ మంగళవారం గుండెపోటుతో మృతి చెందారు. పాపులర్ 'బినాకా గీత్ మాలా' కార్యక్రమం వెనుక ఉండే వాయిస్ ఆయనదే. ఈ కార్యక్రమం ఆయనకు ఎంతగానో పేరు తెచ్చిపెట్టింది. ఆయనకు ప్రస్తుతం 90 యేళ్ల వయసు. మంగళవారం రాత్రి అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో హుటాహుటినా ఆసుపత్రికి తరలించినట్లు ఆయన కుమారుడు రాజిల్ సయానీ తెలిపారు. రాత్రి ఆయన తుదిశ్వాస విడిచినట్లు చెప్పారు. ఆయన రేడియోలో తనను తాను 'నమస్కార్ భాయి యోం ఔర్ బెహ్నో, మై ఆప్కా దోస్త్ అమీన్ సయానీ బోల్ రహా హూన్' అనే డైలాగ్‌తో పరిచయం చేసుకునేవారు. ఇదే ఆయన్ను ప్రేక్షకులకు మరింత దగ్గర చేయడమే కాకుండా మంచి పేరు తెచ్చిపెట్టింది. ఆయన డిసెంబర్ 21, 1932న ముంబైలో సాహితివేత్తల కుటుంబంలో జన్మించారు. కాగా ఆయన మృతి పలువురు ప్రముఖులు సంతాపం తెలిపారు. ప్రముఖ టెలివిజన్ రాజ్‌దీప్ సర్దేశాయి అమీన్ సయానీని ఉద్దేశించి ఓ లెజెండర్ గాత్రం మన నుంచి దూరమయింది. ఆయన 'బినాకా గీత్ మాలా', బోర్న్ విటా క్విజ్ వంటి కార్యక్రమంల్లో తన గాత్రంతో ప్రేక్షకులను అలరించారు. అంతేకాకుండా 50 వేలకుపైగా రేడియో షోలు చేసిన వ్యక్తిగా రికార్డు సృష్టించిన గొప్ప వ్యక్తి కనుమరుగవ్వడం బాధకరమైన విషయమంటూ తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

## వివాహం తర్వాత సైన్యంలో నర్సు తొలగింపు

### రూ.60 లక్షలు, ఉద్యోగం ఇవ్వాలని సుప్రీం ఆదేశం



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21:** వివాహం కారణంగా ఒక మహిళను ఉద్యోగం నుంచి తొలగించడం వివక్షాపూరితమైనదని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. లింగ వివక్షను చూపే ఏ చట్టాన్ని రాజ్యాంగం అనుమతించబోదని స్పష్టం చేసింది. సైన్యంలో నర్సుగా పనిచేసిన ఓ మహిళను వివాహం అనంతరం తొలగించిన కేసు విచారణలో భాగంగా ఈ కీలక వ్యాఖ్యలు చేసింది. అలాగే ఆమెకు రూ.60 లక్షల బకాయిలు చెల్లించాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. వివాహం అనంతరం సెలినాజాన్ అనే నర్సును 1988లో విధుల నుంచి తొలగించారు. అప్పుడు ఆమె సైన్యంలో లెఫ్టినెంట్ హోదాలో ఉన్నారు. తనను తొలగించడంపై 2012లో సాయుధ దళాల ట్రిబ్యునల్‌ను ఆశ్రయించగా, తిరిగి విధుల్లోకి తీసుకోవాలంటూ తీర్పు ఇచ్చింది. ఆ ఆదేశాలను

2019లో అత్యున్నత న్యాయస్థానంలో కేంద్రం సవాలు చేసింది. ఇరు వర్గాల వాదనలు విన్న జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తా ధర్మాసనం ఇటీవల తీర్పు వెలువరించింది. ట్రిబ్యునల్ తీర్పులో ఎలాంటి జోక్యం అవసరం లేదని ధర్మాసనం పేర్కొంది. వివాహ కారణాలతో మిలిటరీ నర్సింగ్ సర్వీస్ నుంచి తొలగించేందుకు అనుమతించే నిబంధనలను 1995లో ఉపసంహరరించుకున్న విషయాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించింది. బాధితురాలు ప్రైవేటుగా కొంతకాలం నర్స్‌గా పనిచేసిన విషయాన్ని గుర్తుచేసింది. అయితే తిరిగి విధుల్లోకి తీసుకోవాలంటూ ట్రిబ్యునల్ ఇచ్చిన తీర్పును సవరించింది. ఆమెకు బకాయిల రూపంలో రూ.60లక్షలు చెల్లించాలని కేంద్రాన్ని ఆదేశించింది. సుప్రీం ఆదేశాలు అందిన ఎనిమిది వారాల్లోగా ప్రభుత్వం ఈ చెల్లింపులు చేయాలని ఆదేశించింది.

22-2pg6exHMNWJQE.qxd:22-2pg6exHMNWJQE.qxd 1/1/02 6:23 AM Page 1



# శ్రీశైల మల్లన్న క్షేత్రంలో వైభవంగా మహాకుంభాభిషేకం


శివాజీ గోపురం కళశప్రతిష్టలో పాల్గోన్న జగద్గురు పీఠాధిపతులు

**శ్రీశైలంప్రాజెక్టు,పిబ్రవరి21,ప్రభాతవార్త** అష్టధశ జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైలం మహపుణ్యక్షేత్రంలో వైభవంగా మహాకుంభాభిషేక మహోత్సం అత్యంత ఘనంగా నిర్వహించారు.ఈ నెల 16 వ ఏతదిన ప్రారంభమైన కుంభాభిషేక మహోత్సవ క్రతువులు నేటితో ముగిసాయి.ఈ మహాకుంభాభిషేక మహోత్సవంకు కంచికామకోటి పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ విజయేంద్ర సరస్వతీ మహాస్వామి,శ్రీశైల జగద్గురు పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ చెన్నసిద్ధరామ పండితారాధ్య శివాచార్య మహాస్వామి,పుష్పగిరి పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ విద్యాశంకర బారతీ మహాసా ్వమి,కాశీ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ మల్లికార్జున విశ్వరాధ్య శివాచార్య మహాస్వామివార్లు మహాకుంభాభిషేకంలో పాల్గోన్నారు. అదే విధంగా ఈ కార్యక్రమంలో ఏపి ఉపముఖ్యమంత్రి మరియు దేవదాయశాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ,రాష్ట్ర దేవదాయశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కరికాల్ వళవన్,రాష్ట్ర దేవదాయశాఖ కమీషనర్ ఎస్.సత్యనారాయణ,నంద్యాల ఏపి పోచాబ్రహ్మా నందరెడ్డి,శ్రీశైలం నియేజకవర్గం ఏమ్మేల్య్ శిల్పాచక్రపాణిరెడ్డి, ధర్మకర్తల మండలి ఆధ్యక్షులు రెడ్డివారి చక్రపాణిరెడ్డి, శ్రీశైల దేవస్థానం ఈఓ డి.పెద్దిరాజు,సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.ఈ మహాకుంభాభిషేకం ప్రధానాలయంలో శివాజీ గోపుర పునర్నిర్మాణం, ఆలయప్రాంగణం లోని ఉపాలయాల పునరుద్దరణ, పంచ మఠాలలోని మూడు మఠాల పునరుద్దరణ మరియు ఆయా ఉపాలయాలో, మఠాలలో, శివలింగ, నందీశ్వరుల ప్రతిష్ట సందర్భగా ఈ మహా కుంభాభిషేకం జరిపించబడింది. ఈ కుంభాభిషేక మహోత్సవం అత్యంత కట్టుదిట్టమైన భద్రత నడుమ కార్యక్రమం జరిపించారు.ఈ కుంభాభిషేకం చేసినందువల్ల ఆలయ విమాన శిఖరాన్ని దర్శించినంతనే చతుర్విధ పురుషార్ధసిద్ది,మానసిక ప్రశాంతత,భక్తి,అద్యాత్మిక పరిపుష్టి, ఆయు ర్వృద్ధి, కీర్తి జయం కలుగుతాయని, శారీరక, మానసిక వ్యాదులు నశిస్తాయని,సకల ఆపదలు తోలుగుతాయని,అబివృద్ది చేకూరుతుందని చెప్పబడుతోంది. శ్రీగిరి మహాకుంభాభిషేకం నాభూతో నాభవిషత్:మంత్రి కొట్టు:-శ్రీశైల మహ పుణ్యక్షేత్రంలో జరిగిన ఈ మహాకుంభాభిషేకం నాభూతో నాభవిషత్ అని వ్యాక్యనించారు. శ్రీశైలంలో గల భ్రమరాంభా అతిది గృహంలో విలేఖర్ల సమావేశంలో మాట్లడుతూ బారతదేశంలోనే అత్యాద్భుత మహా కుంభాభిషేకం ఈరోజు శ్రీశైల మల్లికార్జునస్వామివారికి ఉత్తర రాజగోపురమైన శివాజీరాజగోపురంకు మహాకుంభాభిషేకం చేయడం జరిగిందని అన్నారు.కుంభాభిషేకా ముహర్తా సమయానికి శ్రీశైలక్షేత్రంలో ఉన్నా 45 ఉపాలయాలు, ప్రాంగణంలోని ఉన్నా 5 రాజగోపురాలు,స్వామివారి గోపురం, అమ్మవారి గోపురం మరియు ఇతర అలయాలు అన్ని గోపురాయాలతో పాటు ఇష్టా కామేశ్వరి అమ్మవారి ఆలయంతోపాటు 45 అలయాల్లో ఒక ప్రణాళిక బద్దంగా ఎకకాలంలో చేసిన మహాకుంభాభిషేకం ఏపి రాష్ట్రంలోనే జరిగిందన్నారు.వ్యాక్యనించారు.

# రైల్వే బకాయిలను చెల్లించండి డివిజన్ అభివృద్ధికి సహకరించండి

## - సీమ రైల్వే ఫ్రైట్ కస్టమర్స్‌తో డిఆర్ఎం వినీత్ సింగ్



రైల్వే వర్తకుల సమావేశంలో మాట్లాడుతున్న డిఆర్ఎం వినిత్ సింగ్

**గుంతకల్లు రైల్వే, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త** రాయలసీమ జిల్లాల్లోని గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలో గత కొన్నేళ్లుగా చెల్లించవలసిన పాత బకాయిలను తక్షణం చెలి ంచి డివిజన్ అభివృద్ధికి సహకరించాలని సరుకు రవాణా వర్తకులను డిఆర్ఎం వినీత్ సింగ్ కోరారు. స్థానిక డిఆర్ఎం కార్యాలయం సమావేశ మందిరంలో అదనపు డిఆర్ఎం సుధాకర్, సీనియర్ డిఓఎం శ్రావణ్‌కుమార్, సీనియర్ డిసిఎం మనోజ్‌లతో కలిసి, ఆయన డివిజన్ పరిధిలోని సరుకు రవాణ్రా వర్తకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుత ఆర్తిక సంవత్సరం కాల వ్యవధి మార్చి 31తో ముగుస్తున్నందున ఈలోపుగా పాత బకాయిలను చెల్లించాల్సిందిగా కోరారు. అవసరమైతే కొత్తగా లోడింగ్ స్టేషన్లను కూడా ఏర్పాటు చేస్తామన్నారు. భద్రతకు సంబంధించి మాట్లాడుతూ.. లెవెల్ క్రాసింగ్ గేట్‌లన్నింటిని మూసివేయడం జరుగుతుందన్నారు. స్టేషన్‌లో నుంచి సైడింగ్ వెళ్లే మార్గాలలో వేగాన్ని పెంచుతామని, తమ సరుకుతో వచ్చిన గూడ్స్ రైలు పార్మేషన్‌లను ఆలస్యం చేయకుండా వెంటనే అన్ లోడింగ్ చేసి సహకరించాలని, వినియోగదారుల సౌకర్యార్థం సరుకు రవాణా చేసే స్టేషన్లలో మరిన్ని మౌలిక సదుపాయాలను కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. రాయలసీమ జిల్లాల నుంచి వివిధ ప్రాంతాల నుంచి సరుకు రవాణా చేసే వర్తకులు సమావేశంలో పాల్గొని తమ తమ సమస్యలను రైల్వే అధికార యంత్రాంగం దృష్టికి తీసుకెళ్లారు. సమావేశంలో ఆయా ప్రాంతాల నుంచి వచ్చిన టిఐలు, సిసిఐలు, గూడ్స్ సూపర్‌వైజర్లు, ఆపరేటింగ్ కమర్షియల్ విభాగాల సంబంధిత సీనియర్ సబార్డినెట్లు తదితరులు పాల్గొన్నారు.

# నారాభువనేశ్వరిని కలసిన డాక్టర్ గుండ్లూరు సురేంద్ర

## - చిత్తూరు ఎంపి టిక్కెట్టు ప్రయత్నిస్తున్నట్లు వెల్లడి

**పుంగనూరు, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :** జిల్లాలోని చౌడేపల్లికు చెంది దళిత కుటుంబంలో పుట్టి తన ప్రతిభతో మంచి వైద్యుడుగా ఎదిగి తెలంగాణాలో వైద్యశాలలు నిర్వహిస్తున్న డాక్టర్ గుండ్లూరు సురేంద్రబాబు బుధవారం మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరిని కుప్పంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా సురేంద్రబాబు ఆమెకు తాను చిత్తూరు ఎంపిటిక్కెట్టు కోసం దరఖాస్తు చేసుకున్నట్లు వివరించారు. తన కుటుంబ పరిస్థితుల నుంచి ఎదిగి ఏవిధంగా సమాజసేవలో సాగుతున్న రీతిని ఆమెకు వివరించారు.పీడియాట్రీషన్‌గా రెండు రాష్ట్రాలలో మంచి గుర్తింపు సాధించిన డాక్టర్ సురేంద్రబాబు,స్వామి వివేకానంద స్ఫూర్తితో గ్రామాలలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నారు. జాతీయ భావాలు కలిగిన 500 మంది డాక్టర్లతో నేషనల్ డాక్టర్స్ అకాడమీ ద్వారా సమాజ సేవలు విస్తరిస్తున్నారు. ప్రస్తుతం రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఇండియన్ అకాడమీ ఆఫ్ పీడియాట్రిక్ విభాగ ప్రధాన కార్యదర్శిగా, సిరిసిల్లలో అమృత చిన్నపిల్లల వైద్యశాల కూడా నిర్వహిస్తున్నారు. ఇప్పటికే తెలుగుదేశం అధిష్టానం దృష్టిలో పడిన ఈయువ డాక్టర్ బుధ వారం నిజంగెలవాలి కార్యక్రమంలో భాగంగా కుప్పం, పుంగనూరులలో పర యటిస్తున్న నారా భువనేశ్వరిదేవిని కలిసి తన ప్రయత్నాన్ని వివరించడంతో ఆమె కూడా సానుకూలముగా స్పందించి ఆల్‌ద బెస్ట్ చెప్పినట్లు తెలిసింది. చిత్తూరు ఎంపి టిక్కెట్టుకు ఇప్పటికే వైకాపా అభ్యర్థిగా సిట్టింగ్ ఎంపి ఎన్.రెడ్డెప్పను ప్రకటించగా, తెలుగుదేశం నుంచి పోటీచేసేందుకు ప్రయత్నిసు_న్న ఆశావహులలో డాక్టర్ గుండ్లూరు సురేంద్రబాబు పేరు ప్రధానంగా వినిపిస్తోంది. ఈక్రమంలో ఆయన నారాభువనేశ్వరీదేవిని కలవడం మరింత ప్రాధాన్యత సంతరించుకుంది.

# యేటి ఉత్సవానికి విస్తృత ఏర్పాట్లు, స్వర్ణముఖి ముస్తాబు

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 21 ప్రభాతవార్త** దక్షిణ కైలాసం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు సిద్దమౌతుంది.ఈ మేరకు అధికారులు చక చకా ఏర్పాట్లు పూర్తి చేస్తున్నారు. ఈ ఏడాది ఇటు శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి, మరో వైపు ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఉత్సవాలను జనరంజకంగా నిర్వహించుటకు అధికారులను పరుగులు తీయిస్తున్నారు.ఈ నెల 24న జరిగే ఉత్సవాలకు భారీ ఎత్తున జనం తరలి వస్తారని భావించి చర్యలు తీసుకుంటున్నారు. వేలాది మంది చక్రస్నానానికి హాజరౌతారనే అంచనాలతో ఇక మీదట శాశ్వత ప్రాతిపదికన ఏర్పాట్లు చేపట్టారు. ఇక నదిలో ప్రతి ఏడాది సద్యోముక్తి ఉత్స వంలో మహిళా భక్తులు ఉత్సవాల్లో తోసులాట చోటు చేసుక ుంటుంది.ఈ సమస్యపై అవగాహన ఉన్న చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ నేపధ్యంలో ఇక్కడ ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు. బుధవారం ఆలయ ఇఓ ఎస్‌వి నాగేశ్వరరావు,చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు కలసి ఏటి ఉత్సవం ఏర్పాట్లు గురించి ఇంజనీరింగ్ అధికారులు వివరించారు. సద్యోముక్తి కి ఏర్పాట్లు పూర్తి చేసామని ఇఇ నూకారత్నం వివరణ ఇచ్చారు. మహాశివరాత్రికి ముందు వచ్చే పెద్ద ఉత్సవం ఏటి ఉత్సవం,సద్యోముక్తి ఉత్సవం, త్రిశూల స్నానం అని పిలుస్తారు.ఈ ఉత్సవం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు సంకేతం.ఈ రోజు పంచమూర్తుల ఊరేగింపు కన్నుల పండువగా నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపధ్యంలో జరిగే 'ఏటి ఉత్సవానికి' భారీ ఎత్తున ఏర్పాట్లు చేపట్టారు. ఉదయం ఆలయం నుంచి పంచమూర్తుల్ని జీవనది స్వర్ణముఖి నదిలోకి తరలిస్తారు.ఇక్కడ వేదపండితులు వేద మంత్రాల్ని పఠిస్తూ సద్యోముక్తి ప్రాధాన్యతను వివరిస్తూ స్వామి అమ్మవార్లకు అభిషేకాలు నిర్వహిస్తారు. త్రిశూలాన్ని జీవనది పవిత్ర నీటిలో స్నానమాచరింపజేస్తారు. ఇందుకు అధికారులు విస్తృత ఏర్పాట్లు చేశారు. శుద్ధనీటిని ఏర్పాటు చేశారు. గతానుభవాల దృష్ట్యి ఇక్కడ ఇంజనీరింగ్ విభాగం అధికారులు ఏర్పాటు చేశారు. తోసు లాట తొక్కిసలాట జరగకుండా వచ్చే మహిళా భక్తులు ప్రశాంతంగా కూర్చొని ఉత్సవాల్ని తిలకించే విధంగా ఏర్పాట్లు చేశారు.ప్రత్యేకంగా వేదికలను రూపొందించారు. కాగా చలమలో భక్తులు మునిగి మొక్కులు తీర్చుకోవటం ఆనవాయితి. ఇందుకు ముందుజాగ్రత్త చర్యలు తీసుకుంటున్నారు. చలమ చుట్టూబారికేడ్లను ఏర్పాటు చేస్తున్నారు. మహాశివరాత్రి పది రోజుల ముందు వచ్చే ఈ కార్యక్రమాల్ని మాఘపౌర్ణమి సందర్భంగా ఏర్పాటు చేయటం ఆనవాయితి. ఇందుకు ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నారు. త్రిశూల స్నామాచరించే స్వర్ణముఖి నదిలో స్వామి అమ్మవార్లను ప్రతిష్టించే చోట సర్వాంగ సుందరంగా శోభాయమానంగా తీర్చి దిద్దుతున్నారు. త్రిశూల స్నానంకు భక్తులు అధిక సంఖ్యలో హాజరౌతారని భావిస్తున్నారు.దాంతో విస్తృత ఏర్పాట్లు చేపట్టారు.ఈ నేపధ్యంలో బుధవారం పరిశీలనల్లో డెప్యూటీ ఇఓలు ఎన్ ఆర్ కృష్ణారెడ్డి,ఏకాంబరం,ఎసి మల్లికార్జున్ ప్రసాద్, ఇఇ నూకారత్నం, డిఇఇ శ్రీనివాసులురెడ్డి, ఎఇఓ సతీష్‌మాలిక్, సూపరింటెండెంట్‌లు నాగభూషణం యాదవ్, శ్రీహరి,టెంపుల్ ఇన్స్పెక్టర్లు హరియాదవ్, సుదర్శనం,రాజేశ్వరి, వెంకటస్వామి,ప్రధానార్చకులు సంబంధం గురుకుల్, కరుణాకర్ గురుకుల్, పౌరోహితుడు అర్ధగిరి స్వామి,శానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటస్వామి వర్క్ ఇన్స్పెక్టర్ ప్రతాప్, సూర్య ప్రసాద్ పాల్గొన్నారు.

# ఇద్దరు మావోయిస్టు సానుభూతిపరుల అరెస్టు


పోలీసులు సీజ్ చేసిన పేలుడు పదార్థాలు

## పేలుపదార్థాలతో పాటు ద్విచక్రవాహనం సీజ్

**చింతూరు డిశంబర్ 21 ప్రభాతవార్త** మావోయిస్టులకు పేలుడు పదార్దాలు సరఫరా చేస్తున్న ఇద్దరు మావోయిస్టు సానుభూతి పరులను చింతూరు పోలీసులు బుధవారం అరెస్టు చేసి వారి వద్ద పేలుడు పదార్దాలు,ద్విచక్రవాహనాన్ని సీజ్ చేశారు.ఈ సందర్భంగా చింతూరు ఎయస్‌పి కార్యాలయంలో ఒయస్‌డి మహేశ్వర్‌రెడ్డి విలేఖరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మావోయిస్టులకు పేలుడు పదార్దాలు సరఫరా అవుతున్నట్టు చింతూరు పోలీసులకు పక్కాసమాచారం అందిందని,దాంతో ఎపి-తెలంగాణా-ఛత్తీస్‌ఘడ్‌లను కలిపే జాతీయ రహదారి యన్.హెచ్.30పై వీరాపురం గ్రామం వద్ద బుధవారం ఉదయం పోలీసులు వాహనాల తనిఖీ చేపట్టగా పోలీసులను పసిగట్టిన ఇద్దరు వ్యక్తులు ద్విచక్రవాహనాన్ని వెనక్కు తిప్పుకోని పారిపోతుండగా వారిని వెంబడించి పట్టుకోని తనఖీ చేయగా వారి వద్ద ఉన్న సంచిలో 95 డిటోనేటర్లు,15మీటర్ల వైరు,190 జిలెటెన్ స్టిక్స్,రూ॥13వేల నగదు, మావోయిస్టులు సామాన్లు తెమ్మని రాసిచ్చిన చీటి పట్టుబడ్డాయని,దాంతో వారి వద్ద ఉన్న పేలుడు పదార్దాలు,సిజి26ఇ8915 నెంబరు గల స్కూటి(ద్విచక్రవాహనాన్ని) సీజ్ చేశామని తెలిపారు. వారిని విచారించగా వారిలో ఒకరు నక్కా దావీదు,అనతంపల్లి గ్రామం,మల్కనగిరి జిల్లా,ఒరిస్సా రాష్ట్రం,మరో వ్యక్తి విజయ్ విశ్వాస్ సుకుమా జిల్లా ఛత్తీస్‌ఘడ్ చెందిన వ్యక్తులుగా స్పష్టమైందని, గతంలో వీరిద్దరు గత సెప్టెంబరు,అక్టోబర్ మాసాల్లో ఖమ్మం-సూర్యపేట మధ్య పేలుడు పదార్దాలు కొనుగోలు చేసి మావోయిస్టులకు సరఫరా చేసినట్టు తెలిందన్నారు.దాంతో ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్టు ఒయస్‌డి తెలిపారు.ఈ సమావేశంలో చింతూరు సిఐ గజేంద్రకుమార్, యస్.ఐ.శ్రీనివాస్ పాల్గొన్నారు.

# మత్స్యకారజాతికి చంద్రశేఖర్‌రెడ్డి క్షమాపణ చెప్పాలి

## ఎపిఫిషర్‌మెన్ జెఎసి సెక్రటరీ సైకం రాజశేఖర్ డిమాండ్


మీడియాతో మాట్లాడుతున్న సైకం రాజశేఖర్

**విజయవాడ, జనవరి 20, ప్రభాత'వార్త' :** మత్సకారుల మనోభావాలను గాయపరిచిన చంద్రశేఖర్‌రెడ్డి మత్సకారజాతికి భేషరతుగా క్షమాపణ చెప్పాలంటూ ఏపి ఫిషర్‌మెన్ జెఎసి సెక్రటరీ సైకం రాజశేఖర్ డిమాండ్ చేశారు. బుధవారం ఆయన విజయవాడలో మీడియాతో మాట్లాడుతూ గత సంవత్సర కాలంగా మత్స్యకారజాతిని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అవమానపరుస్తూ భౌతిక దాడులకు దిగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. తాజాగా ద్వారంపూడి వ్యాఖ్యలనుండి మాచర్లలో పోలీసుల వేధింపులు తట్టుకోలేక దుర్గారావ్ బలవత్మరణం, అనం తపురం మత్సకార విలేకరి బెస్తకృష్ణ, సుళ్ళూరు పేట ఎమ్మెల్యే సంజీవయ్య మత్సకారుల సమస్యలు పరిష్కరించాలని తమ సమస్యలు చెప్పుకోడానికి వెళితే ఈ కుక్కల గొడవేంటని హేళనచేసేలా అవమానపరిచేలా విపరీత వ్యాఖ్యలు చేసిన సంఘటనలు ప్రభుత్వ ప్రోద్భలంతోనే జరుగుతున్నాయన్నారు. ఈ సంఘటనలకు కారణమైన వారిని వెంటనే బర్తరఫ్ చేయాలని వైఎస్ఆర్ పార్టీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బాధ్యులను గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. బహిరంగంగా చంద్ర శేఖర్‌రెడ్డి క్షమాపణ చెప్పాలంటూ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మహేష్ తదితర నేతలు పాల్గొన్నారు.

# పునరుత్పాదక ఇంధన అభివృద్ధి సంస్థ రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్‌గా రవికుమార్ నియామకం

**జగ్గయ్యపేట, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూతన పునరుత్పాదక ఇంధన అభివృద్ధి సంస్థ (నెడ్ కాప్) రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్‌గా ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట నియోజకవర్గానికి చెందిన వేల్పుల రవికుమార్‌ను నియమిస్తూ సంస్థ స్పెషల్ ప్రిన్సిపల్ సెక్రటరీ విజయనంద్ ఉత్తర్వులు జారీచేశారు. జగ్గయ్యపేట ఎంఎల్‌ఏ, ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను సిఫార్స్‌తో సంబంధితశాఖ అధికారులు నియామక ఉత్తర్వులు విడుదలచేశారు. చెందిన వేల్పుల రవికుమార్ సతీమణి పద్మకుమారి పెనుగంచిప్రోలు సర్పంచ్‌గా వ్యవహరిస్తుండగా, రవికుమార్ నిజాయితీగా ఉదయభాను అనుచరునిగా రాజకీయాల్లో కొనసాగుతున్నారు.

# వైఎస్సార్సీ ప్రభుత్వం దోచుకోవటంలో నంబర్ వన్

## - టిడిపి జాతీయ కోశాధికారి, మాజీఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్



**జగ్గయ్యపేట, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :** ఆం ధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం దోచుకోవటంలో నెంబర్ వన్ స్థానాన్ని సాధించుకుందని టిడిపి జాతీయ కోశాధికారి, మాజీఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ఆరోపించారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని 26వ వార్డులో బుధవారం జరిగిన బాబు షూరిటీ-భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజావ్యతిరేక విధానాలతో జగన్మోహనరెడ్డి ప్రభుత్వం అరాచకాలకు పాల్పడుతుందంటూ తన పర్యటనలో ప్రజలకు వివరిస్తూ, రాబోయేది తెలుగుదేశం ప్రభుత్వమేనని, చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన తర్వాత ఏవిధంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టనున్నారో తెలియజేస్తూ సూపర్ సిక్స్ మేనిఫెస్టో కరపత్రాలను పంచిపెట్టారు. రాష్ట్రంలో గడచిన ఐదేండ్లలో యువతకు ఉపాధిలేక నిరూద్యోగం తాండవిస్తుందన్నారు. నారా చంద్రబాబునాయుడు మాత్రమే రాష్ట్ర భవిష్యత్తును తీర్చిదిద్దే సమర్ధుడన్నారు. యువత తమ తలరాతను తామే రాసుకోవాలని, పరిశ్రమలు, కంపెనీలు రావాలన్నా, యువత జీవితాల్లో వెలుగులు కావాలన్నా చంద్రన్న రావాల్సిన అవసరం ఉందన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన పార్టీలు సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పాటు చెయ్యటం తధ్యమన్నారు.

# కళ్యాణదుర్గం టిడిపిలో అనూహ్య పరిణామం

## - విభేదాలు విస్మరించి కలసిన వైరి వర్గాలు

**అనంతపురం, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త బ్యూరో** అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీలో అనూహ్యమైన పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. టిడిపి టికెట్ కోసం ఇద్దరు నేతలు ఫోటాపోటీగా ఇన్నాళ్లూ ప్రజలు ముందుగా ప్రజల ముందుకెళ్లి ఒకరిపై మరొకరు ఆరోపణలు చేసుకున్నారు. గ్రూపుల వారీగా కార్యక్రమాలు నడిపారు. అయితే ఆ ఇద్దరు నేతలు ఒక వేదిక మీదికి వచ్చి మాట్లాడడం చచ్చినయాంశంగా మారింది. ఇటీవల ప్రముఖ వ్యాపారవేత్త, ఎస్ఆర్ కన్‌స్ట్రక్షన్స్ అధినేత అలిమినేని సురేంద్రబాబు తమకు టిడిపి అధినేత చంద్రబాబునాయుడు నుంచి కళ్యాణదుర్గం టికెట్టు ఇస్తున్నట్లు సంకేతాలు ఇవ్వడంతోపాటు ఎన్నికల కోసం అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాల్సిందిగా ఆదేశాలు ఇచ్చిన నేపథ్యంలో టిడిపి క్యాంపు కార్యాలయం స్వగృహ నిర్మాణానికి శంకుస్థాపన చేసి కార్యకలాపాలకు శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇంతకాలం ఉప్పు నిపులా ఉన్న క ళ్యాణదుర్గం నియోజకవర్గం ఇన్‌చార్జ్ ఉమా మహేశ్వరనాయుడు, మాజీ ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయ చౌదరి వర్గాలు తమ ఇద్దరి మధ్య నెలకొన్న విబేధాల నేపథ్యంలో మూడో వ్యక్తికి టికెట్టు దక్కే అవకాశం ఉందన్న భావనల మధ్య అనూహ్యంగా బుధవారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రెండు వర్గాలు ఒకే వేదిక పైన కలిశారు. రెండు వర్గాలకు సంబంధించిన టిడిపి నాయకులు, కార్యకర్తలను అందరినీ సమావేశ పరిచి కళ్యాణదుర్గంలో తెలుగుదేశం పార్టీ కోసం రెండు వర్గాలు వేరువేరుగా పని చేసిన మాట వాస్తవమేనని చిన్నచిన్న మన్సర్థాలు కారణంగా విడివిడిగా కార్యక్రమాలు నిర్వహజంచామని, అయితే తమలో ఉన్న విభేదాలను ఆసరాగా తీసుకొని కొందరు వ్యాపారులు కాంట్రాక్టర్లు కళ్యాణదుర్గం నియోజకవర్గంలో రాజకీయం చేసేందుకు తెగబడుతున్నారని, ఈ నేథ్యంలో తాము విబేధాలు విస్మరించి రెండు వర్గాలు కలిసికట్టుగా పనిచేసే కళ్యాణదుర్గంలో తెలుగుదేశం జెండాను ఎగురవేసేంఉదకు సన్నద్ధం కావాలని, ఇప్పటి వరకు తెలుగుదేశం అధినేత అభ్యర్థిత్వంపై ఎలాంటి ప్రకటన చేయలేదని కనుక సమిష్టి పోరాటంతో ముందుకు సాగుదామని ఇన్‌చార్జ్ ఉమా మహేశ్వరనాయుడు మాజీ ఎమె మ్మెల్యే ఉన్నం హనుమంతరాయ చౌదరిలు సంయుక్తంగా ప్రకటించి సంచలనం సృష్టించారు. ఇప్పటి వరకు ఇన్‌చార్జ్‌గా ఉమామహేశ్వరనాయుడు, మాజీ ఎమ్మెల్యేగా ఉన్నం హనుమంతరాయ చౌదరిలు టికెట్ కోసం పోరాటం చేస్తూనే ఉన్నామని అయితే ఇంత కాలం పార్టీ కోసం జెండా పట్టిన ఏ నాయకుడైనా టికెట్ వస్తే వారి కోసం కలిసికట్టుగా పని చేద్దామని పిలుపునివ్వడం గమనార్హం.

# మున్సిపల్ సిబ్బంది కౌన్సిలర్లను ఖాతరు చేయటంలేదని ధ్వజమెత్తిన అధికార, ప్రతిపక్ష సభ్యులు

## - రూ.19.60 కోట్ల ప్రారంభనిల్వతో ఏకగ్రీవంగా ఆమోదమైన జగ్గయ్యపేట మున్సిపల్ బడ్జెట్


మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో అధికారుల పనితీరులను ఆక్షేపిస్తూ ప్రశ్నిస్తున్న చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర.

**జగ్గయ్యపేట, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పురపాలక సంఘం 2024-25 వార్షిక బడ్జెట్ సమావేశంలో సుధీర్ఘంగా చర్చించిన కౌన్సిల్ సభ్యులు తుదకు రూ.19,60, 27,686ల ప్రారంభనిల్వతో ప్రతిపాదించిన అంచనాల బడ్జెట్‌ను సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. అయితే సమావేశంలో అధికార, ప్రతిపక్ష సభ్యులు మున్సిపల్ సిబ్బంది కౌన్సిలర్లను ఖాతరుచేయటంలేదని మండిపడ్డారు. బుధవారం బడ్జెట్ ప్రత్యేక కౌన్సిల్ సమావేశం బుధవారం చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర అధ్యక్షతన జరిగింది. పట్టణంలో అనధికార లేఅవుట్లు కొనసాగుతున్నా అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవటం లేదంటూ టిడిపి కౌన్సిలర్లు కన్నెబోయిన రామలక్ష్మి, పేరం సైదేశ్వరరావు ప్రశ్నించారు. అక్రమ లేఅవుట్లతో వ్యాపారాలు జరుగుతుంటే అధికారులు ఏమి చేస్తున్నారంటూ టిడిపి కౌన్సిలర్ నకిరికంటి వెంకట్ ధ్వజమెత్తారు. ఇందుకు చైర్మన్ స్పందిస్తూ అవసరమైన చర్యలు తప్పవంటూ కమిషనర్ మల్లేశ్వరరావును వివరణ కోరారు. ఇందుకు కమిషనర్ మాట్లాడుతూ అక్రమ లేఅవుట్లకు సంబంధించి సమాచారం సేకరించామని, వారికి నోటీసులు జారీచేస్తున్నామని అన్నారు. పట్టణాభివృద్ధిపై చర్చిస్తున్న సందర్భంలో అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య వాగ్వాదం జరిగింది. ఎవరు ఏమి మాట్లాడుతున్నారో అర్ధం కాని రీతిలో ఇరుపక్షాల వారు స్వరంపెంచి వాదప్రతివాదాలు చేసుకోవటంతో సభలో గంద్రగోళ వాతావరణం నెలకుంది. పట్టణానికి కృష్ణాజలాలు వస్తున్నాయా లేవా అంటూ రామలక్ష్మి ్మ ప్రశ్నించగా డిఇఇ శివకోటేశ్వరరావు మాట్లాడుతూ కొన్నిట్యాంకులకు ఇస్తున్నామని, మరమ్మతులు ఉన్నప్పుడు మాత్రం పాలేటి నీటిని పంపిణీ చేయటం జరుగుతుందన్నారు. వైస్‌చైర్మన్ తుమ్మల ప్రభాకర్, కౌన్సిలర్ పి రోశయ్య, కోఆప్షన్ సభ్యులు ఖాదర్‌ఖాన్ మాట్లాడుతూ పట్టణంలో శానిటేషన్ నిర్వహణ పరమ ధరిద్రంగా ఉన్నదని, సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, బాధ్యులపై ఎందుకు చర్యలు తీసుకోవటం లేదని ప్రశ్నించారు. మున్సిపల్ సిబ్బంది సమయపాలన పాటించటం లేదని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఇందుకు చైర్మన్ సమాధానమిస్తూ ఇక నుండి ఉదయం గం.10.30ల కల్లా విధుల్లోకి రాని వారిపై చర్యలు తీసుకుంటామని, అలాగే మూమెంట్ రిజిష్టర్స్‌ను కూడా సిబ్బంది విధిగా నిర్వహించాలని కమిషనర్‌ను ఆదేశించారు. 1వ వార్డులో నెల రోజులుగా మంచినీటి సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని కౌన్సిలర్ సామినేని మనోహర్ ఎన్నిసార్లు ఫిర్యాదుచేసినా, తాను కూడా సమస్య గురించి అధికారులకు తెలియజేసినా ఎందుకు పట్టించుకోవటం లేదంటూ వైస్‌చైర్మన్ తుమ్మల ప్రభాకర్ విచారం వ్యక్తంచేశారు.

# శిక్షణ నైపుణ్యంతో ఏరంగంలోనైనా యువతకు ఉపాధి అవకాశాలు

## - రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు గాది శ్రీధర్‌రెడ్డి

**విశాఖపట్నం, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్కిల్ ట్రైనింగ్ సెంటర్లు ద్వారా శిక్షణ పొందితే ఏ రంగంలోనైనా స్తిరపడవచ్చని ఏపీ ప్రభుత్వ సలహాదారుడు గాది శ్రీధర్‌రెడ్డి అన్నారు. సొసైటీ ఫర్ ఎంప్లాయిమెంట్ జనరేషన్ అండ్ ఎంటర్ప్రైస్ డెవలప్మెంట్ ఇన్ ఏపీ (సిడాప్) దీన్ దయాల్ ఉపాధ్యయ గ్రామీణ కౌశల్ యోజన (డిడియూజికె వై) ద్వారా శిక్షణ పొంది బహుళ జాతీయ కంపెనీల్లో అత్యున్నతమైన ఉద్యోగాలు పొందిన యువతతో పూర్వ విద్యార్ధుల సమ్మేళనం (అల్యూమిని మీట్) కార్యక్రమం బుధవారం విజయవాడలోని తమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో కన్నుల పండుగగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన గృహ నిర్మాణ శాఖామం త్రి జోగి రమేష్ మాట్లాడుతూ పేద విద్యార్థుల్లో చదవాలన్న ఆసక్తి ఉండి చదువుకోలేకపోయిన లక్షలాది మందికి జగనన్న ప్రభుత్వం చుక్కానిలా నిలిచిందన్నారు. విద్యార్దులకు ఆసక్తి వున్న రంగాల్లో నైపుణ్య శిక్షణ ఉచితంగా అందించి పేరున్న సంస్థల్లో ఉపాధి పొందేలా చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఆర్థిక స్థోమత సహకరించక చదువును మధ్యలోనే ఆపివేసిన వారికి సైతం శిక్షణ ఇచ్చి వారి కాళ్లపై వారు నిలబడేలా చేయడం సంతోషకరమన్నారు ఉపాధి పొందిన వారు మరోపది మందికి ఆదర్శంగా నిలవాలని సూచించారు. యువతకు నైపుణ్య శిక్షణ ఇవ్వడంలో సీడాప్ స్కిల్ డవలప్‌మెంట్ సంస్థలు చేస్తున్న కృషిని కొనియాడారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా మన యువతకు రాష్ట్ర ప్రభుత్వం శిక్షణ ఇచ్చి తామున్న ప్రాంతంలోనే ఉపాధి పొందేలా చేయడం గర్వించదగ్గ విషయమన్నారు. భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద సంఖ్యలో యువతను కలిగిఉందని అందుకునే ప్రపంచ దేశాలు ఇప్పుడు మన దేశంవైపు చూస్తున్నాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న పారిశ్రామిక విధానాలతో దిగ్గజ సంస్థలు పెద్ద సంఖ్యలో రాష్ట్రానికి తరలిరావటం శుభసూచకమని మంత్రి జోగి రమేష్ అన్నారు.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త
గురువారం, 22 ఫిబ్రవరి, 2024 

# లంకెవానిపాలెంలో అగ్ని ప్రమాదం, 9.77ఎకరాలలో వృక్షాలు దగ్ధం

డిప్యూటీ సీఎం బూడి ఘటనపై స్పందించిన తీరుకు అభినందనలు తెలిపిన ప్రజలు -ఘటన స్థలాన్ని పరిశీలించిన జెడ్పీటీసీ అనురాధ



8లో



8లో

## విశాఖ విమానాశ్రయంలో రాష్ట్ర సీఎం జగన్మోహన్‌రెడ్డికి ఘన స్వాగతం పలికిన డిప్యూటీ సీఎం బూడి

## రాష్ట్ర గవర్నర్‌కు విమానాశ్రయంలో సాదర స్వాగతం



8లో

## విశాఖ సముద్రంపై వంతెన

8లో



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మంగళవారం శారదాపీఠంలో పూర్ణాహుతి కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం రాజశ్యామల అమ్మవారి దర్శనం చేసుకున్నారు. (విశాఖపట్నం -ప్రభాతవార్త)

# నేవీ ఎక్స్‌పో ప్రారంభం

మిలాన్-2024ను ప్రారంభించిన రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ - ఈ నెల 24 నుంచి 27 వరకు సీ ఫేజ్ విన్యాసాలు -గురువారం బీచ్‌లో విన్యాసాలకు ముఖ్యమంత్రి, కేంద్ర, రాష్ట్ర ప్రముఖులు



## నేడు మిలాన్‌లో విన్యాసాలు

8లో

హాజరు కానున్న ఉపరాష్ట్రపతి జగదీప్ దినకర్, రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి..

# రాష్ట్ర ముఖ్యమంత్రికి ప్రముఖుల ఘనస్వాగతం



వార్తలు 8లో

# లోకేష్‌ని విమర్శించే స్థాయి భరత్‌కు ఉందా?

హద్దులు మీరి నోరు జారద్దు-టీడీపీ నేతలు మండిపాటు



11లో

# ఎంపీ స్థానాల్లో పోటాపోటీ

విశాఖలో స్థానికత నినాదం తెరపైకి తెచ్చిన వైసిపి -నేను లోకలే అంటున్న భరత్ -టిడిపి నుంచి విజయ్, జనసేన నుంచి నాగబాబు, కొణతాల పేర్ల పరిశీలన -అనకాపల్లి సీటుకోసం టిడిపి, జనసేన హోరాహోరీ



జగదాంబ, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త

ఎన్నికల వేళ విశాఖపట్నం, అనకాపల్లి ఎంపి స్థానాల అభ్యర్థుల ఖరారుపై ప్రధానపార్టీల్లో టెన్షన్ తారాస్థాయికి చేరుకుంది. షెడ్యూల్‌ప్రకారమే పార్లమెంట్ సహా రాష్ట్ర అసెంబ్లీకి కూడా ఏప్రిల్‌లో ఎన్నికలు జరగనున్ననేపథ్యంలో వైసిపి, టిడిపి, జనసేన కూటమి అభ్యర్థుల ఎంపికకు తుది రూపు ఇచ్చేపనిలో పడ్డాయి. విశాఖపట్నం నుంచి గత ఎన్నికల్లో పోటీచేసి 4 వేల స్వల్ప మిగతా 8లో


# మహిళలు రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన కలిగి ఉండాలి

నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి



8లో

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు : జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవి



10లో

# మంత్రి అమర్నాథ్ రాష్ట్రానికి ఎన్ని పరిశ్రమలు తెచ్చారో చెప్పాలి

మాజీ మంత్రి బండారు ఎద్దేవా




విశాఖపట్నం, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త

రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ రాష్ట్రానికి ఎన్ని పరిశ్రమలు తెచ్చారో చెప్పాలని టీడీపీ సీనియర్ నాయకులు మాజీ మంత్రి బండారు సత్యనారాయణ అన్నారు. ఈమేరకు బుధవారం టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అమర్నాథ్ పరిస్థితి అర్థం అవటంలేదని ఏద్దేవా చేశారు. మీడియా ఫోటో గ్రాఫర్స్ పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని అవినీతి సొమ్ముతో సాక్షిని పెట్టారని ఆసంస్థ నుంచి మీడియా ప్రతి నిధులు బయటకు రావాలన్నారు. రెండు నెలలు తర్వాత తాము అధికారంలోకి వస్తామని తర్వాత ఆ పేపర్ పరిస్థితి ఏమిటోఒక్కసారి మిగతా 8లో

# శిక్షణ నైపుణ్యంతో ఏరంగంలోనైనా నైపుణ్య యువతకు భారీగా ఉపాధి అవకాశాలు

ఏపి ప్రభుత్వ సలహాదారుడు గాది శ్రీధర్‌రెడ్డి



8లో

# సీఎం జగన్మోహన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన జీవి



8లో

# యలమంచిలి ఎమ్మెల్యే కన్నబాబు రాజుపై అనుచిత వ్యాఖ్యలు తగదు

అచ్యుతాపురం మండల నాయకులు, ప్రజాప్రతినిధులు వెల్లడి



8లో

## పకడ్బందీగా సార్వత్రిక ఎన్నికలను నిర్వహిస్తాం

గిరిజనులకు సేవ చేయడం తన అదృష్టం : ఏఎస్ఆర్ జిల్లా నూతన కలెక్టర్ విజయ సునీత

11లో

# విశాఖ నుంచి అరకును కలిపే రెండు జాతీయ రహదారులను తక్షణం నిర్మించాలి



8లో

అగనంపూడి టోల్‌ప్లాజాను తక్షణమే మూసివేయాలని కేంద్రాన్ని డిమాండ్ -రెండు అంశాలపై కేంద్ర ప్రభుత్వం సానుకూల స్పందన -బీజేపీ రాజ్యసభ సభ్యులు జీవీఎల్

# సీఎం జగన్మోహన్‌రెడ్డి చేతుల మీదుగా వైఖానస తీర్థం పుచ్చుకున్న ములంపాక అప్పారావు దంపతులు



8లో

## ఎంపీ ఎంవివి ఘన స్వాగతం

విశాఖపట్నం, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త

విశాఖ జిల్లా ఒక రోజు పర్యటనలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి బుధవారం ప్రత్యేక విమానంలో విశాఖ విమానాశ్రయం చేరుకున్నారు. రాష్ట్ర మంత్రులు అధికారులు, ఆయనకు పుష్పగుచ్ఛాలు అందజేసి ఘన స్వాగతం పలికారు. విశాఖ ఎయిర్‌పోర్టు వద్ద పార్లమెంట్ సభ్యులు తూర్పు నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త ఎంవివి సత్యనారాయణ ముఖ్యమంత్రి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. అనంతరం విశాఖ విమానాశ్రయం నుంచి రోడ్డు మార్గాన విశాఖ శారదాపీఠం బయలుదేరి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి వెళ్లారు.

## ఎలమంచిలి ఎమ్మెల్యే కన్నబాబు రాజు పై అనుచిత వ్యాఖ్యలు తగదు

అనకాపల్లి, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త

అచ్చుతాపురం నందు అచ్చుతాపురం మండల నాయకులు ప్రజాప్రతినిధులు బుధవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడమైనది ఈసమావేశంలో నాయకులు మాట్లాడుతూ మంగళవారం నాడు అచ్చుతాపురంలో ఒక లాడ్జి నందు అఖిలపక్ష సమావేశం అంటూ ఏర్పాటు చేసి ఎలమంచిలి శాసనసభ్యులు యు వి రమణమూర్తిరాజు (కన్నబాబురాజు) పై చేసిన నిరాధారమైన ఆరోపణలు, అనుచిత వ్యాఖ్యలు తగదు అని నాయకులు ప్రజాప్రతినిధులు ఖండించారు. ఆ అఖిలపక్ష సమావేశంలో వైఎస్సార్సీపీ తరుపు నుంచి అనిపాల్గొని వారికి అధికార పార్టీకీ సంబంధంలేని వ్యక్తులు అని ఎమ్మెల్యే పై ఏదో విధంగా బురద జల్లాలని దురుద్దేశంతోనే ఇటువంటి దుర్మార్గాలకు పాల్పడుతున్నారని అన్నారు. సెజ్ నిర్వాసితులకు మాట్లాడుతూ మా సొంత భూముల్లో కంపెనీలు వచ్చినప్పుడు ఆ కంపెనీలకు సంబంధించిన పనులు మేము మాత్రమే చేసుకోవాలని మాకు కుదరని ఎడల వేరే వారికి అవకాశం కల్పిస్తామని అంతేగాని ఎక్కడో దూరాన ఉన్న పంచాయితీల నుంచి వచ్చి ఇక్కడ వర్కులు చేస్తామంటే సహించేది లేదని మా భూముల్లో మేము మాత్రమే పనులు చేసుకోవాలని అన్నారు ఎమ్మెల్యే కంపెనీ ప్రతినిధులను గాని కాంట్రాక్టర్లు గానీ ఏ రోజు కూడా ఇబ్బంది పెట్టే విధంగా ప్రవర్తించలేదని వారికి ఎప్పుడు ఏ అవసరం వచ్చినా దగ్గరుండి వారి పనులు చేయించి పెట్టడంలో వారు మంచి పేరు ప్రఖ్యాతుల సంపాదించారని ఎమ్మెల్యే కన్నబాబురాజు పై బురద జల్లే కార్యక్రమం పెట్టుకున్నారని ఇటువంటి వ్యక్తులపై చర్యలు తీసికునే విధంగా జిల్లా పార్టీ అధ్యక్షుడు బొడ్డెడ ప్రసాద్ కి కంప్లైంట్ చేస్తామని అన్నారు. ఈకార్యక్రమంలో జడ్పిటీసీ లాలం రాంబాబు, మండల పార్టీ ప్రెసిడెంట్ శంకరరావు, ఎంపీపీ కోన సంధ్య బుజ్జి,కోజడ్పిటీసీ నిర్మల కుమార్ జిల్లా అధికారి ప్రతినిధి వాసురాజు, శెట్టి బలిజ కార్పొరేషన్ డైరెక్టర్ ఒడిసెల శ్రీనివాసరావు, అచ్యుతాపురం సర్పంచ్ విమల వెంకునాయుడు బాబు, వైస్ ఎంపీపీ లక్ష్మి, సెజ్ పరిసర ప్రాంతాల భూ నిర్వాసితులు పాల్గొన్నారు.

## విశాఖ నుంచి అరకును కలిపే రెండు జాతీయ రహదారులను తక్షణం నిర్మించాలి

విశాఖపట్నం, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త

బిజెపీ రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహారావు రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ ఉన్నతా ధికారి అనురాగ్ జైన్ నార్త్ కార్యదర్శితో ఢిల్లీలో సమావేశమయ్యారు. విశాఖపట్నం నుంచి అరుకులోయ వరకు రెండు జాతీయ రహదారులను తక్షణమే నిర్మించాలి అని ఈ నిర్ణయం ఈ ప్రాంత ఆర్థికాభివృద్ధికి, తూర్పు కనుమలలోని అత్యంత సుందరమైన అరకులోయ యొక్క పూర్తి పర్యాటక అవకాశాలను ఉపయోగించుకోవడానికి దోహదం చేస్తుంది. రెండు రహదారులకు కేంద్రం తక్షణమే నిధుల మంజూరు చేయాలి అని అన్నారు. ఎన్‌హెచ్చ-516 బి ద్వారా 4లేనింగ్‌లతో సహా పెందుర్తి నుంచి శృంగవరపు కోట మీదుగా బౌదార వరకు, బౌదార నుంచి ఎన్‌హెచ్-516ఇ ద్వారా అరకు వరకు భూసేకరణ కార్యకలాపాలను ప్రారంభించాలని ఎంపీ జీవీఎల్ కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

### అగనంపూడి టోల్ మూసివేతకు జీవీఎల్ డిమాండ్

విశాఖ నగరానికి బైపాస్ రోడ్డుగా అనకాపల్లి నుంచి ఆనందపురం వరకు 51కిలోమీటర్ల మేర రూ. 2,500కోట్ల వ్యయంతో పనులు పూర్తయి ఏడాది పైగా అవగా, పాత ఎన్‌హెచ్ 16 పై అగనంపూడి వద్ద ఏర్పాటు చేసిన టోల్‌ప్లాజాను ఇంకా కొనసాగిస్తున్నారని స్థానికులకు ఎంతో ఇబ్బందిగా పరిణమించిన దాన్ని వెంటనే తొలగించాలని ఎంపీ జీవీఎల్ డిమాండ్ చేశారు. దీనిపై 2024 ఫిబ్రవరి 7వ తేదీన అగనంపూడి సమస్యను పార్లమెంటులో కేంద్రమంత్రి నితిన్ గడ్కరీతో తాను లేవనెత్తిన విషయాన్ని గుర్తు చేస్తూ అగనంపూడి టోల్ ప్లాజాను వెంటనే తొలగించాలని ఎంపీ జీవీఎల్ కోరారు. సమావేశానంతరం ఎంపీ జీవీఎల్ నరసింహారావు మాట్లాడుతూ కార్యదర్శి అనురాగ్ జైన్ సానుకూలంగా స్పందించి విశాఖపట్నం, నుంచి అరకు వరకు జాతీయ రహదారుల పనులు వేగవంతం చేస్తామని అగనంపూడి టోల్ ప్లాజాను తొలగిస్తామని హామీ ఇచ్చారని తెలియజేశారు.

## లంకెవానిపాలెం గ్రామంలో అగ్ని ప్రమాదం,9.77ఎకరాలలో వృక్షాలు దగ్ధం

విశాఖపట్నం, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త

మండలంలోని లంకెవానిపాలెం గ్రామంలో నీలగిరి, టేకు మామిడి, జీడి మామిడి, అకే ్సియా తోటలలో ఆకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. కాగా వందలాది వృక్షాలు దగ్ధమయ్యాయి విషయాన్ని గమనించిన స్థానికులు అగ్నిమాపక అధికారులకు సమాచారం ఇచ్చారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు కలెక్టర్‌కి,ఆర్‌డిఓ సమాచారాన్ని అందించి అప్రమత్తం చేసి ప్రమాదాన్ని నివారించారు. ఘటనా స్థలికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బందితో కలిసి స్థానికులు మంటలను ఆర్పివేశారు. అప్పటికే సుమారు 17మంది రైతులకు సంబంధించిన 10 ఎకరాలు పూర్తిగా దగ్ధమయ్యాయి. స్థానిక జెడ్పీటీసీ అనురాధ ప్రమాద స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిసరాలను పరిశీలించారు. సంబంధిత రైతులకు అండగా ఉంటామని తెలిపి అధికారులతో సమీక్షించారు. ప్రమాదవశాత్తు మంటలు అంటుకోవడం పట్ల ఆమె విచారం వ్యక్తం చేశారు.

## విశాఖ విమానాశ్రయంలో రాష్ట్ర సీఎం జగన్మోహన్‌రెడ్డికి ఘన స్వాగతం పలికిన డిప్యూటీ సీఎం బూడి

విశాఖపట్నం, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త

విశాఖ జిల్లా ఒక రోజ పర్యటనలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి బుధవారం ప్రత్యేక విమానంలో విశాఖ విమానాశ్రయం చేరుకున్నారు. రాష్ట్ర మంత్రులు అధికారులు ఆయనకు పుష్పగుచ్ఛాలు అందజేసి ఘన స్వాగతం పలికారు రాష్ట్ర డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు, పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్‌లు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి స్వాగతం పలికి పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు.

## మహిళలు రొమ్ము క్యాన్సర్ పై అవగాహన కలిగి ఉండాలి

విశాఖపట్నం, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త

ప్రపంచ వ్యాప్తంగా మహిళల్లో అత్యంత సాధారణంగా వచ్చే వ్యాధులలో రొమ్ము క్యాన్సర్ ఒకటని దానిని ముందుగా గుర్తించి చికిత్స ద్వారా నివారించవచ్చునని నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి పేర్కొన్నారు. మంగళవారం ఆమె జీవీఎంసీ మహిళా ఉద్యోగుల కొరకు రోటరీ క్లబ్ లైఫ్ షేర్ బ్లడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో ఉచిత రొమ్ము క్యాన్సర్ పరీక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ ప్రతి మహిళ కుటుంబానికి శ్రీరామరక్ష లాంటి వారని, వారు ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వహించకుండా ఎప్పటికప్పుడు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఇటీవల జరిగిన అధ్యయనం ప్రకారం భారతీయ మహిళల్లో రొమ్ము క్యాన్సర్ గణనీయంగా పెరుగుతుందని ప్రతి లక్ష మందిలో 13మంది మహిళలు రొమ్ము క్యాన్సర్ బారిన పడి మరణిస్తున్నారని రొమ్ము క్యాన్సర్ లక్షణాలను గుర్తించి వాటిపై అవగాహన కలిగియుండాలని, స్వయ రొమ్ము పరీక్ష చేయడం క్రమంగా ఉన్నట్లయితే వెంటనే వైద్యుని సంప్రదించాలని ముఖ్యంగా 30సంవత్సరాల పైబడిన వారిలో ఈ వ్యాధి సోకే అవకాశం ఉందన్నారు. స్వయ పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు.ప్రతి సంవత్సరం డాక్టర్లను సంప్రదించి వైద్య పరీక్షలు చేసుకోవడం ద్వారా వ్యాధిని నివారించే మార్గం వీలవుతుందన్నారు. నేడు జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగిందని ఈపరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ పరీక్షల్లో 30మంది జీవీఎంసీ మహిళా ఉద్యోగులు వైద్య పరీక్షలు చేయించుకున్నారని ఆమె తెలిపారు. అంతేకాకుండా రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో రొమ్ము క్యాన్సర్ పరీక్షలు చేయడం జరుగుతుందని అందుకు జీవీఎంసీ మహిళా ఉద్యోగులు ఎటువంటి బిడియం భయం లేకుండా వైద్య పరీక్షలుచేయించుకోవాలని తెలిపారు. ఈకార్యక్రమంలో జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్‌కుమార్ లైఫ్ షేర్ బ్లడ్ బ్యాంక్ డైరెక్టర్ డా. సుమన్, ప్రెసిడెంట్ డి ఎం రావు, మెడికల్ ఆఫీసర్ డా. సరస్వతి భాయ్ తదితరులు పాల్గొన్నారు.

వార్త

## రిపోర్టర్లు కావలెను

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్ఠపరచాలని చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు విశాఖపట్నం జిల్లాలో విలేకరుల యంత్రాంగాన్ని విస్తృతపరచాలని నిర్ణయించింది. ఆసక్తిగల యువకులకు న్యూస్ కంట్రిబ్యూటర్లుగా సదవకాశం కల్పిస్తోంది.

**అభ్యర్థులకు కావలసిన అర్హతలు**

- 35 ఏళ్ల లోపు వయస్సు
- ఇంటర్ లేదా డిగ్రీ
- స్థానికంగా నివాసం
- ప్రజా జీవన స్థితిగతులపై అవగాహన

**న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలసిన కేంద్రాలు**

ఎస్ రాయవరం, మాడుగుల, బుచ్చిపేట, కె కోటపాడు, కోటవురట్ల

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో 26-02-2024 సోమవారం ఉదయం 10 గంటలకు వార్త యూనిట్ కార్యాలయం, విశాఖపట్నంలో జరిగే రాత పరీక్ష, ఇంటర్వ్యూలకు, ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

**'వార్త' కార్యాలయము**

డోర్ నెం.50-1-16/10/బి, దుర్గా గణపతి టెంపుల్ ప్రక్కన రోడ్డు, జీవీఎంసీ ప్రైమరీ స్కూల్ ఎదురుగా, సీతంపేట, విశాఖపట్నం-16, ఫోన్ నెం. 9848306312

## రాష్ట్ర ముఖ్యమంత్రికి విశాఖ విమానాశ్రయంలో ఘనస్వాగతం పలికిన మేయర్

విశాఖపట్నం, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త

విశాఖ జిల్లా ఒక రోజు పర్యటనలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి బుధవారం ప్రత్యేక విమానంలో విశాఖ విమానాశ్రయం చేరుకున్నారు. ఈనేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి విశాఖ శారదా పీఠానికి బుధవారం విచ్చేసిన సందర్భంగా నగర మేయర్ గొలగాని హరివెంటకుమారి విశాఖ విమానాశ్రయంలో ముఖ్యమంత్రికి ఘనస్వాగతం పలికారు.

## సీఎం జగన్మోహన్‌రెడ్డి చేతుల మీదుగా వైకాపా తీర్థం పుచ్చుకున్న ములంపాక అప్పారావు దంపతులు

విశాఖపట్నం, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త

పారిశ్రామిక ప్రాంతం 61వ వార్డుకు చెందిన సీనియర్ రాజకీయ నాయకులు 2021 స్వతంత్ర అభ్యర్థిగా 2021సంవత్సరం ఉప ఎన్నికల్లో జనసేన, తెలుగుదేశం పార్టీ ఉమ్మడి అభ్యర్థిగా విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్‌గా పోటీ చేసిన ములంపాక అప్పారావు దంపతులు బుధవారం రాష్ట్ర సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చేతుల మీదుగా కండువా వేసి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కుటుంబాల్లోకి పశ్చిమ నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ సమక్షంలో వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఈసందర్భంగా పార్టీలో చేరిన ములంపాక అప్పారావు దంపతులు మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం ప్రజల పక్షాన ఉంటూ ప్రజా సంక్షేమ పథకాలు తీసుకువచ్చి కుల మతాలకు పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తుండడం పట్ల ఆకర్షితులై నేడు వైకాపా పార్టీలో చేరడం జరిగిందని అలాగే పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆఆరి ఆనంద్‌కుమార్ అనునిత్యం ప్రజలకు సేవ చేస్తుండడం ప్రతి ఒక్కరిని తన కుటుంబ సభ్యులులాగా వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ వారికి న్యాయం చేయడం అలాగే గత 20సంవత్సరాలు జరగని అభివృద్ధి నేడు జరగడంతో వారికి తోడుడగా నిలవడం కోసం పార్టీలో చేరినామని రానున్న ఎన్నికల్లో ఆనంద్‌కుమార్‌ని అఖండ మెజారిటీతో ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామని తెలిపారు. ఈసందర్భంగా ఆనునిత్యం పారిశ్రామిక ప్రాంతంలో ముఖ్యమైన మల్కాపురం ఏరియాలో ఎన్నో ఏళ్లగా తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీలో సీనియర్ నాయకుడిగా పనిచేస్తూ తన వంతుగా ఎన్నో సేవా దైవ కార్యక్రమాలు చేస్తున్న ములంపాక అప్పారావు దంపతులుగతంలో జనసేన అభ్యర్థిగా స్వతంత్ర అభ్యర్థిగా గణనీయంగా ఓట్లు సాధించి స్వల్ప తేడాతో ఓటమి చెందడం జరిగిందన్నారు. అలాంటి ప్రజా బలం ఉన్న వ్యక్తి మన పార్టీలో చేరడం అదనపు బలంగా భావిస్తున్నామని వీరిని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కుటుంబంలో సాదరంగా ఆహ్వానిస్తున్నామని భవిష్యత్తులో వీరికి పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని తెలియజేశారు. త్వరలో మా ఫ్యామిలీ కార్యకర్తలు అందరిని సుమారుగా 500మందిని వైఎస్ఆర్ సీపీ పార్టీలో జాయిన్ చేయడం జరుగుతుందని దంపతులు తెలిపారు.

## సీఎం జగన్మోహన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన జీవి

విశాఖపట్నం, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త

విశాఖ జిల్లా ఒక రోజు పర్యటనలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి బుధవారం ప్రత్యేక విమానంలో విశాఖ విమానాశ్రయం చేరుకున్నారు. రాష్ట్ర మంత్రులు, అధికారులు, నాయకులు ఆయనకు పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనస్వాగతం పలికారు. విశాఖ ఎయిర్‌పోర్టులో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మర్యాదపూర్వకంగా స్మార్ట్ సీటీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ గన్నమనేని వెంకటేశ్వరరావు కలిసి ఘనస్వాగతం పలికారు.

## మంత్రి అమర్నాథ్ రాష్ట్రానికి ఎన్ని పరిశ్రమలు తెచ్చారో చెప్పాలి

7వ పేజీ తరువాయి..

అలోచించాలన్నారు. శారద పీఠానికి సీఎం జగన్ వస్తే ఇన్ని ఆంక్షలు పెట్టడం దారుణం అన్నారు. ఎయిర్‌పోర్టు నుంచి శారదపీఠం వరకు టీడీపీ జెండాలను తీసివేయడం ఆన్యాయం అని అన్నారు. ముఖ్యమంత్రి వస్తే కర్ఫ్యూలాంటి పరిస్థితి ఉండడం ఏమిటని వెంటనే ముఖ్యమంత్రి జగన్ విశాఖ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. కొడాలి నాని గురించి పత్రికల ప్రతినిధులపై చేసిన వ్యాఖ్యలు పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు.

# నేవీ ఎక్స్‌పో ప్రారంభం...

జ్ఞానాపురం, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త

ఫ్లాగ్‌షిప్ ఇంటర్‌నేషనల్ నేవల్ విన్యాసాల మిలాన్ 2024 తొలి ఘట్టం రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ ప్రారంభించారు. బుధవారం మిలాన్ టెక్ ఎక్స్‌పో 2024ను రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ విశాఖపట్టణం తూర్పు నావికాదళం శాతవాహన మైదానంలో ఆవిష్కరించారు. ఈ సంధర్భంగా రాజ్‌నాథ్ సింగ్ మిలాన్ విలేజిని కూడా ప్రారంభించారు. తూర్పు నౌకాదళం ప్రారంభోత్సవ కార్యక్రమంలో రక్షణమంత్రి సాముద్రిక నేవల్ ఆడిటోరియంలో మాట్లాడుతూ స్వదేశీ పరిజ్ఞానంతో తయారు చేసిన ఎయిర్‌క్రాఫ్ట్ కేరియర్‌లైన ఐఎన్ఎస్ విక్రమాదిత్య, ఐఎన్ఎస్ విక్రాంత్‌లు మిలాన్ విన్యాసాల్లో పాల్గొంటున్నట్టు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా నేవీ ఉన్నతాదికారులు మాట్లాడుతూ దేశ రక్షణతో పాటు మారిటైం రంగానికి ఊతమిచ్చేలా మిలాన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ నెల 19వ తేదీ నుంచి 23వ తేదీ వరకు హార్బర్ ఫేజ్‌గా, 24త తేదీ నుంచి 27వ తేదీ వరకు సీ ఫేజ్‌గా తూర్పు నౌకాదళం ఏర్పాటు చేసింది. ప్రపంచ వ్యాప్తంగా 49 దేశాలు ఇప్పటి వరకు మిలాన్ 2024లో పాల్గొనేందుకు విశాఖ చేరాయి. పలు దేశాల యుద్ధనౌకలు విశాఖ తూర్పు నౌకాదళ సముద్ర జలాల్లో ఉన్నాయి. ఈ నెల 22వ తేదీన బీచ్‌లో నిర్వహించే రెండో ఘట్టం నేవీ విన్యాసాలను దేశ ఉపరాష్ట్రపతి జగదీష్ దన్‌ఖర్ ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమంలో ఏపి రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహాన్ రెడ్డితో పాటు రాష్ట్ర మంత్రులు, ఇతర ప్రముఖులు పాల్గొంటున్నారు. ఎన్ఎస్ఏ ప్రతినిది అజిత్‌థోవల్ కూడా మిలాన్ 2024లో పాల్గొని మిత్రదేశాల విన్యాసాలతో పాటు వారితో మారిటైం వ్యాపార లావాదేవీలపై సుదీర్ఘ చర్చలు సాగించనున్నట్టు తెలుస్తుంది. తూర్పు నౌకాదళ విశ్రాంత మందిరాల్లో దేశంలోని ఉన్నత స్థాయి నాయకులు, అదికారులు పలు అంశాలపై చర్చించనున్నారు. భారతదేశం 12వ ఎడిషన్ మల్టీలేట్రల్ నేవల్ ఎక్సర్‌సైజ్- 2024ను తూర్పు నౌకాదళం పరిదిలో నిర్వహించేందుకు సంసిద్ధం చేసింది. ఫ్రెండ్లీ ఫారన్ కంట్రీస్ (ఎఫ్ఎఫ్‌సి)లో భాగంగా నేవీ ఈ తరహా విన్యాసాలను నిర్వహిస్తోంది. దీనిలో బాగంగానే ఈ ఏడాది మిలాన్ 2024 పేరిట విశాఖ కేంద్రంగా నేవీ విన్యాసాలు నిర్వహణకు శ్రీకారం చుట్టారు. జి-20 థీమ్‌లో 'వసుదైవ కుటుంబం' గా ఈ కార్యక్రమాన్ని భారతదేశం ప్రారంభించింది. భారత్‌తో మిత్రదేశాలుగా ఉన్న దేశాలు సముద్ర విన్యాసాలలో పాల్గొంటున్నాయి. అలాగే మన దేశ సంస్కృతి, ఇతర సాంప్రదాయాలను పంచుకునేం దుకు పలు దేశాలు పాల్గొంటున్నాయి. అలాగే ఆయా దేశాల సాంప్రదాయాలు, సంస్కృతులను కూడా విశాఖలో ప్రదర్శించనున్నారు.

### స్నేహదేశాల ఆపన్న హస్తం....

మిలాన్ 2024 ముఖ్య ఉద్ధేశ్యము... భారత్‌దేశానికి ప్రపంచంలో శత్రుదేశాలు ఉండకూడదన్న బావన. అందుకే ప్రధాని మోది ప్రభుత్వ ఏర్పాటు అనంతరం ప్రపంచదేశాలతో మైత్రి సంభందాలు నెరుపుతూ వస్తున్నారు. చిన్నా, పెద్ద దేశాలన్న తారతమ్యం లేకుండా అనేక దేశాలతో భారత్ వాణిజ్య వ్యాపారాల అబివృద్ధితో పాటు మారిటైం సంపద సృష్టికి అత్యంత విలువ ఇస్తున్నారు. అలాగే మన దేశం శత్రుదేశాల ఆంతరంగిక స్థైర్యంపై కూడా అంచనాలు వేసే అవకాశాలున్నాయి. సముద్ర జలాలలో మన యుద్ధ నౌకలు రేయింబవళ్లు దేశ రక్షణ కోసం శ్రమించేతత్వం ఏర్పాటుకు ఈ తరహా ప్రదర్శనలు ఎంతో మూలకంగా పనిచేస్తాయి. సాంకేతిక పరిజ్ఞానం, నైపుణ్యం అందిపుచ్చుకునే పలు దేశాలకు అవకాశాలు ఏర్పడనున్నాయి. మన దేశంలో మోది ఏర్పాటు చేసిన స్వాలంబన ద్వారా మనదేశ సంపద పెంచుకునే అవకాశాలు ఏర్పడనున్నాయి.

### ఫిబ్రవరి 21-23 మిలాన్ ఎక్స్‌పో 2024..

తూర్పు నౌకాదళం ప్రతిష్టాత్మకంగా విశాఖలో నిర్వహిస్తున్న మిలాన్ 2024 కార్యక్రమానికి జిల్లా యంత్రాంగం సర్వ సన్నద్ధం అయింది. తొలి దశలో భాగంగా బుదవారం సాయంత్రం నేవీ మైదానంలో నిర్వహించే మిలాన్ ఎక్స్‌పో 2024ను రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రారంబించనున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మంత్రి నేవీ ఉన్నతాదికారులతో ప్రత్యేక సమావేశాన్ని నిర వ్వహించనున్నారు. మైదానంలో బుధవారం సాయంత్రం మంత్రి ఎక్స్‌పోను ప్రారంబించి మాట్లాడనున్నారు. ఈ కార్యక్రమం పూర్తిగా నేవీ, కేంద్ర ప్రభుత్వ రక్షణ రంగానికి చెందిన ప్రముఖులతో ఏర్పాటు చేస్తున్నారు. దేశ రక్షణకు అవసరమైన కఠిన నిర్ణయాలు తీసుకునే అవకాశాలున్నాయి. రక్షణశాఖ మంత్రి తన రెండు రోజుల పర్యటనలో భాగంగా మంగళవారం విశాఖ చేరారు. బుదవారం మిలాన్ కార్యక్రమాలు ముగించుకుని గురువారం ఉదయం తిరిగి డిల్లీ వెళ్లనున్నారు.

### ఫిబ్రవరి 24-27 మిలాన్ 2024లో 'సీ ఆపరేషన్స్' ...

తూర్పు నౌకాదళం నిర వ్వహించనున్న మిలాన్ 2024రెండో దశలో సీ ఆపరేషన్స్ విన్యాసాలు నిర్వహించ నున్నారు. ఇప్పటి వరకు 49 దేశాల నుంచి 49 నేవీ యుద్ధ నౌకలు బే ఆఫ్ బెంగాల్ సముద్రజలాల్లో విన్యాసాలు నిర్వహించనున్నాయి. లార్జ్ ఫోర్స్ మనోవార్స్, అడ్వాన్స్ ఎయిర్ డిఫెన్స్ ఆపరేషన్స్, యాంటి సబ్‌మెరైన్ వార్‌ఫేర్, యాంటి సర్‌ఫేస్ వార్‌ఫేర్ ఆపరేషన్స్ వంటివి సముద్ర జలాల్లో నిర్వహించనున్నారు.

### విశాఖ చేరి భారీ నౌకలు..

ఎంతో ప్రసిద్ది పొందిన ఐఎన్ఎస్ విక్రమాదిత్య, ఐఎన్ఎస్ విక్రాంత్ నౌకలు తూర్పు నౌకాదళంకు చేరినట్టు తెలుస్తుంది. ఐఎన్ఎస్ విక్రమాదిత్య గంగవరం పోర్టులో ఉంది. అలాగే విక్రాంత్ నౌక ప్రైవేటు పోర్టు విశాఖ కంటైనర్ పోర్టు (విసిటిపిఎల్) లో ఉంది. ఈ నౌకలు ప్రజలకు అందుబాటులో ఉంచుతారా లేదా అనేది నేవీ ఇప్పటి వరకు ప్రకటించలేదు. ఈ బారీ నౌకలు గురువారం బీచ్‌లో జరిగే విన్యాసాలకు సముద్రజలాల్లో నిలిపే అవకాశాలున్నాయి.

### దేశ, విదేశాల నుంచి ప్రముఖులు ...

మిలాన్ 2024కు విశాఖ ఆతిథ్యమిస్తోంది. తూర్పు నౌకాదళంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి ప్రపంచ దేశాల నుంచి అత్యంత ప్రముఖులు, విదేశీ నేవీ ఉన్నతస్థాయి అదికారులు, పార్లమెంటీరియన్లు, ఉన్నత శ్రేణి పోలీస్ బాస్‌లతో పాటు ఇతర ప్రముఖులు విశాఖ వచ్చారు. వారందరికీ జిల్లా యంత్రాంగం అయిదు నక్షత్రాల హోటళ్లను ఏర్పాటు చేశారు. వారు నగరంలోని ప్రముఖ స్థలాల సందర్శనకు నేవీ ఏర్పాటు చేసో ్తంది. భారత దేశ సంస్కృతి ఉట్టిపడేలా పలు కార్యక్రమాలను నేవీ, జిల్లా యంత్రాంగం ఏర్పాటు చేస్తోంది.

### గ్లోబల్ సెమినార్‌లో పాల్గొంటున్న దేశాల జాబితా ...

అమెరికా, రష్యా, జపాన్, కెన్యా, మలేషియా, మాల్దీవులు, మారుతీస్, మయన్మార్, నాంబియా, న్యూజిలాండ్, నైజీరియా, ఆస్ట్రేలియా, బంగ్లాదేశ్, బ్రెజిల్, కాంబోడియా, కెనడా, ఈజిప్ట్, దక్షిణ కొరియా, ఉత్తర కొరియా, శ్రీలంక, జర్మనీ, ఇరాన్, ఇటలీ, ఇరాక్, ఇండోనేషియా, వియత్నాం, యామెన్, ఒమన్ తదితర దేశాల నేవీలు వారి యుద్ధ నౌకలను తూర్పు నౌకాదళంలో జరిగే మిలాన్ 2024 ఆపరేషన్స్‌కు బారత్ పంపాయి.

## శిక్షణ నైపుణ్యంతో ఏరంగంలో నైనా నైపుణ్య యువతకు భారీగా ఉపాధి అవకాశాలు

విశాఖపట్నం, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్కిల్ ట్రైనింగ్ సెంటర్ల ద్వారా శిక్షణ పొందితే ఏ రంగంలోనైనా స్తిరపడవచ్చని ఏపీ ప్రభుత్వ సలహాదారుడు గాది శ్రీధర్‌రెడ్డి అన్నారు. సొసైటీ ఫర్ ఎంప్లాయిమెంట్ జనరేషన్ అండ్ ఎంటర్‌ప్రైస్ డెవలప్మెంట్ ఇన్ ఏపీ (సిడాప్) దీన్ దయాల్ ఉపాధ్యయ గ్రామీణ కౌశల్ యోజన (డిడియూజి కె వై) ద్వారా శిక్షణ పొంది బహుళ జాతీయ కంపెనీల్లో అత్యున్నతమైన ఉద్యోగాలు పొందిన యువతతో పూర్వ విద్యార్థుల సమ్మేళనం (అల్యూమిని మీట్) కార్యక్రమం బుధవారం విజయవాడలోని తమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో కన్నుల పండుగగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన గృహ నిర్మాణ శాఖామం త్రి జోగి రమేష్ మాట్లాడుతూ పేద విద్యార్థుల్లో చదవాలన్న ఆసక్తి ఉండి చదువుకోలేకపోయిన లక్షలాది మందికి జగనన్న ప్రభుత్వం చుక్కానిలా నిలిచిందన్నారు. విద్యార్థులకు ఆసక్తి వున్న రంగాల్లో నైపుణ్య శిక్షణ ఉచితంగా అందించి పేరున్న సంస్థల్లో ఉపాధి పొందేలా చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఆర్థిక స్థోమత సహకరించక చదువును మధ్యలోనే ఆపివేసిన వారికి సైతం శిక్షణ ఇచ్చి వారి కాళ్లపై వారు నిలబడేలా చేయడం సంతోషకరమన్నారు ఉపాధి పొందిన వారు మరోపది మందికి ఆదర్శంగా నిలవాలని సూచించారు. యువతకు నైపుణ్య శిక్షణ ఇవ్వడంలో సీడాప్ స్కిల్ డవలప్‌మెంట్ సంస్థలు చేస్తున్న కృషిని కొనియాడారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా మన యువతకు రాష్ట్ర ప్రభుత్వం శిక్షణ ఇచ్చి తాము న్న ప్రాంతంలోనే ఉపాధి పొందేలా చేయడం గర్వించదగ్గ విషయమన్నారు. భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద సంఖ్యలో యువతను కలిగిఉందని అందుకునే ప్రపంచ దేశాలు ఇప్పుడు మన దేశంవైపు చూస్తున్నాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న పారిశ్రామిక విధానాలతో దిగ్గజ సంస్థలు పెద్ద సంఖ్యలో రాష్ట్రానికి తరలిరావటం శుభసూచకమని మంత్రి జోగి రమేష్ అన్నారు. రాష్ట్రంలో 2019నుంచి ఇప్పటి వరకు 76వేలకు పైగా యువతకు ఉచితంగా శిక్షణా ఇవ్వగా వారిలో 56వేలకు పైగా యువతకు నైపుణ్య శిక్షణ ఇవ్వటానికి రాష్ట్రంలో ఒక స్కిల్ యూనివర్సిటీ రాష్ట్ర వా ్యప్తంగా 27స్కిల్ ట్రైనింగ్ కాలేజీలు నియోజకవర్గానికి ఒకటి చొప్పున స్కిల్ ట్రైనింగ్ సెంటర్ లు (స్కిల్ హబ్స్) ఏర్పాటు చేసి యువతకు పెద్ద సంఖ్యలో నైపుణ్య యువతకు రాష్ట్రం ఇప్పటికే సిద్ధం చేయడం జరిగిందని దీంతో యువత స్థానికంగా నే ఉపాధి పొందుతారని మంత్రి వివరించారు. ఎంపీ కేశనేని శ్రీనివాస్ (నాని) మాట్లాడుతూ మరో మూడు నాలుగేళ్లలో మన దేశం గా చైనాను దాటిపోతుందని ఆ పై రెండేళ్లలో ప్రపంచంలోనే మానవ వనరులు ఉన్న దేశంగా ఇండియా ప్రపంచంలోనే మానవ వనరులు ఉన్నన దేశం ఇండియా ప్రపంచంలోనే నెంబర్ వన్ గా నిలుస్తుందన్నారు. మానవ వనరులు ఎక్కువగా ఉన్న దేశంగా నిలవటం గొప్ప కాదని ప్రపంచ వ్యాప్తంగా ఉపాధి అవకాశాలను అందిపుచుచకోవాలన్నారు. ఇంగ్లీషు పై పూర్తి పట్టు సాధించాలన్నారు. ఇందులో భాగంగానే మన రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రపంచ గుర్తింపు పొందిన సంస్థలతో ఒప్పందం చేసుకుని మన విద్యార్థులకు ప్రాథమిక స్థాయి నుండే ఇంగ్లీషుపై పట్టు సాధించేలాచర్యలు తీసుకుంటుందని తెలిపారు. విజయవాడ నగర మేయర్ రాయని భాగ్యలక్ష్మి మాట్లాడుతూ రెండు దశాబ్దాల క్రితం మహానేత వైఎస్సార్ ఫీజు రీయింబర్స్ మెంట్ పథకం ప్రవేశపెట్టడం తో రాష్ట్ర వ్యాప్తంగా పేద విద్యార్థులు ఉన్నత చదవులు ఉచితంగా చదవగలిగారని వాటి ఫలాలను ఇప్పుడు అందరూ అనుభవిస్తున్నారని తెలిపారు. ఇప్పుడు ఐబీ కరిక్యులమ్ తో ప్రపంచ స్థాయిలో పోటీపడే మన విద్యార్థులును అతి త్వరలో చూస్తామని తెలిపారు. రాష్ట్రం సంక్షేమానికి పెద్ద పీట వేస్తుందని పేద విద్యార్థులు అ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని సంఘంలో పేరు ప్రఖ్యాతలు పొందాలని కోరారు స్కిల్ డెవలప్‌మెంట్ అండ్ ట్రైనింగ్ సంస్థ ప్రభుత్వ సలహాదారులు చల్లా మధుసూదనరెడ్డి మాట్లాడుతూ స్కిల్ డెవలెపెమెంట్ శిక్షణలో మన రాష్ట్రం గుజరాత్ ను మించిపోయి మొదటి స్థానం లో నిలిచిందన్నారు. గ్రామీణ పేద విద్యార్థుల్లో శిక్షణ తరగతులనై అవగాహన కల్పించి వారికి ఉచితంగా శిక్షణ అందించి వారు ఉపాధి పొందేలా చేయటం అభినందనీయమన్నారు. ఉన్నత చదవులు మధ్యలో వివిధ కారణాలతో ఆపిపేసిన వారికి స్కిల్ ట్రైనింగ్ సెంటర్‌లు మరో కొత్త జీవితాన్ని ప్రసాదిస్తున్నాయని కొనియాడారు. అనంతరం నైపుణ్య శిక్షణ పొందిన యువత తమ అభిప్రాయాలను పంచుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పేదరికంతో చదువును మధ్యలోనే ఆపేసి దిక్కుతోచని స్థితిలో ఉన్న తమకు సీడాప్ ఆపద్బాంధవుడిలా నిలవటంతోపాటు కొత్త జీవితాన్ని ప్రసాదించిందన్నారు. ఇప్పుడు తాము ఎంచుకున్న రంగంలో మంచి స్థాయిలో ఉన్నామని గద్గద స్వరంతో రాష్ట్ర ప్రభుత్వానికి శిక్షణ ఇచ్చిన అధికాలరులకు ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో భాగంగా మేధా లాంగ్వేజ్ థియోటర్ వాద్వాని ఫౌండేషన్ టాటా ట్రెస్ట్ లిమిటెడ్ సంస్థలతో ఎంఒయులు కుదుర్చుకున్నారు. ఈకార్యక్రమంలో సీడీప్ సీ ఈవో శ్రీనివాస్, చైర్మన్ ఎస్ శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి, ఈడి శ్యామ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు మిలాన్‌లో విన్యాసాలు

జ్ఞానాపురం,ఫిబ్రవరి 21, ప్రభాతవార్త

తూర్పు నౌకాదళం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 12వ ఎడిషన్ మల్టీలేట్రల్ నేవల్ ఎక్సర్‌సైజ్- మిలాన్ -2024 కార్యక్రమంలో పాల్గొనేందుకు ఉపరాష్ట్రపతి జగదీప్ దినకర్ విశాఖ రానున్నారు. గురువారం రామకృష్ణబీచ్‌లో ప్రపంచ దేశాల నేవీతో సంయుక్త ఆపరేషన్ విన్యాసాలను నేవీస్ నిర్వహించనున్నాయి. ఈ కార్యక్రమాన్ని ప్రారంబించి, మనదేశ కీర్తికిరీటాన్ని ఎగురవేసేందుకు ఉపరాష్ట్రపతి మిలాన్‌లో పాల్గొంటున్నారు. అలాగే మరో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహాన్ రెడ్డి కూడా బీచ్‌లో జరిగే మిలాన్ విన్యాసాలకు రానున్నారు. వీరితో పాటు రాష్ట్ర మంత్రులు, నాయకులు, జిల్లా అదికారులు అంతర్జాతీయ నేవీ పేరేడ్‌లో పాల్గొంటున్నారు. జగన్‌మోహాన్ రెడ్డితో పాటు ఆయన సతీమణి వైఎస్ భారతి కూడా పాల్గొంటున్నట్టు నేవీ పేర్కొంది.

## రాష్ట్ర గవర్నర్‌కు విమానాశ్రయంలో సాదర స్వాగతం

జగదాంబ, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త

జిల్లా పర్యటనలో భాగంగ విశాఖపట్నం విచ్చేసిన రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్‌నజీర్‌కు విమానాశ్రయంలో జిల్లా అధికారులు సాదర స్వాగతం పలికారు.గురువారం భారత ఉపరాష్ట్రపతి జగ్‌దీప్ ధన్కర్‌తో కలిసి మిలాన్-2024 వేడుకలకు హాజరుకానున్న నేపథ్యంలో బుధవారంసాయంత్రం 5.15 గంటలకు విశాఖ విమానాశ్రయానికి రాష్ట్ర గబర్నర్ చేరుకున్నారు. ఆయనకు జిల్లాకలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున, జాయింట్ పోలీస్‌కమిషనర్ డా.కె.ఫక్కీరప్ప, జడ్పీ సిఇఒ ఎం.పోలినాయుడు, రెవెన్యూ డివిజనల్ అధికారి హుస్సేన్ సాహెబ్ తదితరులు పుష్పగుచ్ఛాలు అందచేసి స్వాగతం పలికారు.

## విశాఖ సముద్రంపై వంతెన

విశాఖపట్నం, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త

విశాఖ సముద్రతీరం పై తేలియాడే వంతెన నిర్మించారు. కానీ ఈ వంతెన పై వాహనాలకు అనుమతి లేదు అని అన్నారు. సహజ సిద్ధంమైన ప్రధమ స్థానంలో వున్న విశాఖపట్నం సందర్శకులు కొత్త అనుభూతిని కల్గించారు సముద్రంలో నీటిలో తేలియాడే వంతెనను ఏర్పాటు చేశారు. విక్టరీ యట్ సీ ఎదురుగా తీరంలో నుంచి మూడు మీటర్లు పోడవుతో సముద్రంలోకి వేసిన ఆంధ్రప్రదేశ్‌లోని మొట్టమొదటిగా కావడం విశేషం ఈ వంతెన పైకి రెండు వందల మంది వెళ్లే సామర్థ్యం కలిగి ఉంది. శ్రీసాయిమోక్షా షిపింగ్ అండ్ లాజిస్టిక్ కోటి రూపాయలతో ఖర్చుతో ఏర్పాటు చేసింది ఆహ్లాదకరమైన వాతావరణంలో ఏర్పాటు చేసిన ఈ ప్రాజెక్ట్ త్వరలో ప్రారంభం కానున్నది అని తెలిపారు.

## ఎంపీ స్థానాల్లో పోటాపోటీ

7వ పేజీ తరువాయి..

తేడాతో ఎంవివి సత్యనారాయణ చేతిలో ఓడిపోయిన భరత్ ఈసారి కూడా ఎంపి బరిలోకి దిగే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయి. గత ఎన్నికల్లో జనసేన తరుపున పోటీచేసిన జెడి లక్ష్మీనారాయణ కారణంగా భారీగాక్రాస్ ఓటింగ్ జరిగి భరత్ కొపంముంచింది. ఈసారి టిడిపి జనసేనతో కలిసి ఎన్నికలకు వెళ్తుండడం వల్ల తమకు భారీ మెజార్టీ ఖాయమని ఆపార్టీశ్రేణులు లెక్కలు వేసుకుంటున్నారు. మరోవైపు టిడిపితో పొత్తు ఉంటే విశాఖ పార్లమెంటు నుంచి పోటీకి దిగడానికి బిజెపి రాజ్యసభ సభ్యుడు జివిఎల్ నరసింహారావు ఏర్పాట్లుచేసుకుంటున్నారు. ఏడాదిగా స్థానిక నివాసం ఏర్పరచుకుని వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. భరత్‌కు మామయ్య నందమూరి బాలకృష్ణ ఆశీస్సులు కూడా ఉండడంతో టిక్కెట్ విషయంలో ఎలాంటి అనుమానం లేదని ధీమాగా ఉన్నారు. వైసిపి నుంచి పోటీలోకి దిగుతున్న బొత్ససత్యనా ్నరాయణ సతీమణి, మాజి ఎంపి ఝాన్సీ స్థానికత కార్డు వాడుతున్నప్పటికి, తాత ఎంవివిఎస్ మూర్తిస్థాపించిన గీతం యూనివర్శిటీ చూసుకుంటు ఇక్కడ ఉంటున్న తమ కుటుంబం కూడా స్థానికుల కిందకే వస్తుందని భరత్ అంటున్నారు. స్థానికేతరుడు అన్నపథం తనకు వర్తించదని స్పష్టంచేస్తున్నారు. వైసిపిఅభ్యర్థి ఝాన్సీ మాత్రం ఆనందపురం, పద్మనాభం వంటి గ్రామీణ ప్రాంతాల సహా విశాఖపట్నం నగరంతోను తమ బంధువర్గం ఎక్కువగా ఉండడం తమకు కలిసి వచ్చే అంశమని భావిస్తున్నారు. 40 ఏళ్ళుగా రాజకీయం చేస్తున్న బొత్సకు విశాఖలో విస్తృత సంబంధాలు ఉండడం వల్ల ఝాన్సీ అభ్యర్థిత్వానికి గట్టి మద్దతు లభిస్తుందని నమ్ముతున్నారు. అయితే ఝాన్సీ విజయం కోసం పార్లమెంటు పరిధిలోని కనీసం ముగ్గురు అభ్యర్థులను మార్చాలని బొత్స పట్టుబడుతున్నట్టు సమాచారం.మరోవైపు అనకాపల్లి పార్లమెంటు రెండుపార్టీలకు కొరుకుడుపడడం లేదు. గత ఎన్నికల్లో వైసిపి తరుపున ఎంపిగా గెలిచిన డాక్టర్ సత్యవతికి ఈసారి టిక్కెట్ ఇచ్చే అవకాశాలుప్రస్తుతానికి తక్కువగా ఉన్నప్పటికి పార్టీకి గట్టి అభ్యర్థి దొరక్కపోతే మళ్లీ ఆమెకే టికెట్ ఇచ్చినా ఆశ్చర్యపోనక్కర్లేదని పార్టీలో ప్రచారం నడుస్తోంది. ఇదే గవర సామాజిక వర్గానికిచెందిన విశాఖ డెయిరీ మాజీ చైర్మన్, స్వర్గీయ ఆడారి తులసీరావు కుమార్తె రమాకుంరిని ఎంపి అభ్యర్థిగా బరిలోకి దించాలని అధిష్టానం భావించినప్పటికి, విశాఖ పశ్చిమం నుంచి రమాకుమారి సోదరుడు ఆనంద్ ఎమ్మెల్యేగా పోటీలో ఉండడంతో అక్కడ గెలుపుపై దృష్టి పెట్టాలనే ఉద్దేశ్యంతో పోటీకి ఆమె ఆసక్తికనబరచలేదని తెలుస్తోంది. దీంతో అనకాపల్లి ఎంపి టికెట్ ఎవరికి దక్కుతుందో అని పార్టీ వర్గాలు ఆసక్తిగా చూస్తున్నారు. కాపువర్గానికి చెందిన ఎమ్మెల్యేల పేర్లు వినిపించినప్పటికి, అందులో నిజం లేదని ఆ ఎమ్మెల్యేలు కొట్టిపడేశారు. అలాగే మంత్రి అమర్నాథ్ పేరు పరిశీలనలో ఉందని ఊహాగానాలు వినవస్తున్నాయి. సంఖ్యాపరంగా అనకాపల్లి పార్లమెంటు పరిధిలోకాపు, గవర, వెలమ సామాజిక వర్గాలు బలంగా ఉండడంతో ఈ మూడు వర్గాల్లో బలమైన అభ ్యర్థికోసం వైసిపి అధిష్టానం ఇంకా వెతుకుతోంది. మరోవైపు టిడిపి-జనసేన కూటమిలో ఈ టికెట్‌కోసం పోటీ తీవ్రంగా ఉంది. ఎంపి సీటు తనకకుమారుడు విజయ్‌కు ఇవ్వాలని మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడుపార్టీ అధినేత చంద్రబాబుపై తీవ్ర ఒత్తిడి తెస్తున్నారు.విజయ్‌కూడా టిడిపిసోషల్ మీడియా ఇన్‌చార్జిగా అందించిన సేవలతో యువనేత లోకేష్‌కు బాగా చేరువయ్యారు. అనకాపల్లి జిల్లావ్యాప్తంగా ర్యాలీలు చేసిన విజయ్‌కు పార్టీలో యువత సంపూర్ణ మద్దతు తెలియచేస్తు వెన్నంటి ఉంటోంది. మొదటి నుంచి జిల్లాలో పార్టీని ఒంటి చేత్తో నడిపిస్తున్న అయ్యన్నపాత్రుడు కుమారుడిగా విజయ్‌కు సాదారణ కార్యకర్తలతోసైతం మంచి సాన్నిహిత్యం ఉంది. ఇంకోవైపు టిడిపి ఎంపి అభ్యర్థిగా బి.దిలీప్‌చక్రవర్తి పేరు ఖరారు చేశారని ప్రచారంసాగింది. అయితే ఆర్థికంగా దిలీప్ పరిస్థితి పటిష్టంగా లేదనేది పార్టీలోనే మరో వర్గం ఆరోపిస్తుంది. తాజా రాజకీయ పరిణామాల నేపథ్యంలో దిలీప్‌పేరుపరిగణనలోకి లేదని తెలుస్తుంది. అనకాపల్లి ఎంపి సీటు తమకు కావాలని జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ కోరడంతో ఏంచేయాలి తెలీక టిడిపి అధినాయకతం తలపట్టుకుంటోంది. ఈ స్థానం నుంచి పవన్‌కళ్యాన్ సోదరుడు నాగబాబు నిలబడతారని జనసేన వర్గాలు చెబుతున్నారు. అందుకే నాగబాబు యలమంచిలిలో స్థిర నివాసం ఏర్పరచుకుని, విస్తృతంగా పర్యటిస్తున్నారని అంటున్నారు. అనకాపల్లిఎంపి టికెట్‌ను మాజా మంత్రి కొణతాల రామకృష్ణ కూఆ ఆశిస్తుండడంతో కొణతాలను బుజ్జగించడానికే పవన్‌కళ్యాణ్‌విశాఖ వచ్చి ఆయనతో ప్రతే ్యకంగా భేటీ అయ్యారని ప్రచారం జరుగుతోంది. అయితే జనసేనలో ఇంకా టిక్కెట్లు ఖరారుకాలేదని,జిల్లా నుంచి అనకాపల్లి ఎంపి, నాలుగు ఎమ్మెల్యే టిక్కెట్లను అధినేత ఖరారు చేశారనిజరుతున్న ప్రచారం అవాస్తవమని జనసేన నాయకులు ఖండిస్తున్నారు. స్థానికుడైన కొణతాలకు జనసేన టిక్కెట్ ఇస్తే జిల్లాలో ఇతర పార్టీల్లో ఉన్న అనేకమంది నాయకులు కొణతాల వెంట నడుస్తారని, వైసిపి విజయానికి అవకాశాలు మెరుగుపడతాయని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. స్థానికేతరుడైన నాగబాబు ఇప్పటికప్పుడు వచ్చి పోటీకి దిగడం పార్టీ వర్గాల్లోను, ప్రజల్లోను ప్రతికూలత చూపిస్తుందని ఆందోళన చెందుతున్నారు.

## డిఐజి విశాల్ గున్నికి అభినందనలు

### టీఎన్‌సిఆర్‌సి ప్రతినిధులు



విశాఖపట్నం, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త

విశాఖ రేంజ్ డీఐజీ గా నూతనంగా బాద్యతలు చేపట్టిన విశాల్ గున్నిని బుధవారం ది నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషనర్ సౌత్ ఇండియా కోఆర్డినేటర్ సీనియర్ పాత్రికేయులు ఎం వి ఎస్ జి తిలక్, చైర్మన్ డా. ఆర్ సాయిరాం రమేష్ గౌడ్ తో కలిసి పుష్పగుచ్చాలు అందజేసి శాలువా కప్పి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా డిఐజి విశాల్ గున్ని ది నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ నిర్వహిస్తున్న కార్యక్రమాలు గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎం వి ఎస్ జి తిలక్ మాట్లాడుతూ నేరాలు అదుపులోను, ఏజెన్సీలో గంజాయిని అక్రమ రవాణాను ఆరికట్టడంలోనూ డిఐజి కృషి చేస్తారని ఆశాభావంతో ఉన్నామని అన్నారు సమర్ధధైన అధికారిగా విశాల్ గున్ని అనేక కీలకమైన కేసులు చేధించారని కొనియాడారు. ఆయన విశాఖ రేంజ్ డీఐజీ గా రావడం ఆనందంగా వుందన్నారు.

## కర్ణాటక ఇంజనీరింగ్ ప్రవేశ పరీక్ష కొమెడిక్‌కి దరఖాస్తుల అహ్వానం



విశాఖపట్నం, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త

కర్ణాటక లోని 150కి పైగా ఇంజనీరింగ్ కాలేజీలు, భారతదేశం అంతటా 50కి పైగా ప్రఖ్యాత ప్రైవేటు డీమ్డ్ యూనివర్సిటీల్లో అడ్మిషన్ల కోసం సంయుక్త పరీక్షగా కొమెడిక్ యూజిఈటీ, యుఎన్ఐ గాజ్ ప్రవేశ పరీక్షకి దరఖాస్తుల అహ్వానిస్తున్నట్లు ఎరా ఫౌండేషన్ పి మురళీధర్ తెలిపారు. బుధవారం విశాఖలోని ఏర్పాటు చేసి విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది మే 12వ తేదీన ఈ ప్రవేశ పరీక్ష జరుగనుందన్నారు. గత ఐదు దశాబ్ధాలుగా ఉన్నత విద్యలో అగ్రగామిగా కర్ణాటక నిలుస్తోందని విభిన్న కళాశాలల శ్రేణి అత్యుత్తమ రీతిలో విద్యపరమైన అవకాశాలు గ్రాడ్యుయేషన్ అనంతరం ఆధిక ఉద్యోగ నియామకాలు విశేషమైన ట్రాక్ రికార్డ్‌ను పరిగణనలోకి తీసుకుని ఇంజనీరింగ్‌లో కెరీర్ నిర్మించుకోవాలనుకునే వ్యక్తులకు ఇది ప్రాధాన్యత గమ్యస్థానంగా నిలిచిందన్నారు. గణనీయమైన రీతిలో డిమాండ్ ఆకర్షించిందన్నారు. ఈఏకీకృత పరీక్ష కర్ణాటక అన్‌ఎయిడెడ్ ప్రైవేటు ఇంజనీరింగ్ కలాజీల అసోసియేషన్ తో అనుబందించబడిన కళాశాలలు ,ప్రొగ్రామ్‌లను అందించే యు ఎన్ ఐ గౌజ్ సభ్ విశ్వవిద్యాలయాల కోసం రూపొందించబడిందన్నారు. ఈ పరీక్ష కోసం దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు. దరఖాస్తుదారలు డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.కొమెడెక్.ఓఆర్‌జీ లేదా డబ్ల్యూడబ్ల్యూ డబ్ల్యూ .. యూనీగాజ్‌డాట్‌కామ్ లో నమోదు చేసుకోవచ్చునన్నారు. దరఖాస్తు ప్రక్రియ ఫిబ్రవరి 1 నుంచి ఏప్రిల్ 5 2024వరకు ఆన్‌లైన్‌లో పూర్తి చేయాల్సి ఉంటుందన్నారు.

## కృష్ణా ప్రభుత్వ కళాశాలలో ఘనంగా అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం



విశాఖపట్నం, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త

స్థానిక డాక్టర్ బి ఎస్ కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో బుధవారం అంతర్జాతీయ మాతృభాషాదినోత్సవం ను ఘనంగా నిర్వహించారు. మొదటిగా తెలుగు తల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతిప్రజ్వలన చేసి మా తెలుగు తల్లికి మల్లెపూదండ పాటను విద్యార్థులు ఆలపించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఐ విజయబాబు మాట్లాడుతూ మన జీవితంలో మొదటిగా నేర్చుకున్న భాష మాతృభాష అని తన తల్లిని ఎవరు చెప్పకుండానే అమ్మా అని బిడ్డ ఎలా పిలుస్తోడో మాతృభాష కూడా అంతే , మాతృభాష సహజంగా అబ్బుతుందని అప్రయత్నంగా వస్తుందని అన్నారు. అమ్మ అంటే మాతృభాష అని అందుకే ప్రతి వారు అమ్మను కాపాడుకున్నట్లే మాతృభాష ను కూడా కాపాడుకోవాలని వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పి జయ అన్నారు. మనుగడ కోసం ఇతర భాషలనున నేర్చుకోవడం లో తప్పు లేదు వాటి ప్రభావం మాతృభాష పై పడకుండా చూసుకోవాలని అక్కడక మీ కోఆర్డినేటర్ డా.డి శ్రావణకుమార్, విద్యార్థులకు తెలయజేశారు. ఈకర్తవ్యాన్ని గుర్తు చేసేందుకే అంతర్జాతీయ మాతృభాష దినోత్సవాన్ని జరుపుకోవాలని విభాగాధిపతులు డాక్టర్ రావరాణి, డా. ఆర్ కుసుమకుమారి, డా. లక్ష్మి డాక్టర్ ప ఉమామహేశ్వరరావు అన్నారు.

## కంటి సంరక్షణ విషయంలో విద్యార్థులు జాగ్రత్తలు పాటించాలి

### కంటి వైద్య నిపుణులు డా. హిమబిందు అల్లూరి



ఆరిలోవ, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త

కంటి సంరక్షణ విషయంలో విద్యార్థులు జాగ్రత్తలు పాటించాలి ఎల్వీ ప్రసాద్ కంటి వైద్యనిపుణులు డాక్టర్ హిమబిందు అల్లూరి ఒక ప్రకటనలోపేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్య సంవత్సరం త్వరలో ముగియనున్నదని, విద్యార్థులు తమ ఫైనల్ పరీక్షలను బాగా వ్రాసేందుకు ఎక్కువ సమయం చదువుకోవటం వలన కంటికి ఎంతో అలసట ఇబ్బంది కలుగుతుందని, దీని ఫలితంగా కళ్ళు పొడి బారటం, తల నొప్పి రావటం, దృష్టిలో అస్పష్టత పార్శ్వ నొప్పి (మైగ్రెస్) లక్షణాలు విద్యార్థులను తల్లిదండ్రులను ఆందోళనకు గురిచేస్తాయన్నారు. అందువలన విద్యార్థులు, తల్లిదండ్రులు, టీచర్లు మరియు వైద్యులు అందరు కలిసికట్టుగా విద్యార్థుల నేత్ర సంరక్షణకు కృషి చేయాల్సిన అవశ్యకత ఉందన్నారు. విద్యార్థులు నేత్రవైద్యునిచే కంటి పరీక్ష చేయించుకోవటం మంచిదనీ, దీని కారణంగా గ్లాసెస్ ప్రిస్క్రిప్షన్లోఏవైనా మార్పులను చేయటం సహాయపడుతుందన్నారు. ప్రతి 20 నిమిషాలకు 20 సెకన్ల పాటు 20 అడుగుల దూరంలో వాటిని చూడటం వలన కంటి కండరాలకు సడలింపు మరియు దృష్టిని దగ్గర నుంచి చాలా దూరం వరకు మార్చటంలో సహకరిస్తుందని, కంటిసంరక్షణ విషయంలో పలు సూచనలు తెలియజేశారు. విద్యార్థులు తమ డిజిటల్ ఉపకరణాల వినియోగాన్ని పరిమితం చేయాలని, ఎయిర్ కండిషనర్లు, కూలర్లు లేదా ఫ్యాన్లు మందు నేరుగా కూర్చోవడం వల్ల కళ్ళు పొడిబారతాయని, గాలి వెలుతురూ ఉండే గదులను విద్యార్థులు ఉపయోగించాలని డాక్టర్ హిమబిందు తెలిపారు.

## 135 మందికి ఆరోగ్య సేవలు



ఆరిలోవ, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త

ధాన్ ఫౌండేషన్, మహాత్మా గాంధీ క్యాన్సర్ హాస్పటల్స్ సంయుక్తంగా బుధవారం రవీంద్రనగర్ జంక్షన్‌లోని సేవాస్ఫూర్తి భవన్‌లో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో 135 మంది ఆరోగ్య సేవలు పొందారు. మహిళలకు గర్భశాయ పరీక్షలు, క్యాన్సర్ పరీక్షలు చేశారు. హెల్త్ కో–ఆర్డినేటర్ మురళీకృష్ణ, ఫెడరేషన్ కో–ఆర్డినేటర్ కావ్య, హెల్త్ అసోసియేషన్ బేబీ, రీజియన్ కో–ఆర్డినేటర్ రాంకుమార్, మహాత్మా గాంధీ క్యాన్సర్ హాస్పటల్స్ సీనియర్ గైనికాలజిస్ట్ డా॥సుభద్ర, డా॥ భవాని సేవలందించారు. ఈ కార్యక్రమంలో సేవాస్ఫూర్తి అసోసియేషన్ అధ్యక్షులు ఒమ్మి అప్పలరాజు, సభ్యులు పాత్రుడు, ఆనంద్, కె. తాతారావు తదితరులు పాల్గొన్నారు.


## అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళు

### 42వ వార్డులో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు : ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త కె కె రాజు



విశాఖపట్నం, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త

విశాఖ ఉత్తర నియోజకవర్గం 42వ వార్డు న్యూ కాలని బజార్ లైన్, శివాలయ వెనకాల వీధి రామాలయం వెనుకాల ప్రాంతంలో 98లక్షల 77వేలు రూపాయల వ్యయంతో ఎస్‌డబ్యు డ్రైన్లు సీసీ రోడ్లు ,డ్రైన్లు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమం 42వ వార్డు కార్పొరేటర్ ఆళ్ల లీలావతి శ్రీనివాసరావు, ఆధ్వర్యంలో జరిగింది. ఈకార్యక్రమంలో ముఖ్య అతిధిగా విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు పాల్గొని కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈకార్యక్రమంలో జెసిఎస్ మండల కన్వీనర్ బులుసు జగదీష్, ఏఈ రవణమ్మ, కోఆప్షన్ సభ్యులు షరీఫ్ డైరెక్టర్లు ప్రసాద్ నాగమణి 42వ వార్డు నాయకులు రమూర్తి గణేష్, మాధవ, సురేంద్రలాల్, స్వర్ణగౌరి లక్ష్మి బ్రహ్మాజీ లోకేష్ , శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



25న ఓల్డ్‌ఐటీఐ జంక్షన్‌లో జరగబోయే మిస్టర్ ఆంధ్ర ఓపెన్ ఛాలెంజ్ (జోనల్) బాడీ బిల్డింగ్ కప్-2024 బ్రోచర్, ట్రోఫీని సీతమ్మధార క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ శాషనసభ్యులు విశాఖ పార్లమెంట్ నియోజకవర్గం పరిశీలకులు డా.మళ్ల విజయప్రసాద్ పాల్గొన్నారు.

## తెలగ కులస్తులను బిసి జాబితాలో చేర్చాలి

### 25న పూసపాటిరేగలో భారీ బహిరంగసభ ఉత్తరాంధ్ర తెలగ సంఘం సభ్యుడు పల్లంట్ల వెంకటరమణ

విశాఖపట్నం, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త



తెలగ కులస్తులను బిసి జాబితాలో చేర్చాలని కోరుతూ ఇచ్చాపురం నుండి పాయకరావుపేట వరకు తాను పాదయాత్ర చేసానని, రానున్న ఎన్నికల్లో కూడా బిసిలకు ప్రాధాన్యత కల్పించాల్సిన అవశ్యకత ఎంతైన ఉందని తెలగ సంఘం సభ్యుడు పల్లంట్ల వెంకటరమణ తెలిపారు. ఈ పాదయాత్ర ఇచ్చాపురం నుండి పాయకరావుపేట వరకు సుమారు 668 కిలోమీటర్లు 24 రోజుల్లో పూర్తిచేసానన్నారు. ఈ పాదయాత్ర ఈనెల 20వ తేదీతో ముగిసిన సందర్భంగా ఈ విలేకరల సమావేశంను డాబాగార్డెన్స్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసామన్నారు. ఈ పాదయాత్రలో భీమలి ఎమ్మెల్యే అవంతిశ్రీనివాసరావు, ప్రముఖ నాయకురాలు లక్ష్మీదేవి, టిడిపి, వైసిపి, జనసేన, బిజెపి, జిల్లాల ఎమ్మెల్యేలు, పార్టీనాయకులను కలిసామని,వారు అంతా కులాలకు,పార్టీలకు అతీతంగా సంఘీభావం ప్రకటించారన్నారు.ముఖ్యంగా ఈనెల 25వ తేదీన మధ్యాహ్నం 2 గంటలకు విజయనగరం జిల్లా పూసపాటిరేగ పోలీస్‌గ్రౌండ్స్‌లో బహిరంగ సభను నిర్వహిస్తున్నట్టు పల్లంట్ల వెంకటరమణ తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో ముంగం రాజా, అప్పన్న, గొల్లకోట సుబ్బారావు, బత్తుసంజీవరావు, స్వరబత్తుల అప్పారావు, ఎస్ఎన్ మూర్తి,పోడు మహేశ్వరరావు,సంఘం కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## నేడు శ్రీశివసాయి సినీ సంగీత విభావరి

జగదాంబ, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త

శ్రీశివసాయి సాంస్కృతిక సినీ సంగీత సంస్థ 20వ సినీ సంగీత విభావరిని 'నిన్నలేని అందమేదో..నిదురలేచే నెందుకో...శీర్షికన ద్వాకానగర్ పౌరగ్రంధాలయంలో ఈనెల 22వ తేదీ సాయంత్రం 5.30 గంటలకు నిర్వహించనున్నట్టు సంస్థ వ్యవస్థాపకుడు, గాయకుడు వి.ఎం.గోపాలరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు సంస్థ సభ్యులు, గాయనీగాయకులు పలు సినీ గీతాలను ఆలపిస్తారని తెలిపారు.ఈ కార్యక్రమానికి సంగీతాభిమానులు విచ్చేసి కార్యక్రమాన్ని విజయంతం చేయాలని గాయకుడు విఎం.గోపాలరావు కోరారు.

## ఘనంగా శ్రీకృష్ణ గ్రామర్ స్కూల్‌లో ..

### అంతర్జాతీయ మాతృభాష దినోత్సవ వేడుకలు

ఆరిలోవ, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త



స్థానిక 10వ వార్డు ఆదర్శనగర్‌లో ఉన్న శ్రీకృష్ణ గ్రామర్ స్కూల్ స్కూల్ అధినేత ముని మోహన్‌కృష్ణ ఆధ్వర్యంలో బుధవారం అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మండల విద్యాశాఖాధికారులు సి.హెచ్ రవీంద్రబాబు, పి.అనూరాధ, డిప్యూటీ రెంజ్ అధికారి కోటేశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగాముని మోహన్‌కృష్ణ మాట్లాడుతూ మాతృభాషా దినోత్సవం పురష్కరించుకొని మా విద్యార్థుల్లో ఒకే భాషాకుండా మిగతా బాషాల్లో కూడా ప్రావీణ్యం సంపాదించాలనే ఉద్దేశంతో తెలుగు బుక్ ఆఫ్ రికార్డుల్లో ఆరు జాతీయ అవార్డులకు విద్యార్థులు ఎంపికయ్యానందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రత్యేకంగా మా ఉపాధ్యాయులు చాలా ఎక్కువ శ్రమను మెచ్చుకుంటున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో మరెన్నో రికార్డులు మా విద్యార్థులు సాధించాలని తెలిపారు. జాతీయ రికార్డులే లక్ష్యంగా 50 మంది విద్యార్థులచే శతాధిక భగవద్గీత శ్లోక ధారణ, హిందీ కవితలధారణ, ఎల్‌కెజీ, యుకెజీ విద్యార్థులచే ఆంగ్ల అభినయగేయా ధారణ కార్యక్రమం నిర్వహించారు. ఈ రికార్డుల్లో 5వ తరగతి చదువుతున్న మద్దాల కారుణ్యశ్రీ 150 ఆంగ్ల పర్యాయ పదాలధారణ నాలుగు నిమిషాలకు గాను 2 నిమిషాల 47 సెకండ్ల కాలవ్యవధిలో ధారణ చేసింది. 5వ తరగతి చదువుతున్న ద్వారపూడి శ్యామచంద్రిక 100పైగా హిందీ అంకెలను 45సెకన్లకు గాను 43 సెకన్లతో అద్భుతంగా ధారణ చేసి ఆహుతులను ఆశ్చర్యపరిచినది. భారతదేశ రాష్ట్రాలు వాటి రాజధానుల పేర్లను 30 సెకన్లుగాను 24 సెకన్లులో కాలవ్యవధిలోనే బొడ్డు గుణాత్మిక చెప్పి ఔరా అనిపించిందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గిన్నెస్ బుక్ రికార్డు విజేత డాక్టర్ నారాయణ శివశంకర్, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత జరజాపు రంగారావ, స్కూల్ డైరెక్టర్లు విజయభాస్కర్, చంద్రశేఖర్,ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## దేవాలయాల సందర్శనలో భక్తుల సరికొత్త రికార్డు

### 12 నెలల్లో 225 ప్రముఖ దేవాలయాల సందర్శన



జగదాంబ, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త

దేశవ్యాప్తంగా ఉన్న 225 ప్రముఖ దేవాలయాలను ఒక ఏడాదిలో కారులో ప్రయాణంచేసి పలు పుణ్యక్షేత్రాలను సందర్శించి విశాఖకు చెందిన ఓ కుటుంబం సరికొత్త రికార్డును నెలకొల్పింది. నగరానికి చెందిన ది నేషనల్ కన్సూ్యమర్ రైట్స వైస్‌చైర్మన్ బండి గుణరాజు కుటుంబ సభ్యులు లక్షా 18 వేల కిలోమీటర్ల ప్రయాణంలో 12 జ్యోతిర్లింగాలను, 12 శక్తిపీఠాలు చార్ధమ్ ద్వారకా, పూరిరామేవ్వరం, బద్రీనాధ్, ఉత్తరాకాండ్, ఏదరానధ్, బద్రీనాథ్,ఉత్తరకాండ్, కేదరానధ్, గంగోత్రి, యమునోత్రి, ఐదు పంచబూతలింగాలు, దేశంలోని 12 ప్రముఖ విష్ణుదేవాయాలను సందర్శించారు. ప్రముఖ ప్రాచీన దేవాలయాలను విజయవంతంగా పూరితచేయడం ఆనందంగా ఉందన్నారు. ఈ పర్యటనలో 55ఏళ్ళ తన మాతృమూర్తితోపాటు భార్య, రెండేళ్ళపాప, ఆరునెలల బాబు ఉనా్నరు. నెలకు ఒక క్యాంపు చొప్పున 12 నెలలు 12 క్యాంపుల్లో పాల్గొన్నామని దినేషనల్ కన్స్యూమర్ రైట్స్ వైస్‌చైర్మన్ బండిరాజు పేర్కొన్నారు.

## పాత్రికేయులపై దాడిచేసిన వారిని కఠినంగా శిక్షించాలి



### కాంగ్రెస్ దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త

జగదాంబ, ఫిబ్రవరి 21,ప్రభాతవార్త

రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో పాత్రికేయుల మీద జరుగుతున్న దాడులు అమానుషమని పిసిసి సభ్యుడు, కాంగ్రెస్ పార్టీ దక్షిణ ఇయోజకవ్గం సమ న్వయకర్త వైయస్.జగన్నాధరావు తమ విచారం వ్యక్తం చేసారు.ఎబిఎన్ ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్‌కృష్ణ..టివి 5 రిపోర్టర్ అనిల్‌కుమార్,ఈనాడు క ర్నూలు సిటి కార్యాలయంపై దాడిచేయడం సరికాదన్నారు.మనిషిగా మానవత్వం ఉన్నవాళ్లుగా ప్రతి ఒకర్రూ దీన్ని ఖండిం చాలన్నారు. ప్రతి ఒకరికి మాట్లాడేహక్కు, భావవ్యక్తీకరణస్వేచ్ఛ ఉందన్నారు. దాడులు ప్రజాస్వామ్య విధానానికి విరుద్ధ మని, మనం బ్రిటిష్‌కాలంఓ లేమని ఆయన గుర్తుచేసారు. ప్రజా పాలన ఉన్న దేశంలో ఇలాంటి దాడులు జరగ డం దారుణం అన్నారు. దాడిచేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని,దాడుల్లో గాయపడిన పాత్రికేయులకు తమ సానుభూతిని తెలిపారు.

## ఎ.యు.విసికి బివిపి అభినందనలు



జగదాంబ, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త

ఆంధ్రవిశ్వవిద్యాలయానికి రెండోసారి ఉపకులపతిగా నియమి తులైన ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డిని భారత్ వికాష్‌పరిషత్ ప్రాంత అధ్యక్షులు వంకాయల సన్యాసిరాజు,భారత్ వికాస్‌పరిషత్ సీనియ ర్ సభ్యులు,ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవి.రాజశేఖర్‌లు ఆయన కార్యాలయంలో కలిసి అభినందనలు తెలిపారు.ఆంధ్రవిశ్వ విద్యా లయం అభివృద్ధికి వారు చేపడుతున్న కార్యక్రమాలను కొని యాడి పుష్పగుచ్ఛం అందచేసి శుభాకాంక్షలు తెలిపారు.

## మొబైల్ ఏఐ ఆవిష్కరణలు అత్యంత శక్తివంతం

విశాఖపట్నం, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త

మొబైల్ ఏఐ యుగం ఒక కోత్త సాంకేతికతను పరిచయం చేసిందని సాంసంగ్ ప్రాంతీయ ప్రతినిధి అన్నారు. శాంసంగ్ గెలాక్సీ ఎస్ 24సిరీసను అభివృద్ధి చేయడం అత్యంత లాభదాయకమైనదన్నారు.ఏఐ అనేది ఈ శాతాబ్ధపు అత్యంత పరివర్తానాత్మక సాంకేతికత అని కొంతమంది ఇంజనీర్లు అటువంటి నమూల మార్పులు చేయగల సంభావ్యత కలిగిన సాంకేతికతతో పాల్గొనడానికి అవకాశం పొందుతున్నారన్నారు. ఇది శాంసంగ్ మొబైల్ పరిశ్రమకు మాత్రమే కాకుండా మానవాళికి గొప్ప మార్పును తెస్తుందన్నారు. ఫోన్‌లలో ఏఐ ను అనుసంధానించబడినప్పుడు దానిని సరళంగా చెప్పాలంటే ఒక విప్లవం అని మొబైల్ అనుభవాలకు ఇది సరికొత్త యుగం అన్నారు. శాంసంగ్ గెలాక్సీ ఇందులో ప్రముఖ పాత్ర పోషిస్తుందని మొబైల్ పరికరాలు ఏఐకి ప్రాధమిక యాక్సెస్ పాయింట్‌గా మారతాయన్నారు. శాంసంగ్ గెలాక్సీ విస్తృత సమగ్రమైన ఉత్పత్తి ఫోర్ట్ ఫోలియో ఆవిష్కరణలు వారసత్వం బహిరంగ సహకారం తత్వశాస్త్రంతో దాని ప్రపంచ విస్తరణను వేగవంతం చేయడానికి గొప్ప స్థానంలో ఉందన్నారు. మొబైల్ ఏఐ ని సులభంగా పొందే అవకాశం అందిస్తున్నామని అందరికీ కొత్త అవకాశాలను తెరుస్తోంది మెబైల్ ఏఐ అనుభవాలను నిరంతరం మెరుగుపరుస్తున్నాయని చెప్పారు.

## 25న 'మన పిల్లల విద్య ఎలా ఉండాలి' అనే అంశంపై చర్చాకార్యక్రమం

### తల్లిదండ్రులు, టీచర్లు పాల్గొనాలని వినతి

జగదాంబ, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త

బాలవికాస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈనెల 25వ తేదీ డాక్టర్ ఎల్‌బి కాలేజి ఆవరణలో గల గాంధీ సెంటర్ సెమినార్ హాల్లో బాల వికాష్‌ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో 'మన పిల్లల విద్య ఎలా ఉండాలి' అనే అంశంపై తల్లిదండ్రులు– టీచర్లతో చర్చా కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు బివిఎఫ్ వ్యవస్థాపక కార్యదర్శి నరవప్రకాశరావు తెలిపారు.ఈకార్యక్రమంలో ఐఆర్ఎస్ అధికారి, విద్యారంగ పరిశోధక నిపుణులు ఈదర రవికిరణ్ వక్తగా సమన్వయం చేస్తారు. చర్చా అంశాలు నేటి యుగంలో పిల్లలకు కావాల్సిన నైపుణ్యాలు, ప్రస్తుత విద్య భవిష్యత్ అవసరాలకు సరిపోతుందా.రెగ్యులర్ స్కూళ్ళకు ప్రత్యామ్నాయాలు సాధక భాధకాలు. ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.తమ పేర్ల నమోదుకు నరవప్రకాశరావును సంప్రదించాలని కోరారు.

## అలరించిన 'రాగమాలిక' సినీ సంగీత విభావరి

జగదాంబ, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త



రాగమాలిక సినీ సంగీత సంస్థ ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం ద్వారకానగర్ పౌరగ్రంధాలయం కాన్ఫరెన్స్ హాల్లో జరిగిన సినీ సంగీత విభావరి కార్యక్రమం ఆద్యంతం అందరిని అలరించింది. ఈ కార్యక్రమానికి ముందుగా రాగమాలిక అధ్యక్షుడు కె.వి. సత్యనారాయణ ప్రార్థనా గీతంతో సినీ సంగీత విభావరి ప్రారంభం అయ్యింది. ఈ సందర్భంగా గాయనీగాయకులు శ్యామ్‌సుందర్, సత్యనారాయణ,బొమ్మిడిసత్యనారాయణ, భయ్యాశ్రీనివాస్ తదితర గాయనీ గాయకులు పలు చిత్రాల్లోని మధురగీతాలను ఆలపించి సంగీత ప్రియులను అలరించారు.

## 25న జీ తెలుగు డ్రామా జూనియర్స్ సీజన్ 7 ఆడిషన్స్

ఆరిలోవ, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త

పిల్లల్లోని నటనా ప్రతిభను వెలుగులోకి తెచ్చే లక్ష్యంతో డ్రామా జూనియర్స్ సీజన్ 7 ప్రారంభించేందుకు జీ తెలుగు సన్నాహాలు ప్రారంభించిందని మీడియాప్రతినిధి తెలిపారు. ఇప్పటికే విజయవంతంగా 6 సీజన్‌ను పూర్తి చేసుకున్న డ్రామా జూనియర్స్ మరో సీజన్తో తెలుగు ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోందని, అంతేకాదు ప్రతిభగల పిల్లలని ఆడిషన్ని ఆహ్వానిస్తోందని – డ్రామా జూనియర్స్ సీజన్ 7 కోసం తెలుగు రాష్ట్రాల్లో నటనపై ఆసక్తిగల చిన్నారులకు అద్భుత అవకాశం అందిస్తోందన్నారు. 3 నుంచి 13 సంవత్సరాల వయస్సు గల పిల్లలు తమ ప్రతిభను నిరూపించుకునేందుకు చక్కని అవకాశం అందిస్తోందిస్తూ విజయవంతంగా కొనసాగుతున్న జీ తెలుగు డ్రామా జూనియర్స్తో పాటు చక్కగా పాటలు పాడి అలరించే పిల్లల కోసంఆన్ అండ్ ఆడిషన్స్ నిర్వహించనుందని, నటన, అద్భుతమైన డైలాగ్ డెలివరీ, మార్షల్ ఆర్ట్స్, మ్యాజిక్ లో ప్రవేశం ఉన్న పిల్లలకూ అద్భుత అవకాశం అందిస్తోందన్నారు. ఈ ఆడిషన్స్ ఆదివారం (ఫిబ్రవరి 25)న శ్రీ ఆచార్య జూనియర్ కాలేజీ, హూటల్ టైకూన్ ఎదురుగా సిరిపురం జంక్షన్ విశాఖపట్నం నందు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 4 గంటలవరకు ఆడిషన్లు నిర్వహించబడతాయని, ఏవైనా సందేహాలు ఉంటే 9100054301 నెంబరుకు కాల్ చేయవచ్చున్నారు.


వార్త VAARTHA CLASSIFIEDS

CLASSIFIEDS

CHANGE OF NAME

★ I,Beesetti Alekhya W/O Beesetti Mohan Rao R/O 1-20, B Pedda Veedhi, Kothavalasa, Vizianagaram changing my name from Beesetti Alekhya to Beesetti Devi W/O Beesetti Mohan Rao henceforth being called as Beesetti Devi for all purposes.

(Ro.No.50409)

★ I, Beesetti Eswaramma W/O Beesetti Sanyasirao R/O 1-20, B Pedda Veedhi, Kothavalasa, Vizianagaram changing my name from Beesetti Eswaramma to Beesetti Gangeswari W/O Beesetti Sanyasirao henceforth being called as Beesetti Gangeswari for all purposes.

(Ro.No.50406)

★ I, Aakumarti Lavakumari W/O Aakumarti Venkatarao R/O 1-153, SC PETA, Kajuluru, Kakinada, changing my name from Aakumarti Lavakumari to Aakumarti Lovakumari W/O Aakumarti Venkatarao henceforth being called as Aakumarti Lovakumari for all purposes.

(Ro.No. 50360)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.



बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda

బ్యాంక్ ఆఫ్ బరోడా

సీతమ్మధార బ్రాంచ్

డోర్ నెం.50-53-11/8, రవి ప్లాజా, సీతమ్మధార, విశాఖపట్నం, ఆం.ప్ర-530013.
ఫోన్: 0891-2552472, 2726035, ఇ-మెయిల్: savsee@bankofbaroda.com

(APPENDIX-IV) **స్వాధీనతా ప్రకటన** (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(1) ప్రకారం

ఇందుమూలముగా, **బ్యాంక్ ఆఫ్ బరోడా, సీతమ్మధార బ్రాంచ్, విశాఖపట్నం** అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002లోని రూల్ 3తో చదివే సదరు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తం **రూ.83,46,351.21 పై (అక్షరాల ఎనభై మూడు లక్షల నలభై ఆరు వేల మూడు వందల యాభై ఒక్క రూపాయల ఇరవై ఒక్క పైసలు మాత్రమే) + తేది.01.10.2023** నుండి వర్తించని వడ్డీ తీసివేయగా & వర్తించని వడ్డీ+ ఇతర ఛార్జీలతో సహా నోటీసు తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా **ఋణగ్రహీతలు : మెస్సర్స్ సంతోషి ఇంజనీరింగ్ ప్రాతినిధ్యం వహిస్తున్నవారు పార్ట్‌నర్స్ 1) శ్రీ బొక్కా వెంకట లక్ష్మీ నరసింహా రావు, తండ్రి. బొక్కా కృష్ణా రావు & 2) శ్రీమతి బొక్కా వరలక్ష్మీ, భర్త. బొక్కా వెంకట లక్ష్మీ నరసింహా రావు** జయంతి ఎన్‌క్లేవ్, ఆరిలోవ రోడ్డు, సంజయ్ గాంధీ కాలనీ, హనుమంతవాక, విశాఖపట్నం-530040. **1) శ్రీ బొక్కా వెంకట లక్ష్మీ నరసింహా రావు, తండ్రి. బొక్కా వెంకట లక్ష్మీ నరసింహా రావు (పార్ట్‌నర్),** డి.నెం.37-12-13/8TF, 402, KSRRK వైభవ్, ఫ్లాట్ నెం.103, అపార్ట్‌మెంట్స్ పట్టాభిరెడ్డి గార్డెన్స్, విశాఖపట్నం-530007. **2) శ్రీమతి బొక్కా వరలక్ష్మీ, భర్త. బొక్కా వెంకట లక్ష్మీ నరసింహా రావు (పార్ట్‌నర్),** డి.నెం.37-12-13/8TF, 402, KSRRK వైభవ్, ఫ్లాట్ నెం.103, అపార్ట్‌మెంట్స్ పట్టాభిరెడ్డి గార్డెన్స్, విశాఖపట్నం-530007 వార్లను కోరుతూ **తేది.10.11.2023 న డిమాండ్ నోటీసు** జారీచేసినారు.

ఋణగ్రహీత సదరు ఋణాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఋణగ్రహీత మరియు సాదారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా సదరు చట్టము నందలి రూల్ 8తో చదివే సదరు సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ ఈ దిగువ సంతకందారు బ్యాంకునకు తనఖా ఉంచిన దిగువ వివరించిన ఆస్తిని **తేది.19.02.2024 న స్వాధీనం** చేసుకున్నారు.

సాధారణ ప్రజానీకానికి ముఖ్యముగా ఋణగ్రహీతకు ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తితో ఎట్టి లావాదేవీలు జరుపరాదు మరియు సదరు ఆస్తికి సంబంధించిన ఎట్టి లావాదేవీలైన **రూ.83,46,351.21 పై (అక్షరాల ఎనభై మూడు లక్షల నలభై ఆరు వేల మూడు వందల యాభై ఒక్క రూపాయల ఇరవై ఒక్క పైసలు మాత్రమే) + తేది.01.10.2023** నుండి వర్తించని వడ్డీ తీసివేయగా & వర్తించని వడ్డీ+ ఇతర ఛార్జీలు, ఎమైనా ఉంటే తిరిగి చెల్లించే వరకు **బ్యాంక్ ఆఫ్ బరోడా, సీతమ్మధార బ్రాంచ్, విశాఖపట్నం** వారి చార్జికి లోబడి ఉంటాయి.

ఋణగ్రహీత'లు సెక్యూర్డు ఆస్తి విమోచనం కొరకు గడువు లభ్యతపై సదరు చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలు గమనించవలెను.

**స్థిరాస్తుల వివరములు**

**ఆస్తి నెం.1 :** విశాఖపట్నం, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, కణితి గ్రామంలోని పట్టా నెం.99, సర్వే నెం.46/బి, రీ-సర్వే నెం.298/3 మరియు 298/4 ప్రకారం మొత్తం విస్తీర్ణం 779.975 చ॥గ॥లు లేదా 652.16 చ॥మీ॥లులోని 311.99 చ॥గ॥లు లేదా 260.863 చ॥మీ॥లు విస్తీర్ణం నందు అవిభాజ్యమైన మరియు నిర్దిష్టపరచని వాటాతో ఉన్న 39.400 చ॥గ॥లు లేదా 32.94 చ॥మీ॥లులోని **"కెసి లీలా కృష్ణ రెసిడెన్సీ"** నందు 1071.54 చ॥అ॥లు (ప్రతిపాదిత కామన్ ఏరియాలతో గల ఫ్లింత్ ఏరియా 857.23 చ॥అ॥లు) విస్తీర్ణంలోని మొదటి అంతస్తు నందు ఫ్లాట్ నెం.103 తో కలదు మరియు స్టిల్ట్ ఫ్లోర్‌లోని 80 చ॥అ॥ల కార్ పార్కింగ్ గల **శ్రీ బివిఎల్ నరసింహా రావు గారికి** చెందినది. **హద్దులు : తూర్పు :** శ్రీ ఇందల సింహాచలం మరియు శ్రీ ఎమ్‌వి రత్నం గార్ల ఆస్తి, **దక్షిణం :** శ్రీ ఎమ్‌వి రత్నం గారి ఆస్తి, **పడమర :** స్టీల్ ప్లాంట్ అప్రోచ్ రోడ్డు, **ఉత్తరం :** శ్రీ నాగుబిల్లి పైడితల్లి గారి ఆస్తి. **మొదటి అంతస్తులోని ఫ్లాట్ నెం.103 యొక్క హద్దులు : తూర్పు :** మెట్లు మరియు కామన్ కారిడార్, **దక్షిణం :** సెట్‌బ్యాక్ ఓపెన్ స్పేస్, **పడమర :** ఓపెన్ సెట్‌బ్యాక్ స్పేస్, **ఉత్తరం :** ఫ్లాట్ నెం.104 తరువాత ఓపెన్ స్పేస్.

**ఆస్తి నెం.2 :** విశాఖపట్నం జిల్లా, యలమంచిలి యొక్క రిజిస్ట్రేషన్ సబ్-జిల్లాలోని అచ్యుతాపురం మండలం, వెదురువాడ గ్రామం మరియు పంచాయితీ, సర్వే నెం.27/పి ప్రకారం వైడ్ ఎల్.పి.నెం.25/2005/వి డిటిసిపి, హైదరాబాద్ ద్వారా ఆమోదం పొందిన లే-అవుట్‌లోని "సాయి ప్రియ గార్డెన్స్-II" నందు ఫ్లాట్ నెం.57 వద్ద గల 200 చ॥గ॥లు లేదా 167 చ॥మీ॥లు విస్తీర్ణంలోని స్థలం. **హద్దులు : తూర్పు :** ఫ్లాట్ నెం.58, **దక్షిణం :** ఫ్లాట్ నెం.76, **పడమర :** ఫ్లాట్ నెం.56, **ఉత్తరం :** 33 అ॥ల వెడల్పు రోడ్డు.

**ఆస్తి నెం.3 :** విశాఖపట్నం జిల్లా, భీమునిపట్నం యొక్క రిజిస్ట్రేషన్ సబ్-జిల్లా, కాపులుప్పాడ గ్రామం యొక్క సర్వే నెం.312/భాగం లోని కాపులుప్పాడ కేటగిరి నందు 87.22 చ॥గ॥లు లేదా 72.96 చ॥మీ॥లు లేదా 785 చ॥అ॥లులోని ఫ్లింత్ ఏరియా 785 చ॥అ॥లుతో గల 2వ అంతస్తులోని ఫ్లాట్ నెం.LIG-II-209 తో కలదు. **హద్దులు : తూర్పు :** కామన్ ఓపెన్ స్పేస్, **దక్షిణం :** కామన్ కారిడార్ / ఫ్లాట్ నెం.206, **పడమర :** కామన్ కారిడార్ / ఫ్లాట్ నెం.208, **ఉత్తరం :** ఫ్లాట్ నెం.201 & 209 యొక్క సాధారణ గోడ / కామన్ ఓపెన్ స్పేస్. **బ్లాక్ హద్దులు : తూర్పు :** 40'-0" ఇప్పటికే ఉన్న వెడల్పు రోడ్డు, **దక్షిణం :** 33'-0" ఇప్పటికే ఉన్న వెడల్పు రోడ్డు, **పడమర :** బ్లాక్-సి, **ఉత్తరం :** బ్లాక్-ఎ.

**ఆస్తి నెం.4 :** గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్‌లోని గోపాలపట్నం యొక్క రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా, అడవివరం గ్రామం యొక్క సర్వే నెం.275/భాగం ప్రకారం చినగదిలి మండలం యొక్క సంజయ్ గాంధీ కాలనీ ఏరియా వద్ద గల మొత్తం 392.57 చ॥గ॥లు లేదా 328.23 చ॥మీ॥లులోని అవిభాజ్యమైన మరియు నిర్దిష్టపరచని వాటాతో గల 33 చ॥గ॥లు లేదా 27.59 చ॥మీ॥లు విస్తీర్ణం గల భూమి నందు "జయంత్ ఎన్‌క్లేవ్" యొక్క రెండవ అంతస్తులోని ఫ్లింత్ ఏరియా 965 చ॥అ॥లుతో గల (కామన్ ఏరియాలు మరియు బాల్కనీలతో కలిపి) ఫ్లాట్ నెం.SF-1 తో కలదు. **హద్దులు : తూర్పు :** భవనం, **దక్షిణం :** నడక దారి, **పడమర :** భవనం, **ఉత్తరం :** ముడసర్లోవ రోడ్డు. **2వ అంతస్తులోని ఫ్లాట్ నెం.ఎస్ఎఫ్-1 యొక్క హద్దులు : తూర్పు :** ఫ్లాట్ నెం.SF-2, **దక్షిణం :** ఓపెన్ స్పేస్, **పడమర :** ఓపెన్ స్పేస్, **ఉత్తరం :** కారిడార్ మరియు మెట్లు.

తేది : 19.02.2024
ప్రదేశం : విశాఖపట్నం

సం/- అధీకృత అధికారి
బ్యాంక్ ఆఫ్ బరోడా

## లక్ష్మణరావుని మర్యాదపూర్వకంగా కలిసిన పేడాడ



మాధవధార, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

అంధ్రప్రదేశ్ రాష్ట్ర కళింగ కార్పొరేషన్ చైర్మన్ దుంపల లక్ష్మణరావు, ప్రమాణ స్వీకరం చేసి మొదటిసారిగా విశాఖపట్నం విచ్చేసిన సందర్భంగా మాధవధారలో లక్ష్మణరావుని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో ఖారవేల ఎడ్యుకేషనల్, కల్చరల్, సోషల్ వెల్ఫేర్ అసోసియేషన్ (విశాఖపట్నం జిల్లా కళింగ సంఘం) అధ్యక్షుడు పేడాడ నర్సింగరావు సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అంతర్రాష్ట్రీయ మానవ హక్కుల సంస్థ అధ్యక్షులు పప్పల రామ్మోహన్ రావు, కళింగ కార్పొరేషన్ డైరెక్టర్లు పైడి శ్రీనివాసరావు, కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ సనపల రవీంద్ర భరత్, కొండాల చలమయ్య, పొన్నాడ అప్పారావు, లక్ష్మి నారాయణ, పప్పల శ్రీహరి, పప్పల రామచంద్ర రావు, సనపల సురేష్, పప్పల లక్ష్మణ్, సనపల కొండలరావు, విశ్వనాథ్, మల్లేష్, అంతర్రాష్ట్రీయ మానవ హక్కుల సంస్థ కార్యవర్గం సభ్యులు, ఖారవేల ఎడ్యుకేషనల్, కల్చరల్, సోషల్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గం సభ్యులు, కళింగ కుటుంబ సభ్యుల, తదితరులు పాల్గొన్నారు.

## సత్య కళాశాలలో అంతర్జాతీయ మాతృ భాషా దినోత్సవం



మాధవధార, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త

స్థానిక తోటపాలెం ఉన్లో గల సత్య డిగ్రీ, పీజీ కళాశాలలో అంతర్జాతీయ మాతృ భాషా దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. మొదటిగా తెలుగు తల్లి చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతిప్రజ్వలన చేసి మా తెలుగు తల్లి పాటను విద్యార్థులు ఆలపించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎంవి సాయి దేవమణి మాట్లాడుతూ మన జీవితంలో మొదటగా నేర్చుకున్న భాష మాతృ భాష అని, తన తల్లిని ఎవరు చెప్పకుండా అమ్మా అని బిడ్డ ఎలా పిలుస్తాడో మాతృ భాష కూడా అంతే, మాతృ భాష సహజంగా అబ్బుతుందని అప్రయత్నంగా వస్తుందని అమ్మ మాటే మాతృ భాష అని అందుకే ప్రతి వారు అమ్మను కాపాడుకున్నట్లే మాతృ భాషను కూడా కాపాడుకోవాలని, మనుగడ కోసం ఇతర భాష లను నేర్చుకోవడం లో తప్పు లేదు అయితే వాటి ప్రభావం మాతృ భాష పై పడకుండా చూసుకోవాలనీ, మాతృభాషను పరిరక్షించుకోవాలని, ఈ కర్తవ్యాన్ని గుర్తు చేసేందుకే అంతర్జాతీయ మాతృ భాష దినోత్సవాన్ని జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు రోడ్లు భవనాల శాఖ మంత్రి దాడిశెట్టి రాజాచే రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి ప్రారంభోత్సవం



యలమంచిలి, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త

యలమంచిలి రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జి నేడు ప్రారంభిస్తున్నట్లు ఎమ్మెల్యే యువి రమణ మూర్తిరాజు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రోడ్లు భవనాల శాఖ మంత్రి దాడిశెట్టి రాజా పాల్గొంటున్నారని తెలిపారు. ఎంతోకాలంగా యలమంచిలి పట్టణ ప్రజలు నిరీక్షిస్తున్న ఎప్పుడో పూర్తవుతాదనుకున్న ఫ్లైఓవర్ నేడు ప్రారంభించడం మంచి శుభ సూచకమని యలమంచిలి పట్టణ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రారంభోత్సవానికి సంబంధించిన పనులను పరిశీలించిన ఎమ్మెల్యే యువి రమణ మూర్తి రాజు ఎంపీపీ బోదుపు గోవింద్ మున్సిపల్ వైస్ చైర్మన్ గుప్తా మార్కెట్ కమిటీచైర్మన్ దొర కో-ఆప్షన్ సభ్యులు దూదినరసింహమూర్తి, కాంట్రాక్టర్, వార్డు శివ పాల్గొన్నారు.

## వాలంటీర్లకు అవార్డులు ప్రధానం



యలమంచిలి, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో మున్సిపల్ కార్యాలయంలో నియోజకవర్గ గ్రామ వార్డు వాలంటీర్ల సేవలకు సేవా మిత్ర సేవారత్న సేవా వజ్ర అవార్డులను ప్రధానం సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యలమంచిలి శాసనసభ్యులు యువి రమణ మూర్తిరాజు మున్సిపల్ చైర్‌పర్సన్ రమాకుమారి ఎంపీపీ బోదుపు గోవింద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వాలంటీర్ వ్యవస్థను తీసుకురావడం ద్వారా నిరుద్యోగులకు ఉపాధి అవకాశం లభించిందని దీని ద్వారా ప్రతి గ్రామంలోని నిరుద్యోగులకు ఉపాధి అవకాశంతో పాటు బాగా విధులు పట్ల అంకితభావంతో పనిచేసే వారికి అవార్డులను కూడా ఇస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్లు బెజవాడ నాగేశ్వరరావు గుప్త, మార్కెట్ కమిటీ చైర్మన్ దొర మున్సిపల్ కమిషనర్ కొండలరావు ఎంపీడీవో అప్పలనాయుడు నాలుగు మండలాల నుండి వైసీపీ నాయకులు వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఏ.పీ.పీ.ఎస్.సి. పరీక్షలకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు : జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవి



అనకాపల్లి, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త

ఈ నెల 25న నిర్వహించే ఏపీపీఎస్సీ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు ఇబ్బందులు కలుగకుండా పరీక్షా కేంద్రాలకు చేరుకునేందుకు వీలుగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్‌ను ప్రారంభించడం జరిగిందని జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవి తెలిపారు. కంట్రోల్ రూమ్ నెం.8924222888నకు ఫోన్ చేసి పరీక్షలకు సంబంధించిన సమాచారాన్ని పొందవచ్చన్నారు.

## పాలనలోనే మార్పు తెచ్చింది జగన్

### వైఎస్ఆర్సిపి అరకు పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త కొట్టగుళ్ల భాగ్యలక్ష్మి



హుకుంపేట, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త

వాలంటీర్ వ్యవస్థను ప్రవేశపెట్టి ఆంధ్రప్రదేశ్ పాలనా విధానాల్లో సమూల మార్పులు తీసుకొచ్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని వైఎస్ఆర్సిపి అరకు పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త కొట్టగుళ్ల భాగ్యలక్ష్మి అన్నారు. బుధవారం వాలంటీర్లకు వందనం కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ సేవలు అందించిన వాలంటీర్లకు సత్కారాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో భాగ్యలక్ష్మి మాట్లాడుతూ పాలనా విధానంలో ఇంత అద్భుత మార్పును తీసుకొచ్చిన జగన్మోహన్ రెడ్డికి గిరిజనులందరి తరపున ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ఆమె పేర్కొన్నారు. గతంలో సంక్షేమ పథకాలు అంటే తెలియని పరిస్థితులను చూశామని నేడు ప్రతి కుటుంబంలోనూ సంక్షేమ పథకాల రూపంలో ఆర్థిక సాయం పొందే మార్పును జగన్ తీసుకొచ్చారన్నారు. రూపాయి అవినీతి లేని పారదర్శక పాలన అందించడం అందులో ఒక గొప్ప విషయం అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వల్లే తాము ఈ తరహా ఆర్థిక సాయాన్ని పొందగలుగుతున్నామని గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా తామంతా గ్రామాలకు వెళ్ళినప్పుడు గిరిజన చెబుతున్నప్పుడు ఎంతో సంతోషంగా ఉందన్నారు. గిరిజన ప్రాంతంలో వాలంటీర్లు అందిస్తున్న సేవలు అభినందనీయమని వారి సేవలకు గుర్తింపు ప్రభుత్వం ఈ తరహా సత్కారాలు చేయడం శుభపరిణామం అన్నారు.

## కేంద్రం పథకాలకు జగన్ ఫోటో అంటించి ప్రచారం చేసుకోవడం దారుణం : బీజేపీ నేత కెఎన్ ఆర్




గాజువాక, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త

ఏపీ ప్రభుత్వ వైఫల్యాన్ని ఎండగట్టి ప్రజలకు విషయం చేరవేసేందుకు బీజేపీ ప్రజా పోరుయాత్ర కార్యక్రమాన్ని ప్రారంభించింది. బుధవారం పాత గాజువాక బీజేపీ పార్టీ కార్యాలయం వద్ద వాహనాన్ని నియోజకవర్గ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో అమలుచేస్తున్న అనేక పథకాలు కేంద్రం ప్రోత్సాహాన్ని అందిస్తున్నప్పటికీ వాటిపై జగన్ ముఖచిత్రాలను అంటించి ప్రచారం చేసుకుంటున్నారని ఆరోపించారు. ఈనెలాఖరివరకు ప్రజలకు వివరించేందుకు యాత్ర చేపట్టినట్లు తెలిపారు. 9 రోజుల పాటు జరిగే యాత్ర 20వ వార్డుల్లో కొనసాగుతుందని చెప్పారు. కార్యక్రమంలో గూటూరు శంకర్రావు, బొండా ఎల్లాజీరావు, రోహిణి, కట్టా పద్మ, భువనేశ్వర్, అప్పలరాజు, గరికిన పైడిరాజు, జలకర్ల రమణ, రంజిత్, శ్రీనివాస్, అప్పారావు, గీతాసింగ్, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## మీడియాపై దాడి అంటే ప్రజలపై దాడి చేసినట్టే

### దాడి చేసిన బాధ్యులను కఠినంగా శిక్షించాలి

### టీడీపీ డివిజన్ నాయకుడు పాంగి పాండురంగ స్వామి



ముంచంగిపుట్టు, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త

ముంచంగిపుట్టు మండలంలో తెలుగుదేశం పార్టీ డివిజన్ నాయకుడు పాంగి పాండురంగ స్వామి నిన్న జరిగిన ఈనాడు కార్యాలయంపై దాడి ఆంధ్రజ్యోతి విలేకరులపై దాడిని ఖండించడం జరిగింది. ఈ సందర్భంగా టీడీపీ డివిజన్ నాయకుడు సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి మాట్లాడుతూ మీడియాపై దాడి అంటే ప్రజలపై దాడి చేసినట్టే అని ప్రజాస్వామ్యంలో వైసీపీ ప్రభుత్వం అరాచకపాలన సాగిస్తుందని పత్రిక స్వేచ్ఛను కాపాడాల్సిన ప్రభుత్వం మీడియాపై విలేకరులపై దౌర్జన్యంగా దాడి చేయడం చాలా దుర్మార్గమని ప్రజా వ్యతిరేక విధానాలను వైసీపీ ప్రభుత్వం అవాంఛనీయమైన విలేకరులపై దాడి చేసిన బాధ్యులను కఠినంగా శిక్షించాలని సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## శానిటరీ వర్కర్లు సమస్యలను పరిష్కరించాలంటూ ఆందోళన



గాజువాక, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త

జీవీఎంసీ జోన్-6, గాజువాక పరిధిలో పని చేస్తున్న పారిశుద్ధ్యం కార్మికులు బుధవారం ఉదయం అన్ని మస్టర్ పాయింట్ల వద్ద నిరసన కార్యక్రమం తెలియజేస్తూ గంట ఆలస్యంగా విధులకు హాజరైయ్యారు. కొత్తగా క్లాప్ ఆటో లోడర్ని నియమించడం పట్ల నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కార్మిక నాయకులు మాట్లాడుతూ ఇప్పటికే డెత్తైన కార్మికులు, 60పై బడిన రిటైర్మెంట్ కార్మికులు, తదితరులు సిట్టింగ్ అయి ఉన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా చేసిన సమ్మె ఒప్పందాలను అమలు కాలేదు. ఆప్కాస్లో విలీనం కాకముందు విలీనం అయిన తర్వాత కూడా జీతాలు, హెల్త్ అలవెన్సులు బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని, వినతి పత్రాలు ఇచ్చిన స్పందన లేదని అన్నారు. కొత్తవారి చేత పని చేయిస్తుంటే మా సమస్యలు పక్కన నెట్టేస్తున్నారని అన్నారు. అందుకే పెండింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించే వరకు ఏ ఒక్కరిని కొత్త కార్మికులను పనిలోకి పంపేది లేదని హెచ్చరించారు. సమస్య పరిష్కరిస్తారా? కొన్ని వార్డులకు ఐడి కార్డులు రాలేదు, సేఫ్టీ పరికరాలు ఇవ్వలేదు. బకాయి జీతాలు హెల్త్ అలవెన్సు ఇవ్వలేదు. ప్రతీ నెల మిస్సింగ్ జీతాలు సప్లమెంటరీ బిల్లు పెట్టిన ఎందుకు రావటం లేదు కారణం తెలీదు అని అన్నారు. వెంటనే రికార్డులు, స్వీకరించి ఐడి కార్డు, డెత్, సిక్కు పోస్టులు, భర్తీ చెయ్యాలని పెండింగు జీతాలు, హెల్త్ అలవెన్సు, సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఎం.రాంబాబు, ఏ.నూకేశ్వరరావు, గొలగాని అప్పారావు, ఉరుకూటి రాజు, జివిఎంసి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ప్రధాన కార్యదర్శి పాల్గొన్నారు.

## జాతీయ ఉపాధి హామీ ఉన్నతి శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానం

### శిక్షణ అనంతరం ఉద్యోగ అవకాశాల కల్పన : ఏపీవో చల్లంగి రాంప్రసాద్



గూడెంకొత్తవీధి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ ఉన్నతి శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జీకేవీధి ఏపీవో చల్లంగి రాంప్రసాద్ వెల్లడించారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఈనెల 23న చింతపల్లి మండల ప్రజా పరిషత్ (ఎంపీడీవో) కార్యాలయం నందు నిర్వహించు ఇంటర్వ్యూకు హాజరుకావాలని ఆయన అన్నారు. ఇంటర్వ్యూలో ఎంపిక కాబడిన అభ్యర్థులను స్టైఫండ్ ఇతర వసతులు కల్పించి మూడు నెలల పాటు ఉచిత శిక్షణ అందిస్తామని శిక్షణా అనంతరం ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని తెలిపారు.

## పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ భాషా దినోత్సవం



పాడేరు, ఫిబ్రవరి21, ప్రభాతవార్త

పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో అంతర్జాతీయ భాషా దినోత్సవం ఘనంగా బుధవారం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ డా.వి.చిట్టిబ్బాయి సూచనలు మేరకు తెలుగు శాఖాధిపతి డా.టి.ఎన్.రసూల్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఆంగ్ల శాఖ అధిపతి ఎం.అశ్విని రెడ్డి, పి.కోటేశ్వరరావు, భౌతిక శాస్త్ర శాఖ అధిపతి అయినా సౌజన్య మాతృభాష ఆవశ్యకత, కాపాడుకోవాల్సిన బాధ్యత గుర్చి, అమూల్యమైన సందేశాన్ని ఇచ్చారు. తెలుగు శాఖ అధ్యాపకురాలు డా.డి.సునీతదేవి, ఎం.రాధాకుమారి, పి.శ్రీనివాసమూర్తి, హిందీ శాఖ అధ్యాపకులు యు.వారిజా నేటి తరం తెలుగు భాష సంరక్షణతో పాటు సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యతలను గురించి వివరించారు. కోయి, గదభ మాతృభాష కలిగిన విద్యార్థినీ విద్యార్థుల చేత సభలో మాట్లా డించడం జరిగింది. లైబ్రరీ మణికుమార్, కామర్స్ లెక్చరర్స్ సి.హెచ్. అచ్చితరావు, శంకర్రావు విద్యార్థులు పాల్గొన్నారు.

## పాడేరు ఆస్పత్రిలో ప్రత్యేక సెల్ ఏర్పాటు

### విద్యార్థుల వరుస మరణాలను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు : ఐటీడీఏ పీవో వి.అభిషేక్



పాడేరు,ఫిబ్రవరి21,ప్రభాతవార్త

స్థానిక ఐటీడీఏ పరిధిలో నిర్వహించబడుతున్న ఆశ్రమ పాఠశాలలు వసతి గృహాలలో విద్యార్థిని విద్యార్థులు అనారోగ్యంతో మృత్యువాత పడకుండా ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్ ప్రత్యేక దృష్టి సాధించారు. సందర్భంగా రోగాల బారిన పడిన విద్యార్థులకు ప్రత్యేక వైద్య సేవలు అందించేందుకు పాడేరు ఆస్పత్రిలో ప్రత్యేక సెల్ ఏర్పాటు చేసి నిరంతరం పాడేరు ఏటిడబ్ల్యూఓ ఎల్.రజిని పర్యవేక్షణ చేస్తున్నారు. ఆసుపత్రిలో చేరిన విద్యార్థులను బుధవారం ఎటిడబ్ల్యువో పరామర్శించారు. అలాగే కేజీహెచ్ ద్వారా ప్రత్యేక పర్యవేక్షణ నిర్వహించి డిప్యూటీ వార్డెన్ల ద్వారా ప్రత్యేక దృష్టి సాధిస్తున్నారు. ఎక్కడ ఇటువంటి మరణాలు సంభవించకుండా వసతిగృహ నిర్వాహకులు ప్రధానోపాధ్యాయులు శ్రద్ధ వహిస్తున్నారు.

## క్రీడలను ప్రోత్సహించడంలో టీడీపీ ముందుంటుంది

### టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు దొడ్డి శ్రీనివాసరావు



మునగపాక, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త

యువతీ, యువకులను అన్ని రంగాల్లో ప్రోత్సహించడంలో తెలుగుదేశం పార్టీ ముందుంటుందని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు దొడ్డి శ్రీనివాస రావు అన్నారు. ముఖ్యంగా శరీర దారుఢ్యాన్ని పెంచే క్రీడలను ప్రోత్సహిస్తూ ముందు నిలిచేది దేశం పార్టీ అని అన్నారు. మాజీ ఎంపీ అప్పల నరసింహం జయంతి సందర్భంగా నాగులాపల్లి గ్రామంలో గత మూడు రోజులుగా యువగళం విజయోత్సవ కప్ -2024 దేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. రాష్ట్రస్థాయి మహిళా కబడ్డీ పోటీలు, జిల్లాస్థాయి పురుషుల కబాడీ పోటీలు విజయవంతం అయ్యాయని వాటికి సహకరించిన వారందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ పోటీలను తిలకించడానికి జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొణిదెల నాగబాబు, మాజీ మంత్రి చింతకాయల, మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి, అనకాపల్లి జిల్లా పార్టీ అధ్యక్షుడు బుద్ధ నాగ జగదీష్, విశాఖపట్నం శాసనసభ్యులు గణబాబు, యలమంచిలి నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ ప్రగడ నాగేశ్వరావు, అనకాపల్లి మాజీ ఎమ్మెల్యే పీలా సత్యనారాయణ, టిడిపి విశాఖ జిల్లా మాజీ అధ్యక్షులు రత్నాకర్ వంటి నాయకులు వచ్చి పోటీలకే ప్రత్యేక ఆకర్షణ తెచ్చారని వారికి కృతజ్ఞతలు తెలిపారు. నాగులపల్లి పంచాయితీ ఉప సర్పంచ్ గోసాల గోవిందరాజులు, పెతకంశెట్టి రాజనాయుడు, భీమిశెట్టి వెంకట సత్యనారాయణ, గ్రామ శాఖ అధ్యక్షులు కార్యదర్శులు పొలమరశెట్టి నాగు, మళ్ల అప్పలనాయుడు, మాజీ ఉప సర్పంచ్ మొల్లేటి ఆదినారాయణ, రాపేటి శ్రీను, మోరా రామేశ్వరరావు, పొలమరశెట్టి నూకాలయ్య, పెంటకోట శివ పాల్గొన్నారు.

## జీవీఎంసీ 75వ వార్డులో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన



గాజువాక, ఫిబ్రవరి 21,ప్రభాతవార్త

జీవీఎంసీ 75వ వార్డులో పలు అభివృద్ధి పనులకు బుధవారం నగర మేయర్ గొలగాని హరివెంకట కుమారి, గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డిలు ముఖ్యఅతిధులుగా పాల్గొని శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీతానగరం శివరామకృష్ణ గుడి వద్ద, సీతానగరం ఎలిమెంటరీ స్కూల్, నెల్లిముక్కు రామాలయం గుడి వద్ద, దొమ్మేటి వీధి, పెదగంట్యాడ జంక్షన్, పెదగంట్యాడ బరియర్ గ్రౌండ్, నీలాపు వీధి సచివాలయం, పెంటమాంబ గుడి వద్ద, సుమారు రూ.4కోట్ల 85లక్షల 60వేలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందని తెలిపారు. 75వ వార్డులో పార్టీలకు, కులాలకు మతాలకు అతీతంగా అభివృద్ధి చేస్తున్నామని, ఇప్పటికే రూ.17 కోట్లతో 75వ వార్డ్ అభివృద్ధి చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గాజువాక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ ఉరుకూటి చందు, మాజీ ఎమ్మెల్యే తిప్పల గురుమూర్తి రెడ్డి, వార్డ్ కార్పొరేటర్ పులి ఝాన్సీ లక్ష్మీబాయి, వైకాపా నాయకులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలకు అంబేద్కర్ పేరు పెట్టాలి

### నారా లోకేష్‌కు దళిత సంఘాల నాయకులు వినతి



నర్సీపట్నం, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త

సంక్షేమ పథకాలకు అంబేద్కర్ పేరు పెట్టాలని, తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోల దళితుల సంక్షేమ పథకాలు 28 పథకాలను కొనసాగించాలని, నిధులు కేటాయించాలని కోరుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌కు దళిత సంఘాల నాయకులు వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ అట్రాసిటీ కేసులో పోలీస్ స్టేషన్ల 41 నోటీసును రద్దు చేసి బాధితులకు రక్షణ కల్పించాలన్నారు. దళితుల సాగులో ఉన్న భూములకు కబ్జాల నుండి కాపాడాలని, రక్షణ భూచట్టం అమలు చేయాలన్నారు. నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలని, పోస్టులను పూర్తి స్థాయిలో భర్తీ చేయాలని కోరారు. కేంద్రం నుండి వచ్చే నిధులు ఎస్ఎస్ఎఫ్ఎస్, ఎన్ఎస్ఎఫ్ డిసి బడ్జెట్ కేటాయింపునకు సహకరించాలన్నారు. దళితులకు ప్రభుత్వం ఇచ్చే ఇళ్ల స్థలాలు 3 సెంట్లు స్థలంలో డబుల్ బెడ్ రూమ్ ఇల్లు అన్ని సౌకర్యాలతో నిర్మించాలన్నారు. ఎస్సీ వసతి గృహాలు శిదిలావస్థలో ఉన్న వసతి గృహాలకు కొత్త భవనాలు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రతీ దళిత వాడలో అంబేద్కర్ సామాజిక భవనాలు నిర్మాణానికి నిధులు కేటాయించాలని, దళితులకు పరిశ్రమలు మంజూరుకు సెక్యూరిటీ లేకుండా కోటి రూపాయలు వరకు రుణం మంజూరు చేయాలన్నారు. వైసీపీ వారి దాడులను అరాచకాలను అక్రమాలను భూకబ్జాలను అరికట్టాలన్నారు. దీనిపై లోకేష్ మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రెల్లి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు యర్రంశెట్టి పాపారావు, డిహెచ్ పీఎస్ జిల్లా కార్యదర్శి లోవరాజు, సీనియర్ దళిత నాయకులు నేతల నాగేశ్వరరావు, మాలమహానాడు జిల్లా అధ్యక్షులు గాతాడ సహదేవుడు, ఎమ్మార్పీఎస్ డివిజన్ నాయకులు కోడి శ్రీనివాసరావు, డిపిఐఎస్ జిల్లా అధ్యక్షులు కొండు మరిదయ్య పాల్గొన్నారు.

## అధ్యాపకులకు అభినందనలు




గాజువాక, ఫిబ్రవరి 21,ప్రభాతవార్త

ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ఆదిత్య బిర్లా ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జాతీయ సేవా పథక ప్రోగ్రాం అధికారులకు నిర్వహించిన మానసిక ఆరోగ్యం అనే శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న సెయింట్ ఆన్స్ కళాశాల జాతీయ సేవా పథకం సీనియర్ ప్రోగ్రాం అధికారులు ఇ.పి. ఎస్. భాగ్యలక్ష్మి, వై.అనసూయదేవిలను ఆంధ్ర విశ్వవిద్యా లయ జాతీయ సేవా పథకం ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ డా.ఎస్.హరినాథ్ బుధవారం అభినందించారు. వీరికి మానసిక ఆరోగ్యంపై సదస్సులు నిర్వహించడానికి కావలసిన సమాచారంతో కూడిన కిట్‌ను ఆదిత్య బిర్లా ఎడ్యుకేషనల్ ట్రస్ట్ వారు బహుకరించారు. ఈ చైతన్య కార్యక్రమాన్ని త్వరలో సెయింట్ ఆన్స్ కళాశాలలో అమలు చేయనున్నట్లు భాగ్యలక్ష్మి, అనసూయాదేవి తెలిపారు.

## పీఎం కిసాన్ రైతులకు ఈ కేవైసీ తప్పనిసరి

### ఈ కేవైసీ నమోదు ప్రక్రియను పరిశీలించిన ఏవో మధుసూదన్ రావు



గూడెంకొత్తవీధి, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త

పీఎం కిసాన్ పథకానికి అర్హులైన రైతులు ఈ కేవైసీ నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలని జీకేవీధి మండల వ్యవసాయ అధికారి మధుసూదన్ రావు తెలిపారు. బుధవారం పలు గ్రామాలలో సందర్శించి ఈ కేవైసీ నమోదు ప్రక్రియను పరిశీలించారు. ఈకేవైసీ నమోదు లేకపోతే లబ్ధిదారుల అకౌంట్లో పీఎం కిసాన్ నగదు జమ కాదని నిర్దేశిత సమయంలోగా ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని సూచించారు.

## 21న మెగా జాబ్ మేళా నిర్వహణ



చోడవరం, ఫిబ్రవరి 21,ప్రభాతవార్త

ప్రభుత్వ డిగ్రీ కళాశాల చోడవరం మండలం అనకాపల్లి జిల్లానందు మెగా జాబ్ మేళా నిర్మాణ సంస్థ సౌజన్యంతో బుధవారం జాబ్ మేళాలో 80 మంది అభ్యర్థులు ఉద్యోగం పొందారని, ఉద్యో గం పొందిన వారికి సర్టిఫికెట్ల ప్రధానం ప్రిన్సి పాల్ డా.టి.రాధాకృష్ణ ద్వారా ఇవ్వడం జరిగినది. ఈ జాబ్ మేళాలో దాదాపు 300 మంది అభ్యర్థులు హాజరయ్యారని ప్రిన్సిపాల్ డా.రాధాకృష్ణ తెలిపారు. ఇటువంటి జాబ్ మేళాలో రానున్న రోజులలో మరిన్ని జాబ్ మేళాలు నిర్వహిస్తామని, విద్యార్థులకు అవకాశం కలిగిస్తామని తెలిపారు. 10 కంపెనీలు పాల్గొంటున్నట్టు ప్రిన్సిపాల్ తెలిపారు. ప్లేస్మెంట్ కోఆర్డినేటర్ హెచ్ సుధీర్ సీనియర్ అధ్యాపకులు ఎస్ఎం రాఫుద్దీన్, వి.అప్పల నాయుడు, డి.మాల్యాద్రి, డా.వి.రత్నభారతి, సిహెచ్ జ్యోతి, డా.సూర్యవతి, ఐవివి సత్యవతి, ఎన్ఎస్ఎస్ పిఓ బి.పిచ్చమ్మ, టి.రాధాకృష్ణ, ఏ.కృష్ణారావు, జి.నారాయణమూర్తి, జి.వెంక టేష్ డా.లక్ష్మీమంగమ్మ, రామలక్ష్మి, సరస్వతి, కోమల పిడి మూర్తి, తాతారావు శ్రీనివాసరావు, పాల్గొన్నారు.

## సీపీఎస్ రద్దు చేయాలని లోకేష్‌కి వినతి



నర్సీపట్నం, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త

ఉద్యోగ ఉపాధ్యాయ వర్గాలుకు ఎంతో అన్యాయం చేస్తున్నటువంటి సిపిఎస్‌ను రద్దు చేయాలని, ప్రాథమిక విద్యావ్యవస్థకు ఉరి తాడులాగ నిలిచిన 117 జీవోను రద్దు చేయాలని, రాబోవు ఎన్నికల సందర్భంగా ప్రకటించే తమ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చాలని కోరుతూ కోటవురట్ల మండలం యూటీఎఫ్ అధ్యక్షులు జవ్వాది నరసింగరావు ఆధ్వర్యంలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 117 జీవోను రద్దు చేస్తామని, సిపిఎస్ విధానాన్ని రద్దు చేసే విషయంలో ఇప్పటికే రద్దు చేసిన రాష్ట్రాల అధ్యయనం చేసి మేనిఫెస్టోలో ప్రకటిస్తామని చెప్పారు. యూటీఎఫ్ కోటవురట్ల మండల ప్రధాన కార్యదర్శి జంగా వరప్రసాద్, గౌరవ అధ్యక్షులు అడిగర్ల సత్యనారాయణ, జిల్లా నాయకులు ఎం.చిట్టియ్య పాల్గొన్నారు.

## వైసీపీ ప్రభుత్వాన్ని ఓడించడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలి



మునగపాక, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

వైసీపీ ప్రభుత్వాన్ని ఓడించడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పని చేయాలని మండల జనసేన పార్టీ అధ్యక్షులు టెక్కలి పరశురామ్ అన్నారు. మండలంలో టి.సిరసపల్లి గ్రామంలో మంగళవారం రాత్రి జనసేన పార్టీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు టెక్కలి పరశురాం మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి పార్టీని ఓడించడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పని చేయాలని కోరారు. నిత్యవసర వస్తువుల ధరలు పెంచుతున్నారని పేదవాడికి ఈ ప్రభుత్వం భారంగా మారిందని వివరించారు. మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ.వి.సత్యనారాయణ మాట్లాడుతూ యలమంచిలి నియోజకవర్గంలో అనేక సమస్యలు ఉన్నాయని వచ్చే ఎన్నికల్లో నియోజకవర్గ ఇన్‌చార్జి సందర్భంగా విజయ్‌కుమార్‌ను గెలిపించుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని అన్నారు. గడిచిన ఐదు సంవత్సరాలలో అభివృద్ధి ఏమీ జరగలేదని అన్నారు. జనసేన టిడిపి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షులు మొల్లేటి ఆనంద్,టి. సిరసపల్లి గ్రామ నాయకులు, జన సైనికులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు సూచనలిస్తున్న ఎంఈఓ గుమ్మా పుష్పవతి

పాడేరు/పెదబయలు, ఫిబ్రవరి 21,ప్రభాతవార్త

స్థానిక బాలుర రెసిడెన్షియల్ పాఠశాలలో స్థానిక మం డల విద్యాశాఖధికారిణి-2 గుమ్మా పుష్పవతి గురువారం బాలుర గురుకుల పాఠశాలను సందర్శిం చారు. పదవ తరగతి విద్యార్థులతో కొద్దిసేపు మాట్లాడుతూ మర్చి నెలలో జరిగే పది పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని, సులువుగా మార్కులు ఎలా సాధించాలి, పరీక్షలకు భయపడకుండా పరీక్ష హాలులో ఎలా ప్రవర్తించాలి అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాసే విధంగా సంసిద్ధాం కావాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ చిట్టిబాబు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## 24న శ్రీవేంకటేశ్వర స్వామి నూతన విగ్రహావిష్కరణ



పాడేరు, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త

ఈ నెల 24వ తేదీ శనివారం 10.30ని.కు వేద పండి తుల మంత్రోచ్చరణ మధ్య కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య మంగళ స్వరూపం నూతన విగ్రహావిష్కరణ కార్యక్రమం పాడేరులో కొలువు దీరి ఉన్న శ్రీ ఉమా నీలకంటేశ్వర స్వామి వారి ఆలయ సన్నిధిలో నిర్వహించనున్నామని ఆలయ ధర్మకర్త కొట్ట గుల్లి సింహాచలం నాయుడు వెల్లడించారు. ఈ విగ్రహావిష్కరణకు ఆలయ చైర్‌పర్సన్, పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, డా.తమర్భ నరసింగరావు, పాడేరు సర్పంచ్ కొట్టగుల్లి ఉషారాణి హాజరుకాను న్నారని సింహాచలంనాయుడు తెలిపారు. శ్రీ వేంకటేశ్వర స్వామి విగ్రహ దాతలు ఉప్పల వెంకటరత్నం, వైదేహి దంపతులు, కొట్టగుల్లి సింహాచలంనాయుడు, రమాదేవి దంపతులు, ముఖ్య అతిథులు ఆవిష్కరణ ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొంటారని కావునా భక్తులు, పురప్రజలు హాజరై విజయవంతం చేయవలసిందిగా కోరారు.

## ఫ్యామిలీ ఫెస్ట్ కార్యక్రమం



యలమంచిలి, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త

స్థానిక శ్రీ చైతన్య పాఠశాలలో స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాంలో భాగంగా ఫ్యామిలీ ఫెస్ట్ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆరు ఏడు తరగతుల విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. విద్యార్థులు తమ తల్లిదండ్రులకు పాద పూజ చేసి తమ భక్తిని చాటుకున్నారు. పాఠశాల ప్రిన్సిపల్ హృషికేష్ దాస్ మాట్లాడుతూ మనకు తల్లిదండ్రులు ప్రత్యక్ష దైవాలని వారిని ఎల్లప్పుడూ భక్తి భావంతో గౌరవించాలని, వారి ఉనికి వలనే మనందరమూ అత్యున్నత స్థాయిలో ఉండగలమని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి పాఠశాల అసిస్టెంట్ జనరల్ మేనేజర్ ఎంవి సురేష్ రీజినల్ ఇంచార్జ్ రమణ, అసిస్టెంట్ కోఆర్డినేటర్ వెంకటరమణ, డీన్ దత్తు, అసిస్టెంట్ డీన్ శ్రీనివాస్, ఏవో ప్రకాష్ తదితర ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు : జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవి

అనకాపల్లి, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త

జిల్లాలో ఎక్కడైనా మిగిలిపోయిన అర్హత గల ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించేందుకు అవసరమైన అన్ని చర్యలను చేపట్టినట్లు జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవి తెలిపారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ అనర్హుల ఓట్ల తొలగింపులో కూడా పగడ్బందీ చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఈవీఎంలలో ఓటింగ్ చేయడంపై అవగాహన కార్యక్రమాలు ముమ్మరంగా చేస్తున్నట్లు తెలిపారు. ఆప్ ఆద్మీ పార్టీ వారు చెప్పిన విధంగా కొత్తగా ఓటు హక్కు పొందిన వారితో పాటు యువ ఓటర్లకు కళాశాలలో అవగాహన కలిగించడం జరుగుతుందని చెప్పారు. ఓటర్ల జాబితా తయారీలో అభ్యంతరాలు ఏమైనా ఉంటే తెలిపారు. గత నెల రోజులలో 12,347 దరఖాస్తులు అభ్యంతరాలు రాగా వాటిలో 5738 ఆమోదించి 650 తిరస్కరించడం జరిగిందని 5959 వివిధ దశల్లో పెండింగ్లో ఉన్నాయన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు రామకృష్ణ (వైసిపి) కే.హరినాధ బాబు, కొల్లి రావు (ఆమ్ ఆద్మీ) పి.నాగేశ్వరరావు (టిడిపి) ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ డి.రామ్మూర్తి డి.టి.రవికుమార్ ఎస్.ఏ.తులసీరామ్ తదితరులు పాల్గొన్నారు.

## రూ.30 లక్షలతో ఆర్ అండ్ బి రోడ్డు మరమ్మత్తులు



రాజవొమ్మంగి, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలం జెడ్డంగి నుండి కొమరాపురం మీదుగా దుర్గానగర్ వరకూ 10 కి.మీ. ఆర్ అండ్.బి రోడ్డు మరమ్మత్తు పనులుల్లో భాగంగా బుధవారం జెడ్డంగిలో ప్రారంబమైనాయి. రూ.30 లక్షలుతో ఈపనులు మెయింటినెన్స్ నిధులుతో చేయడం జరుగుతుందని రంపచోడవరం ఆర్అండ్‌బి ఏఇ ప్రదీఫ్ తెలిపారు. దశాబ్ధకాలం పైనే ఈరహదారి గండ్లు పడటంతో అమీనాబాద్, వాతంగి, లోదొడ్డి, చికిలింత, వంచంగి, మారేడుబాక పంచాయతీల్లో గల 30 గ్రామాల ప్రజలు నిత్యం రాకపోకలు సమయంలో ఇబ్బందులు పడటం జరిగేది. మరమ్మత్తులు వలన ప్రజలకు సమస్యకు కొంత పరిష్కారం తీరింది. జెడ్డంగి..కొమరాపురం..గొంటువానిపాలెం వరకూ రహదారిని కొత్తగా నియమించాలని గిరిజనులు కోరుతున్నారు.

## రాప్తాడులో జర్నలిస్టుపై దాడి చేసినవారిపై చర్యలు తీసుకోవాలి : జర్నలిస్టులు నిరసనలు





రాజవొమ్మంగి, పిబ్రవరి 21, ప్రభాతవార్త

రాప్తాడు జరిగిన వైసిపి సభలో ఆంధ్రజ్యోతి పోటోగ్రాపర్ శ్రీకృష్ణపై దాడి చేసినవారిపై చర్యలు తీసుకోవాలని బుధవారం అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండల కేంద్రంలో ప్రెస్‌క్లబ్ అద్యక్షులు గొల్లపల్లి బాలరాజు ఆద్వర్యంలో జర్నలిస్టులు నిరసన కార్యక్రమాలను చేసారు. ర్యాలీగాతహాశీల్ధారు కార్యాలయానికి వెళ్ళి తహాశీల్ధారుకు వినతిపత్రాన్ని ఇచ్చారు. రాజవొమ్మంగి పోలీస్‌స్టేషన్ అడిషినల్ ఎస్ఐ జాన్‌కుమార్‌కు వినతిపత్రంను ఇవ్వడం జరిగింది. సుప్రీంకోర్టు మార్గదర్శకాలను అనుసరించి పత్రికాస్వేచ్ఛకు బంగం కలుగకుండా చూడాలని సిఐని కోరారు. మంగళవారం కర్నూలు ఈనాడు కార్యాలయంపై దాడులు చేసినవారిని కఠినంగా శిక్షించాలని ప్రెస్‌క్లబ్ సెక్రటరీ పుట్టా రామరాజు అన్నారు. ఈకార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ గౌరవ అద్యక్షులు టి.వీర్రాజు, పి.వెంకటేశ్వరరావు, జి.బాలరాజు, కె.శివప్రసాద్, ఏ.సూరిబాబు, కె.కృష్ణ, పి.సత్తిబాబు, ఎస్.రాజు, బి.శ్రీను. లక్ష్మణ్, సాయివినీత్, బ్రహ్మాజీ, అలీ పాల్గొన్నారు.

## బర్డ్‌ఫ్లూ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలి : పశువైద్య ఉపసంచాలకులు మహ్మాద్ షరీఫ్



రాజవొమ్మంగి, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త

బర్డ్‌ఫ్లూ వ్యాధి మనుషులకు సోకే అవకాశం ఉన్నదని జాగ్రత్తగా ఉండాలని రైతులకు రంపచోడవరం పశువైద్య ఉపసంచాలకులు మహ్మాద్ షరీఫ్ అన్నారు. అల్లూరిజిల్లా రాజవొమ్మంగి మండలం అమీనాబాద్ సచివాలయం వద్ద బుధవారం పశు విజ్ఞానబడి కార్యక్రమం పశువైద్యాధికారి డా.చెరుకూరి తరుణ్‌కుమార్ అద్యక్షతన జరిగింది. ఈసందర్భంగా షరీఫ్ మాట్లాడుతూ గ్రామాల్లోకి వచ్చే కొంగలు వంటి పక్షులు వలన కోళ్ళకుఈవ్యాధి సోకుతుందన్నారు. కోడి నీలిరంగుగా మారి జుట్టు ఊడి చనిపోతుందని అన్నారు. చేతులకు గ్లౌజ్‌లను ధరించి చనిపోయిన కోళ్ళను సుదూర ప్రాంతాలకు తీసుకుని వెళ్ళి గొయ్యి తీసి దానిలో వేసి పూడ్చాలన్నారు. పశువులు బీమాను ప్రతీ ఒక్కరూ ప్రీమియంను చెల్లించాలన్నారు. ఆవులు, గేదెలు చనిపోతే ఒక్కో దానికి రూ.15 వేలు, ముర్రాజాతి అయితే రూ.30 వేలు భీమా సొమ్ములు ఇవ్వడం జరుగుతుందన్నారు. పశువులు చూడికట్టడానికి ఇంజక్షన్లు పశువైద్యశాల వద్ద అందుబాటులో ఉన్నాయన్నారు. ఈకార్యక్రమంలో డా.మహ్మాద్ షరీఫ్, డా.తరుణ్‌కుమార్, లైవ్‌స్టాక్ అసిస్టెంట్ అనుసూరి లక్ష్మణరావు, సచివాలయాల పశువైద్య సహాయకులు చప్పా వీరబాబు, సుబ్బరాజు, రమణ, వెంకటేష్, రవికుమార్, రెతులు పాల్గొన్నారు.

## 1558 జంతువులకు పశువుల బీమా : పశువైద్య సహాయ సంచాలకులు : మహ్మాద్ షరీఫ్



రాజవొమ్మంగి, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం, చింతూరు డివిజన్లలో గల 11 మండలాల్లో 1,558 జంతువులకు పశువుల భీమా నమోదు కావడంజరిగిందని డివిజన్ ఉపసంచాలకులు మహ్మాద్ షరీఫ్ అన్నారు. బుధవారం రాజవొమ్మంగి మండలం అమీనాబాద్ సచివాలయం వద్ద పశు విజ్ఞానబడి కార్యక్రమానికి ఆయన వచ్చారు. తదుపరి జెడ్డంగి పశువైద్యశాలలో రికార్డులను తనిఖీ చేసారు. అనంతరం ప్రభాతవార్తతో మాట్లాడుతూ పశువుల భీమాలో 118 గేదెలు, 83 ఆవులు, 1,178 మేకలు, 179 గొర్రెలకు ప్రీమియంను చెల్లించారన్నారు. గేదె, ఆవులకు ఒక్కో దానికి మూడు సంవత్సరాలకు రూ.400లు, మేకలు, గొర్రెలకు మూడు సంవత్సరాల భీమా కొనసాగింపుకు ఒక్కో దానికి రూ.75లు చెల్లించాలన్నారు. 11 మండలాల్లోలక్ష ఆవులు, గేదెలు 50 వేలు, గొర్రెలు 30 వేలు, మేకలు, కోళ్ళు 6లక్షలు ఉన్నాయన్నారు. ఈకార్యక్రమంలో రాజవొమ్మంగి పశువైద్యాధికారి డా.చెరుకూరి తరుణ్‌కుమార్, జెడ్డంగి అనుపశు లైవ్‌స్టాక్ అసిస్టెంట్ అనుసూరి లక్ష్మణరావు, పశువైద్య సహాయకులు చప్పా వీరబాబు, సుబ్బరాజు,రమణ, వెంకటేష్, రవికుమార్ పాల్గొన్నారు.

## పకడ్బందీగా సార్వత్రిక ఎన్నికలను నిర్వహిస్తాం

### గిరిజనులకు సేవ చేయడం తన అదృష్టం : ఏఎస్ఆర్ జిల్లా నూతన కలెక్టర్ విజయ సునీత




అరకులోయ, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:

అల్లూరి సీతారామరాజు జిల్లాలో సార్వత్రిక ఎన్నికలను పక్కా ప్రణాళికతో పకడ్బందీగా నిర్వహిస్తామని జిల్లా నూతన కలెక్టర్ ఎం విజయ సునీత అన్నారు. బుధవారం అరకులోయ కు విచ్చేసిన నూతన జిల్లా కలెక్టర్ విజయ సునీత పాడేరు ఐటిడిఏ పీ.ఓ వి అభిషేక్ తో కలిసి త్వరలో జరగనున్న ఎన్నికల నిర్వహణ గురించి ప్రత్యేకంగా మాట్లాడారు. అలాగే స్ట్రాంగ్ రూం ను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ విలేకరులతో మాట్లాడుతూ రానున్న ఎన్నికలను విజయవంతంగా నిర్వహిస్తామన్నారు. దీనిలో భాగంగా అరకులోయ నియోజకవర్గం లో జరిగే ఎన్నికల ఏర్పాట్లు గురించి ఇక్కడ కు రావడం జరిగిందన్నారు. ఇప్పటికే ప్రత్యేకాధికారులను, ఇతర రూట్ అధికారులను ఎన్నికలకు పూర్తి స్థాయి లో అవగాహన కల్పించడం కోసం శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు. అరకులోయ లో పూర్తి స్థాయిలో ఏర్పాట్లు జరుగుతున్నాయని చెప్పారు. తహసీల్దారు ప్రాంగణం లో ప్రహరీ నిర్మాణం జరుగుతుందన్నారు. సిబ్బందికి కూడా ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఉండేలా పక్కా ప్రణాళిక చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల కు సంబంధించిన ప్రతి ఒక్క విషయాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తామన్నారు. ఎన్నికలకు సంబంధించి సమస్యాత్మక,అతి సమస్యాత్మక పోలింగ్ స్టేషన్ లను గుర్తించడం జరిగిందని, అక్కడ కూడా ఎటువంటి ఇబ్బందులు లేకుండా పోలీసు శాఖ సహకారంతో ఎన్నికలను విజయవంతంగా నిర్వహిస్తామని కలెక్టర్ చెప్పారు.ఇదిలా ఉండగా అల్లూరి జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన తన అదృష్టం గా భావిస్తున్నానని కలెక్టర్ అన్నారు. ఇక్కడ నెలకొన్న సమస్యలపై దృష్టి సారించి వాటి పరిష్కా రానికి చర్యలు తీసుకుంటానని చెప్పారు. ఈ సమావేశంలో ఐటిడిఏ పీ.ఓ వి అభిషేక్ పాల్గొన్నారు.


## ఇద్దరు మావోయిస్టు సానుభూతిపరుల అరెస్టు

### పేలుడు పదార్థాలతో పాటు ద్విచక్రవాహనం సీజ్



చింతూరు డిశంబర్ 21 ప్రభాతవార్త

మావోయిస్టులకు పేలుడు పదార్థాలు సరఫరా చేస్తున్న ఇద్దరు మావోయిస్టు సానుభూతి పరులను చింతూరు పోలీసులు బుధవారం అరెస్టు చేసి వారి వద్ద పేలుడు పదార్థాలు ,ద్విచక్రవాహనాన్ని సీజ్ చేశారు.ఈ సందర్భంగా చింతూరు ఎయస్‌పి కార్యాలయంలో ఒయస్‌డి మహేశ్వర్‌రెడ్డి విలేఖరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మావో యిస్టులకు పేలుడు పదార్థాలు సరఫరా అవుతు న్నట్టు చింతూరు పోలీసులకు పక్కాసమాచారం అందిందని,దాంతో



ఏపి-తెలంగాణా -ఛత్తీస్ ఘడ్‌లను కలిపే జాతీయ రహదారి యన్.హెచ్.30పై వీరాపురం గ్రామం వద్ద బుధవారం ఉదయం పోలీసులు వాహనాల తనిఖీ చేపట్టగా పోలీసులను పసిగట్టిన ఇద్దరు వ్యక్తు లు ద్విచక్రవాహనాన్ని వెనక్కు తిప్పుకొని పారిపో తుండగా వారిని వెంబడించి పట్టుకొని తనిఖీ చేయగా వారి వద్ద ఉన్న సంచిలో 95 డిటోనేటర్లు,15మీటర్ల వైరు,190 జిలెటిన్ స్టిక్స్,రూ॥13వేల నగదు ,మావోయిస్టుల సామాన్లు తెమ్మని రాసిచ్చిన చీటి పట్టు బడ్డాయని,దాంతో వారి వద్ద ఉన్న సిజి26ఆ8915 నెంబరు గల స్కూటి సీజ్ చేశామని తెలిపారు.వారిని విచారించగా వారిలో ఒకరు సక్కా దామేడు,అసతంపల్లి గ్రామం,మల్కనగిరి జిల్లా,ఒరిస్సా రాష్ట్రం,మరో వ్యక్తి విజయ్ విశ్వాస్ సుకుమా జిల్లా ఛత్తీస్‌ఘడ్ చెందిన వ్యక్తులుగా స్పష్టమైందని,గతంలో వీరిద్దరు గత సెప్టెంబరు,అక్టోబర్ మాసాల్లో ఖమ్మం-నూగూరువెంకటాపురం మీదుగా పేలుడు పదార్థాలు మావోయిస్టులకు సరఫరా చేసినట్టు తెలిపారని,దాంతో ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసి అరెస్టు చేసి నట్టు ఒయస్‌డి తెలిపారు.ఈ సమావేశంలో చింతూరు సిఐ గజేంద్రకుమార్,యస్.ఐ.శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఒఎస్‌డి ఎదుట ఇద్దరు మావోయిస్టుల లొంగుబాటు

### రివార్డు నగదుతో పాటు ప్రశాంత జీవితం గడపటానికి సహకారం



చింతూరు డిశంబర్ 21 ప్రభాతవార్త

చింతూరు ఒయస్‌డి ఎదుట ఇద్దరు మావోయిస్టులు లొంగిపోయినట్టు ఒయస్‌డి మహేశ్వర్‌రెడ్డి తెలిపారు. బుధవారం చింతూరు ఎయస్‌పి కార్యాయలంలో ఆయన విలేఖరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఛత్తీస్‌ఘడ్‌లోని గొల్లపల్లి యల్ఒయస్, కిష్టారం ఏరియా కమిటిలో సభ్యులుగా పనిచేస్తున్న పద్దం అడమయ్య, మిటలరి ప్లాటూన్ మెంబర్‌గా పనిచేస్తున్న కణితి లచ్చయ్య ఇద్దరు లొంగిపోయారని, వారి తలపై ఉన్న రివార్డు రూ॥లక్ష రూపాయాలతో పాటు వారు జనజీవన స్రవంతిలో ప్రశాంతంగా జీవించటానికి సహకారం అందజేస్తామని ఆయన ప్రకటించారు. మావోయిస్టులతో పనిచేస్తు వీరిద్దరు ఛత్తీస్‌ఘడ్‌లోని పొటకపల్లిలో 2016లో ముగ్గురు సిఆర్‌పియఫ్ జవాన్లను హతమార్చిన ఘటనలో పాల్గొన్నారని, 2017లో గొల్లపల్లి యల్ఒయస్, కిష్టారం ఏరియా కమిటితో కల్సి కొత్తచెరువు వద్ద అంబూష్ ఎటాక్ చేశారని, ఈ ఘటనలో 12 మంది సిఆర్‌పియఫ్ జవాన్లు మృతిచెందారని, అదే 2017లో జేగురుగొండ పోలీసు స్టేషన్ పరిధిలోని రాయిగుడ ప్రాంతంలో సిఆర్‌పియఫ్ బలగాలపై దాడి చేసి ఏడుగురు సిఆర్‌పియఫ్ జవాన్లు హతమార్చిన ఘటనలో పాల్గొన్నారని దండకారణ్యంలో పోలీసు క్యాంపుల ఏర్పాటుతో మావోయిస్టుల కదలికలు కష్టంగా మారటం, మావోయిస్టులలో ఆదిపత్యం, క్రిందిస్థాయి వారిని సొంత అవసరాలకు వాడుకోవటం వంటి వాటితో విరక్తి చెంది పరివర్తన కార్యక్రమము ద్వారా ఆకర్షితులై లొంగిపోయినట్టు ఒయస్‌డి తెలిపారు. ఈ విధంగా మావోయిస్టులలో పనిచేస్తున్న వారు ఏవరి ద్వారా అయినా లొంగిపోవటానికి తమ వద్దకు రావచ్చని ,పరివర్తన కార్యక్రము ద్వారా జనజీవన స్రవంతిలో కలవ టానికి అవకాశం కల్పిస్తామని ,ఎవరైనా మావోయిస్టులకు సహకరిస్తె కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో ఆయనతో పాటు సిఐ గజేంద్రకుమార్, యస్.ఐ.శ్రీనివాస్ పాల్గొన్నారు.

## జర్నలిస్టులపై దాడులకు అరికట్టాలి-పత్రికా స్వేచ్ఛను కాపాడాలి

### చింతూరులో జర్నలిస్టుల నిరసన -రక్షణ కల్పించాలని వినతి





చింతూరు డిశంబర్ 21 ప్రభాతవార్త

రాష్ట్రంలో రోజురోజుకు జర్నలిస్టులపై దాడులు పెరిగిపోవటంతో జర్నలిస్టులపై దాడులను అరికట్టాలని, పత్రికా స్వేచ్ఛను కాపాడాలని డిమాండ్ చేస్తూ బుధవారం చింతూరులో జర్నలిస్టులు ఐటిడిఎ ముందు నిరసన చేపట్టారు. అనంతరం చింతూరు ఎయస్‌పి కార్యాలయంలో ఒయస్‌డి మహేశ్వర్‌రెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. సిద్ధం సభలో జర్నలిస్టుపై దాడిచేసిన వారిని కఠినంగా శిక్షించాలని, జర్నలిస్టులకు రక్షణ కల్పించాలని ఐటిడిఎలో ఎపివో, ఎవో వినపత్రం అందజే శారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమములో చింతూరు డివిజన్ మీడియా బృందం నుండి చంద్రశేఖర్, రామకృష్ణ, వినయ్, విజయ్ ,సత్యనారాయణ, ప్రేమ్, షాజహాన్, రియాజ్, రాజేష్‌రెడ్డి, సుధాకర్, నరేష్, ఈశ్వరాచారి, జాని పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి వ్యాఖ్యలే జర్నలిస్టులపై దాడికి దారితీసింది

### జర్నలిస్టులపై దాడిని ఖండించిన టిడిపి



చింతూరు డిశంబర్ 21 ప్రభాతవార్త

సిద్ధం సభలో ముఖ్యమంత్రి వ్యాఖ్యలే జర్నలిస్టుపై దాడికి దారితీశాయని ,జర్నలిస్టుల పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్టు చింతూరు మండల తెలుగుదేశం నాయకులు ప్రకటిం చారు. బుధవారం ఆ పార్టీ కార్యలయం లో జరిగిన సమావేశంలో మండల అధ్యక్షులు ఇల్లా చిన్నారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి అనేక సార్లు బహిరంగ సభలో ఈనాడు, ఆంధ్రజ్యోతి, టివి5 అక్కసు వెళ్ళగక్కుతున్నాడని, ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తి వేదికలపై కూలాల ప్రాస్తావని తేవటమే ఇటువంటి దాడులకు కారణం అవుతుందని ఆయన అన్నారు. పత్రికా స్వేచ్ఛనే కాపాడాలని, జర్నలిస్టులకు రక్షణ కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు మల్లెల వెంకటేశ్వరరావు, సురేస్‌కుమార్, శీలం తమ్మయ్య, కుంజా బాలక్రిష్ణ, పీసం దూలయ్య తదితరులు పాల్గొన్నారు.

## సినిమా, షికార్లను పక్కన పెట్టు..'ఉన్నత'స్ధానంపై గురిపెట్టు!

### కృషి, పట్టుదలతోనే ఉత్తమ ఫలితాలు-ఎపిఆర్‌జెసి 'ఫేర్‌వెల్'లో వక్తలు



కొయ్యూరు, ఫిబ్రవరి21, ప్రభాతవార్త

విద్యార్ధులు పరీక్షలవేళ సినిమా, షికార్లను పక్కనపెట్టి, పరీక్షలపై ఏకాగ్రతపెట్టి చిత్తశుది ,కృషి, పట్టుదలతో ఉత్తమఫళితాల సాధనే లక్ష్యంగా ముందుకుసాగాలని ఎంపిపి బడుగు రమేష్, ఎంపిడిఒ లాలంసీతయ్య, మంప ఎస్ఐ లోకేష్‌కుమార్ తదితర వక్తలు అభిప్రాయ పడ్డారు. బుధవారం మండలంలోని కాకరపాడు గిరిజనసంక్షేమ గురుకుల జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ సూరిబాబు అధ్యక్షతన ద్వితీయసంవత్సర ఇంటర్మీడిట్ విద్యార్ధులకు, మొదటి సంవత్సర ఇంటర్మీడియట్ విద్యార్ధులు ఫేర్‌వెల్‌పార్టీ ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో వక్తలు మాట్లాడుతూ-ఫేర్‌వెల్ పార్టీ అనేది సంతోష, విచారాల అరుదైన సమ్మేళనమని అభిప్రాయపడ్డారు. సమాజానికి ర్యాంకర్ విద్యార్ధుల అవసరంలేదని, క్రమశిక్షణతో కూడిన విద్యార్ధుల అవసరం ఎంతైనా ఉందన్నారు. కావున దీనిని గుర్తించి విద్యార్ధులు క్రమశిక్షణతో కూడిన విద్యాభ్యాసాన్ని అలవర్చుకోవాలన్నారు. అలాగే గురువులను, తల్లిదండ్రులను, పెద్దలను గౌరవించాలని సూచించారు. కుంటిసాకులతోనూ, ఆర్ధికస్థోమత లేదన్న కారణంతోనూ ఇంటర్మీడిట్ తరువాత విద్యాభ్యాసాన్ని మద్యలో ఆపకుండా ప్రతీఒక్కరూ మరింత ఉన్నతవిద్యభ్యాసాలవైపు పరుగులు తీయాలన్నారు. సెల్‌ఫోన్‌లోని మంచిని వీక్షించి, చెడును దూరంపెట్టినట్టే, సమాజంలోని మంచిని తీసుకుని, చెడును దూరంపెట్టడం ప్రతీఒక్కరూ అలవర్చుకోవాలన్నారు. ప్రతీఒక్కరూ ప్రాణంకంటే మానమే ముఖ్యంగా సాగాలన్నారు. ప్రభుత్వాలు ఇస్తున్న అవకాశాలను సద్వినియోగపర్చుకుని జీవితంలో ఉన్నతశిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో వైస్‌ప్రిన్సిపాల్ రామకృష్ణ, అధ్యాపకులు విజయ్, శ్రీనివాస్, గోపి, మారయ్య లతదితరులు ప్రసంగించారు. కార్యక్రమంలో కెజిబివి, గురుకులపాఠశాల, విద్యుత్‌సిబ్బంది పాల్గొన్నారు. విద్యార్ధి రమేష్ చేసిన విన్యాసాలు, ఇంగ్లీష్‌అధ్యాపకులు కృష్ణ చేసిన డ్యాన్స్ అతిధులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పలువురు కళాశాలసిబ్బంది పాల్గొన్నారు.

## అటవీ సిబ్బందికి పట్టుబడ్డ టేకుకలప?



కొయ్యూరు, ఫిబ్రవరి21, ప్రభాతవార్త

అక్రమంగా తరలించడానికి సిద్ధంగా రూ.వేల విలువైన టేకుకలప మండలంలోని భీమవరంవద్ద ఫారెస్టుసిబ్బందికి పటుబడ్డట్టు తెలుస్తోంది. ఈనెల20న మంగళవారం భీమవరంవద్ద యధాప్రకారం తనిఖీలు నిర్వహిస్తున్న సిబ్బందికి తరలించడానికి సిద్ధంగా ఉంచిన 24టేకుదుంగలు కటంబడినట్టు తెలుస్తోంది. ఈ టేకుదుంగలను స్వాధీనంచేసుకున్న ఫారెస్టుసిబ్బంది ఈ విషయమై పూర్వాపరాలను విచారణచేస్తూ, నిందితులను గుర్తించే పనిలోపడ్డట్టు తెలుస్తోంది. ఈ కారణంగా టేకుకలప పట్టుబడ్డ విషయాన్ని ఇంకా బహిర్గతం చేయనట్టు కనబడుతోంది.

## ఐఎన్‌టియు కాంగ్రెస్ మండలాధ్యక్షులుగా వెంకటరావు

### ప్రధాన కార్యదర్శిగా సురబోయిన అశోక్‌లాల్ ఎన్నిక



కొయ్యూరు, ఫిబ్రవరి21, ప్రభాతవార్త

ఐఎన్‌టియు కాంగ్రెస్ మండలాధ్యక్షులుగా బూరుగువెంకటరావు, ప్రధానకార్యదర్శిగా సురబో యిన అశోక్‌లాల్ ఎన్నికయ్యారు. అల్లూరి సీతారామరాజు జిల్లా ఐఎన్‌టియు కాంగ్రెస్ అధ్యక్షులైన అరకువ్యాలి మండలానికి చెందిన అప్పన్నదొర ఆధ్వర్యంలో ఈనెల20న మండల నూతనకార్యవర్గాన్ని ఎన్నికచేసారు. మరికొం తమంది కార్యవర్గసభ్యులుగా ఎన్నిక య్యారు. ఈ సంధర్భంగా నూతనఅధ్యక్ష, ప్రధానకార్యదర్శులు బూరుగువెంకటరావు, సురబోయిన అశోక్‌లాల్ మాట్లాడుతూ-మండలంలో కాంగ్రెస్‌పార్టీకి పూర్వవైభవం తీసుకురావడానికి తమవంతు కృషిచేస్తామన్నారు. అధికార వైసిపి, ప్రతిపక్ష టిడిపి, జనసేనలపై ప్రజలకున్న వ్యతిరేకతను తమ పార్టీకి అనుకూలంగా మార్చుకుంటామని వారు ధీమా వ్యక్తంచేసారు.

## విలేకరులపై దాడి అనాగరికం, అమానుషం!

### జిసిసి మాజీచైర్మన్ ఎంవివి ప్రసాద్ ధ్వజం



కొయ్యూరు, ఫిబ్రవరి21, ప్రభాతవార్త

సమాజంలో నిత్యం జరుగుతున్న అన్యాయాలను, అక్రమాలను వెలికితీసే విలేక రులపై దాడులకు తెగపడటం ఎంతో అనాగరి కమని, అమానుషమని జిసిసిమాజీ చైర్మన్ ,టిడిపినేత ఎంవివిప్రసాద్ అన్నారు. బుధవారం టిడిపినేతలు మాజీజెడ్పీటిసి గాడిశ్రీరామ్మూర్తి, ఉండానాగేశ్వర్రావు, గోవిందులతో కలిసి మాట్లాడుతూ-వైసిపిప్రభుత్వంపై ప్రజలకున్న వ్యతిరేకతను అక్షరరూపంలో బయటపెడుతున్న విలేకరులపై ప్రభుత్వమే పరోక్షకంగా దాడులను ప్రోత్సహిస్తుందని ఆరోపించారు. ఫోర్త్‌ఎస్టేట్‌గా ఉన్న మీడియాపై దాడులు దుష్పరిణామాలకు దారితీస్తుందని, దీనిని పార్టీలకు, రాజకీయాలకు, వర్గాలకు అతీతంగా ప్రతీఒక్కరూ ఖండించాలని ఆయన అభిప్రాయడ్డారు. విలేకరులపై దాడులు చేయడమంటే ప్రజలపై చేయడమేనని అయన అభివర్ణించారు. ప్రజలకోసం ఉన్న ప్రభుత్వం ప్రజలపై దాడులు చేయడం సబబేనా?అని ప్రశ్నించారు. మరోసారి ఇలా జరిగితే ప్రజలనుండి ప్రత్యక్ష వ్యతిరేకతను ప్రభుత్వం ఎదుర్కోవాల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు.

## పాడేరు ప్రభుత్వ జిల్లా ఆస్పత్రిలో తీవ్రంగా త్రాగు నీటి సమస్య.. ఇబ్బందులు పడుతున్న రోగులు

### జిల్లా ఆస్పత్రికి అగ్నిమాపక లారీ ద్వారా నీటి సరఫరా -తక్షణమే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని రోగులు విజ్ఞప్తి



పాడేరు, ఫిబ్రవరి21, ప్రభాతవార్త

అల్లూరిసీతారామరాజు జిల్లా పాడేరు జిల్లా ఆస్పత్రికి సంబందించిన మంచినీటి బోర్లు అడుగంటడంతో జిల్లా ఆస్పత్రికి తీవ్ర నీటి సమస్య ఏర్పడింది. గత పది రోజులుగా ఆస్పత్రికి సంబందించిన నాలుగు బోర్లు కూడా అడుగంటడంతో ఆస్పత్రిలో ఉన్న రోగులకు. వైద్యులకు, వైద్య సిబ్బంది తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆస్పత్రిలో నీటి సమస్య రావడంతో జిల్లాలో వార్డుల్లో ఉంటూ వైద్యపరీక్షలు పొందుతున్న రోగులకు త్రాగటానికి నీరు రోగులు స్నాగలు చేయడానికి నీరు అందుబాటులో లేక చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఆస్పత్రిలోచికిత్స పొందుతున్న రోగులు త్రాగటానికి ఆస్పత్రి బయట నుంచి త్రాగు నీరు తెచ్చు కుంటున్నారు. కొంత మంది వాటర్ బాటిల్స్ కొనుగోలుప చేసుకుంటూ నీటిని త్రాగుతున్నారు. అయితే జిల్లా ఆస్పత్రిలో ఉన్న బోర్లు అడుగంటడంతో నీరు సరఫరా లేక రోగులు ఇబ్బందులు పడుతున్న విషయం ఉన్నతధికారులు తెలుసుకుని ప్రత్యామ్నాయంగా జిల్లా ఆస్పత్రికి గత కొన్ని రోజులుగా అగ్నిమాపక లారీ ద్వారా ఆస్పత్రికి రోజూ నీటిని సరఫరా చేస్తూ ఆస్పత్రిలో ఉన్న రోగులకు కొంత మేరకు నీటి సమస్యను తీర్చుతున్నారు. అయితే అగ్నిమాపక లారీ ద్వారా సరఫరా చేస్తున్న నీరు రోగులు త్రాగటానికి అవకాశంలేక పోవడంతో రోగులు గత్యంతరం లేక డబ్బులకు బయట నుంచి నీటిని కొనుగోలు చేసుకుంటూ రోగులు త్రాగుతున్నారు. అయితే జిల్లా ఆస్పత్రిలో నీటి సమస్య రావడంతో రోగులు, రోగుల బందువులు తీవ్ర ఇబ్బందులు పడుతూ నీటి సమస్యను ప్రభుత్వం ఉన్నతధికారులు తక్షణమే పరిష్కరించాలని విజ్ఞాప్తి చేస్తున్నారు. జిల్లా ఆస్పత్రిలో ఇదే సమస్య కొనసాగితే పాడేరు ఆస్పత్రికి రోగుల సంఖ్య తగ్గే అవకాశాలు ఉన్నాయి. జిల్లా ఆస్పత్రికి అల్లూరిసీతారామరాజు జిల్లా పరిధిలో ఉన్న వివిద మండలాల నుంచి అధిక సంఖ్యలో రోగులు వచ్చి వెళుతున్నారు. పాడేరు జిల్లా ఆస్పత్రిలో రోగులకు అత్యాధునిక వైద్యం అందించడానికి ఎక్యూప్‌మెంట్, వసతులు ప్రభుత్వం సమకూర్చింది. అయితే ఆస్పత్రికి సంబందించిన బోర్లు అడుగంటడంతో తీవ్ర నీటి సమస్యను ఎదుర్కొంటున్నా రు. ఒక్క రోగులే కాకుండా ఆస్పత్రి సిబ్బంది, వైద్యులు, వైద్య సిబ్బంది సైతం నీటి సమస్యతో సతమతం అవుతున్నారు. అగ్నిమాపక లారీ ద్వారా ఆస్పత్రికి నీటిని సరఫరా చేసినా నీరు చాలకపోయినా వారు నీటిని తెచ్చేవరకూ రోగులు నీటి కోసం ఎదురు చూసే పరిస్థితి నెలకొని ఉంది. తక్షణమే ఉన్నతధికారులు స్పదించి జిల్లా ఆస్పత్రికి త్రాగునీరు సరఫరా అయ్యేలా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి రోగులను ఆదుకోవాలని కోరుతున్నారు. బుధవారం రాత్రి కూడా అగ్నిమాపక లారీ ద్వారా ఆస్పత్రికి నీటిని సరఫరా చేసారు.

## ఇండియాఫ్రాన్స్ సంయుక్త సమావేశం నిర్వహించిన కెఎల్ డీమ్డ్ టు బి యూనివర్శిటి

జగదాంబ, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త

కెఎల్ డీమ్డ్ టు బి యూనివర్శిటీ పారిస్ బ్రెయిన్ ఇనిస్టిటుప్యూట్ ఫ్రాన్సలోని సోర్బోన్ యూనివర్సిటీ సహకారంతో ఆర్టిఫిసీయల్ ఇంటెలిజెన్స (ఎఐ), మెషిన్ లెర్నింగ్ (ఎంఎల్)మరియు డీప్ లెర్నింగ్ (డిఎల్)పై మూడురోజల ఉమ్మడి సమావేశాన్ని న్యూరోసైన్స్, మరియు సంబంధిత రుగ్మతలలో వాటి వినియోగంపై దృష్టి సారించడంకోసం ప్రారంభించింది. ఈ సమావేశం 2024 ఫిబ్రవరి 19 నుండి 21 వరకు జరిగింది. ఈ రంగంలో భారతీయ ఫ్రెంచ్ నిపుణుల మధ్య సహకారాన్ని, విజా క్షన మార్పిడిని ప్రోత్సహించడానికి ఉద్ధేశించబడింది. మానసిక ఆరోగ్యసవాళ్ళను సమర్థవంతంగా పరిష్కరించడానికి ఎఐ మరియు ఎంఎల్‌తో సాంప్రదాయ పద్ధతులను కలపడం ద్వారా సమగ్ర విధానం యొక్క ఆవశ్యకతను నొక్కి చెప్పింది. ఫ్రాన్స్‌లోని సోర్బోన్ విశ్వవిద్యాలయంలోని పారిస్‌బ్రెయిన్ ఇనిస్టిట్యూట్ గ్రూప్ లీడర్ ప్రొఫెశ్రీసర్ డేనియర్ రాకోసియాను పరిచయంతో మరియు ఫ్రాన్సలోని సోర్బోన్ విశ్వవిద్యాలయం బయోమెడియల్ రీసెర్చ్ హెడ్ డాక్టర్ అలెగ్జాండర్ ఎస్కార్గ్యుల్ సంక్షిప్తప్రసంగంతో సమావేశం ప్రారంభమయ్యింది. కెఎల్ డీమ్డ్ టుబి యూనివర్సిటీ ప్రో-చాన్సలర్‌ప్రొఫెసర్ జగన్నాధరావు అతిధులకు స్వాగతం పలికారు.

## వ్యాయామ రికవరీ ఫలితాలకు ఆల్మండ్స్ తోడ్పాటు

జగదాంబ, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త

బాదంపప్పులు తినడం వల్ల వ్యాయామం రికవరీ సమయంలో కండరాల నొప్పులు తగ్గాయని, ఇది వర్టికల్ జంప్ చాలెంజ్‌లో మెరుగైన కండరాల పనితీరుకు తోడ్పడుతుందని నూతన అధ్యయనం కనుగొంది. వ్యాయామం తర్వాత కండరాల పునరుద్ధరణను బాదం ఎలా ప్రభావితం చేస్తుందో తెలిపే గత అధ్యయనాన్ని ఈ ఫలితాలు విస్తరిస్తాయి. ఫ్రాంటియర్స్ ఇన్ న్యూట్రిషన్‌లో ప్రచురించబడిన ఈ నూతన అధ్యయనానికి ఆల్మండ్ బోర్డ్ ఆఫ్ కాలిఫోర్నియా తోడ్పాటు అందించింది. 25 మంది స్వల్పంగా అధిక బరువు ఉన్న మధ్యవయస్కులైన పురుషులు, మహిళలు మొత్తం ఎనిమిది వారాలపాటు రోజు 57గ్రాములు, బాదములను తిన్న తర్వాత 30 నిమిషాల డౌన్‌హిల్‌ట్రెడ్‌మిల్ చేసిన తర్వాత పరీక్షను నిర్వహించారు. బాదంకండరాల పునరుద్ధరణను ఎలా ప్రభావితం చేస్తుందో చూడటానికి కండరాల దెబ్బతినడానికి ట్రెడ్‌మిల్‌పరీక్ష రూపొందించబడింది పరిశోధకులు అధ్యయనంలో పాల్గొన్న వారి కండరాల పితీరును కొలిచారు. దాంతో పాటు ఎనిమిది వారాల బాదం అల్పాహారం తర్వాత కార్డియో మెటబాలిక్ ఆరోగ్యం, శరీర కూర్పు, మానసిక స్థితి, ఆకలి, శ్రేయస్సు యొక్క మానసిక-సామాజిక అంచనాలనున కూడా కొలిచారు. మొత్తం మీద 72 గంటల వ్యాయామం రికవరీ పీరియడ్‌లో వర్టికల్ జంప్ ఛాలెంజ్ చేసే వారు బాదంపప్పులను తింటే దాదాపు 25 శాతం కండరాల నొప్పి తగ్గిందని వెల్లడించారు. ఆహారంగా బాదంపప్పులను ఆహారంగా సిఫార్సు చేయవచ్చని మా అధ్యయనం సూచిస్తుందని లండన్‌లోని కింగ్‌స కాలేజీలో వ్యాయామ జీవక్రియ, పోషకాహారంలో ఆల్మాండ్ బాగాపనిచేస్తుందని సీనియర్ లెక్చరర్ డాక్టర్ ఆలివర్ సి.విటార్డ్ అన్నారు.

## రాష్ట్ర కాపు సంక్షేమ సేవ

### ఉత్తర నియోజవర్గం ప్రధాన కార్యదర్శిగా రావిచలపతిరావు

విశాఖసిటీ, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాపు సంక్షేమ సేన అధ్యక్షుడు చేగిండి హరిరామజోగయ్య ఆదేశాలతో ఉత్తరాంధ్ర అధ్యక్షులు గుర్రాల శ్రీనివాస్ ఆద్వర్యంలో విశాఖపట్నం ఉత్తర నియోజవర్గం ప్రధాన కార్యదర్శిగా రావి చలపతిరావు, సోషల్ మీడియా ప్రతినిధిగా సుబ్బు విశ్వనాధం, యువజన విభాగం అధ్యక్షునిగా పడాల శేఖర్‌లను నియమించారు. నూతనంగా నియమితులైన వారిని పలువురు అభినందించారు. ఈసందర్భంగా చలపతిరావు మాట్లాడుతూ కాపు కులాల అభ్యున్నతికి శక్తి వంచన లేకుండా కృషిచేస్తానని పేర్కొన్నారు. రాష్ట్ర జనాభాలో మెజార్టీ శాతం కాపులు ఉన్నప్పటికీ వారికి దక్కాల్సిన వాటా దక్కడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత తరుణంలో కాపులు తరుణంలో కాపులు అంతా ఏక టాటిపైకి వచ్చి ఐక్యమత్యంగా ఉండాలిసిన అవసరం ఉందన్నారు. అక్కయ్యపాలెంలో జరిగిన ఈ కార్యక్రమంలో గుర్రాల శ్రీనివాస్, కర్రి వెంకటరమణ, రమేష్, తుమ్మల త్రినాథ్, శివ, సూర్యనారాయణ, తుంపాల వెంకటరమణ, దామోధర్, ఎ.మురళీ పాల్గొన్నారు.

## లోకేష్‌ని విమర్శించే స్థాయి భరత్‌కు ఉందా?

### హద్దులు మీరి నోరు జారద్దు -టీడీపీ నేతలు మండిపాటు

అనకాపల్లి, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త

అమెరికా నుంచి అనకాపల్లి నియోజకవర్గానికి ఇన్‌చార్జిగా వచ్చిన భరత్‌కు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ను విమర్శించే స్థాయి లేదని స్థానిక టీడీపీ నాయకులు కోట్టిన బాలాజీ, కర్రి సన్యాసినాయుడు (బాబి) తలారి కాశీనాయడు శెట్టి వెంకటరమణ, ధ్వజమెత్తారు బుధవారం ఉదయం గవరపాలెంలోని పీలా గోవింద్ క్యాంప్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ గత ఎన్నికకల ముందు అనకాపల్లి నియోజకవర్గాన్ని అందాలపల్లిగా మారుస్తానని మంత్రి అమర్నాధ్ హామీ నిచ్చి మరిచిపోయారన్నారు. ఐటీ శాఖ మంత్రి గా ఒక కంపెనీ తీసుకురాకపోగా, ఉన్న వాటినిమూ సేశారన్నారు. 2014నుంచి 1019వరకు పీలా గోవింద సత్యనారాయణ చేసిన అభివృద్ధికి ప్రస్తుతం ఎమ్మెల్యేగా మంత్రిగా అమర్నాధ్ చేసిన అబివృద్ధి పై చర్చకు రావాలని సావాల్ విసిరారు. కారులో అనకాపల్లిలో తిరిగితే సమస్యలేం తెలుస్తాయని నియోజకవర్గంలో నడిచి వస్తే ప్రజల బాధలు, వారి సమస్యలు వైసీపీ పాలనపై వారేమంటున్నారో భరత్‌కు అర్ధమౌతాయన్నారు. మంత్రి అమర్నాధ్ నియోజకవర్గాన్ని అభివృద్ధిచేస్తే ఇప్పుడు ఆ స్థానంలోకి భరత్ ఎందుకు వచ్చారో చెప్పాలని ప్రశ్నించారు. ఉద్దానం కిడ్నీ బాధితులను జగన్ ఆదుకుంటున్నారని చెబుతున్న ఎంపీ సత్యవతి ఇక్కడ ఎన్టీఆర్ వైద్యాలయంలో సమస్యలు కనిపించడం లేదాయని ప్రశ్నించారు. టీడీపీ నాయకులకు గుండు కొట్టిస్తామంటున్న వారంతా వచ్చే ఎన్నికలలో వైసీపీ అభ్యర్థులకు గుండు కొట్టించేందుకు జనం సిద్ధమయ్యారని సవాల్ విసరారు. సమావేశంలో నాయకులు చంద్రశేఖర్, అక్కిరెడ్డి, రమణబాబు, షేక్ బాబార్ మాకవరం సర్పంచ్ మొయ్య నూకరాజు పాల్గొన్నారు.

22-2pg 9 cheli:22-2pg 9 cheli.qxd 21-02-2024 14:12 Page 1



# సులభంగా పాఠాలు అర్థమయ్యేలా..



గంటల తరబడి టివి తెరలకి అతుక్కుపోయే చిన్నారులు.. కాసేపు పుస్తకాలు తెరిచి చదవమంటే మాత్రం చిన్నబుచ్చుకుంటారు. ఇలాంటివారి దృష్టిని ఆకర్షించి, మనసుని పాఠ్యాంశాలపైకి మళ్లించేలా చేయాలనుకున్నారు ప్రేరణ ఝున్‌ఝున్‌వాలా. యంగ్ బాహుబలి, బిగ్‌బీస్ జూనియర్, తెనాలి రామ, ఘటోత్కచ్, చక్ర.. వంటి ఎన్నో కార్టూన్ పాత్రలను సృష్టించి వారితో పాఠాలను వల్లె వేయిస్తున్నారు. ఫలితమే 'క్రియేటివ్ గెలీలియో' దీన్ని ప్రారంభించిన ఏడాదిలోనే వందల కోట్ల రూపాయల విలువైన సంస్థగా తీరినచదిద్దారు. 'విజయం సాధించాలంటే.. చేసే పనిని ప్రేమించాలి. మారుతోన్న కాలానికి అనుగుణంగా అడుగులు వేయాలి అంటారు ప్రేరణ. ఎడ్యుకేషన్ రంగంలోకి అడుగు పెట్టాలనననది తన చిన్నప్పటి కల అని చెబుతారామె. స్వస్థలం కోల్‌కతా. తండ్రి అక్కడ ఓ జనపనార పరిశ్రమను నిర్వహించేవారు. బాల్యంలో తాను చదువుకున్న పాఠాలను అక్కడ పనిచేసే కార్మికుల పిల్లలకు బోధించేవారామె. ఆ సమయంలోనే భవిష్యత్తులో తానొక స్కూలు నిర్వహించాలని నిర్ణయించుకున్నారు. న్యూయార్క్ యూనివర్సిటీలో గ్రాడ్యుయేషన్ పూర్తిత చేశారు ప్రేరణ. 2012లో పెళ్లి చేసుకున్నాక సింగపూర్‌లో స్థిరపడ్డారా దంపతులు. ఎలాంటి వ్యాపార నేపథ్యం లేదు. బిజినెస్ డిగ్రీలు అంతకన్నా లేవు. అయినా సరే, చిన్ననాటి లక్ష్యాన్ని నెరవేర్చుకోవడానికి భర్త సాయంతో ముందడుగు వేశారామె. అలా 2015లో సింగపూర్ కేంద్రంగా 'లిటిల్ పాడింగ్టన్' పేరుతో ఓ ప్రీస్కూల్‌ని ప్రారంభించారు ప్రేరణ. అది మొదలు ఐదేళ్లలో వాటిని ఏడుకి చేర్చారు. ఆపై 2022లో ఆ దేశానికే చెందిన ప్రైవేట్ ఈక్విటీ సంస్థ ఆఫిర్మా క్యాపిటల్‌కు 180 కోట్ల రూపాయలకు విక్రయించారు. అంతకు రెండేళ్ల ముందే అంటే కొవిడ్ సమయంలో పాఠశాల విద్య తీరుతెన్నులు మారడం గమనించిన ప్రేరణ గేమిఫైడ్ ఎడ్యుకేషన్‌పై దృష్టి సారించారు.

**ఏడాదిలో రూ.330 కోట్లు...** క్రియేటివ్ గెలీలియో పేరుతో 2022లో గేమింగ్ స్టార్టప్‌ని ప్రారంభించారు. ఇది 3-8 సంవత్సరాల పిల్లలకు విద్యను అందించడానికి ఉద్దేశించిన స్టార్టప్. కంపెనీనఉత్పత్తులలో ఎడ్యుకేషన్ వీడియోలు, ఆడియోబుక్‌లు, ఇంటరాక్టివ్ గేమ్‌లు, ఫోనిక్స్ ప్రోగ్రామ్‌లు వంటివెన్నో ఉన్నాయి. దీనికింద లిటిల్ సింగమ్ యాప్‌నీ తీసుకొచ్చారు. ఈ అప్లికేషన్‌ను భారత ఉపఖండంలో కోటిమందికిపైగా డౌన్‌లోడ్ చేసుకున్నారు. నేను ఈ రంగంలోకి అడుగుపెట్టే నాటికే దేశంలో ఈ తరహా స్టార్టప్‌లెన్నో ఉన్నాయి. అయితే, వాటిల్లో కొన్ని మాత్రమే ప్రీ స్కూల్ పిల్లలను ఆకర్షించేవి. ప్రారంభంలో బైజూస్, డిస్నీలతో కలిసి పనిచేశా. పెద్దగా మార్కెటింగ్ చేయకపోయినా మొదటి ఆరునెలల్లోనే లిటిల్ సింగమ్ యాప్ లక్షల్లో డౌన్‌లోడ్ అవ్వడం చూసి మొదట ఆశ్చర్యపోయా, రోజురోజుకీ ఆ సంఖ్య పెరుగుతూ వస్తోంది. నెలవారీ యాక్టివ్ యూజర్లు ఏడులక్షల మందికిపైగా ఉన్నారు. పిల్లలకిష్టమైన చక్ర



యంగ్ బాహుబలి, శక్తిమాన్, బిగ్‌బీస్ జూనియర్, తెనాలి రామ, కాలియ ది నరకో, బాల్ గణేష్, ఘటోత్కచ్ ప్రాతలతో పాఠాలు చెప్పిస్తాం. దీని ద్వారా పిల్లలు సులువుగానూ, ఆసక్తిగానూ పాఠ్యాంశాలను నేర్చు కోగలుగుతారు. నాణ్యమైన విద్యను బంటపట్టించుకోగలరు అంటారామె. తర్వాతి కాలంలో టూన్‌డెమీ పేరుతో మరో అప్లికేషన్‌నూ మార్కెట్లోకి తెచ్చారు. ఫండింగ్ రౌండ్‌లో సుమారు రూ.60 కోట్లు సమీకరించుకోవడంతోపాటు గతేడాది ఈ స్టార్టప్ విలువను 40 మిలియన్ డాలర్ల

# కురుల పోషణకు కొబ్బరి పాలు !



కురుల పోషణ అనగానే మనకు గుర్తొచ్చేది కొబ్బరి నూనే కదా? ఈసారి కొబ్బరి పాలని ప్రయత్నిం చండి. మృదువైన, మెరిసే కురులు సొంతమవడమే కాదు, మరెన్నో ప్రయోజనాలు న్నాయి.

- కొబ్బరి ముక్కలకు కొన్ని నీళ్లు చేర్చి, మిక్సీ పట్టండి. ఓ కాటన్ వస్త్రంలో మిశ్రమాన్నంతా వేసి, పాలను వడకట్టాలి. వాటిని నేరుగా తలకు పట్టించి, అరగంటపాటు ఉంచితే సరి. ఆపై గాఢత తక్కువున్న షాంపూతో కడిగేస్తే చాలు.
- కొబ్బరిలోని లారిక్ యాసిడ్ కురులకు కావాల్సిన తేమను అందిస్తుంది. విటమిన్ ఇ ఎండ కారణంగా ఏర్పడే డ్యామేజ్‌ని తగ్గిస్తుంది. వీటిల్లోని ప్రొటీన్ కేశాలను బలంగానూ చేస్తుంది.
- . వారానికి రెండుసార్లు పట్టిస్తేచాలు. కొబ్బరి పాలలోని యాంటీ ఆక్సిడెంట్లు చుండ్రుని తగ్గించడంతోపాటు నిర్జీవంగా మారిన కురులను మెరిపిస్తాయి. మాడుపై వచ్చే యాక్నే, దురదలకూ ఇది మంచి మందు.
- సమయం లేదనిపిస్తే షాంపూ చేశాక, చిక్కని కొబ్బరి పాలల్లో కొన్ని నీళ్లు కలిపి తలమీద పోసుకోవాలి. పది నిమిషాలయ్యాక గోరువెచ్చని నీటితో కడగాలి. సహజ కండిషనర్‌లా పనిచేస్తుంది. నేరుగానే కాదు, ఇతర ప్యాక్‌లతోనూ దీన్ని జోడించుకోవచ్చు. ప్రయత్నించండి మరి!

# ఆకట్టుకునే వెంకన్న నగలు









బంగారు నగలనగానే పసిడి కాంతుల్లో మెరిసేవే గుర్తొస్తాయి. కానీ కొంతకాలంగా యాంటిక్ ఫినిషింగ్ అంటూ కాస్త రంగుని తగ్గించి చేసినవీ ఇష్టంగానే వేసుకుంటున్నాం. వీటితోపాటు పోల్కీ, కుందన్స్, అన్‌కట్ డైమండ్స్ పొదిగి ఇంకాస్త నల్లగా చేసిన విక్టోరియన్ జ్యువెలరీ కూడా ఈ మధ్య బాగానే ట్రెండయింది. కొత్తగా ఇప్పుడు ఆ నగల్లోకి మన దేవుళ్లనీ చేర్చి దేశీ టచ్ ఇచ్చేస్తున్నారు. అలా వాటిల్లో అందంగా ఒదిగిపోయిన తిరుమలేశుడి నగలు మనవాళ్లకు బాగా నచ్చేస్తున్నాయట. దాంతో ఆ విక్టోరియన్ పెండెంట్‌లను ఎమరాల్డ్స్, జేడ్, ఒపల్, అంబర్, అగేట్.. వంటి బీడ్స్‌తో జత చేసి దాచరికపు హంగునీ తీసుకొస్తున్నారు డిజైనర్లు.









# స్వీట్ కార్న్ పరోటా టిప్స్



- పరోటాలు గోధుమ, మైదా.. దేంతోనైనా చేయొచ్చు. మైదా వాడితే వేడి మీద మరింత రుచిగా ఉంటాయి. ఆరోగ్యంగా ఉండాలనుకుంటే మాత్రం గోధుమ మంచిది. పైగా ఇవి చల్లారాక మెత్తగా ఉంటాయి. మైదా పరోటాల్లా సాగవు.
- పరోటా విరగకుండా, పగుళ్లు లేకుండా చక్కగా రావాలంటే పిండి కలిపేటప్పుడు.. నీళ్లు ఎక్కువ, తక్కువ కాకుండా తగినన్ని పోసి మెత్తగా అయ్యేదాకా బాగా కలపాలి. తడి బట్టతో చుట్టి ముప్పావుగంట సేపు పిండిని నాననివ్వాలి. పిండి గట్టిగా ఉంటే పరోటా వత్తుతున్నప్పుడు లోపలి స్టఫ్ఫింగ్ బయటకు వచ్చేస్తుంది.
- కడాయిలో నూనె వేడయ్యాక.. జీలకర్ర, ఇంగువ ఉల్లిపాయ ముక్కలు వేసి వేయించాలి. అందులో స్వీట్ కార్న్, పచ్చిమిర్చి, అల్లం, వెల్లుల్లి, వాము, కొత్తిమీరలను మెత్తగా నూరిన ముద్ద వేసి.. కలియ తిప్పుతుండాలి. చెమ్మ ఇంకిపోయింది అనుకున్నాక దించేయాలి.
- గోధుమపిండిని ముద్దలుగా తీసుకుని పూరీ సైజు రొట్టెలుగా చేయాలి. స్వీట్‌కార్న్ మిశ్రమాన్ని నిమ్మకాయంత చొప్పున రొట్టె మధ్యలో ఉంచి.. రొట్టెను మడిచి.. విరగకుండా, స్టఫ్ఫింగ్ బయటకి రాకుండా రోల్ చేయాలి. ఇవి చాపాతీల కంటే మందంగా ఉంటాయి.
- పెనం వేడెక్కిన తర్వాత నూనె వేసి.. పరోటాలను రెండు వైపులా ఎర్రగా కాల్చుకోవాలి.

## చెలిచిట్కా

తలకే కాకుండా శరీరానికి కూడా నూనెను పట్టించి మర్దన చేయడం వలనల శరీరానికి చక్కని వ్యాయామం లభించి దేహపుష్టి కలుగుతుంది.

# డాక్టర్ తపనతో రోగిగా మార్చకండి



**ఎన్.బి.సుధాకర్‌రెడ్డి**
**సైకాలజిస్టు**

ప్రశ్న : నిద్రలేమి తోరుగ్మతలు తప్పవు ! మా అమ్మాయిని ఎలాగైనా డాక్టర్ చేయాలన్న లక్ష్యంతో ఉన్నాము. ఆమె కూడా అదే పట్టుదలతో ఉంది. అయితే రాత్రుల్లో ఎక్కువ సమయం మేల్కొని చదవలేకపోతున్నది. రాత్రి పది గంటలకల్లా నిద్ర ముంచుకుని వస్తోంది. అన్నం తక్కువగా తిని, పదిగంటలకు ఒకసారి టీ ఇస్తే ఇంకొక గంట చదవగలుగుతున్నది. టీ కంటే కాఫీ ఇస్తే ఇంకొంత ఎక్కువ సమయం మేల్కోగలదని నా స్నేహితురాలు ఒకామె చెప్పారు. దీనితో 10 గంటలకు టీ, 11 గంటలకు కాఫీ ఇస్తున్నాను. ఇంత చేసినా 12 గంటలు దాటి చదవలేకపోతున్నది. గత నెల రోజుల నుంచి తరచు తలనొప్పి అంటోంది. ప్యారాసిటమాల్ మాత్రలు వాడవలసి వస్తోంది. ఈ మధ్య బరువు తగ్గింది. నెలవారీ చాల ఆలస్యం అవుతున్నది. వారం, వారం జరిగే పరీక్షల్లో క్రమంగా మార్కులు తగ్గుతున్నాయి. ఇంకా ఎక్కువ సమయం చదివిస్తే తప్ప ర్యాంకులు సాధించాలంటే ముందు చదివే అంశాలలో మౌళిక సూత్రాలపై పట్టు ఉండాలి. అప్పుడే చదివింది అర్థమై



లాభం లేదని ఒక లెక్చరర్ చెప్పారు. నిద్ర మేల్కోవడానికి యాంటీ స్లీపింగ్ మాత్రలు వేసుకోమని చెప్పారు. ఇటీవల ఒక డాక్టరును సంప్రదిస్తే ఆమె ఎక్కువ ఒత్తిడికి గురవుతున్నారని చెప్పారు. నిద్రలేమి వల్ల తలనొప్పి వస్తున్నదని అన్నారు. నిద్రమేల్కోవడానికి మాత్రలు వేసుకోవడం మంచిదికాదన్నారు. కొంత మంది రోజుకు 18 గంటలు చదివి ర్యాంకులు సాధించారని పుస్తకాలలో చదివాను. మరి మా అమ్మాయిని అలా చదివించాలి అంటే ఏమి చేయాలో అర్థం కావడం లేదు మా అమ్మాయి ఇంటర్ రెండవ సంవత్సరం చదువుతున్నది. నీట్‌కు సంసిద్ధం అవుతున్నది. వయస్సు 17 సంవత్సరాలు ఎత్తు ఐదు అడుగుల మూడు అంగుళాలు. బరువు 43 కిలోలు ఉంది.ఆమె శారీరక మానసిక పరిస్థితులను బట్టి ఎలా చదివిస్తే నీట్‌లో ర్యాంకు సాధించిమెడిసిన్‌లో సీటు తెచ్చుకోవచ్చు అన్నది అర్థం అయ్యేలా వివరించండి. **- ఒక సోదరి, జయవాడ**

**జవాబు :** అమ్మా, మీరు ఏమి చదివారో ఎలా చదివారో తెలియడం లేదు. ఇప్పటి తల్లిదండ్రులు అందరూ ఒకప్పటి విద్యార్థులే కదా! ముందు మిమ్మల్ని మీరు ఆత్మ పరిశీలన చేసుకోండి. చదువులో రాణించాలంటే యే యే అంశాలు దోహదపడుతాయో కొంత అవగాహన కలుగుతుంది. రాత్రంతా మేల్కొని చదివితేనే ర్యాంకులు సాధించవచ్చన్న భావన పూర్తిగా తప్పు. అతి కొద్ది మందికి అలాంటి అలవాటు ఉంటే నిద్రపోతారు. అసలు రాత్రి పగలు నిద్రపోకుండా ఉండటం ఎవరికీ వీలుకాదు. మీరు అవగాహన లోపం లేదా అత్యాశ వల్ల మీ అమ్మాయిని రుగ్మతల పాలు చేస్తున్నారు అనిపిస్తుంది. నిద్రలేమి వల్ల మానసిక ఒత్తిడి కలుగుతుంది. ఇది దీర్ఘకాలం కొనసాగితే మానసిక శారీరక రుగ్మతలకు దారితీస్తుంది. రాత్రుల్లో టీ కాఫీలు తాగి మేల్కోవడం మంచిదికాదు. ఎప్పుడో ఒకప్పుడు తప్పనిసరి పరిస్థితులలో అలా చేయవచ్చు. నిద్రలేమి వల్ల ఏకాగ్రత, జ్ఞాపక శక్తి క్షీణిస్తుంది. ఆ రెండూ లేకుండా ఎంతసేపు చదివినా ప్రయోజనం ఉండదు. ఆరోగ్యం, విశ్రాంతి ఉన్నప్పుడు మెదడు చురుగ్గా పని చేస్తుంది.

మెదడులో నిక్షిప్తమవుతుంది. కాబట్టి మీ అమ్మాయి సామర్థ్యాలను గుర్తించండి. లోపాలను సరిదిద్దండి. చదువులో మెళుకువలు నేర్పండి. మంచి పోషక విలువలు ఉన్న ఆహారం ఇవ్వండి. తగినంత నిద్ర పోనివ్వండి. ఇక యాంటీ స్లీపింగ్ మాత్రలు ఇచ్చి చదివించే ఆలోచన పూర్తిగా మానుకోండి. ఇటీవల లక్నోకి చెందిన పదోతరగతి విద్యార్థిని ఈ మాత్రలు అధిక మోతాదులో వేసుకోవడంతో మెదడులో రక్తం గడగట్టింది. దీంతో శస్త్ర చికిత్స చేయాల్సి వచ్చింది. కాబట్టి టీ, కాఫీ, మాత్రలు వేసుకుని నిద్రమేలుకుని చదవడం ఏ మాత్రం శ్రేయస్కరం కాదు. మీ అమ్మాయి తక్కువ బరువు ఉండటం వల్ల హార్మోన్ల సమస్య ఉత్పన్నం అయినట్టు భావించాలి. డాక్టరును చేయించాలన్న తపనతో రోగిష్టిని చేయకండి మంచి డాక్టరు, సైకాలజిస్టును సంప్రదించండి.

వ్యధ

# పాపాయి బొజ్జలో ఇబ్బందా ?

చంటిపిల్లల్లో తరచూ ఎదురయ్యే సమస్య మలబద్ధకం. పిల్లలు చురుగ్గా ఉంటే మనకే బాధా ఉండదు. కానీ ఇలాంటి సమస్యలు ఎదురవ్వగానే కంగారు పడి డాక్టర్ దగ్గరికి పరుగుపెడతాం. అలా



చేయడం మంచిదే అయినా, ఈ చిట్కాలు పాటించి చూడండి. ఫలితం ఉంటుంది.

- వర్కౌట్లు చేయించాలి. ఇదేంటి అంత చిన్నపిల్లలకి వ్యాయామాలేంటి అనుకుంటున్నారా? ఇది తేలిక పాటి వ్యాయామం. బుజ్జాయిని వెల్లకిలా పడుకోబెట్టి, కాళ్లను సైకిల్ తొక్కిన మాదిరిగా చేయాలి. అలా కాసేపు చేస్తే పేగుల్లో కదలిక జరిగి మలబద్ధకం తొలగిపోతుంది.
- . వేడినీటితో స్నానం చేయించాలి. దీని వల్ల వారి శరీరానికి చక్కని ఉపశమనం లభిస్తుంది. శరీర భాగాలన్నీ చురుగ్గా మారతాయి. బుజ్జాయి పొట్ట ఖాళీ అవుతుంది.
- . బుజ్జిపొట్టపై కొబ్బరినూనె రాసి చేత్తో సున్నితంగా వృత్తాకారంలో మసాజ్ చేయండి. దీనివల్ల పేగు కదలికలు మెరుగవుతాయి. సమయానికి పాలు పట్టాలి. అలాగే ఏడాది దాటిన చిన్నారులకి సమయానుగుణంగా కొద్దిగా మంచి నీటిని కూడా తాగించాలి. ఘనాహారం పెడుతుంటే. మెత్తగా ఉడికించిన బార్లీ, గోధుమ ఓట్స్ వంటి పీచు ఉండే ఆహారపదార్థాలను పెట్టాలి. ఇవి మలబద్ధకాన్ని తగ్గిస్తాయి.

# సాయి వారసత్వం !

భక్తులైతే చాలు. మిగిలిన వారుకూడా సాయి భక్తులవటానికి ఎక్కువ అవకాశాలున్నాయి.సాయిరాం తన స్వవిషయాలను ఇలా వివరించాడు.మా నాన్నగారు సాయి భక్తులు. ప్రతి గురువారం మా ఇంట్లో పూజలు, వేడుకలు చేయిస్తారు. నేను పుట్టగానే సంవత్సరంన్నరకు పెద్ద జబ్బు చేసింది. నేను చనిపోతానని అనుకున్నారు. మా నాన్న సాయికి మొక్కుకున్నారు. సాయిబాబా ఇంతవరకు మా కుటుంబాన్ని కాపాడుతున్నారు. ఈ కష్టాన్ని కూడా గట్టెక్కించు. పిల్లవానికి నీ పేరు పెట్టుకుంటాము అన్నారు. వారం రోజులలోపే నేను ఆరోగ్యవంతుడనయ్యాను. మా నాన్నగారు నాకు సాయి మహిమను గురించి తెలిపారు. 1955 వేసవి సెలవుల్లో ఒక మరుపురాని సంఘటన జరిగింది. అతను వేసవి సెలవుల్లో వాళ్ళ బాబాయిగారి ఇంటికి నూజివీడు వెళ్ళాడు. వారింట్లో సాయి బాబా పటం లేదు. సాయిరాం పటం కొని వాళ్ళ బాబాయి ఇంట్లో ప్రతి గురువారం పూజ చేయసాగాడు. అతను అక్కడున్నప్పుడే సెకండు ఫారం పాసై థర్డ్ ఫారంలోకి వచ్చాడు. అది సాయి మహిమే అని అతను చెప్పాడు. ఒక రోజున టెలిగ్రాం వస్తే తండ్రి దగ్గరకు వెళ్ళాడు. తండ్రికి సుస్తీగా ఉన్నది. ఆయన సాయి పూజ కూడా సరిగ్గా చేయలేకపోతున్నారు. అందుకని కుమారుని పిలిపించి పూజలు చేయిస్తున్నాడు. ఒకరోజు తండ్రి గారు సాయిరాంకు ఇలా చెప్పారు. ఒక రాత్రి నలుగురు యమకింకరులు వచ్చారు నన్ను తీసుకుపోవటానికి వారం సమయం కోరాను. ఎందుకంటే మా సాయిరాం ఇక్కడ లేడు. అతన్ని పిలిపిస్తాను. వాడు సాయి పూజ చేస్తుంటే అది చూసి నేను తృప్తిగా కన్నుమూస్తాను అని. యమకింకరులు అంగీకరించారు. సాయిరాం తండ్రి నా జీవితాన్ని చాలిస్తాను. నేను తీసుకున్న గడువు అయిపోయింది అని ఆ తెల్లవారే సాయిలో ఐక్యమయ్యారు. అప్పటి నుండి సాయిరాంకి బాబాపై భక్తి అపరిమితమైంది. సాయి తన భక్తులకు ఎన్నటికి అన్యాయం చేయడు. తండ్రి సాయి భక్తికి కుమారుడు సాయిరాం వారసుడయ్యాడు! అదే సాయి వారసత్వం!! కొత్త వారసత్వం !!!

**- యం.పి.సాయినాథ్**





ఆధ్యాత్మికం

empty file:Layout 1 1/1/02 6:02 AM Page 1



# 'కంగువ' డబ్బింగ్ స్టార్ట్ చేసిన సూర్య

నేషనల్ అవార్డు విన్నర్, స్టార్ హీరో సూర్య నటిస్తున్న తాజా చిత్రం కంగువ.. ఈసినిమాను భారీ నిర్మాణ విలువలతో ప్రముఖ నిర్మాణ సంస్థలు స్టూడియో గ్రీన్, యూవీ క్రియేషన్స్ నిర్మిస్తున్నాయి. పీరియాడిక్ యాక్షన్ ఫిల్మ్‌గా దర్శకుడు శివ రూపొందిస్తున్నారు.. దిశాపటానీ హీరోయిన్‌గా నటిస్తోంది.. కంగువలో బాబీడియోల్ కీరోల్ ప్లే చేస్తున్నారు.తాజాగా కంగువ సినిమాకు సంబంధించిన డబ్బింగ్ పనులు స్టార్ట్ చేశారు హీరో సూర్య. డబ్బింగ్ పనులు జరుగు



తున్న అద్నాన్ ఆర్ట్స్ స్టూడియోస్‌లో హీరో సూర్యతో డైరెక్టర్ శివ, ఇతర టెక్నీషియన్స్‌ఫొటో షేర్ చేశారు. పాన్ వరల్‌నడ మూవీగా మొత్తం 10 భాషల్లో తెరకెక్కుతున్న కంగువలో వరల్డ్ క్లాస్ మేకింగ్, సూర్య పెర్ఫామెన్స్ హైలెట్ కానుది.. హీరో సూర్య కెరీర్‌లో హైబడ్జెట్ మూవీగా రూపొందుతున్న కంగువ ఇండియన్ సిల్వర్‌స్క్రీన్‌పై ఒక స్పెషల్ ఫిల్మ్ కాబోతోంది.. త్వరలోనే ఈసినిమా థియేట్రికల్ రిలీజ్ డేట్‌ను ప్రకటించనున్నారు. త్రీడీలోనూ కంగువ ప్రేక్షకుల ముందుకు రానుంది.

# 'హలో బేబీ' పోస్టర్ లాంచ్



ఎస్ కెఎల్ఎం పిక్చర్స్ నిర్మాణంలో హీరోయిన్ కావ్య కీర్తి ప్రధాన పాత్రలో హలో బేబీ చిత్రాన్ని నిర్మించారు.. నిర్మాత కాండ్రేగుల ఆదినారాయణ, ఈచిత్రం పోస్టర్‌ను దర్శకుల సంఘం అధ్యక్షుడు వీరశంకర్ విడుదల చేశారు. భారతదేశ చరిత్రలోనే తొలి హాకింగ్ విత్ సోలో క్యారెక్టర్‌తో నిర్మించబడ్డ చిత్రమిది.. అతి త్వరలో రిలీజ్ కాబోతున్న ఈచిత్రం పోస్టర్ చూడ్డానికి హాలీవుడ్ స్టైల్‌లో ఉందని కొత్త స్థానాన్ని ఎపుడూ కూడ పేక్షకులు ఆదరిస్తారని మంచి ఫ్యాషన్ ప్రొడ్యూసర్ అయిన ఆదినారాయణకు వీరశంకర్ శుభాకాంక్షలు తెలిపారు.. నిర్మాత ఆదినారాయణ మాట్లా డుతూ, ఇది చాలా డిఫరెంట్‌మూవీ అన్నారు. ఈమూవీ చేసేటపుడు కచ్చితంగా హిట్ అవుతుందని నమ్మకంతోచేశామన్నారు.. ఒక అమ్మాయి మొబైల్ హ్యాక్ చేస్తే, ఏం జరగబోతుంది, ఏం జరిగింది? అనే కథతో సినిమాను అద్భుతంగా తీశామని అన్నారు. అతి త్వరలో సినిమాను విడుదలచేస్తామని తెలిపారు.

# 'కింగ్-జాకీ-క్వీన్'

'దసరా' మూవీలో దీక్షిత్ శెట్టి తన నటనతో ఆకట్టుకున్నారు. నటుడు శివ ఓదెల, దీక్షిత్‌శెట్టి ,యుక్తి తరేజా కాంబోలో ఎస్ఎల్‌వి సినిమాస్ బ్యానర్‌పై ఓ సినిమా రాబోతోంది.. ఈ ప్రాజెక్టు ఈ ప్రతిష్టాత్మక బ్యానర్‌లో 8వ చిత్రంగా తెరకెక్కుతోంది.. కెకె ఈచిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రాన్ని సుధాకర్ చెరకూరి, 90ల నాటి ఒక ప్రత్యేకమైన కథాంశంతో పీరియా



డికల్ క్రైమ్ డ్రామాగా నిర్మిస్తున్నారు. మేకర్స్ ఇటీవల కాన్సెప్ట్ గ్లింప్స్‌తో ప్రాజెక్టును ప్రకటించిన సంగతి తెలిసిందే. తాజాగా పూజా కార్యక్రమాలు కూడ పూర్తిచేశారు. ఈకార్యక్రమంలో దసరా ఫేమ్ శ్రీకాంత్ ఓదెల ప్రారంభ సన్నివేశానికి క్లాప్ ఇచ్చారు. కాగా బుధవారం ఈచిత్రానికి సంబంధించిన టైటిల్‌ను ప్రకటించారు.. ఈచిత్రంలో కింగ్‌గా దీక్షిత్‌శెట్టి, జాకీగా శశి ఓదెల, క్వీన్‌గా యుక్తి తరేజా కన్పించబోతున్నారు.. అందుకే ఈచిత్రానికి కింగ్-జాకీ-క్వీన్ అనే టైటిల్‌ను ఫిక్స్ చేసినట్టు తెలిపారు. టైటిల్ పోస్టర్ ఆకట్టుకుంది. త్వరలో రెగ్యులర్ షూటింగ్ ప్రారంభంకానుందని మేకర్స్ తెలిపారు.

# '14 డేస్ లవ్' రిలీజ్ డేట్

సుప్రియ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై హరిబాబు దాసరి నిర్మాతగా అఖిల్ అండ్ నిఖిల్ సమర్పణలో నాగరాజు బోడెం దర్శకత్వంలో నిరినమంచిన యూత్‌ఫుల్ అండ్ కుటుంబ కథా



చిత్రం 14డేస్ లవ్.. అత్యధిక థియేటర్లలో విడుదల అవుతున్న ఈచిత్రంలో మనోజ్ పుట్టూర్, చాందిని భాగవని హీరోహీరోయిన్లుగా నటించారు. రాజా రవీంద్ర, సనా సుమార్ కీలక పాత్రలు పోషించగా, అంజలి ఐడ్రీమ్ రాజా శ్రీధర్ తదితరులు నటించారు.. కుటుంబ విలువలను కాపాడే యత్నంలో ఆ ఇంటి వారసులు ఎదుర్కొన్న సమస్యలు ఏంటి వారి మధ్య చిగురించిన ప్రేమకు ఎలాంటి ముగింపు దొరికింది అన్న కోణంలో దర్శకుడు నాగరాజు బోడెం అత్యంత ఆసక్తికరంగా ఈచిత్రాన్ని తెరకెక్కించారు. సంప్రదాయ విలువలున్న ఈచిత్రం అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకుని ఫిబ్రవరి 23న విడుదల అవుతుంది.

vaartha.com

# 'దాదా సాహెబ్ ఫాల్కే ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్-2024' అవార్డుల ప్రదానం

ప్రతిష్టాత్మక 'దాదా సాహెబ్ ఫాల్కే ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్-2024' అవార్డుల వేడుక వైభవంగా జరిగింది.. తాజాగా ముంబాయిలో జరిగిన ఈ వేడుకలో చలనచిత్ర రంగానికి చెందిన ప్రముఖులు సందడి చేశారు.. కాగా, 2023లో విడుదలై బాక్సాఫీసు వద్ద ఘన విజయం సాధించిన 'యానిమల్'




చిత్రానికి దర్శకత్వం వహించిన సందీప్ వంగా ఉత్తమ దర్శకుడిగా ఎంపికయ్యారు. కాగా అట్లీ దర్శకుడిగా రూపొందిన 'జవాన్' మూవీ రికార్డు స్థాయిలో వసూళ్లు రాబట్టిన సంగతి తెలిసిందే. ఇందులో హీరోగా నటించిన షారూక్‌ఖాన్ ఉత్తమ నటుడుగా, స్టార్ బ్యూటీ నయనతార ఉత్తమ నటిగా ఎంపికయ్యారు..

**విజేతల వివరాలు ఇలా ఉన్నాయి:**

ఉత్తమ నటుడు (విలన్ పాత్ర)-బాబీ దేవోల్ (యానిమల్)
క్రిటిక్స్ ఉత్తమ నటుడు: విక్కీ కౌశల్ (సామ్ బహదూర్)
ఉత్తమ గీత రచయిత: జావేద్ అక్తర్ (నిక్లే ది కభి హమ్ ఘర్‌సే దున్కీ)
ఉత్తమ సంగీత దర్శకుడు: అనిరుధ్ రవిచందర్
ఉత్తమ ప్లేబ్యాక్ సింగర్ (పురుషుడు): వరుణ్‌జైన్
ఉత్తమ ప్లేబ్యాక్ సింగర్ (మహిళ): శిల్పారావు
ఉత్తమ ఔట్ స్టాండింగ్ కంట్రిబ్యూషన్ ఇన్ మ్యూజిక్ ఇండస్ట్రీ: యేసుదాసు







ఉత్తమ ఔట్ స్టాండింగ్ కంట్రిబ్యూషన్ ఇన్ ఫిల్మ్ ఇండస్ట్రీ: మౌషమీ చటర్జీ ఎంపికయ్యారు.

**టీవీ విభాగంలో :**

టెలివిజన్ సిరీస్ ఆఫ్‌ది ఇయర్ -ఘుమ్ హై కిసీకే ప్యార్ మెయిన్
ఉత్తమ నటుడు: నెయిల్ భట్ (ఘుమ్ హై కిసీకే ప్యార్ మెయిన్)
ఉత్తమ నటి: రూపాలీ గంగూలీ (అనుపమ)

**వెబ్‌సిరీస్‌లో:**

క్రిటిక్స్ ఉత్తమ నటి: కరిష్మా తన్నా (స్కూప్) ఎంపికయ్యారు.

# వరుణ్‌తేజ్ అతిథిగా 'మస్తు షేడ్స్ ఉన్నాయ్‌రా' ప్రీరిలీజ్

మంచి కెమెరామెన్‌గా పాపులారిటీ సంపాదించుకుని, తనకంటూ ఓ మార్క్‌ను క్రియేట్ చేసుకున్న నటుడు అభినవ్ గోమఠం.. తాజాగా మస్తు షేడ్స్ ఉన్నాయ్‌రా.. టైటిల్‌తో ఆయన హీరోగా ఓ చిత్రం రాబోతోంది.. వైశాలి రాజ్ హీరోయిన్.. కాసుల క్రియేటివ్ వర్క్స్ పతాకంపై తిరుపతిరావు ఇండ్ల దర్శకత్వంలో భవాని కాసుల. ఆరెమ్ రెడ్డి, ప్రశాంత్.వి ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఫిబ్రవరి 23న ఈచిత్రం విడుదల కానుంది. ఈనేపథ్యంలో ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ప్రముఖ హీరో వరుణ్‌తేజ్ హాజరయ్యారు. అనంతరం




బిగ్ టికెట్‌ను ఆయనవిడుదల చేశారు. వరుణ్‌తేజ్ మాట్లాడుతూ, అభినవ్ తొలిసారిగా లీడ్‌రోల్ చేస్తున్నారని అన్నారు. విభిన్న పాత్రల ద్వారా ప్రేక్షకుల మనసు గెలుచుకున్నారని అన్నారు. ఈచిత్రంతో అభినవ్‌కు మంచి సక్సెస్‌రావాలని కోరుకుంటున్నానని తెలిపారు. కంటెంట్‌న నమ్మి చేసిన సినిమాగా అన్పిస్తోందన్నారు. టీం అంతా కాన్ఫిడెంట్‌గా ఉందన్నారు. అభినవ్ మాట్లాడుతూ, వరుణ్‌తేజ్ అంటేఎంతో ఇష్టమన్నారు. టీం అంతా కష్టపడ్డామన్నారు.. ఈసినిమా నా కెరీర్‌లోఎంతో స్పెషల్ అన్నారు. అందరి ఆదరణతో ఈచిత్రం విజయంసాధిస్తుందనే నమ్మకం ఉందన్నారు. దర్శకుడు తిరుపతిరావు, నిర్మాతల్లో ఒకరైన భవాని కాసుల, నిరానమతలు ఆరేమ్‌రెడ్డి, ప్రశాంత్,తోపాటు ఆలీరైజా, రాధామోహన్, కార్తికేయ, మెహిన్, సంజీవ్, లావణ్య, సిద్ధార్థ్ స్వయంభూ తదితరులు పాల్గొన్నారు.

# ఛాలెంజ్‌గా తీసుకుని చేశా: దీపక్ సరోజ్

టాలీవుడ్‌లోని దాదాపు అందరు స్టార్‌హీరోలతో పనిచేసిన పాపులర్ చైల్డ్ ఆర్టిస్టు, యంగ్ హీరో దీపక్ సరోజ్.. ఇపుడు సిద్ధార్థ్‌రాయ్ మూవీతో హీరోగా ఎంట్రీ ఇస్తున్నారు.. యశస్వీ ఈచిత్రానికి దర్శకుడు.. శ్రీరాధా దామోదర్ స్టూడియోస్, విహాన్ అండ్ విహిన్ క్రియేషన్స్ పతాకాలపై ప్రొడక్షన్ నెంబర్1గా జయ అడపాక, ప్రదీప్ పూడి, సుధాకర్ బోయిన సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈనెల 23న ఈచిత్రం రాబోతోంది. ఈసందర్భంగా హీరో దీపక్ సరోజ్ మీడియాతో మాట్లాడారు. ఆయన మాటల్లోనే.. బాలనటుడిగా చాలా సినిమాలు చేశాను.. 2016వరకూ యాక్టివ్‌గా చేస్తూనే ఉన్నాను. ఎంబిఏ చేసిన తర్వాత ఫ్యామిలీ బిజినెస్‌లోకి వచ్చాను. ఈసమయంలో దర్శకుడు యశస్వీగారు సంప్రదించారు. కథ విన్నాక షాకయ్యాను. అసలు అలాంటి పాత్ర చేయగలనా? అనుకున్నా... యశస్వీ గారు నన్ను బలంగా నమ్మారు.. అలా సిద్ధార్థ్ రాయ్ మొదలైంది.. ఇందులో పాత్ర చాలా లాజికల్‌గా ఉంటుంది.. మొదట్లో ఎంత కంట్రోల్‌గా ఉంటాడో తర్వాత అత అన్‌కంట్రోల్ అయిపోతాడు.. అలా జ్ఞానోదయం వచ్చినట్టే వచ్చి మళ్లీ పోయింది (నవ్వుతూ)... ఇది ప్లెయిన్ క్యారెక్టర్ కాదు.. దీనికోసం చాలా ప్రిపేర్ అయ్యాను. అనుకున్నట్టు వస్తుందా? రాదా? అనే విషయంలో ఒత్తిడి కూడ ఉండేది. దర్శకుడు చాలా అద్భుతంగా స్క్రీన్‌ప్లే చేశారు. సినిమా విడుదలైన తర్వాత దీని గురించి ఆయన ఇంకా వివరంగా చెబుతారు.. సామాజిక బాధ్యతతోనే ఈ క్యారెక్టర్‌ను డీల్ చేశాం... తను అలా మారటానికి , ప్రవర్తించటానికి మూలం ఎక్కడ మొదలైంది.. అది ఎలా రూపాంతరం చెందిందనేది చూపించబతున్నాం.. ఇది రెగ్యులర్ స్టోరీ, హోమ్లీ క్యారెక్టర్ కాదు.. దర్శకుడు చాలా కష్టపడ్డారు.. ఆయన చాలా కాన్ఫిడెంట్, గొప్ప కన్విక్షన్‌తో సినిమాను తీశారు.. మంచి వ్యక్తిత్వం ఉన్న మనిషి . మా జర్నీ వండర్‌ఫుల్‌గా ఉంది.. రెండు కొత్త సినిమాలు చేయబోతున్నా, మార్చి,. జూన్‌లో మొదలవు తాయి.. ఇవి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్లు.



## వేదిక పుట్టినరోజు సందర్భంగా

# 'ఫియర్' పోస్టర్

కాంచన 3, రూలర్ సినిమా లతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరైన టాలెంటెడ్ హీరోయిన్ వేదిక. ఆమె లీడ్‌రోల్‌లో నటి స్తున్న సస్పెన్స్ థ్రిల్లర్ మూవీ ఫియర్. ఈసినిమాను దత్తాత్రేయ మీడియా బ్యానర్ పై ప్రొడ్యూసర్ ఏఆర్ అభి నిర్మిస్తున్నారు.. సుజాతరెడ్డి, సామ సురేందర్ రెడ్డి కోప్రొడ్యూసర్లుగా వ్యవహరిస్తున్నారు. దర్శకురాలు హరిత గోగినేని ఫియర్ మూవీని రూపొందిస్తున్నారు. అరవింద్ కృష్ణ ఓ స్పెషల్ రోల్‌లో నటిస్తున్నారు. తాజాగా బుధవారం హీరోయిన్ వేదిక బర్త్‌డే సందర్భం గా ఆమెకు శుభాకాంక్షలు చెబుతూ, ఫియర్ టీం ఓ స్పెషల్ పోస్టర్‌ను రిలీజ్ చేసింది.. ఇందులో వేదిక బ్యూటిఫుల్ మేకోవర్‌లో ఆకట్టుకుంది. ఈచిత్రంలో ఆమె క్యారెక్టర్ కొత్తగా ఉంటుందని తెలుస్తోంది.. ఆమె కెరీర్‌లో ఇదొక స్పెషల్ మూవీ అవుతుందని యూనిట్ పేర్కొంది.. షూటింగ్ పూర్తిచేసుకుంది.. త్వరలోనే ఈసినిమా రిలీజ్ డేట్‌ను ప్రకటించనున్నారు.



# 'రోటీ కపడా రొమాన్స్' రిలీజ్ డేట్

ప్రముఖ నిర్మాత, లక్కీమీడియా అధినేత బెక్కెం వేణుగోపాల్, సృజన్ కుమార్ బొజ్జంతో కలిసినిర్మించిన చిత్రం రోటీ కపడా రొమాన్స్. హర్ష నర్రా, సందీప్ సరోజ్, తరుణ్, సుప్రజ్ రంగా,సోనూ ఠాకూర్,సువ్వేక్ష, మేఘలేఖ ఖుష్బూచౌదరి హీరోహీరోయిన్లుగా నటిస్తున్నారు.. విక్రమ్ రెడ్డి దర్శకుడు. ఇటీవల టీజర్‌కు మంచి స్పందన వచ్చింది. లిరికల్ వీడియోకు మంచి స్పందన వచ్చింది.. తజాగా ఈచిత్రం విడుదల తేదీని మేకర్స్ ప్రకటించారు.. మార్చి 22న ఈచిత్రం



ప్రపంచ వ్యాప్తంగా విడుదల అవుతుందని తెలిపారు. దర్శకుడు మాట్లాడుతూ, నలుగురు స్నేహితుల కథ అన్నారు. వారి స్నేహం, ప్రేమ,వారి లైఫ్ జర్నీ ఈచిత్రంలో చూపిస్తున్నామని తెలిపారు. నిర్మాత ఎక్కడా రాజీపడకుండా ఈచిత్రాన్ని నిర్మించినట్టు తెలిపారు. తప్పకుండా ఈచిత్రం యూత్‌కు మంచి ఫీస్ట్‌లా ఉంటుందన్నారు.

## ఉపాధికి అర్హులైన వారందరికీ పని కల్పించాల్సిందే : ఏపీడీ శ్రీహరిరావు



వీరఘట్టం, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

ఉపాధి పథకంలో అర్హులైన వారందరికీ తప్పనిసరిగా పని కల్పించి తీరాల్సిందేనని ఉపాధిహామీ పథకం ఏపిడి శ్రీహరిరావు అన్నారు. బుధవారం ఎన్ఆర్ఈజీఎస్ కార్యాలయంలో సిబ్బందితో జరిపిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. జాబ్‌కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా పని ఉండాలని ఆయన అన్నారు. అలాగే పనులు జరిపే చోట తాగునీటి సదుపాయం, టెంట్లు వంటి సదుపాయాలను కల్పించాలన్నారు. ప్రజలకు ఉపయోగపడే పనులనే గుర్తించాలని, అటువంటి వాటికే ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన అన్నారు. ఈ ఏడాది ఎన్ని పనులు గుర్తించారు. వీటి వల్ల గ్రామాలకు ఉపయోగకరంగా ఉంటుందా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సాల్మన్‌రాజు, ఏపీఓ జి.సత్యమనాయుడుతో పాటు ఈసీలు, టీఏలు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## చెట్టుకొమ్మలు విరిగి పడటంతో ఇబ్బందులు పడుతున్న ప్రయాణీకులు

ఆముదాలవలస, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త



మండలంలోని కామిరెడ్డిపేట జంక్షన్ వద్ద ఎన్నో సంవత్సరాల నుంచి మర్రిచెట్టు ఉండడంతో చెట్టు నుంచి కొమ్మలు విరిగిపడి రోడ్లుపై ప్రయాణిస్తున్న వారిపై పడుతున్నాయని పరిసర ప్రాంత ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత రెండు రోజుల నుంచి మర్రిచెట్టు నుంచి కొమ్మలు విరిగిపడి పడటంతో ప్రజలు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. చెట్టుకొమ్మలు మంగళ, బుధవారంలో కొమ్మలు విరిగి పడటంతో ప్రయాణీకులు చాలా ఇబ్బంది పడ్డారు. రాత్రిపూట ప్రయాణించేటప్పుడు ఎవరి మీద పడుతుందోనన్న భయంతో ఆ రోడ్డు గుండా ప్రయాణాలు చేయడం మానేస్తున్నారని గ్రామస్తులు తెలిపారు. ఇప్పటికైనా మండల అధికారులు స్పందించి ఆ చెట్టు కొమ్మలను తొలగించి ప్రయాణీకులకు అసౌకర్యం లేకుండా చూడాలని గాజుల కొల్లివలస, కామిరెడ్డిపేట, చిట్టవలస ప్రజలు కోరుతున్నారు.

## వైకాపా నుంచి టీడీపీలోకి 60 కుటుంబాలు చేరిక

వీరఘట్టం, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త



సీతంపేట మండలం గుజ్జి గ్రామానికి చెందిన 60 కుటుంబాలు వారు బుధవారం మండలంలోని ఎం.రాజపురం గ్రామంలో పాలకొండ టీడీపీ ఇన్‌చార్జ్ నిమ్మక జయకృష్ణ ఆధ్వర్యంలో వారంతా వైఎస్సార్ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. వైఎస్సార్ సీపీ పార్టీకి చెందిన 60 కుటుంబాల ప్రతినిధులు బిడ్డిక ప్రసాద్, బిడ్డిక శ్రీకాంత్, కూరంగి రాజు, పాలక ఆదయ్య, కూరంగి వల్లభరావు, బిడ్డిక సంగమేష్, గంట పవన్, కొండగొర్రి సంతోష్, మండంగి సురేష్ 60 కుటుంబ సభ్యులకు నిమ్మక జయకృష్ణ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారంతా మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి, అభ్యర్థి విజయాలకు తామంతా అహర్నిశలు కృషి చేస్తామని అన్నారు.

## వలంటీర్ల సేవలకు కృతజ్ఞతలు : ఎమ్మెల్యే కళావతి

వీరఘట్టం, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త



ఒక్క రూపాయి అవినీతి లేకుండా సంక్షేమ పథకాలను అర్హత ఉన్న లబ్ధిదారులకు అందించి ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచేలా సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాలన అందించారని ఎమ్మెల్యే కళావతి అన్నారు. బుధవారం వీరఘట్టం మండలంలో మండల ప్రజాపరిషత్ కార్యాలయ ప్రాంగణంలో ఉత్తమ సేవలు అందించిన వలంటీర్లకు ప్రభుత్వం అందించే సేవావజ్ర, సేవారత్న, సేవామిత్రలను ఎమ్మెల్యే కళావతి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి గ్రామంలో సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వైఎస్సార్ విలేజ్‌క్లీనిక్‌ను ఏర్పాటు చేసి గ్రామాలకే పాలన తీసుకు వచ్చారన్నారు. సంక్షేమ ఫలాలు అర్హులకు అందించడంలో ఎమ్మెల్యే కంటే వలంటీర్లు కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. గతంలో చంద్రబాబు జన్మభూమి కమిటీ సభ్యుల పేరిట లంచాలు తీసుకుని సంక్షేమ పథకాలు అందించడం చూశామని అన్నారు. నేడు అర్హత ఉంటే చాలు పార్టీలు, కులాలు చూడకుండా సంక్షేమ పథకాలు అందుతున్నాయని అన్నారు. వలంటీర్లు ప్రతి ఇంటికి ఇచ్చే సంక్షేమ పథకాలను వివరించాలన్నారు. చంద్రబాబు వస్తే సంక్షేమ పథకాలు రద్దు చేస్తామని టీడీపీ వారే అంటున్నారని తెలిపారు. పథకాలు కావాలన్న అభివృద్ధి జరగాలన్న సీఎంగా వైఎస్ జగన్‌ను గెలిపించుకోవడం మన బాధ్యత అని పేర్కొన్నారు. వీరఘట్టం మండల పరిధిలోని పలు గ్రామాల వలంటీర్లకు ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వీరఘట్టం మండల ఎంపీపీ దమలపాటి వెంకటరామనాయుడు, జెడ్పీటీసీ జంపుకన్నతల్లి, ఎంపీడీఓ సాల్మన్‌రాజు, వైకాపా నాయకులు కర్రి.గోవిందరావు, కర్రి లీలాప్రసాదరావు, వైస్ ఎంపీపీలు పర్రి విజయలక్ష్మి, వి.భార్గవ్, మండల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, వలంటీర్లు, అధికారు లు పాల్గొన్నారు.

## పరిపాలనలో వైసీపీ ప్రభుత్వం పూర్తిగా విఫలం

### నియోజకవర్గ కన్వీనర్ పేడాడ సూరపునాయుడు

ఆమదాలవలస, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త



భారతీయ జనతాపార్టీ వైసీపీ ప్రభుత్వం అరాచకాలు అవినీతిపై చేపట్టిన ప్రజాపోరులో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా అధ్యక్షుడు బిర్లంగి ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని, ప్రజలకు ఇచ్చిన కనీస హామీలు కూడా తీర్చలేదని రాబోయే ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని పేర్కొన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ మండల అధ్యక్షులు చింతాడ అప్పారావు, వేల్పుల గోవిందరావు, పిల్లా జగన్, సాదు స్వాతి, లోలుగు సింహాచలంలతో పాటు నాయకులు సాధు కిరణ్ శ్రీనివాస్ గుంటి రాము, నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వలంటీర్ సేవలు అభినందనీయం : స్పీకర్ తమ్మినేని సీతారాం

బూర్జ, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పని చేస్తున్న వలంటీర్ల సేవలు అభినందనీయమని రాష్ట్ర శాసనసభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఉత్తమ సేవలందించిన గ్రామ, సచివాలయ వాలంటీర్ల సత్కార సభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా ఆ మండల పరిధిలో పని చేస్తున్న వలంటీర్లకు సేవారత్నం, సేవావజ్ర, సేవామిత్ర పురస్కారాలతో సన్మానించారు. ఈ సందర్భంగా స్పీకర్ తమ్మినేని మాట్లాడుతూ ప్రభుత్వానికి జవసత్వాలు, ఊపిరి వలంటీర్లని పేర్కొన్నారు. ప్రజలకు అత్యుత్తమ సేవలందించిన వాలంటీర్లకు సేవావజ్ర, సేవరత్న, సేవామిత్ర పురస్కారాలు అందజేస్తుండడం సంతోషంగా ఉందన్నారు. మహాత్మాగాంధీ కలలుగన్న గ్రామస్వరాజ్యం కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. అర్హులైన ప్రతి లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలను అందిస్తున్న వాలంటీర్లను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కర్నేన దీప, జెడ్పీటీసీ బెజ్జిపురపు రామారావు, రాష్ట్ర టిడ్కో డైరెక్టర్, మండల పార్టీ అధ్యక్షులు ఖండాపు గోవిందరావు, వైస్ ఎంపీపీలు కరణం కృష్ణమనాయుడు, బుడుమూరు సూర్యారావు, పిఏసిఎస్ అధ్యక్షులు బగాది నారాయణమూర్తి, మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు, మండల సచివాలయాల కోఆర్డినేటర్ గుమ్మడి రాంబాబు, స్థానిక సర్పంచ్ వేగు అనురాధ, మండల వైఎస్సార్ పార్టీ కార్యదర్శి ఐ.వెంకటరావు, తదితర వైఎస్సార్ పార్టీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు, సచివాలయం సిబ్బంది, అధికారులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

## జగన్నాథస్వామి ఆలయానికి రూ.10వేలు విరాళం

సంతబొమ్మాళి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త



మండల కేంద్రం సంతబొమ్మాళిలో శ్రీజగన్నాథస్వామి ఆలయం వైసీపీ నాయకుడు వాదాల దుర్గారావు దంపతులు 10వేల రూపాయలు విరాళం అందించారు. నూతనంగా నిర్మించిన స్వామి వారి ఆలయం పునఃప్రతిష్ట కార్యక్రమం జరుగుతున్న నేపథ్యంలో బుధవారం ఆలయ కమిటీ సభ్యులకు విరాళం అందిచారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## వాలంటీర్ వ్యవస్థ దేశానికే ఒక గర్వకారణం : డాక్టర్ తలే రాజేష్



రాజాం, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

రాజాం మున్సిపాలిటీ పరిధిలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన 212 మంది వాలంటీర్లకు మీకు వందనం పేరుతోసేవా మిత్ర, సేవారత్న, సేవా వజ్ర పురస్కారాలు ప్రధానోత్సవం చేశారు. ఈ ప్రధానోత్సవంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న బెల్లాన చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా వాలంటీర్లు చిత్తశుద్ధితో విదులు నిర్వహిస్తున్నారు. సంక్షేమ పథకాలు అర్హుల ఇంటి ముంగిటకే చేరవేస్తున్నారు. ప్రతినెల ఒకటో తారీఖున సామాజిక పింఛన్లు లబ్ధిదారులకు అందిస్తున్నారు. అనంతరం రాజేష్ మాట్లాడుతూ సుపరిపాలన అంటే నేరుగా ప్రజలకు సేవ చేయడమేనని గుర్తించి అవినీతికి తావు లేని వలంటీర్ వ్యవస్థను జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టారని తెలిపారు. వలంటీర్లను చూసి రాష్ట్రం గర్విస్తుందని, ఈ వ్యవస్థకు ఇతర రాష్ట్రాల నుంచి సైతం ప్రశంసలు వస్తున్నాయని, రాబోయే రోజుల్లో దేశవ్యాప్తంగా అమలు చేయడం తథ్యమని స్పష్టం చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను పార్టీలకు అతీతంగా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరేలా ఈ వ్యవస్థ పని చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజాం పట్టణ వైసీపీ కన్వీనర్ పాలవలస శ్రీనివాసరావు, పట్టణ వైఎస్సార్ నాయకులు ప్రజాప్రతినిధులు, మున్సిపల్ కమిషనర్ రామప్పలనాయుడు, మున్సిపాలిటీ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.



## విశ్వకర్మ రిజిస్ట్రేషన్‌పై అవగాహన సమావేశం



సంతకవిటి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ ఎస్.రామకృష్ణ బుధవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో విశ్వకర్మ రిజిస్ట్రేషన్‌లకు సంబంధించి కుల వృత్తులను ప్రోత్సహించుటకు ప్రజలలో అవగాహన పెంపొందించి రిజిస్ట్రేషన్‌లు పెంచాలని, ఈ-సర్వీసులు, ఆధార్ అప్‌డేట్స్ సచివాలయంలో ఎక్కువగా చేయాలని, ఆరోగ్యశ్రీకార్డులు, పిఎంజెఎవై హెల్త్ కార్డులు, ఇకెవైసి వేగవంతం చేయాలని తెలిపారు.

## గుండెపోటుతో పంచాయతీ కార్యదర్శి మృతి

సంతబొమ్మాళి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

సంతబొమ్మాళి మండలం వడ్డితాండ్ర గ్రామపంచాయతీ సచివాలయ కార్యదర్శి గజిని తులసి (37) బుధవారం ఉదయం గుండెపోటుతో మృతి చెందారు. కార్యదర్శి తులసి మృతిపట్ల మండల పంచాయతీ కార్యదర్శులు తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు. అలాగే సంతబొమ్మాళి ఎంపీడీఓ, వడ్డితాండ్ర, కోటపాడు సర్పంచ్‌లు, సచివాలయ సిబ్బంది సంతాపాన్ని వ్యక్తం చేశారు.

## ఆంధ్రా-ఒరిస్సా అంతరాష్ట్రష చెక్‌పోస్టును పరిశీలించిన కలెక్టర్

పాతపట్నం, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త





పాతపట్నం ఆంధ్రా-ఒరిస్సా అంతరాష్ట్ర చెక్‌పోస్టు పాతపట్నం-పర్లాఖిమిడి మధ్య ఉన్న చెక్‌పోస్టును జిల్లా కలెక్టర్ మనజీర్‌జిలాని సామూన్ ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతరం చెక్‌పోస్టు వద్ద తనిఖీలు నిర్వహించాలని, ప్రతి ఒక్క వెహికల్‌ని క్షుణ్ణంగా పరిశీలించి విడిచి పెట్టాలని తెలిపారు. ఒరిస్సా నుంచి నాటుసారా, మద్యం, ఖైనీ, గుట్కా, గంజాయి వంటి వాటిని అరికట్టాలని ఈ ఎన్నికల సమయంలో వెహికల్స్‌లో డబ్బులు తరలించే పరిస్థితులు ఉంటాయి. కాబట్టి ప్రతి వెహికల్‌ని క్షుణ్ణంగా పరిశీలించి విడిచి పెట్టాలని తెలిపారు. అలాగే ఎవరైనా ఈ నేరాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు కలెక్టర్ ఆదేశించారు.

## పాడి పశువుల పెంపకంలో యాజమాన్య పద్ధతులు తప్పనిసరి

### పశుసంవర్ధక శాఖ జిల్లా సంచాలకులు డాక్టర్ కిషోర్



పాతపట్నం, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

పాడి పశువుల పెంపకంలో నూతనంగా వస్తున్న యాజమాన్య పద్ధతుల్ని ఖచ్చితంగా పాడిరైతులు పాటించాలని పశుసంవర్ధకశాఖ జిల్లా సంయుక్త సంచాలకులు డాక్టర్ కిషోర్ పిలుపునిచ్చారు. వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ మరియు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో రోమదల గ్రామంలో బుధవారం నిర్వహించిన పాడి రైతుల శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడి రైతులు పశువైద్యుల సలహాలు, సూచనలు ఎప్పటికప్పుడు పాటిస్తూ పాల దిగుబడి గణనీయంగా పెంచుకోవాలని సూచించారు. ఏడాదికో దూడ వచ్చే విధంగా ప్రతి పాడి రైతు యాజమాన్య పద్ధతులు పాటించాలని చెప్పారు. గ్రామాల్లో పశువైద్యులు కాలానుగుణంగా వచ్చే వ్యాధులకు వేస్తున్న వ్యాధి నిరోధక టీకాలు పట్ల మరియు పశుసంవర్ధక శాఖ పథకాల పట్ల ఖచ్చితంగా అవగాహన కలిగి ఉండాలని కోరారు. టెక్కలి డిజన్ ఉపసంచాలకులు డాక్టర్ వి.జయరాజు మాట్లాడుతూ వివిధ సీజన్‌లలో వేస్తున్న నవ్యాధి నిరోధక టీకాలు మరియు పశుసంవర్ధక శాఖ పథకాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్ష వహించిన సర్పంచ్ మిర్యాబిల్లి అప్పలనాయుడు మాట్లాడుతూ రోమదల గ్రామానికి సచివాలయ పశు వైద్య సహాయకుడిని నియమించాలని జేడీని కోరారు. ఈ శిక్షణ కార్యక్రమంలో కోటబొమ్మాళి సహాయ సంచాలకులు డాక్టర్ మంద లోకనాథం, కొరసవాడ పశువైద్యాధికారి డాక్టర్ పారశెల్లి అనిల్ పశువుల యాజమాన్యం గురించి రైతులకు వివరించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో పాతపట్నం సహాయ సంచాలకులు డాక్టర్ మంచు కరుణాకరరావు, జిల్లా వ్యాధి నిర్ధారణ కేంద్రం సహాయ సంచాలకులు డాక్టర్ కిషోర్, స్థానిక ఎంపీటీసీ టి అర్జునరావు, మాజీ సర్పంచ్‌లు, స్థానిక పెద్దలు తిరుపతిరావు, శ్యాంసుందర్, సీది పశువైద్యాధికారిణి డాక్టర్ బొమ్మన శ్రీవాణి, పెదలోగిడి పశువైద్యాధికారిణి డాక్టర్ మౌనిక మరియు పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీజ్ఞానజ్యోతి స్కూల్‌లో ఘనంగా జాతీయ సైన్స్ వారోత్సవాలు



నరసన్నపేట, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

స్థానిక శ్రీజ్ఞానజ్యోతి స్కూల్ యందు బుధవారం నిర్వహించిన జాతీయ సైన్స్ వారోత్సవాల సందర్భంగా నరసన్నపేట మండల విద్యాశాఖాధికారి ఉప్పాడ శాంతారావు చేతుల మీదుగా జాతీయ సైన్స్ వారోత్సవాలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ విద్యార్థుల మేధాసంపత్తిని కొనియాడుతూ భవిష్యత్తులో ఎన్నెన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అప్సా స్టేట్ గౌరవ అధ్యక్షులు మెట్ట జనార్ధనరావు మరియు ఉత్తరాంధ్ర అధ్యక్షులు గణపతిరావు, ఉత్తరాంధ్ర మండల కౌన్సిల్ చైర్మన్ ఎం.రామ్మోహన్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఈ.వేణుగోపాలరావు, నరసన్నపేట నియోజకవర్గ ట్రెజరర్ ఇప్పిలి రవికుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాస్కరరావు, కరస్పాండెంట్ బోర రామారావు, సెక్రటరీ తర్ర సత్యన్నారాయణ, డైరెక్టర్ పాగోటి లోఈ్మ, ఉపాధ్యాయ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## విద్యార్థులు సెల్‌ఫోన్‌కు దూరంగా ఉండాలి : ఎంఈఓ

హిరమండలం, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త



విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలంటే కృషి పట్టుదల ఆత్మవిశ్వాసం ధృడ సంకల్పం చాలా అవసరమని మండల విద్యాశాఖాధికారి కిలారి రాంబాబు అన్నారు. బుధవారం హిరమండలం ప్రాథమికోన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థులు ఫేర్‌వెల్ సెలబ్రేషన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంనకు ఎంఈఓ, కళాశాల ప్రిన్సిపాల్ ముఖ్యఅతిథులుగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎంఈఓ రాంబాబు మాట్లాడుతూ హిరమండలం ప్రభుత్వ ఉన్నత పాఠవాలకుచాలా మంచి పేరు ఉందని గత ఏడాది మండలంకు 12 ట్రిపుల్ ఐటి సీట్లు వస్తే 6 ఈ పాఠశాల విద్యార్థులకే వచ్చాయని, ఈ ఏడాది ట్రిపుల్ ఐటి సీట్లు సాధించిన విద్యార్థులకు మండల విద్యాశాఖ నుంచి ఒక్కో విద్యార్థికి 2వేల రూపాయలు అందజేయనున్నట్లు తెలిపారు. విద్యార్థులు సెల్‌ఫోన్‌కు ఆమడ దూరంలో ఉండాలని కోరారు. హిరమండలం ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ పి.ఈశ్వర సత్యన్నారాయణ పట్నాయక్ మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి భవిష్యత్తు బాగుపడాలంటే చాలా కష్టపడి చదువుకుని ఉన్నత ఉద్యోగాలు సాధించి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు పేరు ప్రఖ్యాతలు తీసుకు రావాలని నేటి బాలలే రేపటి పౌరులని, నీతి, న్యాయం, ధర్మం మానవత్వంను కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం టి.కేశవరావు, హెచ్ఎం వై.గోవిందరావు, ఉపాధ్యాయులు క్రాంతిరాజు, అరుణ, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త 25 Glorious years



## అంగరంగ వైభవంగా సర్పంచ్ శంకర్ జన్మదిన వేడుకలు

నరసన్నపేట, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త



నరసన్నపేట మేజర్ పంచాయతీ సర్పంచ్ బూరెల్లి శంకర్ జన్మదినం సందర్భంగా ఉదయం నుంచి పలువురు అభిమానులు మధ్య అంగరంగ వైభవంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సాయంత్రం స్థానిక పంచాయతీ కార్యాలయంలో కేక్ కటింగ్ చేసిన పట్టణ వార్డు మెంబర్లు కోరాడ చంద్రభూషణగుప్తా, నేతింటి సింహాచలం, ముదాౣ అప్పలనాయుడు, గనగళ్ల వెంకట శ్రీనివాస్, బంకుపల్లి లోకనాధశర్మ, చీపురు నారాయణరావు, సీనియర్ అసిస్టెంట్ మురళి, జూనియర్ అసిస్టెంట్ లోకేష్ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## 'సెంటెన్స్' సంఘటనపై విచారణకు ఆర్‌జేడీ ఆదేశం

### చైల్డ్‌లైన్‌కు నివేదిక ఎవరిస్తారు?

ఆముదాలవలస, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త



సెంటెన్స్‌లో జరిగిన సంఘటనపై విచారణ జరిపించాలని ఆర్జేడీ మణిపాత్రుని జ్యోతికుమారి జిల్లా విద్యాశాఖాధికారికి ఆదేశాలు జారీ చేశారు. ఆర్‌జెడి సాయంత్రం పాఠశాలకు చేరుకున్న సమయంలో పేరెంట్ గాని సంబంధిత ఉపాధ్యాయుడు గాని అక్కడ లేకపోవడంపై నిలదీశారు. గతంలో ఇటువంటి అంశాలు జరిగాయని పత్రికలలో కథనాలు వచ్చాయని, అటువంటప్పుడు ఇతనిపై ఎందుకు చర్యలు తీసుకోలేదని నిలదీశారు. అతని నడవడికపై ఆరా తీశారా? అటువంటప్పుడు ప్రవర్తనలో ఎందుకు అసభ్యంగా వ్యవహరించారు. మీరు తీసుకున్న చర్యలు ఏమిటని అన్నారు. పాఠాలు బాగా చెబితే మంచివారుగా అనుకుంటే ఎలా అని ప్రశ్నించారు. మనసులో ఇటువంటి క్రూరత్వం ఎప్పటి నుంచో ఉన్నట్లు వెల్లడవుతుందని అభిప్రాయపడ్డారు. ఇటువంటి అంశాలను విద్యార్థులు భయపడి చెప్పకపోవచ్చునని పాఠశాల సిబ్బంది మోనటరింగ్ ఉండాలన్నారు. ఆధ్యంతం విచారణకు ఆదేశించి చర్యలు ఏమీ లేకుండా ఉన్నతాధికారులు జాగ్రత్త వహించారు. వేరే పాఠశాలకు అదే వ్యక్తి వెళ్లినప్పుడు ఈ విధంగా వ్యవహరించకుండా ఉండాలంటే బాలల హక్కుల రక్షణ దిశగా క్రమశిక్షణ చర్యలు చేపట్టకపోవడం అనుమానాలకు తావిస్తోంది. ఘటన జరిగిన వెంటనే విచారణ చేపట్టాల్సిన ఉపవిద్యాశాఖ అధికారి ఎందుకు సందర్శించలేదనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఆర్జెడీ, డీఈఓ అంటే అధికారులు పరిశీలించినప్పటికీ డిప్యూటీ ఈఓ ఎందుకు విచారణ చేపట్టలేదన్న అంశం ప్రశ్నార్థకంగా మారింది. కేవలం అక్కడ పని చేసే ఓ గుమస్తా స్థాయి వ్యక్తి ద్వారా సమాచారం సేకరించి చేతులు దులుపుకున్నారంటే అనేక సందేహాలకు తావిస్తుంది. సంబంధిత ఉపాధ్యాయుడు ఇచ్చిన రిజిగ్నేషన్ ఆమోదిస్తే మేనేజ్‌మెంట్ పాఠశాలల్లో ప్రభుత్వ మినహాయింపు కూడా ఆమోదించినట్లేనా అన్న విషయం తేలాల్సి ఉంది. పత్రికల్లో కథనాలు, అధికారుల విచారణతో సంబంధిత వ్యక్తిపై కేసు నమోదుకు యాజమాన్యం ఎందుకు వెనుకంజ వేసింది తెలియాల్సి ఉంది.

## ఆరోగ్యానికే పెద్దపీట

కోటబొమ్మాళి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త



వైసీపీ ప్రభుత్వంలో ఆరోగ్యంతో పాటు విద్య, వ్యవసాయ రంగాలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు టెక్కలి నియోజకవర్గం వైసీపీ ఇన్‌చార్జ్, ఎంఎల్‌సి దువ్వాడ శ్రీనివాస్ శ్రీకాకుళం పార్లమెంట్ నియోజకవర్గం వైసీపీ ఇన్‌చార్జ్ పేరాడ తిలక్‌లు అన్నారు. బుధవారం సాయంకాలం మండలంలోని చిన్నహరిశ్చంద్రపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లీనిక్‌ను వారు ప్రారంభించారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో వారు మాట్లాడుతూ గ్రామాల్లో ఇటువంటి క్లీనిక్‌లు ఏర్పాటు ద్వారా ప్రజలకు ఆరోగ్యపరమైన సమస్యలు వస్తే గ్రామాల్లోనే ఉచితంగా తగు వైద్యం అందుతుందన్నారు. ప్రజలు జగన్మోహన్‌రెడ్డిని వైఎస్సార్ సీపీ పార్టీని ఆదరించాలని వారు కోరారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ ఘన విజయం సాధిస్తుందని అందుకు కార్యకర్తలంతా కష్టపడి పని చేయాలని వారు కోరారు. ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులుగా ఉన్న మమ్మల్ని మీరంతా ఆదరించాలని ఈ సందర్భంగా వారు కోరారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఒక్క వైసీపీ ప్రభుత్వంలోనే జరిగాయని ప్రజలు దీన్ని గమనించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రోణంకి ఉమామల్లేశ్వరరావు, జెడ్పీటీసీ దుబ్బ వెంకటరావు, పీఏసిఎస్ అధ్యక్షుడు బాడాన మురళి, మండల పార్టీ అధ్యక్షులు నూక సత్యరాజు, సర్పంచ్ గురువెల్లి కేశవరావు, ఎంపీటీసీలు బగాది దివాకర్, పూజారి సత్యం, సీనియర్ నాయకులు పేడాడ వెంకటరావు, వివిధ గ్రామాల నుంచి వచ్చిన సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ప్రజలు పాల్గొన్నవారిలో ఉన్నారు.

## వైసీపీ గెలుపును ఎవరూ ఆపలేరు

కోటబొమ్మాళి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త



వైసీపీ గెలుపును ఎవరూ ఆపలేరని ప్రజలే రానున్న సార్వత్రిక ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించి రెండవసారి జగన్మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేయడానికి సిద్ధంగా ఉన్నారని ఎంపీపీ రోణంకి ఉమామల్లేశ్వరరావు, మండల ఉపాధ్యక్షుడు బోయిన నాగేశ్వరరావులు అన్నారు. బుధవారం స్థానిక ఎంపీపీ చాంబర్‌లో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఎవరో వైసీపీని వీడి ఇతర పార్టీలలో చేరినంత మాత్రాన వరిగేది ఏమీ లేదన్నారు. టెక్కలి శాసనసభ్యుడుగా దువ్వాడ శ్రీనివాస్ శ్రీకాకుళం పార్లమెంట్ సభ్యునిగా పేరాడ తిలక్‌లు ఘన విజయం సాధించడం ఖాయమన్నారు. వైసీపీని గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. అన్నింటికి మించి సైనికుల్లాంటి కార్యకర్తలు ఉన్నారని ఈసందర్భంగా వారు తెలిపారు. సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ఒక్క వైసీపీలోనే జరిగాయన్నారు. ఈ సమావేశంలో కళింగ కార్పోరేషన్ రాష్ట్ర డైరెక్టర్ సంపతిరావు హేమసుందరరాజు, మండల పార్టీ అధ్యక్షులు నూక సత్యరాజు, మండల విప్ బొడ్డు అప్పన్న, మేజర్ పంచాయతీ కోటబొమ్మాళి ఉపసర్పంచ్ బాలకృష్ణ, సర్పంచ్ ప్రతినిధులు పేడాడ వెంకటరావు, బమ్మిడి గణపతి తదితరులు ఉన్నారు.

వార్త VAARTHA CLASSIFIEDS CLASSIFIEDS వార్త VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, undersigned Chidipilli Kameswari (Old Name) W/o Lakshmana Rao Ganagalla, 1-31, Dummu Veedhi, Near Bus Stand, Bandaruvanipeta, Calingapatnam, Gara, Srikakulam, Andhra Pradesh-532406. Changing my name from Chidipilli Kameswari (Old Name) to Kameswari Ganagalla (New Name) hence forth I am being called as Kameswari Ganagalla (New Name) for all purposes.

(Ro.No. 50567)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

## పిల్లలపై నిరంతర పర్యవేక్షణ అవసరం

### రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావు



విజయనగరం అర్బన్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

పిల్లల బంగారు భవిష్యత్‌కు దిశ, నిర్దేశం చేసే గురుతర బాధ్యత ఉపాధ్యాయులదేనని రాష్ట్ర బాలల హక్కుల చైర్మన్ కేసలి అప్పారావు అన్నారు. పిల్లల పాఠశాలకు హాజరు కాని రోజున వారి తల్లిదండ్రులకు తెలియజేయాలని తల్లిదండ్రులు కన్నా ఉపాధ్యాయులే ఎక్కువ బాధ్యత తీసుకోవాలన్నారు. యుక్త వయస్సు పిల్లలకు, అటు తల్లిదండ్రులు, ఇటు ఉపాధ్యాయులు నిరంతర పర్యవేక్షణ ఉండాలన్నారు. పధానమంత్రి మోడీ ప్రారంభించిన పరీక్షపై చర్చలో భాగంగా బుధవారం పరీక్ష పర్వ 6.0 కార్యక్రమాన్ని కలెక్టరేట్ ఆడిటోరియంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. పెరిగిన సాంకేతికతో పాటు సైబర్ నేరాలు పెరిగిపోతున్నాయని ఇందులో బాలలే ఎక్కువగా బలవుతున్నారన్నారు. అనేక పిర్యాదులలో బాలల పాత్ర ఉంటుందని తల్లిదండ్రులు కొంత సమయాన్ని పిల్లలతో గడపాలన్నారు. ప్రతీరోజూ పిల్లలు ఏం చేస్తున్నారు. ఎవరు మాట్లాడుతున్నారు వంటి విషయాలను పరిశీలించాలని సూచించారు. కార్పొరేట్ పాఠశాలలో క్లోజ్‌గా పర్యవేక్షణ ఉంటుందని ప్రభుత్వ వసతి గృహాల్లో అదే విధమైన పర్యవేక్షణ ఉండాలన్నారు. బడిమానేసిన పిల్లలు ఎక్కువగా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్నారన్నారు. డైట్ ప్రిన్సిపాల్ తవిటినాయుడు, డీఈఓ ప్రేమ్‌కుమార్, ఐసిడిఎస్ పిడి శాంతకుమారి, ఎంఇఓలు, ప్రదానోపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## హజరత్ ఖాదర్‌వలీ బాబా 65 సుగంధ మహోత్సవాలు

విజయనగరం అర్బన్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త



స్థానిక బాబామెట్ట డబుల్ కాలనీలో ఉన్న హజరత్ ఖాదర్‌వలీ బాబా 65వ సూఫీ సుగందమహోత్సవాలు ఘనంగా నిర్వాహకులు నిర్వహిస్తున్నారు. బుధవారం జరిగిన పకీర్‌మేళా కావాలి ఆద్మాత్మిక కార్యక్రమంలో జిల్లా మైనారిటీ వెల్ఫేర్ అధికారి ఆర్.ఎస్.జాన్ కూడా పాల్గొన్నారు. బాబా కుమారుడు ఖలీల్ ఆహ్వానం మేరకు దర్గాను సందర్శించి బాబా ఆశీర్వదాన్ని పొందారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతంలో పేదవారి కోసం నిరంతరం అన్నదాన కార్యక్రమాన్ని దర్గావారు ఏర్పాటు చేయడం ఎంతైనా అభినందించదగ్గ విషయమన్నారు. ముస్లింమైనారిటీ శాఖపరంగా ఎటువంటి సహయ సహకారాలను కావాలన్న తమను సంప్రదించాలన్నారు. అనంతరం దర్గా నిర్వాహకులు ఖలీల్ ఆర్.ఎస్.జాన్‌తో పాటు సిమ్స్ మెమోరిల్ ఫాస్టర్ తాలాడ ఆనందరావును శాలుతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వక్ఫ్‌బోర్డు ఇన్‌స్పెక్టర్ షాదిక్ రిజాయ్ తదితరులు పాల్గొన్నారు.

## విలేకర్లపై దాడులు అప్రజాస్వామికం : అదితి గజపతిరాజు

విజయనగరం అర్బన్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త



ఇటీవల కాలంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మీతిమీరి ప్రవరిస్తున్నారని విజయనగరం నియోజకవర్గం తెలుగు దేశంపార్టీ ఇన్‌చార్జి అదితి గజపతిరాజు అన్నారు. బుధవారం అశోక్ బంగ్లాలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో విలేకర్ల పాత్ర కీలకమని అలాంటి వారిపై వైకాపా నాయకులు దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అనంతపురం జిల్లా సిద్దం సభలో ఆంధ్రజ్యోతి ఫొటో జర్నలిస్టుపై వైకాపా మూకలు దాడులు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ప్రజాస్వామ్యంలో ఎవరూ కూడా ఇటువంటి దాడులకు పాల్పడకూడదని అలా పాల్పడితే ఓటమి తప్పదని హెచ్చరించారు. అలాగే నియోజకవర్గాల్లో ఓటర్లను తెలుగుదేశం, జనసేన వైపు వెళితే భయబ్రాంతులకు గురి చేయడం ఏమేరకు సమంజసమని ప్రశ్నించారు. నిన్నటి రోజున కర్నూల్లో ఈనాడు దినపత్రిక కార్యాలయంపై కూడా వైకాపా మూకలు దాడి అప్రజాసా ్వమికమని అన్నారు. ప్రజాస్వామ్యంలో మీడియా పోర్త్ ఎస్టేట్‌గా పరిగణించిన విషయం తెలియదా అని వైకాపా నాయకులపై మండి పడ్డారు. నిజాన్ని నిర్బయంగా ప్రచురించినప్పుడు వైకాపా నాయకులకు అసహనం కలుగుతుందో అర్థం కాలేదని పేర్కొన్నారు. ఏదిఏమైనప్పటికీ ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలపై దాడిని తెలుగుదేశం పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ విజయనగరం పార్లమెంటు ప్రదాన కార్యదర్శి ఐవిపిరాజు, పట్టణ అద్యక్ష కార్యదర్శులు లక్ష్మీప్రసాద్, బంగారుబాబు, మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు బొద్దుల నర్సింగరావు, గంటా పోలినాయుడు పాల్గొన్నారు.

## పాఠశాల బస్సు ప్రమాదం



శృంగవరపుకోట, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

ఎస్.కోట మండలం కొత్తూరు జంక్షన్ వద్ద బుధవారం సాయంత్రం రామన్ స్కూల్ పాఠశాల బస్సు అదుపు తప్పి ప్రమాదానికి గురైంది. ఈ ప్రమాదంలో విద్యార్థులకు ఎటువంటి ప్రమాదం లేకపోవడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. ఎస్.కోట నుంచి బొద్దాం వెళుతుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది.

## చలో సచివాలయ నిరసనకు నిరుద్యోగ యువత తరలి రావాలి

గరివిడి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త



మెగా డిఎస్సీ ద్వారా ఉపాధ్యాయ నియామకాలు చేపట్టాలని నిరుద్యోగ సమస్య పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 22న కాంగ్రెస్ పార్టీ చేపట్టిన చలో సచివాలయం నిరసన కార్యక్రమానికి తరలి రావాలని నిరుద్యోగ యువతకు పిసిసి మాజీ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి చీపురుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి జమ్ము ఆదినారాయణ పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆయన బుధవారం విలేకర్లతో మాట్లాడుతూ పిసిసి అద్యక్షురాలు వైఎస్ షర్మిల నేతృత్వంలో జరిగే నిరసనలో పెద్దఎత్తున యువత పాల్గొనాలన్నారు. 22 ఉదయం 9 గంటలకు ఆంధ్ర రత్న భవనం నుంచి ప్రారంభమయ్యే నిరసన ర్యాలీ అమరావతిలోగల సెక్రటేరియట్ వరకు సాగుతుందన్నారు. ఈ సందర్భంగా వై.ఎస్. జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వపై విరుచుకుపడ్డారు. సమావేశంలో పిసిపి మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు జమ్ము రాజేశ్వరి పాల్గొన్నారు.

## టెలికం అడ్వైజరీ బోర్డు సభ్యునిగా మన్యపురి

గరివిడి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

చీపురుపల్లి నియోజకవర్గ బిజెపి కో కన్వీనర్‌గా వ్యవహరిస్తున్న మన్నెపురి శ్రీనివాసరావు కేంద్ర టెలికం అడ్వైజరీ బోర్డు సభ్యునిగా నియామకం అయ్యారు. ఈ మేరకు టెలికాం మంత్రిత్వశాఖ నియామక ఉత్తర్వులు జారీ చేసింది. తనకు టెలికాం అడ్వైజరీ బోర్డు సభ్యునిగా నియామకం చేసేందుకు కారుకులైన రాష్ట్ర బీజేపి అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి, జిల్లా బెజెపి అధ్యక్షుడు నడికుదిటి ఈశ్వరరావు, బీజెవైఎం అధ్యక్షుడు మిట్ట వంశీకృష్ణలకు మన్నెపురి కృతజ్ఞతలు తెలియజేశారు. మన్నెపురిని పలువురు బిజెపి నాయకులు అభినందించారు.

## బాబును గెలిపిస్తే భవిష్యత్ గ్యారంటీ సంధ్యారాణి

సాలూరు, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త



సాలూరు మండలం వల్లాపురం పురోహితుని వలస గ్రామాలలో బాబుష్యూరిటీ భవిష్యత్‌కు గ్యారంటీ కార్యక్రమంలో అలాగే రాబోయే టీడీపీ ప్రభుత్వంలో అమలు చేయబోయే మ్యానిఫెస్టో లోని అంశాలను పొలిట్‌బ్యూరో సభ్యురాలు జి.సంద్యారాణి వివరించారు. బుధవారం ఆ గ్రామాలకు చేరుకున్న సంద్యారాణికి ప్రజలు స్వాగతం పలికారు. అనంతరం ఆమె ఇంటింటికి వెళ్ళి కరపత్రాలను అందించి అందులోని అంశాలను ప్రజలకు వివరిం చారు. అలాగే వైసిపి ప్రభుత్వంలో పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. పార్టీ నాయకులు పరమేశ్వ రరావు, గ్ల వేణుగోపాలనాయుడు, రామకృష్ణ, అప్పికొండ రమాదేవి, తురాయి గంగయ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆరు లక్షలతో నిర్మించిన రోడ్డు ప్రారంభించి : ఎంపిపి



గుర్ల, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

మండలంలోని పున్నపురెడ్డిపేట గ్రామంలో ఆరు లక్షలు రూపాయలతో నిర్మించిన సిసి రోడ్డును ఎంపిపి పొట్నూరు ప్రమీల బుధవారం ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ దశాబ్దాల నాటి రహదారి సమస్యకు శాశ్వత పరిష్కారం అయ్యిందని తెలిపారు. మండల పరిషత్ నిధులు రూ.ఆరు లక్షలతో నిర్మించి సిసి రోడ్లుఉ, సిసి డ్రైన్‌ను ప్రారంభోత్సవం కావడంతో ఇక్కడ ప్రజల కష్టాలు తీరాయని తెలిపారు. గ్రామాల అభివృద్ధి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీతో సాధ్యమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పి.లక్ష్మి, ఉప సర్పంచ్ సత్యవతి, వార్డు మెంబర్లు రాజన్న, అశోక్, అసరమ్మ, స్థానిక నాయకులు అప్పలనాయుడు, రామకృష్ణ, రాము, సత్యారావు, సూర్యనారాయణ, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఆశ్రమ పాఠశాలను సందర్శించిన జనసైనికులు



మక్కువ, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

మండలంలోని వైఎస్ వలస గిరిజన ఆశ్రమ పాఠశాలకు జనసేన కార్యకర్తలు వెళ్ళారు. ఇటీవల ఆశ్రమ పాఠశాలలో పదోతరగతి చదువుతున్న సీదరపు అశోక్ ఏ విధంగా మృతి చెందినట్లు అడిగి తెలుసుకున్నారు. మక్కువ మండల జనసేన నాయకుడు చప్ప రమేష్ కుప్ప తవిట్రాజ్, పక్కి గంగరాజు, మండల సీనియర్ నాయకులు టీడీపీ జనసేన ప్రదాన కార్యదర్శి చొంగలి శ్రీనివాసరావు ఇతర జనసైనికులు ప్రదానోపాధ్యాయులు వైద్య అధికారుల్ని కలిసి మాట్లాడటం జరిగింది. ఈ పాఠశాలలో ఎఎన్ఎంలు ఉంటే పిల్లలకి ప్రధమ చికత్స అవకాశం ఉండేదిని వెంటనే ప్రభుత్వం స్పందించి పాఠశాలకు నియమించాల్సిందిగా ప్రభుత్వానికి మక్కువ మండల జనసేన పార్టీ నాయకులు చప్పా రమేష్ కోరారు.

## పిహెచ్‌సిల 24గంటల పనితీరును మెరుగుపరిచే దిశగా వైద్య ఆరోగ్యశాఖ చర్యలు

పార్వతీపురం, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త



ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల (పిహెచ్‌సి) 24 గంటల పనితీరు తనిఖీలో భాగంగా జిల్లా మలేరియా అధికారి (డిఎంఒ) డాక్టర్ టి.జగనో ్మహనరావు బందలుప్పి పిహెచ్‌సిని మంగళవారం రాత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. డ్యూటీ షిఫ్టల ప్రకారం ఉండాల్సిన సిబ్బంది అందుబాటులో ఉన్నదీ, లేనిదీ పరిశీలించారు. రాత్రి సమయాల్లో ఏ విధమైన ఆరోగ్య సమస్యలతో ఉన్నవారు ఆసుపత్రికి వస్తున్నారని సిబ్బందిని అడిగి రికార్డులో తనిఖీ చేశారు. ఆరోగ్య సమస్యలు ఏ సమయంలోనైనా ప్రబలవచ్చని, ముఖ్యంగా గ్రామీణ, మారుమూల ప్రాంతాల ప్రజలకు రాత్రి సమయాల్లో మరింత ఇబ్బందికరం కావచ్చు. కాబట్టి ఆ సమయాల్లో సిబ్బంది పిహెచ్‌సిల్లో అందుబాటులో అప్రమత్తంగా ఉండాలని, ప్రాథమిక చికిత్స సిద్దంగా ఉండాలని సూచించారు. అదేవిధంఅ అక్కడ పవర్ బ్యాక్ ఆఫ్, బ్యాటరీ పనితీరు, వార్డు ప్రసవగది పరిశీలించారు. తాగునీటి లభ్యతను పరిశీలించారు. అదే సమయంలో అక్కడకు చికిత్సకు వచ్చిన రోగులతో మాట్లాడి4 ఆరోగ్య పరిశీలన చేశారు. పిహెచ్‌సిల 24 గంటల పనితీరును మెరుగుపరిచే దిశగా వైద్యశాఖ చర్యలు చేపడుతుందన్నారు. ఆయన వెంట సిబ్బంది దుర్గా ప్రసాద్ ఉన్నారు.

## గర్భిణీలు, బాలింతలు జాగ్రత్తలు పాటించాలి : ఎంపిడిఒ లక్ష్మీకాంత్

పాచిపెంట, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త



ఏజెన్సీ ప్రాంతాల్లో గర్భిణీలు బాలింతలు తగు జాగ్రత్తలు పాటించాలని పాచిఎంట ఎంపిడి లక్ష్మీకాంత్ కోరారు. బుధవారం గిరిశిఖర గ్రామాలైన మూటకూడు సచివాలయ పరిధి సతాభి గిరిజన గ్రామంలో గర్భిణీలు బాలింతలు, పిల్లల తల్లులుకు అవగాహన కల్పించారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు వారు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. తప్పని సరిగా పౌష్టికాహారం తీసుకోవాలని సిడిపిఒ అనంతలక్ష్మి కోరారు. పౌష్టికాహారం అవశ్యకతపై గిరిజన ప్రజలకు అవగాహన కల్పించారు. రక్తహీనత నుంచి బయట పడాలంటే పౌష్టికాహారం తీసుకోవాలని, దాని కోసం ప్రతిరోజు అంగన్వాడీ సెంటర్లకు హాజరు కావాలని కోరారు. పిల్లలకు తల్లిపాలు శ్రేష్టమైనవి వారికిఇ తల్లిపాలు తాగించాలని కోరారు. మరే ఇతర సమస్యలు ఎదురైనా తనకు వెంటనే తెలియజేయాలని ఆమె ఆయా ప్రాంతాల అంగన్వాడీ కార్యకర్తలు కోరారు. స్థానిక సర్పంచ్‌తో పాటు అంగన్వాడీ సూపర్‌వైజర్మ్ల కార్యకర్తలు, హెల్పర్లు అంగన్వాడీలు స్థానిక ప్రజలు హాజరయ్యారు.

## వాలంటీర్ వ్యవస్థ దేశానికే ఆదర్శం

గజపతినగరం, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త



ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తీసుకొచ్చిన వాలంటీర్ వ్యవస్థ దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని స్థానిక ఎమ్మెల్యే బొత్స అప్పల నర్సయ్య అన్నారు. బుధవారం సాయంత్రం స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో వాలంటీర్లకు వందనం కార్యక్రమం పేరిట సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలో వాలంటీర్ సచివాలయ వ్యవస్థలు ఒక చారిత్రిక అంశాలుగా నిలుస్తాయన్నారు. గతంలో ఏ ముఖ్యమంత్రికి రాని ఆలోచన జగన్మోహన్‌రెడ్డికి వచ్చిందన్నారు. ఈ రోజు బాపూజీ కలలు గన్న గ్రామ స్వరాజ్యం ఈ వ్యవస్థలతో సాధ్యమైందన్నారు. ఐదేళ్ళ పాలనలో 2,56వేల కోట్ల డిబిటిల ద్వారా నేరుగా లబ్దిదారులఉక అందించడం జరిగిందన్నారు. ఈ వ్యవస్థఉ ఏర్పాటు వల్ల అవినీతి, అక్రమాలకు, తమ ప్రభుత్వం అడ్డుకట్ట వేసిందన్నారు. ఈ వ్యవస్థలు ఏర్పాటు వల్ల అవినీతి అక్రమాలకు, తమ ప్రభుత్వం ప్రజలకు ఎంతో ఉపయోగపడ్డాయన్నారు. వాలంటీర్లు సేవలను వెలకట్టలేమన్నారు. అలాంటి వాలంటీర్ వ్యవస్థను చంద్రబాబునాయుడు, పవన్‌కల్యాన్ హేళనగా మాట్లాడటం తగదన్నారు. వాలంటీర్ల సేవలను గుర్తించి ప్రభుత్వం వారికి అవార్డులు అందజేయడం, అలాగే వారి అవార్డుల మొత్తాన్ని పెంచడం ప్రశంసనీయమన్నారు. అనంతరం ఎంపికైన వాలంటీర్లను అవార్డులతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ గార తవుడు, ఎంపిపి బెల్లాన జ్ఞాన దీపిక, వైస్ ఎంపిపి కర్రి శ్రీదేవి, ఎంపిడిఒ ప్రసాద్, తహశీల్దార్ రమేష్, పిఎసిఎస్ అధ్యక్షుడు కరణం ఆదినారాయణ, బూడి వెంకటరావు, బెల్లాన త్రినాధరావు, మండల సురేష్, కర్రి రామునాయుడు, కర్రి నానాజీ, గేదెల ఈశ్వరరావు, గేదెల జగదీష్, బోని సంగమయ్య, రెడ్డి పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమానికి జగనన్న నిరంతర కృషి

వేపాడ, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త



పేద ప్రజల సంక్షేమం కోసమే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని కడుబండి శ్రీనివాసరావు స్పష్టం చేశారు. బుధవారం ఎమ్మెల్యే వేపాడ మంలంలో సుడిగాలి పర్యటన చేశారు. గ్రామ సందర్శనలు వాలంటీర్లకు వందనాలు కార్యక్రమాలతో ఫుల్‌బిజీగా గడిపారు. వేపాడ మండలం ఆర్.ఎస్.పేట గ్రామాన్ని సందర్శించిన ఎస్.కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ సిపి ప్రభుత్వం గత టీడీపీ ప్రభుత్వంలా మాటల చెప్పేది కాదని జగనన్న ఇచ్చిన ప్రతీ హామీని అమలు చేసి తీరుతామన్నారు. ఆయన ప్రతి ఇంటికి వెళ్ళి నాలుగున్నర సంవత్సరాలలో పేద ప్రజలు సంక్షేమ అభివృద్ధియే లక్ష్యంగా జగనన్న పాలన అందించారన్నారు. గిరిజన పంచాయతీ శివారు సారవాణిపాలెంలో 35 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన కల్వర్టును ఆయన ప్రారంభించారు. మండల కేంద్రమైన వేపాడలో వాలంటీర్లకు సేవా మిత్ర, సేవారత్న, సేవా వజ్ర అవార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ వేచలపు చినరామునాయుడు, ఎఎంసి చైర్మన్ ముకల కస్తూరి, మండల పార్టీ అధ్యక్షుడు మమ్ములూరి జగన్నాథం, ఎంపిపి దొగ్గ సత్యవంతుడు, జడ్పీటీసీ శానపతి అప్పలనాయుడు, పాల్గొన్నారు.

## అక్రమ మద్యం స్వాదీనం



మెంటాడ, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

అక్రమంగా బుధవారం తరలిస్తున్న మద్యంను ఆంధ్ర పోలీసులు పట్టుకున్నారు. ఎస్.ఐ దేవి అందించిన వివరాలు ప్రకారం పోరాం గ్రామానికి సమీపంలో ముగ్గురు వ్యక్తులు అక్రమ మద్యం తరలిస్తున్నారనే సమాచారం మేరకు మాటు వేశామన్నారు. ముగ్గురు నుంచి 19 మద్యం సీసాలు స్వాదీనం చేసుకున్నామని చెప్పారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## భూపాలరాజపురం రామాలయం పున: ప్రతిష్ట

దత్తరాజేరు, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త



మండలంలోని భూపాలరాజపురంలో రామాలయం పున: ప్రతిష్టను ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య కొబ్బరి కాయ కొట్టి బుధవారం శంకుస్థాపన చేశారు. గ్రామంలో రామాలయం నిర్మించాలని కోదండ రామస్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని దీవించారు. ఆయన వెంట ఎంపిపి సింహాద్రప్పల నాయుడు, వైస్ ఎంపిపి మిత్తిరెడ్డి రమేష్‌నాయుడు, జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు మంత్రి అప్పలనాయుడు, సర్పంచ్ గురునాయుడు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం విజయనగరం వార్త 25 Glorious years

## గుంజ్ సంస్థ ద్వారా నిరుపేదలకు సహకారం

కురుపాం, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త



ఎస్.సొసైటీ ఆధ్వర్యంలో గుంజ్ సంస్థ సహకారంతో నిరుపేదలకు సహకారం అందించారు. బుధవారం కురుపాం మండలం నేరేడు వలస, తెన్నుఖర్జ, చెరువు కొమ్మవలస గ్రామాలకు చెందిన 160 కుటుంబాల వారికి బట్టలు, బెడ్‌షీట్లు, చెప్పులు వంటి నిత్యావసర కిట్‌లు పంపిణీ చేశారు. దీనికి ప్రతిఫలంగా తమ సొంత గ్రామాల్లో వీధి కాలువలు, స్మశాన వాటికకు వెళ్ళే రహదారి వంటివి శ్రమదానం ద్వారా ప్రజలు బాగు చేసుకున్నారు. ఈ సందర్భంగా గుంజ్ సంస్థ హైదరాబాద్ ప్రతినిధి తిరుపతి మాట్లాడుతూ గ్రామాల్లో తమ పనులు తాము చేసుకుని పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి అనే ఉద్దేశ్యంతో వారిని ప్రోత్సహించే ఉద్దేశ్యంతో చిన్న చిన్న ప్రోత్సహకాలు అందిస్తుననట్లు చెప్పారు. రాబోవు రోజులలో మరి కొన్ని గ్రామాల్లో ఇలాంటి కార్యక్రాలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.సొసైటీ కార్యదర్శి షేక్ గౌస్, ఎండబ్ల్యుఎస్ సంస్థ కార్యదర్శి పద్మ గ్రామస్తులు పాల్గొన్నారు.

## కాలుష్య ప్రభావం గ్రామాలపై పడకుండా విస్తరణకు సహకరిస్తాం



లక్కవరపుకోట, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

కాలుష్యం లేకుండా, చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకుంటే కంపెనీని విస్తరించకునేందుకు మాకు ఎటువంటి అభ్యంతరం లేదని వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు జిల్లా రెవెన్యూ అధికారి అనితకు తెలియజేశారు. ఆర్దీపేట వద్ద గల మా మహామాయ కంపెనీ యాజమాన్యం కంపెనీ విస్తరణ కోసం డిఆర్ఓ ఆధ్వర్యంలో ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు. ప్రస్తుతం ఉన్న ఉత్పత్తులను రెండింతలు పెంచేందుకు కేంద్ర ప్రభుత్వానికి దరఖాస్తు చేశామని కంపెనీ ఎండి అగర్వాల్ తెలిపారు. అత్యాధునిక సాంకేతిక నైపుణ్యతతో కూడిన కర్మాగారాన్ని నిర్మిస్తామని ఎం.డి తెలిపారు. గాలి, నీరు, భూమి ధ్వని కాలుష్యం అంతర్జాతీయ ప్రమాణాలకు లోబడి ఉంటాయని తెలిపారు. ప్రస్తుత కంపెనీ వంద ఎకరాల్లో ఉందని, దానిని మరో ముప్పై ఎకరాలకు విస్తరిస్తామని తెలిపారు. స్పాంజ్ ఐరన్, రోలింగ్, పిల్లెట్స్ విద్యుత్ ప్లాంలను విస్తరిస్తామని తెలిపారు. స్పాంజ్ ఐరన్, రోలింగ్, పిల్లెట్స్, విద్యుత్ ప్లాంటలను విస్తరిస్తామన్నారు. దీనిపై స్థానిక పంచాయతీలు శ్రీరాంపురం, ఆర్జీపేట గ్రామ పెద్దలు, గ్రామస్తులు వారి అభిప్రాయాలను వెల్లడించారు. ప్రస్తుతం కాలుష్యం ఎక్కువగా ఉందని దానిని అరికడుతూ కొత్త కంపెనీ నిర్మించకునేందుకు ఎటువంటి అభ్యంతరం లేదని వడ్లమాని శేషావతారం, పి.కృష్ణప్పదొర, జి.అప్పన్నదొరలు తెలిపారు. యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఎంతో మంది యువత చదువుకుని గ్రామాలలో ఉన్నారని వారికి ఉపాధి కల్పించాలని కోరారు. ప్లాంట్‌తో పాటుగా చుట్టు పక్కల గ్రామాల్లో మొక్కలు నాటాలని, వారం వారం మెడికల్ క్యాంపులు నిర్వహించాలని పలు ప్రజాసంఘాల నేతలు వెల్లడించారు. దీనికి యాజమాన్యం సానుకూలంగా స్పందించింది. ఈ కార్యక్రమంలో కాలుష్య నియంత్రణ బోర్డు అధికారులు సరిత, ప్రసాదరావు, తహశీల్దార్ ప్రసాద్, ఎస్ఐ గోపాలరావు గ్రామస్తులు రంది శంకరరావు, వి.రమణ తదితరులు పాల్గొన్నారు.

## సేవా కార్యక్రమంలో సుబ్బలక్ష్మి చారిటబుల్ ట్రస్టు

కొత్తవలస, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త



సేవా కార్యక్రమంలో సుబ్బలక్ష్మి చారిటబుల్ ట్రస్టు ముందుంటుందని కనకాల శివ అన్నారు. మండలంలోని బీష్మఏకాదశి సందర్భంగా మూడ చోట్ల 300 మందికి మహాన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. పెందుర్తిలోయల వృద్ధ ఆశ్రమంలో 100 మంది ఆడవాళ్ళకు దుప్పట్లు చీరలు ఇవ్వడం జరిగింది. వంద మంది మగవాళ్లకు టీషర్టులు నిక్కరలు భోజనాలు పెట్టడం జరిగింది. 10 వేల రూపాయలు మాట్రస్టు నుంచి చెక్కు ఇవ్వడం జరిగింది. కొత్తవలసలో ఉన్న చైతన్య మానసిక పాఠశాలలో 45 మంది పిల్లలకు టీషర్టులు నిక్కరులు,భోజనాలు పెట్టడం జరిగింది. అందులో పని చేసే పది మంది ఆయాలు చీరలు ఇవ్వడం జరిగింది. అలాగే బలిఘట్టంలో ఉన్న న్యూహోప్‌లో 50 మంది అనాధ పిల్లలకు టీషర్లులు నిక్కరలు భోజనాలు వీటితో పాటు ఐదు వేల రూపాయలు చెక్కు అందజేయడం జరిగింది. వీటన్నింటికీ బెంగుళూరుకి చెందిన దర్భశ్రీరాం, విజయలక్ష్మి దంపతులు ఆర్థిక సహయం అందించారు. వారికి మా ట్రస్టు తరపున లోయల వృద్ధ ఆశ్రమం తరపున న్యూహోప్ తరపున వారికి వారితో పాటు మా ట్రస్టుకి సునీతా తనూజుకి ఆర్థిక సహయం చేశారు. వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నారు.

## ఖాదర్ బాబాకు చాదర్ సమర్పించిన ఎమ్మెల్యే

రామభద్రపురం, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త



65వ మహాసూఫీ సుగంధ మహోత్సవంలో పాల్గొని ఖాదర్ బాబాకు స్థానిక శాసనసభ్యుడు శంబంగి వెంకట చినప్పలనాయుడు చాదర్ సమర్పించారు. బుధవారం ఉదయం విజయనగరం బాబామెట్టలో గల ఖాదర్‌వలీ బాబా ఆశ్రమాన్ని సందర్శించిన ఆయన బాబాకు చాదర్ సమర్పించి ఆయన ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హజరత్ షరీఫ్ అతువుల్లా ఖాదర్‌వలీ బాబా దైవ స్వరూపులని పేర్కొన్నారు. విజయనగరం బాబామెట్టలో నిర్వహించిన 65వ మహాసూఫీ సుగంధ మహోత్సవాల్లో ఆయన పాల్గొన్నారు. ముందుగా ఖాదర్ బాబాను దర్శించుకుని చాదర్ సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

## వాలంటీరీ సేవలు దేశానికి ఆదర్శం ఎమ్మెల్యే బొత్స



దత్తిరాజేరు, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

ప్రజలకి ప్రభుత్వానికి మధ్య వారదులుగా పనిచేసిన వాలంటీర్లు దేశానికే గర్వకారణమని ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య అన్నారు. మండల పరిషత్ కార్యాలయం బయట ఖాళీ స్థలంలో గ్రామ వార్డు వాలంటీరీలకు సేవా వజ్రం, సేవారత్నం, సేవా మిత్ర నగదు, పురస్కారాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇష్టపడి చేసే ఏ వృత్తయిన గుర్తింపు తెచ్చిన రోజే ఈ పని చేసిన వారికి సంతృప్తిని ఇస్తుందన్నారు. ఉత్తమ వాలంటీర్లకు నగదు పురస్కారాలు అందిస్తామన్నారు. జగన్ వయస్సులో చిన్నాయన పరిపాలనలో పెద్ద మనసు కలవారన్నారు. పరిపాలనలో నియమ నిబందనలు కలిగిన వ్యక్తిగా రాష్ట్రంలో మంచి పేరు ప్రఖ్యాతలు వచ్చేయన్నారు. చంద్రబాబు హయాంలో ప్రజలు ఎన్నికల్లో ఇచ్చిన మాట నెరవేర్చలేదని సీఎం జగన్మోహన్‌రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీలన్నీ తుచా తప్పకుండా అమలు చేశారని అటువంటి వ్యక్తిని మళ్ళీ ఓటు వేసి గెలిపించాలని తెలిపారు. ప్రజలకు సేవ చేసేందుకు వాలంటరీ వ్యవస్థను తీసుకొచ్చారు. గ్రామాల్లో ప్రభుత్వం తీసుకొచ్చిన ప్రతి మార్పును ప్రజలకు చెప్పాలన్నారు. అదేవిధంగా వాలంటీర్‌పై వ్యవస్థపై ప్రతిపక్ష చేస్తున్న అబద్ధపు ప్రచారాన్ని తిప్పి కొట్టాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపిపి సింహాద్రప్పలనాయుడు, జడ్పీటీసీ రౌతు రాజేశ్వరి, జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు మంత్రి అప్పలనాయుడు, వైస్ ఎంపిపిలు బమ్మిడి అప్పలనాయుడు, మిత్తిరెడ్డి రమేష్‌నాయుడు, జిల్లా కార్యవర్గ సభ్యుడు కడుబండి రేమేష్‌నాయుడు సర్పంచ్‌లు ఎంపిటిసిలు పాల్గొన్నారు.

22-2pg10.qxd:22-2pg10.qxd 1/1/02 5:49 AM Page 1



# టెస్ట్ ర్యాంకింగ్స్‌లో టాప్ పొజిషన్‌లో జైస్వాల్




**డబుల్ సెంచరీతో రికార్డు పాయింట్లు కైవసం**

**హైదరాబాద్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:** తన ఆట తీరుతో అందరినీ ఆకట్టుకుని ఇటీవలే ద్విశతకం సాధించిన స్టార్ క్రికెటర్ యశస్వీ జైస్వాల్ తాజాగా అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ టెస్ట్ ర్యాంకింగ్స్‌తో తన పాయింట్లను మెరుగుపరుచుకుని టాప్ పొజిషన్ చేరుకున్నాడు. ఈ నేపథ్యంలో టెస్టు బ్యాటర్ల ర్యాంకింగ్స్‌లో 14వ స్థానాలు పైకి ఎగబాకి 15వ ర్యాంక్‌ను కైవసం చేసుకున్నాడు. రాజ్‌కోట్ టెస్ట్‌కు ముందు 29వ ర్యాంకులో ఉన్న జైస్వాల్, తాజాగా జరిగిన మ్యాచ్‌లో ద్విశతకాన్ని సాధించి 15వ స్థానానికి ఎగబాకాడు. తాజాగా జైస్వాల్ వద్ద 699 పాయింట్లు ఉన్నాయి. అయితే టెస్టు బ్యాటర్ల ర్యాంకింగ్స్‌లో భారత్ నుండి కేవలం రన్నింగ్ మెషిన్ విరాట్ కోహ్లి మాత్రమే ఉన్నాడు. ప్రస్తుతం 752 పాయింట్లతో విటార్ 7వ స్థానంలోఉన్నాడు.

మరోవైపు టీమిండియా సారధి, హిట్ మ్యాన్ రోహిత్ శర్మ ఒక స్థానం ఎగబాకి 12వ ర్యాంక్‌కు చేరుకున్నాడు. రాజ్‌కోట్ వేదికగా టెస్టుల్లో 88 బంతుల్లోనే సెంచరీ చేసిన ఇంగ్లాండ్ ప్లేయర్ బెన్ డకెట్ 12 స్థానాలు మెరుగుపరుచుకుని 13వ ర్యాంక్‌ను సాధించాడు. ఇక ఇదే వేదికగా సెంచరీ సాధించిన టీమ్ ఇండియా ఆల్ రౌండర్ రవీంద్ర జడేజా 7 స్థానాలు ఎగబాకి 34వ ర్యాంక్‌ను అందుకున్నాడు.

అయితే ఈ జాబితాలో న్యూజిలాండ్ స్టార్ క్రికెటర్ కేన్ విలియమ్సన్ మాత్రం టాప్ పొజిషన్‌లో ఉన్నాడు. ఇక టెస్టు బౌలర్ల జాబితాలో టీమ్ ఇండియా స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా టాప్ పొజిషన్‌లో ఉండగా, రవిచంద్రన్ అశ్విన్ రెండో స్థానాన్ని సాధించాడు. జడ్డూ 3 స్థానాలు ఎగబాకి 6వ ర్యాంకుకు చేరుకున్నాడు. ఇలా టాప్ 10లో ముగ్గురు భారత్ బౌలర్లు ఉండటం గమనార్హం. అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ ప్రకటించిన ర్యాంకులు ఈ విధంగా ఉన్నాయి.

జస్‌ప్రీత్ బుమ్రా (టీమిండియా) 876 పాయింట్లు, రవిచంద్రన్ అశ్విన్ (టీమిండియా) 839 పాయింట్లు, కగిసో రబాడ (దక్షిణాఫ్రికా) 834 పాయింట్లు, పాట్ కమిన్స్ (ఆస్ట్రేలియా) 828 పాయింట్లు, జోష్ హేజిల్ వుడ్ (ఆస్ట్రేలియా) 818 పాయింట్లలో ఉన్నారు.



# రేపే ఉమెన్ ప్రీమియర్ లీగ్

**ఐదు జట్లు 22 మ్యాచ్‌లు**

**23 నుండి మార్చి 17 వరకూ మ్యాచ్‌లు**

**ఉమెన్ క్రికెట్ 2024కు కౌంట్ డౌన్ ప్రారంభం**

**హైదరాబాద్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:** మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యుపీఎల్) 2వ ఎడిషన్ కౌంట్ డౌన్ ప్రారంభమైంది. మరో కొత్త సీజన్తో క్రికెట్ లవర్స్‌ను అలరించేందుకు సిద్ధమవుతోంది. ఈ నెల 23వ తేదీ నుండి రెండో సీజన్ ప్రారంభం కానున్న వేళ ఆయా ప్లేయర్లు తమ జట్లతో చేరుకుంటున్నారు. మహిళల ప్రీమియర్ లీగ్-2024 23వ తేదీ నుండి మార్చి 17వ తేదీ వరకూ జరుగనున్నాయి. ఫైనల్ మ్యాచ్ చివరి రోజు మార్చి 17న జరగనుంది. ఈ మ్యాచ్‌ల్లో మొత్తంగా ఐదు జట్లు 22 మ్యాచ్‌లను ఆడనున్నాయి. ఈ సీజనులో మొదటి దశ మ్యాచ్‌లు బెంగుళూరులోను, ఆ తర్వాత మ్యాచ్‌లు ఢిల్లీలో జరగనున్నాయి. టోర్నీ తొలి మ్యాచ్ బెంగుళూరులోని చిన్నస్వామి స్టేడియంలో జరగనుంది. ఈ మ్యాచ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్లు ముంబై ఇండియన్స్, రన్నరప్ ఢిల్లీ క్యాపిటల్స్ తలపడనున్నాయి. ఈ మ్యాచ్‌కు ముందు భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ) ప్రారంభ వేడుకలను నిర్వహిస్తోంది. ఈ వేడుకలకు బాలీవుడ్ హీరోలు ముఖ్య అతిధిలుగా పాల్గొనున్నారు. బాలీవుడ్ స్టార్ కార్తీక్ ఆర్యన్ ఈ సారి డబ్ల్యూపీఎల్ ప్రారంభోత్సవ వేదికపై అలరించనున్నారు. కాగా ఉమెన్ ప్రీమియర్ లీగ్ టోర్నీలో ముంబై ఇండియన్స్, ఢిల్లీ క్యాపిటల్స్, గుజరాత్ జెయింట్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు, యూపీ వారియర్స్ జట్లు తలపడనున్నాయి. ఈ ఏడాది జరిగినే మొత్తం 22 మ్యాచ్‌ల్లో 20 లీగ్ మ్యాచ్‌లు, ఓ ఎలిమినేటర్, ఫైనల్ ఉంటాయి. పాయింట్ల పట్టికలో ఫస్ట్ ఉండే జట్టు నేరుగా ఫైనల్‌కు చేరుకుంటుంది. రెండు, మూడు స్థానాల్లో ఉండే జట్లు ఎలిమినేటర్ ఆడతాయి. ఎలిమినేటర్ గెలిచే జట్టు ఫైనల్ చేరుతుంది. ఈ ఉమెన్ ప్రీమియర్ లీగ్‌లో ముంబై ఇంఇయన్స్ జట్టుకు భారత సారధి హన్మన్ ప్రీతికౌర్, ఢిల్లీకి ఆస్ట్రేలియా ప్లేయర్ మెగ్ లానింగ్, గుజరాత్ జెయింట్స్ జట్టుకు ఆసీస్ స్టార్ బెత్ మూనీ, రాయల్ ఛాలెంజర్స్ జట్టుకు టీమిండియా స్టార్ ఓపెనర్ స్మృతి మంధాన, యూపీ వారియర్స్ టీమ్‌కు ఆస్ట్రేలియా క్రికెటర్ అలీసా హేలీ కెప్టెన్సీ చేయనున్నారు. ఈ డబ్ల్యూపీఎల్ టోర్నీ మ్యాచ్‌లు బెంగుళూరులోని చిన్నస్వామి స్టేడియం, ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలలో జరగనున్నాయి. ఈ టోర్నీలో అన్ని మ్యాచ్‌లు రాత్రి 7 గంటల 30 నిముషాలకు మొదలవుతాయి.

# రచిన్, డెవాన్‌ల దంచుడు

**హ్యాపీగా తమిళ తంబిలు**





**హైదరాబాద్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:** ఇండియన్ ప్రీమియర్ లీగ్-2024 సీజన్ ఆరంభానికి సమాయుత్తమవుతున్న వేళ డిపెండింగ్ ఛాంపియన్ చెన్నై సూపర్ కింగ్స్ ఫ్యాన్స్‌కు గుడ్ న్యూస్. ఈ సీజన్‌లో సీఎస్కే తరపున ఆడనున్న న్యూజిలాండ్ స్పిన్ ఆల్ రౌండర్ రచిన్ రవీంద్ర స్వదేశంలో ఆస్ట్రేలియాతో బుధవారం నుండి మొదలైన టీ20 సీరీస్‌లో భాగంగా తొలి మ్యాచ్‌లో దంచి కొట్టాడు. 35 బంతుల్లోనే 2 బౌండరీలు, 6 సిక్సర్ల సాయంతో 68 పరుగులు చేశాడు. అతడికి తోడు సీఎస్కే ఓపెనర్ అయిన డెవాన్ కాన్వే 46 బంతుల్లో 5 బౌండరీలు, 2 సిక్సర్ల సాయంతో 63 పరుగులు చేశాడు. ఈ ఇద్దరి బాదుడుతో తొలి మ్యాచ్‌లో కివీస్ నిర్ణీత ఓవర్లలో 215 పరుగుల భారీ స్కోరు చేసింది. గత ఏడాది భారత్ వేదికగా ముగిసిన వన్డే ప్రపంచకప్‌లో 10 మ్యాచ్‌లు ఆడి ఏకంగా 578 పరుగులు చేసిన రచిన్ రవీంద్ర మూడు సెంచరీలు బాదాడు. వరల్డ్ కప్ సింగిల్ ఎడిషన్‌లో అత్యధిక పరుగులు చేసిన ఆరంగేట్ర ఆటగాడిగా నిలిచాడు. దీంతో ఐపీఎల్‌లో అతడిని తమ సొంతం చేసుకునేందుకు ఫ్రాంచైజీలు ఆసక్తిగా ఎదురు చూశాయి. చివరకు చెన్నై సూపర్ కింగ్స్ అతడిని 1.8 కోట్ల రూపాయలతో దక్కించుకుంది. కివీస్‌తో తొలి మ్యాచ్‌లో కాన్వే, రచిన్‌లు రెండో వికెట్‌కు 113 పరుగులు జోడించారు. మిచెల్ స్టార్క్, జోష్ హెజిల్‌వుడ్, పాట్ కమిన్స్ పేస్ త్రయంతో పాటు స్పిన్నర్ గ్లెన్ మ్యాక్‌స్‌వెల్, ఆడమ్ జంపా బౌలింగ్‌లో ఈ ద్వయం భారీగా పరుగులు రాబట్టింది. కాన్వే కాస్త నెమ్మదిగానే ఆడినా రచిన్ కూడా అతడు ఎదుర్కున్న తొలి 16 బంతుల్లో 14 రన్స్ మాత్రమే చేశాడు. కానీ ఆ తర్వాత 19 బంతుల్లో ఏకంగా 54 పరుగులు సాధించాడు. ఇండియన్ ప్రీమియర్ లీగ్ ఆరంభానికి ముందు ఈ ఇద్దరూ చెన్నై ప్లేయర్లు దంచికొట్టడంతో తమిళ తంబీలు ఫుల్ జోష్‌లో ఉన్నారు.

# భారీ లక్ష్యాన్ని ఛేదించిన ఆసీస్

## టి20లో మార్ష్, డేవిడ్ వీరవిహారం



**హైదరాబాద్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:** న్యూజిలాండ్, ఆస్ట్రేలియా మధ్య మొదటి టి20లో ఆసీస్ భారీ విజయంతో ఆరంభించింది. వెల్లింగ్టన్ వేదికగా ముగిసిన తొలి టీ20లో మిచెల్ మార్ష్ సారధ్యంలోని కంగారూలు కివీస్ నిర్దేశించిన 216 పరుగుల భారీ లక్ష్యాన్ని ఆఖరి బంతికి ఛేదించారు. ఆ జట్టు సారధి మిచెల్ మార్ష్ కెప్టెన్సీ ఇన్నింగ్స్‌లో 44 బంతుల్లో 72 నాటౌట్, 2 ఫోర్లు, 7 సిక్సర్లు ఆడగా, మిడిలార్డర్ బ్యాటర్ టీమ్ డేవిడ్ 10 బంతుల్లోనే 2 ఫోర్లు, 3 భారీ సిక్సర్ల సాయంతో 31 పరుగులతో రాణించడంతో ఆసీస్ జట్టు 6 వికెట్ల తేడాతో తొలి టీ20లో ఘన విజయాన్ని అందుకుంది. వెల్లింగ్టన్‌లోని స్కై సేడియంలో బుధవారం జరిగిన తొలి టీ20లో మొదట బ్యాటింగ్ చేసిన కివీస్ నిర్ణీత 20 ఓవర్లలో 36 వికెట్లు మాత్రమే కోల్పోయి 215 పరుగులు చేసింది. రచిన్ రవీంద్ర 35 బంతుల్లో 68 పరుగులు, 2 ఫోర్లు, 6 సిక్సర్లు, డెవాన్ కాన్వే 46 బంతుల్లో 63 పరుగులు, 5 ఫోర్లు, 2 సిక్సర్లు, ఫిన్ అలెన్ 17 బంతుల్లో 32 పరుగులు, 2 ఫోర్లు, 3 సిక్సర్లు చేసి రాణించడంతో కివీస్ జట్టు ఆస్ట్రేలియా ముందు భారీ లక్ష్యాన్ని ఉంచింది. కాగా లక్ష్య ఛేదనలో ఆస్ట్రేలియా కూడా దూకుడుగానే ఆడింది. ఓపెనర్ డేవిడ్ వార్నర్ 20 బంతుల్లో 32 పరుగులు, ఒక ఫోరు, 3 సిక్సర్లు, ట్రావిస్ హెడ్ 15 బంతుల్లో 24 పరుగులు, 3 ఫోర్లు, ఒక సిక్స్, జోష్ ఇంగ్లిస్ 20 పరుగుల అండతో ఆస్ట్రేలియాను విజయం దిశగా తీసుకెళ్లాడు. ఛేదనలో 16 ఓవర్లు ముగిసేటప్పటికీ ఆసీస్ 3 వికెట్లు కోల్పోయి 170 పరుగులు చేసింది. 26 బంతుల్లో 45 పరుగులు చేయాల్సి ఉన్న క్రమంలో శాంట్నర్ వేసిన 17వ ఓవర్లో 3 పరుగులే ఇచ్చి ఇంగ్లిస్‌ను ఔట్ చేశాడు. ఫెర్గూసన్ వేసిన 18వ ఓవర్లో కూడా 8 పరుగులే వచ్చాయి. కానీ ఆడమ్ మిల్నే వేసిన 19వ ఓవర్లో డేవిడ్ వీరవిహారం చేశాడు. ఈ ఓవర్లో తొలి మూడు బంతుల్లో మూడు పరుగులే రాగా ఆఖరి మూడు బంతుల్లో 4, 6, 6తో 19 రన్స్ రాబట్టాడు. ఆఖరి ఓవర్లో 16 పరుగులు అవసరం కాగా, రెండు బంతుల్లో టీమ్ సౌథీ మూడు పరుగులే ఇచ్చాడు. చివరి నాలుగు బంతుల్లో డేవిడ్ 4, 6, 2. నాలుగు పరుగులు బాది కంగారూలను విజయం వైపు నిలిపాడు. ఈ మ్యాచ్‌లో కెప్టెన్సీ ఇన్నింగ్స్ ఆడిన మార్ష్‌కే ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది.

# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

## వాణిజ్యం

**ముంబై, ఫిబ్రవరి 21:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం నష్టాల్లో ముగిసాయి. ఉదయం లాభాల్లో ప్రారంభమైన సూచీలు, ఐటి, ఫైనాన్షియల్, ఫార్మా రంగాల షేర్లలో అమ్మకాల ఒత్తిడితో నష్టాల్లోకి జారుకున్నాయి. దీంతో ఆరు రోజుల వరుస లాభాల అనంతరం తొలిసారి సూచీలు నష్టాలను చవిచూశాయి. ఉదయం 73,267.48 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైన సూచీలు, మధ్యాహ్నం వరకు లాభాల్లోనే కొనసాగాయి. తర్వాత అమ్మకాల ఒత్తిడి తో నష్టాల్లోకిజారుకుంది. ఇంట్రాడేలో 72,450.56పాయింట్ల వద్ద కనిష్టానికి చేరగా, చివరికి 434.31 పాయింట్లు క్షీణించి 72,632.09 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ కూడా 141.90 పాయింట్లు నష్టపోయి 22,100 పాయింట్ల దిగువకు చేరింది. టాటా స్టీల్, ఎస్‌బిఐఎన్, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, ఇండస్ ఇండ్ బ్యాంకు, నెస్లే ఇండియా, ఎంఅండ్‌ఎం, ఐసిఐసిఐ బ్యాంకు, సన్‌ఫార్మా, మారుతి సుజుకి, హిందుస్థాన్ యూనిలీవర్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. రిలయన్స్ ఇండస్ట్రీస్, భారతీఎయిర్‌టెల్, అల్ట్రాటెక్ సిమెంట్, టాటా మోటార్స్, యాక్సిస్ బ్యాంకు, ఏసియన్ పెయింట్స్, టైటాన్, ఐటిసి, బజాజ్ ఫిన్ సర్వ్, కోటాక్ మహీంద్రా బ్యాంకు, టిసిఎస్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, బజాజ్ ఫైనాన్స్, ఎల్‌అండ్‌టి, టెక్ మహీంద్రా, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, ఇన్ఫో సిస్, విప్రో, పవర్ గ్రిడ్, ఎన్‌టిపిసి వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. నిఫ్టీలో బిపిసిఎల్, కోల్ ఇండియా, హీరోమోటో కార్ప్, పవర్‌గ్రిడ్ కార్ప్, ఎన్‌టిపిసి అత్యధికంగా నష్టపోగా, టాటాస్టీల్, ఎస్‌బిఐ, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, ఐసిఐసిఐ బ్యాంకు, ఇండస్ ఇండ్ బ్యాంకు వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. బిఎస్‌ఇలో మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు ఒక శాతం చొప్పున పడిపోయాయి. జీ ఎంటర్ టైన్‌మెంట్ స్టాక్ బుధవారం 14శాతం పడిపోయింది. రూ.165 వద్ద ముగిసింది. జీ ఎంటర్ టైన్‌మెంట్ ఎంటర్ ప్రైజెస్ లిమిటెడ్‌కి ఎదురుదెబ్బ తగిలింది.



## బాబ్స్ రెడ్ మిల్ వ్యవస్థాపకుడు కన్నుమూత

**వాషింగ్టన్, ఫిబ్రవరి 21:** ఒక సంస్థ లాభాల బాట పట్టిందంటే సాధారణంగా ఉద్యోగులకు జీతాలు పెంచడం, బోనస్ ప్రకటించడం చేస్తుంది. కానీ ఒక మిలియనీర్ మాత్రం 700 మంది ఉద్యోగులకు ఏకంగా తన కంపెనీ యాజమాన్య బాధ్యతలే అప్పగించాడు. వారికీ సంస్థపై హక్కులు కల్పించిన 'బాబ్స్ రెడ్ మిల్' వ్యవస్థాపకుడు బాబ్ మూర్ (94) కన్నుమూశారు. అమెరికాకు చెందిన మూర్ ఈ సంస్థను 1978లో నెలకొల్పారు. ఇది చిరుధాన్యాల నాణ్యమైన ఉత్పత్తులకు ప్రసిద్ధి చెందింది. మూర్ తన కృషితో కంపెనీని ఉన్నత స్థాయిలో నిలిపారు. దానిలో తన ఉద్యోగుల పాత్ర గురించి ఉన్నతంగా ఆలోచించారు. తన కంపెనీలో వారికి యాజమాన్యం ఇవ్వాలనుకున్నారు. 2010లో తన 81పుట్టిన రోజు సందర్భంగా నాటి 209మంది ఉద్యోగులకు యాజమాన్య వాటాలను కేటాయించారు. అప్పటికే మూర్ యాజమాన్యం నుంచి వైదొలగడం విశేషం. ప్రస్తుతం 700 మంది ఉద్యోగులున్నారు. దీంతో ఇది పూర్తిగా ఉద్యోగుల కంపెనీగా మారిపోయింది. 'ఒక కంపెనీ



ఉద్యోగుల కంటే లాభాలకే ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చే సంప్రదాయాన్ని నివారించడమే నా ఉద్దేశం. సంస్థను విక్రయించమని చాలా మంది నన్ను కలిశారు. నా నిర్ణయాన్ని చెబితే అవహేళన చేశారు. విజయం సాధించేందుకు కృషితో పాటు మన కోసం పనిచేసే వారి పట్ల దయతో మెలగడం కూడా ముఖ్యం. అందుకే సంస్థ లాభాల బాటపట్టిన వెంటనే ఉద్యోగుల కోసం నిర్ణయం తీసుకున్నా. నా దగ్గర ఎంతో డబ్బు ఉంది. వాటిని వృథాగా ఖర్చుచేయకుండా, మంచి లక్ష్యానికి చేరేందుకు వినియోగిస్తున్నాం' అని మూర్ ఓ సందర్భంగా తెలిపారు. ఫోర్బ్స్ ప్రకారం, బాబ్స్ రెడ్ మిల్ ఆదాయం 2018 నాటికి 100 మిలియన్ డాలర్లుగా అంచనా.

## కొత్త బిజినెస్‌లోకి టాటా గ్రూప్..

**ముంబై, ఫిబ్రవరి 21:** ఇటీవల ఆపిల్ కంపెనీతో భాగస్వామ్యం కుదుర్చుకుని టాటా గ్రూప్ చరిత్ర సృష్టించింది. కాగా ఇప్పుడు మరో కొత్త రంగంలోకి అడుగులు పెట్టేందుకు సిద్ధమవుతోంది. సెమీకండక్టర్స్ తయారీని ప్రోత్సహించేందుకు భారత ప్రభుత్వం పలు విధాల ప్రయత్నిస్తోంది. ఇందులో భాగంగా ఆ రంగానికి 76వేల కోట్ల ప్రోత్సాహకాలను కూడా ప్రకటించింది. దీంతో సెమీకండక్టర్ పరిశ్రమలో అవకాశాలను చేజిక్కించుకునేందుకు వివిధ కంపెనీలు పోటీపడుతున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లోనూ వాటికి మంచి డిమాండ్ ఉండడంతో అందరి కళ్లూ దీనిమీదే ఉన్నాయి. ఇప్పటి వరకు అమెరికాకు చెందిన మైక్రాన్ మాత్రమే భారత్‌లో సెమీకండక్టర్ ప్లాంట్ ఏర్పాట్లుకు చర్యలు చేపట్టింది. దేశీయ కంపెనీలు ఏవీ ఈ తరహా కార్యకలాపాల్లో పాలుపంచుకోలేదు. ఈ లోపాన్ని అధిగమించేందుకు టాటా గ్రూప్ ముందుకొచ్చింది. అస్సోంలో 25వేల కోట్లతో సెమీకండక్టర్ ప్లాంట్ ఏర్పాటుకు సిద్ధమైంది. ప్రభుత్వం నుంచి ఆమోదం లభిస్తే సెమీకండక్టర్ పరిశ్రమలో అడుగుపెట్టిన మొట్టమొదటి దేశీయ కంపెనీగా టాటా గ్రూప్ చరిత్ర సృష్టించడం ఖాయం. అనుమతుల ప్రక్రియ చివరి దశలో ఉందని ఎలక్ట్రానిక్స్, ఐటీశాఖ సహాయమంత్రి రాజీవ్ చంద్రశేఖర్ కూడా స్పష్టం చేశారు. ప్రాజెక్ట్ మొత్తం వ్యయంలో ప్రభుత్వం 50 శాతం సబ్సిడీని కూడా ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. కాగా ఇప్పుడు టాటా గ్రూప్‌తో పాటు సిజి పవర్, గెయిన్స్ టెక్నాలజీ, ఫాక్స్‌కాన్- హెచ్‌సిఎల్, హీరానందని గ్రూప్ కూడా సెమీకండక్టర్ ప్లాంట్‌లను ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి దరఖాస్తు సమర్పించాయి.

## నోకియా నుంచి 250 మంది ఔట్!

**వాషింగ్టన్, ఫిబ్రవరి 21:** ఉద్యోగులకు ప్రముఖ స్మార్ట్‌ఫోన్ తయారీసంస్థ నోకియా భారీ షాకిచ్చింది. పునర్వ్యవస్థీకరణ ప్రణాళికల్లో భాగంగా భారత్‌లో పనిచేస్తున్న 250 మంది ఉద్యోగుల్ని విధుల నుంచి తొలగిస్తున్నట్లు తెలిసింది. దేశీయంగా పలు టెలికం సంస్థలు 5జి కార్యకలాపాల్ని ముమ్మరం చేస్తున్నాయి. అయితే వాటికి ఉన్నంత డిమాండ్ నోకియా 5జి పట్ల లేదు. దీంతో 5జి మార్కెట్‌లో నోకియా సత్తా చాటుతుందా? లేదా? అన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్న తరుణంలో నోకియా ఉద్యోగులకు ఉద్వాసన నిర్ణయం తీసుకుంది. ఫలితంగా మనీ, టెక్నాలజీ, లీగల్ స్టఫ్ ఇన్‌ఛార్జ్‌ల వంటి పలు కీలక విభాగాల్లో ఉద్యోగుల్ని ఇంటికి సాగనంపేందుకు ప్రయత్నిస్తుంది. అదేసమయంలో మొబైల్ నెట్‌వర్క్స్, క్లౌడ్, నెట్‌వర్క్ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వంటి మూడు విభాగాలుగా విభజించనుంది. ప్రతి విభాగం భారత్‌లో నోకియా వ్యాపారాల్లో వివిధ విభాగాలపై దృష్టిసారించింది.

## జీ ఎంటర్‌టైన్‌మెంట్ షేర్ల పతనం

**ముంబై, ఫిబ్రవరి 21:** జీ ఎంటర్‌టైన్‌మెంట్ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్ షేర్లు బుధవారం మళ్లీ నష్టాల్లోకి జారుకున్నాయి. సోనీ పిక్చర్స్‌లో విలీనం కోసం మళ్లీ ప్రయత్నిస్తున్నట్లు వార్తలు వెలువడడంతో మంగళవారం జీ షేర్లు 8.03 శాతం పెరిగిన విషయం విదితమే. అయితే కంపెనీ ఖాతాల్లో దాదాపు రూ.2వేల కోట్ల విలువ చేసే అవకతవకలను మార్కెట్ నియంత్రణ సంస్థ సెబి ఇటీవల గుర్తించినట్లు బుధవారం వెల్లడైంది. ఈ నేపథ్యంలో షేరు విలువ బుధవారం 11శాతానికిపైగా నష్టపోయి రూ.171 వద్ద ట్రేడయింది. ఓ కేసులో భాగంగా జీ వ్యవస్థాపకులపై విచారణ జరుపుతున్న క్రమంలో కంపెనీ నుంచి రూ.2వేల కోట్లు అక్రమంగా తరలించినట్లు సెబి గుర్తించిందని ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న వర్గాలు వెల్లడించాయి. అయితే కంపెనీ అధికారుల నుంచి సమాచారం అందిన తర్వాత ఈ మొత్తంలో మార్పు ఉండే అవకాశం ఉందని సమాచారం. అందుకోసం జీ వ్యవస్థాపకుడు సుభాష్ చంద్ర, ఆయన కుమారుడు పునీత్ గోయెంకా, బోర్డు సభ్యులను సెబి వివరణ కోరినట్లు తెలుస్తోంది. దీనిపై ఇప్పటి వరకు జీ, సెబి అధికారికంగా స్పందించలేదు. జీ ఎంటర్‌టైన్‌మెంట్ ఎంటర్‌ప్రైజెస్‌తో కుదిరిన విలీన ఒప్పందాన్ని కల్వర్ మ్యాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్ రద్దు చేసుకున్న విషయం విదితమే. అయితే దీన్ని తరిగి పునరుద్ధరించేందుకు ఇరు సంస్థలు చర్చలు జరుపుతున్నాయని వచ్చిన వార్తలను జీ తోసిపుచ్చింది. సుభాష్ చంద్ర గోయెంకా తమ సొంత ప్రయోజనాల కోసం కంపెనీ నిధులను దారి మళ్లించారని ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. దీనిపై సెబి గతకొంత కాలంగా దర్యాప్తు జరుపుతోంది.

## జునిపర్ హోటల్స్ ఐపిఒ షురూ..

**ముంబై, ఫిబ్రవరి 21:** జునిపర్ హోటల్స్ ఐపిఒ బుధవారం ఓపెన్ అయింది. ఈ పబ్లిక్ ఇష్యూ ఫిబ్రవరి 23తో ముగుస్తుంది. సరాఫ్ హోటల్స్, దాని అనుబంధ సంస్థ జునిపర్ ఇన్వెస్ట్‌మెంట్స్, టూ సీస్ హోల్డింగ్స్ యాజమాన్యంలో ఇది కొనసాగుతోంది. ఇది హయత్ హోటల్స్ కార్పొరేషన్ పరోక్ష అనుబంధ సంస్థ కూడా జునిపర్ హోటల్స్ యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి రూ.810 కోట్లు రాబట్టింది. ఒక్కో షేరుకు రూ.360 చొప్పున 2,25,00,000 ఈక్విటీ షేర్లను కేటాయించినట్లు కంపెనీ పేర్కొంది. ఫిడిలిటీ ఫండ్స్, గవర్నమెర్ పెన్షన్ ఫండ్ గ్లోబల్, క్రామిగ్నాక్ పోర్ట్‌ఫోలియో, ది ప్రుడెన్షియల్ అస్యూరెన్స్ కంపెనీ, హెచ్‌ఎస్‌బిసి గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్స్, నెడ్‌గ్రూప్ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్స్, మార్షల్ వేస్ ఇన్వెస్ట్‌మెంట్ స్ట్రాటజీస్, నాటిక్సిస్ ఇంటర్నేషనల్ ఫండ్స్, ష్రోడర్ ఇంటర్నేషనల్, జిఎంఒ మల్టీస్టాక్ జనరల్, గోల్డ్‌మ్యాన్ ఐపిఒలో యాంకర్ ఇన్వెస్టర్లుగా పాల్గొన్నాయి. కోటాక్ మహీంద్రా ట్రస్టీ, టాటా మ్యూచువల్ ఫండ్, క్వాంట్ మ్యూచువల్ ఫండ్, బరోడా బిఎన్‌పి పారిబాస్ మ్యూచువల్ ఫండ్, ఐసిఐసిఐ ప్రుడెన్షియల్‌లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ, హెచ్‌డిఎఫ్‌సి లైఫ్ ఇన్సూరెన్స్, ఇన్వెస్కో ఇండియా ఈక్విటీ ఫండ్, జుపిటర్ ఇండియా ఫండ్, ఆదిత్య బిర్లా కంపెనీ, సన్‌లైఫ్ మ్యూచువల్ ఫండ్, అవెండస్, టాటా ఎఐఎ లైఫ్ ఇన్సూరెన్స్ కూడా పెట్టుబడి పెట్టాయి. 15 పథకాల ద్వారా ఏడు మ్యూచువల్ ఫండ్‌లకు 75 లక్షల షేర్లు కేటాయించారు. లగ్జరీ హోటల్ డెవలపర్ ఐపిఒ ద్వారా రూ.1,800 కోట్లను సమీకరించాలని భావిస్తోంది. ఇది ఆఫర్-ఫర్-సేల్ కంపోనెంట్ లేకుండా పూర్తిగా తాజా ఇష్యూ. యాంకర్ రౌండ్‌కు నిర్వాహకులు ఐసిఐసిఐ సెక్యూరిటీస్ లిమిటెడ్, జెఎం ఫైనాన్షియల్ లిమిటెడ్, సిఎల్‌ఎస్‌ఎ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వ్యవహరించింది. ఇష్యూకి సంబంధించిన ప్రైస్ బ్యాండ్ ఒక్కో షేరుకు రూ.342-360గా నిర్ణయించారు.




## ఇపిఎఫ్‌ఒలో కొత్తగా 8.41 లక్షల మంది చేరిక

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21:** ఇపిఎఫ్‌ఒలో డిసెంబర్ 2023లో 8.41లక్షల మంది కొత్త సభ్యులు చేరారు. ఇందుకు సంబంధించి ప్రావిడెండ్ ఫండ్ ఆర్గనైజేషన్ నివేదిక విడుదల చేసింది. ఇది గత మూడు నెలల్లో అత్యధికం. నవంబర్ 2023తో పోలిస్తే కొత్త సభ్యుల చేరిక 14.21శాతం పెరిగింది. గత నెల నవంబర్ 2023తో పోలిస్తే ప్రస్తుత నెలలో నికర సభ్యుల చేరికలో 11.97 శాతం పెరుగుదల నమోదు అయింది. ఈ మెంబర్‌షిప్ పెరుగుదలకు ఉపాధి అవకాశాలు పెరగడం, ఉద్యోగి ప్రయోజనాలపై పెరుగుతున్న అవగాహన కారణమని చెబుతున్నారు. డిసెంబర్‌లో చేరిన మొత్తం కొత్త సభ్యులలో 57.18 శాతం మంది 18-25యేళ్ల మధ్య ఉన్న వారు ఉన్నారు. వ్యవస్థీకృత వర్క్‌ఫోర్స్‌లో చేరిన వ్యక్తులలో ఎక్కువ మంది యువత, ప్రధానంగా మొదటి సారి ఉద్యోగార్థులుగా ఉన్నారు. కాగా అదే నెలలో దాదాపు 12.02 లక్షల మంది సభ్యులు నిష్క్రమించారు. అ సంఖ్య నవంబరు 2023 మునుపటి నెలతో పోలిస్తే గణనీయమైన 12.61 శాతం పెరుగుదలను నమోదు చేసింది. గత ఐదు నెలల్లో ఇది అత్యధికంగా ఉంది. ఇక కొత్తగా చేరిన 8.41లక్షల మంది దాదాపు 2.09 లక్షల మంది మహిళా సభ్యులు ఉన్నారు. ఈ సంఖ్య గత మూడు నెలల్లో అత్యధికంగా మహిళా శ్రామికశక్తిని నమోదు చేసింది. అంతకుముందు నవంబర్ 2023 నెలతో పోలిస్తే 7.57శాతం పెరుగుదల కనిపించింది. రాష్ట్రాల వారీగా చూస్తే మహారాష్ట్ర, గుజరాత్, తమిళనాడు, కర్ణాటక, హర్యానా నుంచి ఎక్కువ మంది పిఎఫ్‌లో సభ్యులుగా చేరారు. ఈ రాష్ట్రాలు నికర సభ్యుల చేరికలో దాదాపు 58.33శాతంగా ఉన్నాయి. ఈ నెలలో మొత్తం 9.11 లక్షల మంది నికర సభ్యులను జోడించారు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.